భూమిక



టెలిఫోన్ మోగింది.

"ఉగాది శుభాకాంక్షలు"

"ఎవరు"

"ఉగాది శుభాకాంక్షలయ్యా"

"ఆదే పిచ్చట్టా పలికిందేం; ఇంకా పది గంటలు కూడా అవలేదు ఉదయం. అప్పుడే ఈ స్థాయికి ఎదిగావు! ఇంకా చాలా స్థాయికి ఎదగవలసిన రోజులా ఈ రోజు"

"ఏలాగయ్యా"

"మాటలు తేలిపోతున్నాయి బేటా!"

"పదాలు గొంతులోకి జారిపోతుంటే వృక్షాలు పుష్పదేవతలై తేలిపోతున్నాయి"

"సరే ఏం చేద్దామన్నావు చెప్పు. అసలు ఏమయిందేమిటో చెప్పు"

"అనుకున్నా మనం కలిసి కొంత సేపు చేద్దామని నా ఆకాంక్ష, నా ఆశయం, నా ఆశ్వాసం"

"ఇంకా"

"ఇక మాటలు వచ్చి చావడం లేదు. నీలా కవిని కానుగా. సరే చెప్పు ఇంకేమన్నా వున్నావా, ఏదో కవిత మందు కొట్టే వాన్ని"

"అసలే ఏం, ఎప్పుడయినా కొట్టొచ్చుగదా"

"ఎక్కడ దొరుకుతాదయ్యా. టెలిఫోన్ చేసి చేసి ప్రాణం విసిగిపోయింది. 'నో స్టాక్' అని ఒకసారి, 'బార్ బంద్ హై' అని ఒకసారి, 'బాంబే గయే' అని ఒకసారి, 'కవి సమ్మేళన్ గయే' అని ఒక్కసారి -ప్రాణం విసుగుతుందా లేదా ..."

"అయ్యో సారీ పలికింప"

"నీకేంలే- నీకెక్కడ దొరుకుతాదయ్యా. మహల్లో వుంటావు, విమానంలో వెళ్తావు, పెద్ద కవిత్వం రాస్తావు. ప్రేమ కవిత్వం రాయవయ్యా, మందు తాగి పడుకోడానికి బాగుంటుంది అని ఎంత చెప్పినా వినవుగదా- మహల్లో నీకు ఖరీదు కావ్యమేందయ్యా"

"ఇదిరా, నీవూ ఆ విప్లవ రచయితల్లో చేరిపోయావా ఏమిటి కొంపదీసి"

"ఏం వాళ్ళా? నీ కవిత్వం పెట్టినా చెబుతున్నా, నేను తాగుతున్న బీరు పుక్కిలించి ఊస్తే వాళ్ళకేదీ"

"అన్నే వాళ్ళు మెల్లగా మారి పూజిస్తారా"

"అయితే ఏం చెయ్యమంటావయ్యా"

"నువ్వు చెప్పొద్దు, పోనీ వాళ్ళని వాళ్ళ మానాన"

"సరి ఇవాళ మందు పంపలేనేమిటో చెప్పు"

"ఇవాళ చాలా బిజీగా వున్నా"

"బిజీగా వున్నావా? ఏం చేస్తున్నావు"

"నవల"

"నువ్వు స్వర్ణ యుగంలోకి అడుగుపెడుతున్నావన్నమాట"

"అంటే స్వర్గం వస్తుందంటున్నావా?"

"అదికాదు. ఎన్నేళ్ళ నుంచో చెప్తున్నావు నవల రాస్తానని, ఈ నాటికి ఫలించింది గదా అని స్వర్ణ యుగం అన్నాను. అంతే కాదు ఈ చెడవ కవిత్వపు బురదలో నుంచి బయట పడ్డావు. ఇక నీ ఆరోగ్యం బాగుపడుతుంది. అయితే ఒక సందేహ"

"ఏమిటది"

"ఇరవయ్యొకటో శతాబ్దం ఎంతో దూరం లేదు. ఇప్పటి వరకూ నవలలు జీవితం జీవితం అని బెదరగొట్టి ప్రాణం తీశాయి. మనిషి భయానక జీవితంతో పోరాడి పోరాడి ఎముకలు మాత్రమయ్యాయి. కొత్త అంచుల తీర్చుకోవాలని పుస్తకంలోకి వెడితే అక్కడ కూడా మళ్ళీ ఈ జీవితమే ప్రత్యక్షమైతే, వాడెక్కడికి పోతాడు- స్వర్గానికెళ్ళినా నరకి పోరన్నట్టు.

సినిమా, నాటకం, నవల మనిషి డబ్బిచ్చి కొనుక్కునే రెండో జీవితం. వాడు పోరాడే జీవితంలో వున్న భయానక కోరలు ఈ కొనుక్కున్న జీవితంలో వుండవని వాడి ఆశ. అదొక పూలతోటలా అదొక పక్షి పాటలా వుండాలి. కొత్త ఆరాం ఇవ్వాలి. అది కూడా మనిషి నాటంగా దొరికాడని డప్పు లా వాయిస్తే ఎలా?

ఇరవైయొకటో శతాబ్దం పుస్తకం మనిషిని కొత్త పరదాగా కొత్త ఖుషీ ఖుషీగా జీవన వాస్తవాన్ని మరిచిపోయి ఒక్క క్షణంసేపు ఎంజాయ్ చేసి ఫ్రెష్ అయిపోయి మళ్ళీ వెళ్ళి జీవన పోరాటంలో ద్విగుణీకృత ధైర్యంతో తాజా వీరుడుగా పోరాడే ఉత్సాహం ఇవ్వాలి. వాణ్ని మళ్ళీ జీవన వాస్తవంతో బెదరగొట్టి క్సంగటిసి రెజలింగ్ మైదానంలోకి తొయ్యగూడదు- వింటున్నావా"

"ఆఁ వింటున్నా శ్రద్ధగా"

"అసలు ఇరవయ్యో శతాబ్దపు నవలలు పాఠకుల్ని ఏడిపించి ఏడిపించి ఎక్స్‌ప్లాయిట్ చేశాయి. వాళ్ళ కళ్ళని నీటి నళ్ళగా వాడుకున్నాయి; పేజీకి పేజీకి కన్నీళ్ళు ప్రవహింపజేశాయి. ఇప్పుడు పాఠకులు తిరుగుబాటు చేస్తున్నారు— మా కళ్ళలో ఒక్క కన్నీటి బొట్టుకూడా లేదు మీ పుస్తకాలు దానం చెయ్యడానికి అని! పాఠకుల కళ్ళ జోలికి పోవద్దు- ఇదీ నా సందేహ"

"మొత్తంమీద సందేహ అనే ఒక చిన్న పేరుతో ఒక పెద్ద తుఫాను సినావు. పాఠకుల కళ్ళ జోలికి పోకుండా కథ చెబుతా నీ సందేహ మేరకు-

రా మరి- ఈ నవల్ని ద్రావకంలో ప్రారంభోత్సవం చేద్దాం"

"వస్తున్నా- రెండు చేతుల్లో రెండు గోల్డ్ ఈగిల్స్ ధరించి-

నరసింహస్వామినిరా నేను పంచకళింటుమరా

హిరణ్యకశిపుడినిరా నేను ఇరవకలింటుమరా"

"రా"

"వస్తున్నా"

—శేషేంద్ర

అర్ధరాత్రి...

ఒక వ్యక్తి ఉస్మానియా హాస్పిటల్ తూర్పు వైపు గోడ దూకి లోపలికి వెళ్ళాడు. అక్కడ డ్రయినేజీ పైపు పట్టుకుని మెల్లిగా పైకి ఎగ్రబాకుతున్నాడు. ఎలాగో మూడో అంతస్తులో వున్న కిటికీ పట్టుకున్నాడు. పైజమా, కుర్తా, భుజాన వేలాడే సంచీ, సం...... సంచీలో ఏదో వుంది.


కిటికీలోకి కుడి కాలు ఎత్తిపెడుతుండగా పోలీసు టార్చి పవర్‌ఫుల్‌గా పడింది అతనిమీద. మరింత వేగంగా మోకాలి బలంతో, కుడిచెయ్యితో కిటికీ అదిమి పట్టుకుని మొత్తంమీద కిటికీలోకి వెళ్ళిపోయాడు.

ఊచల్లేని కిటికీ అది, పాతకాలంది. అదృష్టవశాత్తు కిటికీ తెరిచివుంది వేసవికాలం కావడంచేత. ఇదంతా ముందే వేంమీది నుంచి ఆ వ్యక్తి తనిఖీ చేశాడు. ఆ తర్వాతే ఈ సాహసం......

త్ర సీరియల్ ప్రారంభం

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



కిటికీలో చప్పుడు విని పేషెంట్ మెల్లిగా కదిలి "ఎవరు" అని గట్టిగా కేక వేశాడు. ద్దుకు తగిలించివున్న స్విచ్‌తో లైటు వేశాడు.

"అరే జ్ఞాన్‌జీ, మీరా! ఇంత రాత్రి ఎందుకొచ్చారు? చాలా ప్రమాదానికి తెగించి చ్చారు" అన్నాడు పేషెంట్ పడుకునే.

"ఇదిగో ఇది ఇవ్వడానికే వచ్చాను" అని సంచిలో నుంచి ఒక ఆయిల్ యింటింగ్ చేసిన కాన్వాసు తీసి పేషెంట్ కిస్తూ మంచంమీద కూర్చుని అతని గ్గంమీద ముద్దు పెట్టుకున్నాడు.

"దీని పేరు మత్తల్" అన్నాడు ఆ వ్యక్తి. పేషెంట్ చూసి సంతోషంగా థ్యాంక్స్" అని చెప్పి ప్రక్క టేబుల్‌మీద పెట్టాడు.

"అంటే మీకు నా ఉత్తరం అందిందన్న మాట. మీరు నిజంగానే ఇది చ్చుకొస్తారని నేను అనుకోలేదు. మీమీద వున్న మానసిక బాంధ కొద్దీ ఉత్తరం రాశాను ని, ఈ పోలీసు బందోబస్తు మూలంగా మీరు రాగలుగుతారని నాకు నమ్మకం దు."

"మీ హెల్త్ ఎలా వుంది? అది ముందు చెప్పండి. అయాం వెరీ పర్టిక్యులర్ అబౌట్ ఇట్".

"నిన్న ఎక్స్‌రే తీశారు. ఇంకా ఏవేవో టెస్టులు చేస్తూనే వున్నారు రోజూ. తర్వాత బ్రెయిన్ ఆపరేషన్ చేస్తారు."


"బాబోయ్ బ్రెయిన్ ఆపరేషనా?" స్టన్నయిపోయాడు.

"డాక్టర్లు ట్యూమరని సస్పెక్ట్ చేస్తున్నారు. అది క్యాన్సర్ కావాలి."

"ఓ మై డియర్? మీకెందుకొచ్చిందిది? దేవతలాంటి మీకు దాన్ని ఏ శక్తి అయినా నాకు ట్రాన్స్‌ఫర్ చేస్తే తీసుకుంటాను కదా" అన్నాడు చాలా ఫీలవుతూ.

"నో డోంట్ విష్ దట్. మీ శత్రువుకు కూడా ఆ ఆపద రాకూడదు. అసలు మీరే బాధ భరించలేరు. మీది మరీ సున్నితమైన తత్వం. మేమంటే అన్నిటికీ రాటుదేలిపోయాం. మృత్యువుతో బంతులాట ఆడుతున్నాం."

"ఓ భామా! ఎంత ఘోరం?" అంటూ పేషెంట్ చెయ్యి చేతిలోకి తీసుకుని మృదువుగా తడుముతూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు.





"క్షమించండి. మీరు ఏమవుతారని నాకు తెలుసు. అందుకని ఉత్తరం రాయడానికే పోస్ట్ వేశాను. అసలు మీరెందుకొచ్చారు? నేను ఉత్తరం అందుతుందని కూడా అనుకోలేదు. ఎవరిచేతనైనా పంపమని, దాన్ని నా ప్రక్క గదిలో వున్న జనతా పార్టీ నాయకుడికి అందచేస్తే ఆయన నా కిస్తాడని రాశాను. మీరు ఈ ప్రమాదంలో ఇరుక్కోవడం నాకు కొంచెం కూడా ఇష్టం లేదు జ్ఞాన్ జీ!"

"మీ పరిస్థితి ప్రమాదంగా వుందని చాలామంది అనుకుంటున్నారు. కనుక మిమ్మల్ని తప్పకుండా చూడాలనే పట్టుదలతో వచ్చాను."

"అసలు మీరు కిటికీలోనుంచి రావడమే నాకు ఆశ్చర్యం కలిగించింది. హాస్పిటల్ కి చుట్టుపక్కలా వందలాది పోలీసుల్ని నా ఒక్కడి కోసం పహారా పెట్టారట, ఒకరిద్దరు రాజకీయ పార్టీల మిత్రులు పర్మిషన్‌తో వచ్చి నన్ను కలుసుకున్నప్పుడు చెప్పారు. మామూలు వాళ్ళు ఎవరూ రాలేరు. అసలు ఆ పోలీసు వ్యాన్లనీ, వాళ్ళ భయంకర స్వరూపాల్ని చూస్తేనే రావాలనే కోరిక ఎగిరిపోతుంది. మరి, ఇప్పుడు మీరెలా వచ్చారో నాకే ఆశ్చర్యం!"

"ముందు ఫ్రంట్ గేటు దగ్గర చూశాను. మీరన్నట్టే భయంకరంగా వుంది. వెనక గేట్ దగ్గర కూడా అలాగే వుంది. నిన్న మధ్యాహ్నం నుంచి నా ప్రయత్నం. ఎక్కడా ఒక్క పిసరు సందు కూడా దొరకలేదు. చివరకు అర్ధరాత్రే సాహసం చేద్దామని నిర్ణయించాను."

"మరి మీ స్కూటరు?"

"కాంపౌండు అవతల రోడ్డు మీద చిన్న గోరీ వుంది. దాని వెనకాల వుంచాను."

"మీకూ మా టెక్నిక్స్‌లాంటి ఆలోచనలే వస్తున్నాయే. మరి అక్కడ పోలీసులు అటకాయించలేదా?"

"అక్కడ ఎందుచేతనో అప్పుడు లేరు. కాని నేను ఆ పైపంతా ఎక్కి కిటికీలో నా కుడి కాలు పెడుతూ వుండగా నా మీద టార్చి పడింది. విజిల్స్ వేశారు. బహుశా ఇప్పుడు ఇక్కడికి వస్తూనే వుంటారు నన్ను వెతుక్కుంటూ."

"జ్ఞాన్ జీ మీరు వెంటనే వెళ్ళిపోండి. నా మాట వినండి. నాకేం ఫరవాలేదు. మీరే చాలా చిక్కుల్లో పడతారు. ఈ కిటికీలోనుంచే వెళ్ళిపోండి" అని చాలా ఆతురతగా పేషెంట్ చెబుతున్నాడు. గబుక్కున గది తలుపును ఒక గట్టి దెబ్బ కొట్టారెవరో. అది తెరుచుకుంది. ఇద్దరు పోలీసులు ప్రవేశించారు.

"ఇతనేనా ఆ కిటికీలో నుంచి వచ్చినతను?" అని ఒకడు గట్టిగా అడిగాడు.

"ఎవ్వరూ రాలేదు."

"ఇతనెవరు?"


"ఇతను మా మేనమామ. తోడు పడుకున్నాడు ఈ రాత్రి."

"అతనికి పర్మిషనుందా? చూపించండి."

"మా దగ్గర కాగితాలేమీ లేవు. మీరే వెళ్ళి నైట్ షిఫ్ట్ వాళ్ళ దగ్గర తీసుకొని రండి" అన్నాడు పేషెంట్.

"త్రీ వాట్ నన్! నీనిక్కడే చూస్తూ వుండు. నే నిప్పుడే వస్తాను" అంటూ అతను వెళ్ళాడు.

వెంటనే జ్ఞాన్ లేచి పేషెంట్ని కన్నీళ్ళతో కంఠం కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నాడు. ముద్దెట్టుకుంటూ రహస్య స్వరంతో "మీరు క్షేమంగా వుండాలని మనసారా కోరుకుంటున్నాను" అని చెప్పాడు. నిటారుగా నిల్చున్నాడు. గది తలుపు తెరుచుకుని అటువైపు చూస్తున్న పోలీసును పిడికిటితో ఒక్క పోటు పొడిచాడు. అతడు వెళ్ళి పిట్టగోడ మీద పడ్డాడు. వెంటనే గది తలుపు మూసి గడియ వేశాడు. ఒక్క గంతుతో తను వచ్చిన కిటికీలోకి దూకాడు. పైపు పట్టుకుని గబ గబ కిందకి జారాడు. ఛాతీ దొక్కుని రక్తసిక్తం అయింది. గోడ ఎక్కి రోడ్డులోకి దూకాడు. గోరీ వెనుక వున్న స్కూటరు ఎక్కబోతున్నాడు. అనేక బూట్ల చప్పుడు వినిపించింది. వెంటనే అతని భుజం మీద సమ్మెటలాంటి చెయ్యి పడింది. కానీ జ్ఞాన్ స్కూటరు మీదనే తిరుక్కుని కూర్చుని హ్యాండిల్ కొనల్ని రెండు చేతులతో గట్టిగా పట్టుకుని భుజం మీద పడ్డ చెయ్యిని భుజంతోనే విదిలించాడు స్కూటరు స్టార్ట్ చేస్తూ. ఆ చెయ్యి అతని జబ్బ పట్టుకుంది. వెంటనే జ్ఞాన్ నోటికి నాటుగా అందింది. ఆ వేలిని గుటుక్కున



గట్టిగా కొరికాడు. నోట్లోకి కండ వచ్చింది. స్కూటరు స్టార్టయి పారిపోతోంది. అఫ్జల్‌గంజ్ దాటింది. వెనుక రెండు మూడు పోలీసు మోటారు సైకిళ్ళు తరుముకొస్తున్నాయి. గుటుక్కున్న లోన్షిపా గల్లీలోకి తిప్పేశాడు. అదంతా చీకటి మయం. ఎడంవైపు చిన్న చిన్న గుడిసెలు, టిన్ రేకు కప్పు వుండే మురికి బస్తీ. దాంట్లోకి దూరి ఆ చీకట్లో ఆగి ఊపిరి పీల్చుకుంటున్నాడు. పోలీసు మోటారు సైకిళ్ళు గల్లీలో పడి వెళ్ళిపోయాయి. ఒక్క పావుగంట పూర్తిగా అక్కడే ఆగాడు. ఒక కుక్క అరవడం మొదలుపెట్టింది.

ఎవరో టిన్ షెడ్లో నుంచి తల బయట పెట్టి, "ఎవర్రా?" అని కేకేశారు.

"నేనయ్యా, కిషన్ కోసం వచ్చాను."

"ఈ టయింలో ఇక్కడెందుకుంటాడు? పొద్దుటిపూట వచ్చిపోతాడు... ఇప్పుడా? ఏమో! రిసాలా అబ్దుల్లాలో వాళ్ళ మకాన్‌లో వుంటడేమో చూడు."

జ్ఞాన్ స్కూటరెక్కి స్పీడుగా ఇంటికొచ్చేశాడు. ఎక్కడా పోలీసులు తగల్లేదు. తలుపు కొట్టాడు. కీర్తి నిద్రపోతోంది. కళ్ళు నలుముకుంటూ లేచి లైటు వేసి, తలుపు తీసింది.

జ్ఞాన్ లోపలికి వస్తూనే తలుపు మూసి గడియవేశాడు. లైట్ ఆర్పేశాడు, కీర్తి ఆశ్చర్యంతో చూస్తోంది.

"జ్ఞాన్, ఏమిటది? మధ్యాహ్నం వెళ్ళావు. ఫోన్ చేసినట్లు లేవు, యూ ఆర్ సో వైర్డ్" అంటూ అతని నంచీ తీసుకుంది.

జ్ఞాన్ స్పీడుగా కీర్తిని జబ్బలు పట్టుకుని తీసుకుపోయి మంచంమీద కూర్చోబెట్టాడు. గోడ మీద క్వార్ట్జ్ గడియారం చూశాడు. రాత్రి మూడుగంట అవుతోంది.

"కీర్తీ! మధ్యాహ్నం నుంచీ చేసిన ప్రయత్నం ఇప్పటికి ఫలించింది. అయాం ఫుల్‌ఫిల్డ్. కానీ పెద్ద ప్రమాదంలో ఇరుక్కుపోయాను. పోలీసులు నా వెంటబడ్డారు."

"ఓ డోంట్ వర్రీ. ఐ విల్ స్పీక్ టు ఐ.జి.పి."

"అది వాళ్ళు నన్ను పట్టుకోవడానికి మరీ సులువవుతుంది."

"మరేం చెయ్యమంటావు?"

"మనం వెంటనే మార్నింగ్ ఫ్లయిట్లో బొంబే వెళ్ళిపోవాలి. అక్కడ్నుంచి తర్వాత ఏం చేయాలో. ఇక్కడ మాత్రం కుదరదు. రేపంతా వుంటే పోలీసు లాకప్పే. ఆ తర్వాత ఎన్ని సంవత్సరాలకు బయటపడ్తానో చెప్పలేకపోవడం కూడా కష్టం."

"ఎందుకని?"

"పోలీసు విధానం అది. ఒక చిల్లీ అనుమానం మీద బయల్దేరుతారు. దానికి ఏ రుజువూ దొరక్కపోతే ఒక రుజువు సృష్టిస్తారు. ఆ రుజువును రుజువు చేయడానికి దాని వెంటబడతారు. అందులో గెలిస్తే ఆనందిస్తారు. ఇదొక పాశవిక మనస్తత్వం. ఇది ఈ దేశపు గవర్నమెంటు నాగరికతలో ఒక భాగం- అయిపోయింది. ఎంత అమాయక నిర్దోషి అయినా ఈ మాయాజాలంలో ఇరుక్కుంటే ఖతం. ఎవ్వరూ ఏమీ చేయలేరు."

కీర్తి చాలా దుఃఖిత అయిపోయింది. "ఓ జ్ఞాన్! మన చిన్న జీవితాల్ని ఎలాంటి తుఫాన్లకు గురి చేస్తున్నావో, నన్ను ఏ స్థితికి తెస్తున్నావో ఎప్పుడైనా ఆలోచించావా? ఇది నీ ఆదర్శాలనుకుంటున్నావు. ఆదర్శాలు కూడా ఒక హద్దు దాటిన తర్వాత స్వార్థానికి రూపాంతరాలవుతాయి. నీ ఆశలు పూర్తి చేసుకోవడం ఒక్కటే నీ ఆకాంక్ష. నీ వాళ్ళు ఏమైపోతారో అన్న భావం నీకు ఏ కోశానా లేదు. ఓ జ్ఞాన్, ఓ జ్ఞాన్ వాట్ ఈజ్ దిస్?" అంటూ రెండు చేతుల్తో తల బాదుకుంది.

"వెరీ సారీ కీర్తీ. నీకే కష్టాలు కలిగించడం నాకు ఇష్టం లేదు. నా దారి నేను చూసుకుంటాను" అంటూ వెనక్కి తిరిగి తలుపు తియ్యబోయాడు. కీర్తి అడ్డుపడి "నన్ను అపార్థం చేసుకున్నావు. నేను నా గురించే ఆలోచించడం లేదు. నీ సేఫ్టీ నీ క్షేమం గురించే ముఖ్యంగా ఆలోచిస్తున్నాను. నీవు సుఖంగా వుంటేనే గదా నేను సుఖంగా వుంటాను. ఎందుకు అర్థం చేసుకోవు?"

"మరేం చెయ్యను? నేను వెంటనే వెళ్ళిపోవాలి. నా స్కూటరు నెంబరు నోట్ చేసుకునే వుంటారు. నా మిత్రుడ్ని కూడా హింసిస్తారు. అదంతా ఆలోచిస్తే నేనే వెళ్ళిపోయి పోలీసులకు సరెండరైపోవడం మంచిదనిపిస్తోంది."

"నో నో! ఇలా వెళ్ళి సరెండరైతే నీవెవరో, నీ స్టేటస్ ఏమిటో తెలిసి నిన్ను ఇల్‌ట్రీట్ చేస్తారు. పైగా ఇక్కడ ఆంధ్రాలో ఈ కొత్త రాజకీయ వేళల్లో మా ఫ్యామిలీకి పెద్దగా తెలిసినవాళ్ళు కూడా లేరు. నీవన్నట్లు బొంబే వెళ్ళి అక్కడ పప్పా ద్వారా చీఫ్ మినిష్టర్ చేత టెలిఫోన్ చేయిస్తాను."

జ్ఞాన్ ఊరుకున్నాడు. కీర్తి వెంటనే ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కి టెలిఫోన్ చేసి బొంబే మార్నింగ్ ఫ్లయిట్‌కి టిక్కెట్లు బుక్ చేసింది. లగేజ్, సూట్‌కేస్ వగైరా సామానంతా గబగబా సర్దింది.

టాక్సీ టాంక్‌బండ్ మీద పరుగెత్తుతోంది. అప్పుడే రాబోయే సూర్యుడి కిశోర కాంతి తూర్పు దిశ మేఘాల్ని కాషాయరంగులో పెయింట్ చేస్తున్నాయి.

ఎయిర్ పోర్టు ఎంటరయ్యేటప్పుడు జాగ్రత్తగా అన్నివైపులా చూశాడు ఎక్కడన్నా ప్రమాదం పొంచి వుందేమో అని. లగేజ్ బుక్ చేసేటప్పుడు జరుగుతున్న ఆలస్యం సహించలేకపోతున్నాడు. చివరకు అన్ని ఫార్మాలిటీస్ పూర్తయి లోపలికెళ్ళి కూర్చున్నారు. అప్పటికీ భయంగానే వుంది. ప్లేనెక్కారు. ప్లేన్ ఎగిరిపోయింది.

2

జ్ఞాన్, ఆయన మరదలు తృష్ణ, తృష్ణ హజ్బెండు కుబేర్‌దత్, జ్ఞాన్ పత్ని కీర్తి ఆ సాయంకాలం వహీదా రహమాన్ ఇచ్చే పార్టీకి వెళ్ళారు. పార్టీ అంటే లైట్ల అలంకరణ, దాన్ని మించి స్త్రీల అలంకరణ, భారీ ఎత్తున మనుషుల భావాలు చెద జల్లుకునే హోలీ, మస్తిష్కాన్ని మతాబులా వెలిగించే దివాలీ. సిటీల్లో నుంచి గ్రామల్లోకి గ్రామల్లోనుంచి

గొంతుల్లోకి మధువు సరిగమ పదనిసలు చేస్తూ దొర్లి పోయే వేళ. వహీదా ఇంటి ముందు ఓషోన్ అనే శ్వాస విడిచి పెట్టే బ్రహ్మాండమైన ఊపిరితిత్తి సముద్రం ఉంది. ఇంటి కోర్ట్‌యార్డ్‌లో తోట లేకపోయి వుంటే సముద్రం ఒక గొప్ప అసెట్ కాకపోయేది. కోర్ట్‌యార్డ్ విశాలమైన ఆవరణం, ఆవరణంలో మల్చుని పడుకొని ఒంగి తొంగి చూస్తూ పూల గుచ్ఛాలు ధరించిన శాఖలు, శాఖలూపే వృక్షాలు, జరీ బుటాలు ధరించిన సిగ్గు మూర్తులు పూల పొదలు ఒక సుందర స్థలం. ఆవరణంలో నుంచి ఇంట్లో నుంచి కిటికీల్లో నుంచి ఎటువైపు చూసినా అరేబియా సముద్రం కెరటాలెత్తి పిలుస్తూ వుంటుంది.

ధర్మేందర్, సంజీవ్‌దేవ్, రాజ్‌కపూర్, ఓపీనయ్యర్, యాష్‌చోప్రా, బల్వీందర్ సింగ్ బేడీ, జయ్‌దేవ్, జీవన్ అమన్, జానీ వాకర్, అశోక్‌కుమార్, సియాసింగ్, స్మితాపాటిల్, సురేందర్ కౌర్, మౌసమీ చటర్జీ, మహమ్మద్ రఫీ, మంగల్ ఛడ్డా, మహేంద్రకపూర్, ఉద్రేక్ ముఖర్జీ, ఊర్మిలా టాగూర్, భరత్ భూషణ్, బ్రహ్మాండ్ చక్రవర్తి ఇలా ఒక గొప్ప సినిమా గుంపులో ఆ స్థలం నిండి పోయింది. తారలన్నీ భూమి మీదికి దిగి వచ్చాయనిపించింది. పైన వున్నాయా అని ఆకాశంలోకి చూశాడు జ్ఞాన్.

"ఆ గుంపులో వున్న ఎవర్నీ ఎరగడతను. ఆకాశంలో వున్న చంద్రుడొక్కడే అతనికి ఇక్కడ తెలిసిన వాడు," అంది నవ్వుతూ కృష్ణ ఇటూ అటూ దిక్కులు చూస్తున్న జ్ఞాన్ని చూపిస్తూ.

"అతనికి బాగా తెలిసిన వ్యక్తి ఒకరున్నారు" అంది కీర్తి.

"ఎవరు" అని కొంచెం ఆశ్చర్యంగా అడిగాడు కుబేర్, అంటే జ్ఞాన్‌కి తెలిసిన వాళ్ళు ఇక్కడ వుండడానికి వీల్లేదన్నట్లు. ఈ పార్టీకి వాళ్ళు రావడానికి కారణం కుబేరదత్తుకు వచ్చిన ఆహ్వాన పత్రికే.

జ్ఞాన్‌ని వహీదాకు పరిచయం చేస్తూ కుబేర్‌దత్తన్నాడు, "ఈయన మా కో బ్రదర్ జ్ఞాన్. ఈయన మద్రాసులో వున్నప్పుడు 'రోజులు మారాయి' చిత్రం షూటింగ్‌లో మిమ్మల్ని చూశాడట."

"అలాగా" అంది చిరునవ్వుతో వహీదా. "అయితే నన్ను మీకు ఎవరైనా పరిచయం చేసేవుంటారు. కానీ నేను మరిచిపోయాను." "నన్ను మీకెవరైనా పరిచయం చేశారో లేదో నాకూ ఇప్పుడు జ్ఞాపకం లేదు; పాపం ఒక మిత్రుడుండేవాడు ఆ పిక్చర్కి అసిస్టెంట్ డైరెక్టరుగా. ఆయన ఇప్పుడు లేడు" అన్నాడు జ్ఞాన్ విషాదంగా.

"ఆ పిక్చరు డైరెక్టరు కూడా లేడు" అంటూ వహీదా, ప్రవేశిస్తున్న రాజేష్ చెయ్యి పుచ్చుకుని "హాయ్ రాజేష్" అంటూ గుంపులోకి వెళ్ళిపోయింది విద్యుత్తులా...

బాటిల్స్, సోడాలు, ఐస్ బక్కెట్, వాటర్‌జగ్ వున్న ట్రే పట్టుకుని డ్రెస్ వేసుకున్న పొడుగాటి నౌకర్ వెంటనే ప్రత్యక్షమయ్యాడు. "యస్ మేమ్" అంటూ కీర్తి కృష్ణల ముందు తలవంచాడు. కీర్తి "బీఫ్ ఈటర్ డార్ ఫ్రెష్ లైం విత్ సం సోడా" అంది; మళ్ళీ బతిమాలుతున్న స్వరంలో "ప్లీజ్ పుట్ ఎ ఫ్యూ డ్రాప్స్ ఆఫ్ బిట్టర్స్." కృష్ణ వైపు చూశాడు.

"ఈజిట్ బ్లాక్ లేబిల్?"

"యస్ మేమ్"

"రెడ్, స్కాచ్ ఎండ్ క్యూబ్స్" -కృష్ణ...

కుబేర్ జ్ఞాన్లు స్కాచ్ సోడా మిశ్రమాలు పుచ్చుకున్నారు. రెండు మూడు ఐస ముక్కలు వేసుకున్నారు.

ఇంతలో ముగ్గురు జ్ఞాన్ని సమీపించారు. మోటు వ్యక్తులు. ఒకరి ముఖాన దళసరి కళ్ళద్దాలున్నాయి. ముగ్గురూ మామూలు ట్రౌజర్లు, బూట్లు, తెల్లటి స్లాక్ షర్టులు వేసుకొని వున్నారు. కళ్ళజోడతను చాలా క్యాజువల్‌గా జ్ఞాన్ని అడిగాడు, "మీరు హైదరాబాదు నుంచి వచ్చారా" జ్ఞాన్ తక్కున "హైద్రాబాద్? నో ఐ స్టే ఇన్ బొంబే" అన్నాడు. కుబేర్, కృష్ణ, కీర్తి ఆశ్చర్యపోయారు. కానీ మౌనంగా వున్నారు ఏమిటో అని. కీర్తి ఏదో వుందని గ్రహించింది.

"మిమ్మల్ని హైదరాబాద్‌లో చూసినట్లనిపిస్తే అడిగాను" అన్నాడు కళ్ళజోడతను.

"అయాం సారీ. మరొకసారి చెప్తాను మీకు. మాది అసలు భోపాల్. ఇక్కడ నేను ఇన్‌కంటాక్స్ ఆఫీసు ఫిఫ్త్ సర్కిల్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్నాను" అన్నాడు తీవిగా జ్ఞాన్. కుబేర్ వైపు తిరిగి "సిగరెట్" అన్నాడు. కుబేర్ సిగరెట్టిచ్చి అంటించాడు. కళ్ళజోడతనిలో కొంతమార్పు కనిపించింది.

"మేము హైదరాబాదు నుంచి వచ్చిన ఒక ఫ్రెండు కోసం వెతుకుతున్నాం. ఆయన ఇక్కడ పార్టీలో వున్నాడని తెలిస్తే వచ్చాము"

"ఆయన పేరు"

"జ్ఞానేంద్రకుమార్ మిశ్ర" -కళ్ళజోడు

"మీకెట్లా తెలుసు ఆయన ఇక్కడున్నాడని" -జ్ఞాన్

"కొలాబాలో ఆయన బ్రదరిన్లా ఇంట్లో సర్వెంట్స్ చెప్పారు" అన్నాడు కళ్ళజోడు.

"జ్ఞానేంద్రజీని నాకు ఇందాక ఎవరో పరిచయం చేశారు. వెల్నోన్ ఆర్టిస్ట్ అని"

"యస్ ఎగ్జాక్ట్లీ"

"కొంచెంసేపు ఇక్కడే వున్నాడు. కానీ మరో పార్టీ వుందని వాళ్ళందరూ వెళ్ళిపోయారు."

"ఆ పార్టీ ఎక్కడ"

"ఏమో"... వాళ్ళు ఆ గుంపులో కలిసిపోయారు. జ్ఞాన్ వాక్ చేస్తూనే వున్నాడు.

కీర్తి, కుబేర్ని తృష్ణని చూసి చెప్పింది. "కుబేర్! దుర దృష్టవశాత్తున జ్ఞాన్ ఒక పోలీసు చిక్కుల్లో ఇరుక్కున్నాడు. సీరియస్ విషయం మాత్రం కాదు. అంటే క్రయింకాదు. కానీ వాళ్ళకి వెంటనే దొరికితే అతన్ని హైదరాబాద్ తీసుకుపోతారు. మేమూ వెళ్ళాలి. పెద్ద గొడవలో ఇరుక్కుపోతాము. వచ్చేవేళ చీఫ్ మినిస్టర్ని కాంటాక్ట్ చేయిద్దామని ఉదయం ట్రయ్ చేశా. కుష్మీర్ వెళ్ళాడని ఒక పది రోజులు అక్కడే వుంటాడని సెక్రెటరీ ముకుంద్‌లాల్ చెప్పాడు."

"మనమే వాళ్ళతో ఎందుకు డైరెక్టుగా డీల్ చెయ్యకూడదు. ఇలా అవాయిడ్ చెయ్యడం నాకు నచ్చదు" అన్నాడు కుబేర్.

"నో ఫర్ గాడ్సేక్ కుబేర్, తొందర పడొద్దు. నీకు దాని ఇంప్లికేషన్స్ తెలీదు"

"బట్ యూ మస్ట్ డూ సంథింగ్"

"నేను చెప్పింది చెయ్ చాలు. మీ సర్వెంట్స్ పట్టి ఇడియట్స్. ఇలాగయితే మిమ్మల్ని ఏదో ఒక ప్రమాదంలో ఇరికిస్తారు. ఏ ఇన్ఫర్మేషనూ ఎవరడిగినా మాకు తెలీదనే చెప్పాలి వాళ్ళు. ఇది నీవు వాళ్ళకు రేపే ఖచ్చితంగా చెప్పు. అసలు కథ తర్వాత చెప్తా... నౌ లెట్ అజ్ రిలాక్స్"

"జీజాజీ భలేగా ఏక్టు చేశారు. ఈ సినిమా వాళ్ళెవరూ పనికిరారు జీజాజీ ముందు" బావగార్ని చూసి అంది తృష్ణ నవ్వుతూ, ఆ సీన్ని ఎంజాయ్ చేస్తూ జ్ఞాన్ నవ్వుతున్నాడు.

"జీజాజీకి బాగా తెలిసిన వ్యక్తి ఇక్కడ ఎవరో వున్నారన్నావు ఇందాక- ఇప్పుడు చెప్పరాదూ ఆ వ్యక్తి ఎవరో" అంది తృష్ణ కుతూహలం బరువు కింద కుంగిపోతూ.

"అదుగో చూడు" అంటూ దూరాన ఒక టేబిల్ దగ్గర కూర్చుని ఒక మిత్రుడితో మాట్లాడుతూ బహుశా మారివానా సిగరెట్ పీలుస్తున్న ఒకావిడ్ని చూపించింది.

"అరే స్మాక్ సముద్రంలో మారివానా మీద ఈదులోంది ఆవిడ!" అంది తన జాక్వెలిన్ కెన్నడీ పెదవుల మధ్య దంతాలు నక్షత్రాల్లా మెరుస్తూ వుండగా, తృష్ణ.

"మారివానా ఆవిడ లైఫ్ బెల్టు కాబోలు ఈ సినిమా సముద్రాల్లో" అన్నాడు కుబేర్.

"ఆమె కాలినడక బాటసారేమీ కాదు. ఆమె టాప్ మోస్ట్ హీరోయిన్ గా వున్నప్పుడు మనం భూగోళమూ చరిత్ర చదువుకుంటూ వుండేవాళ్ళం" అంది కీర్తి.

"అంటే అప్పుడు వ్యాట్ 69 మీద ప్రయాణం చేసేదా" కుబేర్

"ఎక్స్‌పెన్సివ్ వ్యాట్ ఇప్పుడు చాలా ఓల్డ్ ఫ్యాషన్డ్" అంది తృష్ణ.

"షటప్. ఇప్పుడు ఆవిడ చంద్రమండలం చేరిన వ్యక్తి. రండి పరిచయం చేస్తా" అంటూ కీర్తి ఆ సుదూర వ్యక్తి టేబిల్ దగ్గరికి తీసికెళ్లింది.

"అంటే ఆడ రూపంలో వున్న ఆర్మ్‌స్ట్రాంగ్ అన్నమాట" అంటూ నవ్వాడు కుబేర్ దారిలో నడుస్తూ.

దారిలో తృష్ణ సంజీవ్‌దేవ్‌ని చూసి "హాయ్ సంజూ" అంటూ వెళ్ళిపోబోయింది. సంజీవ్ ఆవిడ్ని చెయ్యి పుచ్చుకుని ఆపాడు. కుబేర్ కూడా ఆగాడు. వాళ్ళు ముగ్గురూ కొంత సన్నిహితులు, పార్టీల్లో కలిసే వాళ్ళు, ప్రయివేటుగా కలిసే వాళ్ళు, సమాన ఆసక్తులు చాలా వున్నాయి.

కీర్తి జ్ఞాన్‌లు తన టేబిల్ సమీపిస్తూ వుండడం చూసి ఆ వ్యక్తి లేచింది. ఆమె స్నేహితుడు కూడా లేచాడు. ఆదాబ్ అంటూ కీర్తికి వంగి సలాం చేశారు. చాలా మధుర వినయంతో కూర్చోమని ఆహ్వానించారు. "ఎలా వున్నారు" అని జ్ఞాన్‌ని కోమల స్వరంతో అడిగింది ఆవిడ.

"బాగానే వున్నాను" అన్నాడు ఆశ్చర్యంతో - ఆమె గుర్తుపట్టినందుకు.

"బొంబేకి ఎప్పుడొచ్చారు" అంది కీర్తిని చూస్తూ.

"సోమవారంనాడు" అంది కీర్తి.

బి.ఎస్.భాషితాలు



ఆత్మ ధైర్యం

కష్టాల కడలిలో కన్నీళ్ళు త్రాగడం నేర్చుకో
నిరాశ నిస్పృహల నివారణకు ఆత్మధైర్యం
పెంచుకో
యీ ప్రపంచంలో కొంతకాలం
బ్రతకాలనుకుంటే
ప్రాణభీతిని విడిచి ప్రతి నిమిషం
ప్రపంచంతో పోరాడటం నేర్చుకో.

జీవిత రహదారిలో

నీవొకనాడు నా కింత అన్యాయం
చేస్తావని కలలో కూడా వూహించలేదు
ఏకాకిని చేసి నన్నిలా జీవిత రహదారిలో
అకస్మాత్తుగా వెళ్ళిపోతావనుకోలేదు.





మహోవ్యథ

ఎన్ని రోజుల నుండి త్రాగుతున్నాను
ఎన్ని సీసాలు ఖాళీ చేసాను
నా పిచ్చిగానీ
త్రాగితేపోయేదా యీ మహోవ్యథ?

—వాస్తుశిల్పి బి.ఎస్. రెడ్డి

"పోయినసారి తాజ్‌లో కలిసినప్పుడు ఒక సాయంకాలం మా యింట్లో గడుపు దామనుకున్నాము" అని ఊరుకుంది. హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి సిల్వర్ బాక్సు తీసి అందులో నుంచి ఒక చిన్న సిగరెట్టు తీసి పెదవుల మధ్య వుంచుకుంది చిగుళ్ళలాంటి అందమైన తర్జనీ మధ్యమాంగుళులలో ... ఫరూక్ ఛట్ లైటర్ వెలిగించి అందిచ్చాడు. కళ్ళు మూసుకుని ఒక్క దమ్ము గుండెల్నిండా పీల్చుకుంది. సిగరెట్ దూరంగా తీసి వేళ్ళ మధ్య నిలిపి ముక్కుల్లో నుంచి పెదవుల్లో నుంచి పొగ వదిలింది. విశాల నేత్రాలు కొంచెంగా తెరిచి షోకుగా ఖాన్‌ని చూసింది. ఖాన్ ఆశ్చర్యమగ్నుడై పోయాడు.

"చెప్పండి ఎప్పుడు కలుద్దాం. ఈసారి తప్పకుండా వస్తాము" అంది కీర్తి.

"అలాగే అంటారు. ఎప్పుడూ బిజీగా వుంటారు. స్నేహితులుగా పార్టీలూ మీరు తప్పించుకోలేరు" అంది మరో దమ్ము పీల్చి మెల్లగా పొగ వలయాలు వదులుతూ. మారి వానా తైల బిందువుల్లో తడిపిన టొబాకో విడిచే ఘాటయిన మాదక పరిమళం వ్యాపిస్తోంది. దగ్గర లైటు చుట్టూ మూగిన రెక్కల పురుగులు ఆ పొగ వలయాల్లో మూర్ఛపోతున్నాయి.

"నా కంటే ఖాన్‌కు మిమ్మల్ని కలవాలనేది ఒక మహా స్వప్నం. వెనకటిసారి తాజ్ నుంచి వెడుతూ మిమ్మల్ని కలిసిన తర్వాత దారిపొడుగునా కార్లో మీరు డాన్స్‌లో పాడిన పాటలు, ఇంకా ఏవేవో మీ పాటలే పాడుతూనే వున్నాడు ఒబెరాయ్ చేరేవరకూ. ఆ రాత్రి బ్లాక్ లేబెల్ సువాసన కలిసిన అతని మాటలన్నీ మీ సౌందర్యానికి పూచిన పూలే అనుకోండి" అంది కీర్తి నవ్వుతూ.

"ఏ క్యాహై, డోంటాక్ నాన్సెన్స్ కీర్తీ" అన్నాడు ఖాన్ కించిత్తు అభినయిస్తూ మర్యాద కోసం.

"ఇప్పుడు ఇంకా నాలో ఏ సౌందర్యముంది గనక!" అంది ఆవిడ జీవం లేని నవ్వుతో.

"అదేమిటండీ, మీరు చరిత్ర సృష్టించారు. మీ సౌందర్యం చరిత్రలో లీనమై పోయింది. ఒక తరాన్ని కళాత్మక మాయాజాలంలో ప్రభావితం చేసింది" అన్నాడు ఖాన్ ఫీలింగ్‌తో.

దూరాన్నించి కృష్ణ మధ్య మధ్య దీర్ఘంగా ఈ టేబిల్ వైపు చూస్తూనే వుంది. సంజీవ్ ఆమె చేయి ఎంత నిమురుతున్నా ఆమె దృష్టి లైట్‌హౌస్ కాంతి కిరణ బాహువులా తీవ్రంగా తిరుగుతోంది నాలుగు దిక్కులా— టేబిల్ దిక్కున మరింత తీవ్రంగా. కీర్తితో మాట్లాడుతున్న మహిళామూర్తి మధ్యమ వయస్కురాలు. శరీర మంతా ఆభరణాలతో ఆచ్ఛాదితం అయి వుంది. బంగారు కాంతుల్లో స్వర్ణ కాంతుల్లో ఆమె మునిగిపోయినట్లుంది. నల్లటి మేలి ముసుగు కింద పాపట మీదుగా శిరిపోరులాంటి ఒక రత్నాల పట్టా వెనక్కిపోతోంది. ముందు ముఖం మీద దాన్నంటుకుని వాన చినుకుల్లాంటి ముత్యాలు చుట్టూ కదులుతున్న పతకం ఒకటి వేలాడుతోంది. భుజాలు దాటని ఆవిడ జాకెట్టు ఎన్ని మాంసపు లోయల్ని సౌందర్య శిఖరాల్ని గోప్యం చెయ్యడానికి ప్రయత్నిస్తోందో రహస్యమైన ఒక్క కన్నుకే తెలుసు. [illegible] మీద వెడల్పయిన రత్నాల కడియాలు, తామర మొగ్గల్లాంటి వేళ్ళ చుట్టూ రోస్‌ఎల్లియా గుచ్ఛాల్లాంటి మాణిక్యాల గాజుల గుంపులు, కంఠాన్ని కౌగలించుకుని [illegible]మాలుకుంటున్నట్లు వేలాడుతున్న బసరా ముత్యాల ఊదా రంగు హారం మూడు పేటలు - ఇన్ని ఆభరణాలు ఈ రోజుల్లో మెట్రోపాలిటన్ నగరాల్లో ఎవరూ ధరించరు. ఒకటి రెండు కూడా ఎబ్బెట్టుగానే అనిపిస్తాయి. కానీ ఈవిడలో అవి అలా అనిపించడం లేదు. దేశం వదిలేసిన చరిత్ర పేజీల్లో నుంచి బయటకొచ్చి టేబిల్ ముందు కూర్చున్నట్లున్నది. అగరొత్తులు, కర్పూరం వెలుగుతున్నప్పుడు భావాలు గత శతాబ్దాల్లో పడి దొర్లుకుంటూ దేవాలయాల్లోకి వెళ్ళి స్తంభాల మీద చెక్కిన శిల్పాల్లో లీనమైపోయినట్లుంటుంది. బరువుగా మధురభక్తి కందరాల్లో ఒళ్ళు విరుచుకుంటుంది. మాధుర్యం అగ్నిలా శరీరం అంతా వ్యాపిస్తుంది. మనస్సు కోమల పుష్పంగా మారిపోయింది.


(సశేషం)

సెక్స్‌లోని ఎక్స్‌కర్థం తీస్తూ కలం పట్టిన శేషేంద్రజాలం

శ్రీయుత్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



ఒక్కసారి లైట్లు పోయాయి. అంధకారంలో అందరి గొంతులు లేచాయి. గొంతుల కోలాహలంలో ఒక గొంతు బిగ్గరగా అరుస్తూ ప్రకటిస్తోంది. "భాయి భూపేంద్ర, అహ్మద్ ఫరాజ్ అషార్లు రెండు మూడు వినిపిస్తాడు. ఇదిగో వినండి ఆయన మధుర స్వరం"

ఆకాశంలో నక్షత్రాలన్నీ ఒక్కసారి పరుగెత్తుకొచ్చినట్లు కనిపించాయి. జ్ఞాన్ ఆకాశం కేసి చూస్తున్నాడు. "రేపో ఎల్లుండో మీరు తప్పక రావాలి" అంది ఆవిడ. పరధ్యానంలో జ్ఞాన్ వినలేదు. ఆమె స్నేహితుడు ఫరూక్ "జ్ఞాన్‌జీ, కుఛ్ రహే, ఆప్ భూల్నా నహీ? కల్ ఇంతెజార్ కరేంగే ఆప్ కే లియే - క్యా కీర్తీజీ" అంటున్నాడు. ఆవిడ లేచింది. విలాసంగా చెవుల్నించి వజ్రాల పూలు తీసింది. హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టింది. అందులో మంచి రూబీ డ్రాప్స్ తీసి చెవులకు పెట్టుకుంది చిరునవ్వు నవ్వుతూ.

భూపేంద్ర స్వరం ఇంద్రజాలంలా వ్యాపించింది.

"మస్తాన పియే జాయుమే మస్తాన పియేజా
హై మానతా క్యా శౌక్ హై మైఖానా పియేజా
హర్‌గర్దిషే హై జాంగమే సాకీ సె అయ్యాం
అయ్ దిల్ నా కాము హాకీ మాన పియేజా


సమీపంలోనే అధరాలు అధరాలు కలుసుకుంటున్న చప్పుడు వినిపించింది. మొదట దాడి చేసిన అరేబియా సముద్రపు ఓజోన్ వాసన ఎక్కడ ఎగిరిపోయిందో, వివిధ గుంపు మోసుకొచ్చిన పర్ఫ్యూం పరిమళాల్లో గాలులు గిలగిలా కొట్టుకుంటున్నాయి. డ్యూరోమా, మార్సల్ రోషా, చార్ల్స్ జోర్డే, ముస్టాష్, వెటివేర్, ఒపే, ఆపంభ్యా కాలోన్లు వచ్చి వాయువుల పైట కొంగులకు ముట్టుకుంటున్నాయి. ఇంద్రియాల మీద కుట్ర చేస్తున్నాయి. భూపేంద్ర సంగీతం రాత్రిని ద్రవీకరిస్తోంది.

"కిస్మత్ కీ బస్తీ మె హై మస్తీహుసె హస్తీ
దీవాన బన్ జార్ బాదిలె దీవాన పియేజా
మైఖానెమెకె హంగామె హై. కుఛ్ దేర్ కె మెహమా
హై సుభో తరీ లా తరే దీవాన పియేజా -

"ఓ మైగాడ్" అని ఎవరో కేకవేశారు. చద్దాజీ చద్దాజీ అంటూ అందరూ అటువైపు గబగబా వెళుతున్నారు. గబుక్కున లైట్లు వచ్చాయి. జ్ఞాన్, కీర్తి లేచారు. కుబేర్, తృష్ణ ఆ గుంపులో కనబడలేదు. ఏమిటి ఏం జరిగింది అంటూ జ్ఞాన్ అడుగుతున్నాడు. మంగల్ చద్దా హార్ట్ అటాక్‌తో పడిపోయాడు. దిల్ కా దౌరా, దిల్ కా దౌరా అంటూ కేకలేస్తున్నారు కొందరు. ఎవరాయన అంది కీర్తి. జ్ఞాన్, కీర్తి మెల్లమెల్లగా గుంపు తప్పించుకుంటూ గేట్ వేపు నడుస్తున్నారు. తృష్ణ, కుబేర్ వీళ్ళ కోసం అక్కడ నుల్చొని వున్నారు. అందరూ కలిసి గేట్ బయటపడ్డారు. కారు వెళ్ళిపోతోంది. చద్దాజీ ఎవరని కీర్తి అడిగింది కుబేర్‌ని.

"అతనొక పెద్ద ప్రొడ్యూసర్."

"మొదటి సారేనా హార్టు?"



జరిగిన కథ

పోలీసు పహరా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భామా'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న జ్ఞాన్ రాత్రికి రాత్రి కీర్తితో పాటు బొంబాయి చేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, తృష్ణ, కుబేర్‌లతో ఒక పార్టీకి వెళ్ళిన జ్ఞాన్ మఫ్టీలో ఎదురైన పోలీసుల్ని బుకాయించి తప్పించుకున్నాడు.

(ఇక చదవండి)

"పాప పాపం" కొంచెంసేపు మౌనంగా వుండి కుబేర్ మళ్ళీ, "నిన్ననే అతని [illegible] రిలీజయింది. రిపోర్ట్సు చాలా నిరుత్సాహంగా వచ్చాయి. ఇవాళ పికప్ అవుతుందేమో అనుకున్నారు. ఇవాళ మరీ బ్యాడ్‌గా వున్నాయట. బహుశా అదే [illegible] కారణం" అన్నాడు.

"పెద్ద ప్రొడ్యూసరు గదా. ఒక్క ఫెయిల్యూర్‌కే ఇలా అయిపోయాడేం" అంది కృ.

"అప్పులు కూడా పెరిగిపోయాయి. తెలుసుగా భద్దా కొంచెం కవి కూడా. ఇవాళ [illegible] ఉదయమే పట్టుకొచ్చాడు అహ్మద్ ఫరాజ్ గజల్స్ పాడించడానికి."


కొంచెం మౌనం తర్వాత కృష్ణ అడిగింది; "అయితే ఏమంటావ్?"

"కవి కవిగానే వుండాలి. కానీ మన భద్దా పాపం ప్రొడ్యూసరయ్యాడు. తర్వాత మొదటి పిక్చర్లో పాటలు రాశాడు. రెండో పిక్చర్లో మాటలు కూడా రాశాడు. ఇంకేం కావాలి. పాటలు రాసినప్పుడే అనుకున్నారు ఇది మంచి లక్షణం కాదని."

"నిజమే పాపం. కవులు బిజినెస్‌లో వేలు కాల్చుకుంటే ఇలాగే వుంటుంది."

"ఆవిడ రేపు సాయంకాలం మనల్ని రమ్మంది జ్ఞాపకముందా" అన్నాడు జ్ఞాన్ కీర్తితో. జ్ఞాన్, కీర్తి కృష్ణ వెనకసీట్లో కూర్చొని వున్నారు. కుబేర్ డ్రైవర్ పక్కన ...

"రేపెలా వీలవుతుంది" అని కృష్ణే అంది.



"ఏం?" జ్హాన్.

"విల్లింగ్డన్ క్లబ్‌లో మా పార్టీ వుంది" తృష్ణ.

"జ్హాన్ మయిందు ఎప్పుడూ తను వున్నచోట వుండదు. అతను ఒకచోట వుంటే అది మరోచోట వుంటుంది" అంది కీర్తి.

"ఏయ్ కీర్తి. నీకు ఇది తెలిసి వుంటే రేపు రాలేనని అక్కడే చెప్పాల్సింది. ఎందుకూరుకున్నావ్."

"డోంట్వర్రీ. రేపు ఉదయం టెలిఫోన్ చేసి చెప్తాలే" అంది కీర్తి.

కారు ఒబెరాయ్ ముందు ఆగింది. జ్హాన్, కీర్తి దిగారు.

"బై జీజీ" అంది తృష్ణ కీర్తితో.

"బై, బై" అన్నాడు జ్హాన్.

"బై బై" అంటూ కారు వెళ్ళిపోయింది.

తెల్లవారుజామున వాళ్ళగింటికి టెలిఫోన్ మోగింది. రిసెప్షన్ "మేడమ్ [illegible] పోలీస్ ఆఫీసర్స్ ఫ్రం హైదరాబాద్- మిమ్మల్ని చూడాలంటున్నారు." కీర్తి [illegible] పడింది. జ్హాన్‌కు ఏమీ తోచలేదు. ఒక్క సెకండు ఆలోచించి, "రమ్మని చెప్పు. [illegible] మూడో లిఫ్టులో మంచి లాంజిలోకి వెళ్లిపోతాను. వాళ్ళను మనం మాటాను [illegible] లాంజి నుంచి వాచ్‌చేసి వాళ్ళు వెళ్ళిపోయాక వస్తాను. నీవు మాత్రం ఒక్కదానివే వున్నావనీ, నేను బిజినెస్ పని మీద ఆగ్రా వెళ్ళానని, వారం రోజుల తర్వాత రావచ్చని చెప్పు. రేపు చెక్‌ఔట్ చేసి పిన్నటింటికి వెళ్ళిపోతున్నానని చెప్పు. అయాం గోయింగ్" అంటూ జ్హాన్ వెళ్లి పోయాడు.

పోలీసులు గదిలోకి రానే వచ్చారు. "హి మస్ట్ కం విత్ అజ్ నౌ. మేము [illegible] బయల్దేరే మినార్ ఎక్స్‌ప్రెస్‌లో సీట్స్ రిజర్వు చేశాము. అలా మా దగ్గర రిపోర్టు చేయకుండా పారిపోవడం చాలా సీరియస్ అఫెన్స్. మేము ఇంటరాగేట్ చెయ్యాల్సి ఉంది."

"ప్లీజ్ సిడ్డౌన్".

"నో, వుయ్ హ్యావ్ నో టయిం"

"ఆరే కూర్చోండి. ఆయన ఇక్కడ లేడు; ఆగ్రా వెళ్ళాడు బిజినెస్ మీద. కావలిస్తే మీ ఐ.జి.పి.తో మాట్లాడుతాను" "మీరెవరితో అయినా మాట్లాడుకోండి. మా డ్యూటీ మేం చెయ్యక పోతే మా ఉద్యోగాలు పోతాయి. మా రిస్తారా" "వై ఆర్ యూ సో రూడ్. బి పొలైట్. జ్హాన్ ఇక్కడ లేడు చూస్తున్నారా" అని కీర్తి గట్టిగా చెప్పేసరికి ఏమనుకున్నారో ఆ ముగ్గురూ కూర్చున్నారు.

కీర్తి వాళ్ళు టీలు వెంటనే కావాలని రూం సర్వీస్‌కి టెలిఫోన్ చేసింది. ఆర్డరు చెప్పింది.

"మేడం రిసెప్షన్‌లో మీరు మీ భర్తతో కూడా వున్నట్టు రాసి వుంది."

"వచ్చినప్పుడు అలాగే వచ్చాము డైరెక్టుగా మా చెల్లెలి ఇంటికి వెళ్ళి వాళ్ళకి ఇబ్బంది కలిగించకుండా [illegible]ందు ఇక్కడ దిగి ఒక రోజు జాలీగా గడిపి రేపు వెడదామనుకున్నాం."

"మీ హస్బెండు ఆగ్రా నుంచి ఎప్పుడొస్తారు."

"మేబీ ఎ వీక్ ఆర్ సో"

"కరెక్టుగా తెలీదా"

"అది బిజినెస్ పని. ఎప్పుడు తెముల్తుందో ముందే ఎలా తెలుస్తుంది"

"ఒక్కటి మాత్రం మీరు చెయ్యాలి"

"చెప్పండి"

"యువార్ ఎడ్యుకేటెడ్ పీపుల్. మీకు పబ్లిక్ రెస్పాన్సిబిలిటీస్ ఏమిటో తెలుసు"

"ఏమిటండి"

"మీ హస్బెండు రాగానే అతను కొలాబా పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ చేయాలి. మీరు ఈ నోటీసు తీసుకోండి" అని ఒక చిన్న నోటీసు బుక్కులో ఏదో ఫిలప్ చేసి పై కాగితం చింపి ఆమె చేత సంతకం చెయ్యమన్నాడు.

"హౌ కెన్ యూ ఫోర్స్ మీ లైక్ దిస్. నేను స్త్రీని. ఒంటరిగా వున్నాను"

"మేమేం చేస్తున్నాం మేడం. మేము లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేసే



డాక్టర్ రామమూర్తికి రాజాలక్ష్మి అవార్డు

SRI RAJA LAKSHMI FOUNDATION
శ్రీ రాజా లక్ష్మీ ఫౌండేషన్

అంతర్జాతీయ స్థాయిలో న్యూరో సర్జన్‌గా ప్రసిద్ధికెక్కిన ప్రొఫెసర్ బి.రామమూర్తికి 1987 సంవత్సరానికి శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారి రాజా-లక్ష్మి అవార్డు లభించింది. ఈ అవార్డు కింద 20 వేల రూపాయిల నగదును, ప్రశంసాపత్రాన్ని ఈ ఏడాది నవంబర్ 19న మద్రాసులో జరిగే సభలో ప్రొఫెసర్ రామమూర్తికి ప్రదానం చేస్తారు. డాక్టర్ రామమూర్తిని ఈ అవార్డు గ్రహీతగా అమెరికా కూడా పంపిస్తారు.

ప్రొఫెసర్ బి.రామమూర్తి న్యూరో సర్జన్. తొమ్మిదవ న్యూరోలాజికల్ సర్జరీ అంతర్జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు. ఆయన న్యూరో సర్జన్‌గా అనేక విజయాలు సాధించి ప్రసిద్ధికెక్కారు. ఈ రంగంలో ఆయనకు దేశ, విదేశాలలోని సంస్థలతో సాన్నిహిత్యం వుంది. భారత ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్', 'ఆనరబుల్ బ్రిగేడియర్' బిరుదులిచ్చి సత్కరించింది. డాక్టర్ రామమూర్తి ధన్వంతరి అవార్డు కూడా పొందారు. సాహిత్యం, లలితకళలు, వైజ్ఞానిక శాస్త్రాలను ప్రోత్సహించే ఉద్దేశంతో 1979లో మద్రాసు నుంచి శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారు శ్రీ రాజా-లక్ష్మి అవార్డును ఏర్పాటుచేశారు. ఈ రంగంలో నిష్ణాతులైన ప్రముఖ వ్యక్తులను ఎంపికచేసి ప్రతి ఏడాది ఒకరిని సత్కరిస్తుంటారు. మద్రాసుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ పి.వి.రమణయ్య రాజా ఈ అవార్డు నెలకొల్పిన శ్రీ రాజా-లక్ష్మి ఫౌండేషన్‌కు మేనేజింగ్ ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు.

శ్యం. మీరు ఒంటరిగా వున్నా మామూలుగా మీకు ఎలాంటి భయమూలేదు. మీరు ఈ వేళను వట్టి వహారం తీసుకోవాలి.

"మేము వట్టి విరుద్ధంగా ఏమీ చెయ్యడం లేదు!"

నవ్వులు వచ్చాయి. తెల్లవారు లేంది. అందరూ లేచి లాగారు.

"ఈ రోజుగా మేముకూడా మిమ్మల్ని విజిట్ చేస్తూ వుంటాము" అంటూ వెళ్ళారు.

3

కళ్ళు మెల్లగా తెరిచాడు జ్ఞాన్. ఒక్కసారి ప్రభాత కాంతి గదిలోకి వచ్చేసింది. కాంతి చూడలేక కళ్ళు నులుముకుంటూ "ప్లీజ్ బంద్ కరోనా" అంటూ కీర్తి పక్కలో అటు వైపుకు పొర్లింది.

"తొమ్మిది గంటలయింది. బయట ఎంత అందంగా వుందో అరేబియా సముద్రం. లేవరా కీర్తి. ప్లీజ్ వేక్ అప్ స్వీట్... నువ్వు చూడాలి." కీర్తి పొమరింతనంగా తొలగిస్తూ లేచింది. "ఒబెరాయ్ సముద్రంలో ఒంటి స్తంభం మేడలా వుంటుంది. కింది రోడ్డు కనిపించడం లేదు. నేరుగా మనం సముద్రంలో వున్నట్టుంది. వాట్ బ్యూటీ!" అన్నాడు జ్ఞాన్.

"మనం ఇరవై తొమ్మిదో అంతస్తులో వున్నాం తెలుసా" అంటూ గొణిగింది కీర్తి పక్కలో నుంచే.

"అరే థ్రిల్ అవేనా. అసలు సముద్రం కూడా ఎలాగే ఇప్పుడే నిద్ర లేస్తున్నట్టుంది చూడు." టాప్ మాత్రమే వుంది, పైజమా లేదు, లేచి వచ్చింది. ఆమె తొ వర్ణం పూర్వపు రాజవంశ మహల్లో వుండే ఏనుగు దంతపు బొమ్మంలా. పూర్తి శ్వేత వర్ణమూ కాదు, పూర్తి పీత వర్ణమూ కాదు. లేపొన్న రొదలు వచ్చి కింది లేవట్లో అలవి మాపులు జారిపడుతూ లేస్తూ నముప నిలి పాదరిళ్ళ మీద నిలుస్తూ వున్నాయి.

దగ్గరకు రానావే లక్ష్మ వస్త్రంగా వున్న కీర్తిని కౌగిట్లో పొదివి పట్టుకున్నాడు. ఆమె మెత్తని స్తన రాశిని తన వక్షస్సుకు హత్తుకుంటూ ఆమె పెదవుల్ని పెదవులతో గట్టిగా మూసివేశాడు. పనస తొన లాంటి ఆమె ముక్కుని మునిపంటితో కొరికాడు. ఒక్క నిమిషం సముద్రాన్ని మూసింది జ్ఞాన్ కౌగిట్లో కొమ్మల్లో పువ్వులా వున్న కీర్తి.

"అరే నైన్ ఓ క్లాక్. ఏ క్షణంలోనైనా కాఫీ వస్తుంది" అంటూ కౌగిలి సడలించుకుని కీర్తి బాత్ రూంలోకి వెళ్ళి పోయింది...... జ్ఞాన్ బ్రష్ చేసుకుని బయటి కొచ్చేసరికి కీర్తి కాఫీ కలుపుతోంది. కాఫీ పుచ్చుకుంటూ పేపరు తిరగేస్తూ కూర్చున్నాడు జ్ఞాన్. తృష్ణ పంపించిన అమెరికన్ మేగజేన్లు తిప్పుతోంది కీర్తి. టెలిఫోన్ మోగింది.

"హాయ్ జీజీ" అంటూ తృష్ణ గొంతు వినబడింది. (జీజీ-అక్కయ్య)

హాయ్ తృష్ణా డార్లింగ్. హైవే హో. కుబేర్ ఆఫీసుకి వెళ్ళాడా"

"ఎస్. ఇవాళ ఏనివర్సరీ జ్ఞాపక ముందా"

"అఫ్ కోర్స్- మధ్యాహ్నం మరయూ ఇంటికెడుతున్నాం"

"కారు పంపనా"

"అక్కర్లేదు. హబీబ్ వచ్చి తీసుకెడుతాడు"

"చాలా రోజులయింది కదూ నీవూ, మరయూ కలిసి. జీజాజీ ఇక్కడా హబీబ్ ను అంపి పంపేసి. ఒకే టెంపరమెంటు వాళ్ళిద్దరిదీ"

"ఒకరు రైటరు, ఒకరు పెయింటరు"

"కానీ ఒకే శతాబ్దం పాలు తాగుతున్న శిశువులు"

"శిశువులన్న మాట మాత్రం కరెక్టు" అంటూ నవ్వింది కీర్తి.

"అరే ఏమిటి నవ్వుతున్నావ్" అన్నాడు పేపర్లో నుంచి తలెత్తి జ్ఞాన్

"ఏమీ లేదు డార్లింగ్, పేపర్లో మునిగిపో, నే చెందు చెప్పే"

తృష్ణ తెగ నవ్వుతోంది టెలిఫోన్‌కు అవతలి వైపు. "ఎక్స్‌క్యూజ్ మీ" అని టెలిఫోన్ పక్కన పెట్టి కీర్తి బాత్‌రూంలోకి వెళ్ళి టబ్‌లో నీళ్ళు పడిపి పెట్టింది. హాట్ అండ్ కోల్డ్ రెండూ... రూంబాయ్ వచ్చి బెడ్డు చేస్తున్నాడు (క్షణంగా పక్క అరేంజ్ చేస్తున్నాడు)

"జర్నీ గురించి మాట్లాడుతుందా ఏదో చెప్పవచ్చా" అంది తృష్ణ

"నో- ఏమీ మాట్లాడదు" కీర్తి

"నువ్వు వాళ్ళ ఉత్తరాలు మోసేదానివి జ్ఞాపకముందా"

"అప్పట్లో తృష్ణ ఇవ్వాళ వాడు చాలా ఎంబెరాసింగ్‌గా వుంటుందేమో"

"ఏం"

"జుల్ఫీని ఉరితీసేశారట సరా! ఇవాళ పేపర్లో వచ్చింది.

"తృష్ణ. ఇటీజ్ వాట్ ఎ జోక్! మనకు జుల్ఫీ కావచ్చు కానీ పాకిస్తానుకు ...కర్ అలీ భుట్టో ఒక మహాశక్తి. ఈ వార్తకు ఎలా రియాక్టవుతుందో పాపం మరయా"

"అంత ఫీలింగ్ వుంటుందంటావా మరయాకు ఇన్నేళ్ళ తర్వాత."

"ఏమో"

"కమాన్ జీజీ- ఫార్టీస్‌లో మాట- సుమారు ముప్పయేళ్ళాయి వుంటుంది. ఇద్దరు కొడుకులు బాగా ఎదిగినవాళ్ళు. అమెరికాలో వున్నవాడికి వచ్చే ఏడు పెళ్ళి చెయ్య నిర్ణయించారు. నీకు చెప్పిందా."

"హాఁ ఏళ్ళ చిన్న టెలిఫోన్ చేసిందిగా. మొత్తం నాలుగేళ్ళ జీవితం మీద డిటెయిల్డు రిపోర్టు ఇచ్చేసింది. పాపం మరయా ఎంత అమాయకంగా వుంటుందో. లైకే ఫ్లవర్."

వాచ్ ఫేస్ వేస్తే చూసి క్లావ్ వైపు తిరిగి, "టబ్ నిండిపోతోంది క్లావ్ నువ్వు బాత్‌లోకి వెళ్ళిపో, వేసొస్తాను" అంది.

"స్పెషియల్ ఇవ్వవా మరి"

"నీవు ముందు టబ్బులోకి దిగు. గో క్విక్. నీళ్ళు చల్లారిపోవచ్చు" అంటూ "ఇప్పుడే మేం బయటి కెడుతున్నాం, బైబై డార్లింగ్" అని ఫోన్ పెట్టేసింది.

క్లావ్ ట్యాపులు కట్టేసి నైట్ డ్రెస్ తీసేసి ఒక్కసారి నిటారుగా శరీరం పొడుగు ఒళ్ళు విరుచుకున్నాడు. టబ్బులో కదులుతున్న నీలి కవోష్ణ జలాల్ని ఒక్క నిముషం చూశాడు. పైన్ ఆయిల్ బొట్లు నాలుగయిదు టబ్బు జలంలో వేశాడు. వాచీ వాష్‌బేసిన్ ప్రక్కన మార్బుల్ టాప్ మీద పెట్టాడు. మెల్లిగా టబ్బులోకి దిగుతున్నాడు. ఏదో ఒక హాయి పాదాల్నించి శిరస్సుకు ఎక్కిపోయింది. నీళ్ళలో కూర్చున్నాడు. మెల్లిగా కాళ్ళు ట్యాప్ వైపు చాపి నీళ్ళలో పడుకున్నాడు. వీపు టబ్ రెండో వైపు ఆనించి కంఠం వరకు శరీరం నీళ్లలోకి జరిపాడు. శిరస్సు మాత్రం నీళ్ళపై వుంది. ఆ హాయికి అవధుల్లేవు. అలా కళ్ళు మూసుకున్నాడు. దైహిక స్పృహ బంధాల్నుంచి సగం దాటి పోయాడు. మొహం మీద కాటన్ ఉల్‌తో క్లెన్సింగ్ మిల్కు కోమలంగా పూస్తోన్న స్పర్శ అనుభవిస్తున్నాడు... నుదుటి మీద, ముక్కు మీద, బుగ్గల మీద, చెవుల మీద, కంఠం మీద మెల్లిగా పూసింది. కొద్దిగా క్రీం తీసి చిన్న స్టైల్లో పెట్టుకుంది... తొందరగా ఇద్దరూ బయటికెళ్ళాలి, స్నానం తొందరగా ముగించాలి. తన నైట్ డ్రెస్ కూడా తీసేసి తలుపుకున్న హుక్కుకు తగిలించింది. కాటన్ ఉల్ తీసుకుని క్లావ్ ముఖం మీద మిల్కుని మెల్లిగా తుడిచి వేసింది. క్రీం వేళ్ళ మీద తీసుకుని క్లావ్ ముఖానికి కోమలంగా రుద్దడం ప్రారంభించింది. చల్లటి క్రీం ముఖ చర్మంలోకి దిగుతున్నట్లు మధురానుభూతి పొందుతున్నాడు. కంఠం తర్వాత కొద్దిగా క్రీం ఛాతీ మీద కొంచెం రుద్దింది. తర్వాత పొట్ట మీద; తర్వాత నాభిలో వేసి చూపుడు వేలితో రంగరించింది. నాభి నుంచి తొడల వరకు క్రీం ఎక్కువగా తీసుకుని వేళ్ళతో మృదువుగా రాచింది. శరీరంలో వున్న రక్త మాంస మజ్జాది ధాతువులన్నీ ఒక్కసారి స్పందించి అశరీరవాణిలా ఒక రాగాత్మక ధ్వని చేశాయి. క్లావ్ ఒక సంవేదనామయ శబ్దం చేశాడు. గబుక్కున కీర్తి తొడల్లో శిరస్సు ముంచి రెండు బాహువులతో పిరుదుల్ని కౌగలించుకున్నాడు.

"డోంట్ మువ్ యూ ఇడియట్- సరిగా పడుకో- దిస్ విల్ డూ యూ ఎ లాట్ ఆఫ్ గుడ్" అంటూ క్లావ్ని బలవంతాన టబ్‌లో పడుకోబెట్టింది.

"ఇప్పుడు నీవు సముద్రాల్లో షార్కులా వున్నావు. లెట్ మీ టేక్ ఎ పిక్చర్ నౌ" అంటూ వెళ్ళి కెమెరా తెచ్చి పిక్చర్ తీసింది. తర్వాత అరికాళ్ళలోకి క్రీం రుద్దుతూ వుంది. క్లావ్ శరీరంలో నరాలన్నీ ఏకాగ్రవంగా సంగీతం పాడసాగాయి.

"అరే కీర్తి బస్ కరోనా- కమాన్" అంటూ ఆవిడ్ని టబ్‌లోకి తీసుకున్నాడు.

4

"మొదట యూవార్ రాక్ చూడడానికి వెడదాం" అన్నాడు క్లావ్.

"డ్రైవర్, జహంగీర్ ఆర్ట్ గ్యాలరీ"

"జీ అచ్ఛా" అంటూ టాక్సీ కదిలింది.

పోర్టికోలో నుంచి బయటికి రాగానే సముద్రం ఆకాశం ఒక్క ఝలక్ ఇచ్చాయి. కారు గిరుక్కున తిరిగింది. నారిమన్ పాయింటు దగ్గర పెద్ద పెద్ద సముద్ర కెరటాలు వాయువుల్తో ఢీకొంటున్నాయి. తుంపర్లు, నురుగులు వెల్లువెత్తై ఎగిరి పడుతున్నాయి. మే నెల గ్రీష్మం. బొంబాయి ఆకాశం ఇంత నీలంగా ఎప్పుడూ వుండదు. ఆకాశం స్వచ్ఛనీలం అయిందంటే శీతాకాలం స్పర్శ ఎంతో దూరం వెళ్ళిపోయిందన్న మాటే. ఆకాశ గర్భంలో ఏ కోశానా చెమ్మలేదు. సచివాలయం దాటి ఓవల్ సమీపిస్తున్నారు. ఓవల్ నగరంలో విశాల మైదానం. చుట్టూ బార్డర్‌లా పొడవాటి తాటి చెట్లు. వాటి మీది నుంచి ఆకాశం చూడగానే ఒక్కసారి మనస్సు రెక్కలు విప్పి ఎగిరిపోతుంది స్వైరం మేఘాల్లోకి.

"ఈవాళ నీవు ఆకాశం నుండి దిగివచ్చిన వీనస్‌లా వున్నావు" అన్నాడు కీర్తిని కొంటెగా చూస్తూ.

కీర్తి లైట్ పింక్ కలరు షిఫాన్ చీర కట్టుకుంది. పింక్ బ్లౌజు. లావుపాటి ఒంటి రాళ్ళ దుద్దులు. ఎడం చేతికి ప్లాటినం డైమండ్ వాచి. మెడలో మూడు పేటల ముత్యాల దండ. మీడియం హీల్స్ షూ.; పాముతోలుతో చేసిన హ్యాండ్ బ్యాగ్- కళ్ళ మీద గ్రీన్ ఐ షాడో- లైట్ లిప్ స్టిక్- వీటన్నిటినీ మించిన ఆమె నవరీ కలరు దేహం. ఆమె ధరించిన నాజూకు డ్యోరామా పర్‌ఫ్యూం గాలిలో కలిసి క్లాస్ని టీజ్ చేస్తోంది.

"వీనస్ సౌందర్యానికి సంకేతం."

"నాకు గ్రీకు ఉపమానం నచ్చడం లేదు"

"చెప్ ఊర్వశి" అంటూ ముద్దు పెట్టుకున్నాడు.

"బి కేర్‌ఫుల్ మై పురూరవ్; డ్రైవర్ చూస్తాడు రేర్‌వ్యూ మిర్రర్లో నుంచి"

కారు మెజెస్టిక్ హోటల్ దాటి అపోలో బందరు చేరింది.

"ఒక్క నిమిషం ఆపు డ్రైవర్" అంది కీర్తి.

"అదుగో అక్కడ్నించి ఒక కోకాకోలా పట్టుకురా"

"సేట్ కేలియే?"

"సేట్ తీసుకోడు"

తామరమొగ్గలాంటి కీర్తి చేతిని చేతిలోకి తీసుకున్నాడు క్లాస్. బంతిలా తడుముతున్నాడు రెండు చేతుల్తో. ఉదయం పదిన్నర అయి



ఇటీవల విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో డాక్టర్ పాలపర్తి శ్యామల నంద ప్రసాద్ విరచిత 'శాంతి మోక్షమ్' సంస్కృత కావ్యాన్ని ఆవిష్కరించిన ఉన్నశ్రీ. విశాలాంధ్ర సంపాదకులు శ్రీ పి. రాఘవాచారి, శ్రీ దాదా సత్యనారాయణ శర్మ, శ్రీ కె.వి. శ్యామ సుందర్, కృతికర్త చిత్రంలో వున్నారు.



అభయ వినాయకుడు — చిత్రం: వి.షిరీన్

వుంటుంది. మడువా, పుటాణాలు, కొబ్బరికాయలు, అక్రూటు, పిస్తా, బాదాం బళ్ళమీద అమ్మేవాళ్ళు కొనేవాళ్ళు ఇటూ అటూ తిరుగుతున్నారు. గేట్వే ఆఫ్ ఇండియా ముందు బ్రహ్మాండమైన తాజ్ హోటల్ బిల్డింగ్ ఆక్టోపస్‌లా అరేబియన్ సముద్రాన్ని చూస్తోంది. దూరాన ఎలిఫెంటా గుహలున్న కొండలు కనిపిస్తున్నాయి. ఎండలో మెరుస్తున్న సముద్రం మీద కొన్ని పడవలు గేదెల్లా పడుకుని వున్నాయి నెమరువేస్తూ. "బయటికి పద...విశాల గాలి పీలుద్దాం" అంటూ క్లాస్ కీర్తిని కార్లో నుంచి బయటకు లాగాడు. ఇద్దరూ సముద్రాన్ని, ఆకాశాన్ని, తాజ్-గేట్వేల మధ్య వున్న దృశ్యాన్ని చూస్తూ నుల్చున్నారు. డ్రైవర్ కోక్ తెచ్చి కీర్తికిచ్చాడు.

దూరాన డాక్సులో బ్రహ్మాండమైన స్టీమర్లు నిమగ్నుల్లా వున్నాయి.

"సుమారు రెండు వందల ఏళ్ళ చరిత్రని మోస్తున్న నేల ఇది" అన్నాడు క్లాస్ ఆలోచిస్తూ. చరిత్రంతా శిల్ప రూపం ధరించినట్లు అశ్వారూఢ శివాజీ విగ్రహం సిటీని చూస్తోంది అక్కడ. ఎంత గొప్పగా చెక్కాడు శిల్పి.

కోకాకోలా ముగించి కీర్తి "లెటజ్ గో, లేటవుతోంది" అంది.

"అరే కొంచెం ఆగు. ఇక్కడ చాలా బాగుంది. ఇక్కడ్నించి కాలు కదలడం లేదు."

"అయితే తాజ్‌లోకి వెళ్ళి కూర్చుందామా?"

"బీయర్?"

"బీయర్ ఎలాగూ ఇంటి దగ్గర వుంటుంది."

"మరి ఇక్కడ ఆలస్యం చెయ్యడమెందుకు. మూన్ రాక్ దగ్గరకే వెళ్ళదాం" అంటూ మెల్లిగా బయల్దేరారు. ధన్‌రాజ్ మహల్, యాట్ క్లబ్, మ్యూజియం మీదుగా జహంగీర్ ఆర్ట్ గ్యాలరీ చేరింది టాక్సీ. వీధిలో నుంచి మెలికలు తిరిగి క్యూగా తయారయి వున్నారు జనం.


(సశేషం)

సెక్స్‌లోని ఎక్స్‌కర్థం తీస్తూ కలం పట్టిన శేషేంద్రజాలం

సీరియల్

కామోత్సవ్

ఘంటూరు శేషేంద్ర శర్మ



జహంగీర్ ఆర్ట్ గ్యాలరీ ముందు టాక్సీ దిగారు కీర్తి జ్ఞాన్.

"ఏం చూస్తాం జ్ఞాన్ ఈ క్యూలో మల్చొని? ఎప్పటికి చేరుతాం ఆ మూన్ రాక్ దగ్గరికి ఈ చెమటలో ఈ గర్మీలో. ఇదంతా మన చాదస్తమేగానీ, అదీ రాయేగదా!"

"వాడ్డాయూ మీన్, వట్టి రాయిగా తేల్చేశావ్ ఒక చారిత్రాత్మక విజయాన్ని. ఏ ఎడ్యుకేషన్, ఏ ఇంటలెక్చ్యువల్ కాలిబర్ ఏమయిపోయాయి?"

"అరే మనం క్యూలో వున్నాం మరిచిపోకు. మెల్లిగా మాట్లాడు."

"ఈ రాయి తెచ్చినవాడు అన్నాడు 'మనిషి చంద్రమండలం మీద పెట్టిన ఒక్క అడుగు, యావత్తు మానవ జాతి వేసిన ముందడుగు' అని. నీవు వట్టి రాయంటావ్"

"మరి జ్ఞాన్! నీకూ రాళ్ళను పట్టుకొని రక్షించమని వేడుకునే మూర్ఖులకూ తేడా ఏమిటి?"

"ఆ రాతికీ ఈ రాతికీ తేడా లేదా?"

"తేడా స్పేస్‌లోనేగాని రాతిలో లేదు. రేపు ఎవరయినా థేమ్స్ నదీ తీరం నుంచి తెచ్చాను ఈ రాయి అని మరోచోట ప్రదర్శనపెడితే ఈ జనం అక్కడికీ ఇలాగే వెళ్ళి క్యూలో నుల్చుంటారు. ఇది మన దేశస్థుల మనస్తత్వమేగాని రాళ్ళ మహాత్మ్యం కాదు."

> ### జరిగిన కథ
>
> పోలీసు పహరా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భానూ'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న జ్ఞాన్ రాత్రికి రాత్రి కీర్తితోపాటు బొంబాయి చేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, తృష్ణ, కుబేర్‌లతో ఒక పార్టీకి వెళ్ళిన జ్ఞాన్ మఫ్టీలో ఎదురైన పోలీసుల్ని బుకాయించి తప్పించుకున్నాడు.
>
> (ఇక చదవండి)

"నీవు ఆధునిక విజ్ఞానాన్ని, మత మూఢత్వాన్ని సమానంగా చూస్తున్నావు."

క్యూలో వెనక ఈ వాదం వింటున్న ఒకాయన "యూ యువార్ క్వైట్ రైట్" అన్నాడు పోలెక్కి.

"అప్ మార్వాడీ హై క్యా? మొహం చూస్తే అలా అనిపిస్తోంది" అంది కీర్తి.

"మీరు అసత్యస్తంగా మాట్లాడుతున్నారు. మీరు పాపం నీరెం దుకాణం వెడదామంటే మీ వాడు మిమ్మల్ని బలవంతాన ఇక్కడికి తీసుకొచ్చినట్టున్నారు" అన్నాడు ఆ పెద్దమనిషి కీర్తితో.

జ్ఞాన్ కలుగచేసుకుని "భాయి, నీకేందుకు మా గొడవ? మూన్ రాక్‌కే వెడతామో, మూన్‌కే వెడతామో నీకెందుకు మూన్ మూన్‌సేన్?" అన్నాడు.

"అది కాదు సార్, చంద్రుడిలో రాయి మళ్ళీ మన మెక్కడ చూస్తాము మన జీవితంలో చెప్పండి...మంచి అవకాశం కదా!"

ఇలా రాతి మహిమను గురించి రాద్ధాంతం జరుగుతూ వుండగా కీర్తి ఒద్దు వచ్చింది. తర్వాత జ్ఞాన్. అలా క్యూ మెలికెలు తిరిగి తిరిగి ముందుకు సాగింది మన డెమోక్రసీలా.

5

ఒంటిగంటకి హబీబ్ వస్తాడు. జ్ఞాన్ బాత్‌రూంలోకి ఎళ్ళి చల్లటి నీళ్ళు దోసిళ్ళతో మొహం మీద చల్లుకున్నాడు. హాయిగా వుంది. టబ్ ట్యాప్ తిప్పి పడుతున్న లావుపాటి నీటి ధార కింద పాదాలు పెట్టి ఒక నిమిషం కూర్చున్నాడు. తర్వాత టబ్ ముందున్న బాత్ టవల్ మీద కొంచెం సేపు పాదాలు పెట్టాడు. స్లిప్పర్సు వేసుకుని బయటకొచ్చాడు. వచ్చేసరికి హబీబ్ కేబిండో పక్క కుర్చీలో కూర్చుని వున్నాడు.

"హాయ్ జ్ఞాన్" అంటూ లేచి జ్ఞాన్ చెయ్యి తీసుకున్నాడు.

"వాట్ ప్లెజర్. వాడుగేళ్ళయి వుంటుందా మనం కలిసి?"

"హా! మీరేమీ మారలేదు. కొంచెం పొడుగయినట్లున్నారు" అంటూ ఇద్దరూ నవ్వారు.

"మీ ఎగ్జిబిషన్ ఏమయినా జరిగిందా ఈమధ్య."

"జరిగితే మీకు ఇన్విటేషన్ లేకుండా జరుగుతుందా?"

"అది రైటే" అన్నాడు నవ్వుతూ హబీబ్.

"జ్ఞాన్ వాలా పెయింటింగ్స్ చేశాడు. బొంబేలోనే ఎగ్జిబిషన్ పెట్టారి" అంది కీర్తి.

"వాటిమధ్య చాలా గ్యాప్ అవలేదా!"

"నిజమే. ఈసారి ఇది నా రెండో ఫేజ్. మనస్సొక కోడి పెట్ట. గుడ్లు పొదిగినట్లు పొదుగుతూ వుంటుంది ఊహల్ని. ఈ పొదిగే టైమ్ ఈసారి చాలా దీర్ఘమయింది. వెనకటిసారి షెహోల్డ్ ఆర్ట్ గేలరీలో ఎగ్జిబిషన్ జరిపాను 1970లో."

"ఆ మెట్రో దగ్గర వుంది అదేనా షెహోల్డ్."

"యస్. క్వీన్స్ రోడ్లో...ఆ తర్వాత మానసికంగా చాలా అలసిపోయాను. టెరిబుల్ మెంటల్ ఫెటీగ్. ఒక కారు ఆక్సిడెంటు కూడా చేశాను."

"ఎక్కడా?"

"మా గేటు దగ్గరే. మామూలుగా పోర్టికోనుంచి గేటు దాకా స్పీడుగా పోతాను. గేటు దగ్గర బ్రేకు వేసి రోడ్లో ఎంటరయి మెల్లిగా రైటుకి తిప్పుతాను. కాని ఆ రోజు గేటు దగ్గర బ్రేకు వేస్తే పడలేదు. ఫెయిలయింది. రోడ్లో మనుషులున్నారు. కొందరు



గుంటూరు శేషేంద్ర శర్మగారి "కామోత్సవ్" కొత్త సీరియల్ ప్రారంభములోనే మమ్మల్ని అలరింపచేసింది. ఈ సీరియల్‌లోని పాత్రల పేర్లన్నీ చాలా వెరైటీగా వున్నాయి. ఉస్మానియా హాస్పిటల్‌లో వున్న ఆ పేషెంట్ ఎవరో, హాస్పిటల్‌కి నాలుగు పక్కలా వందలాది పోలీసులను అతని కొరకు పహారా ఎందుకు పెట్టారో, ఆ వ్యక్తి కోసం చాలా రిస్క్ తీసుకొని క్లాప్ "మక్బల్" ఎందుకు తీసుకుని వచ్చాడో అంతా సస్పెన్స్‌గా వున్నది. పాఠకులను ప్రారంభములోనే ఉక్కిరిబిక్కిరి చేస్తున్న శేషేంద్ర గారికి ప్రశంసాపూర్వక అభినందనలు.

—మదార్ ఖాన్, డోర్నకల్

28-7-87 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక కడు రమ్యంగా వుంది. గుంటూరు శేషేంద్ర శర్మగారి సీరియల్ "కామోత్సవ్" ప్రారంభంలోనే ఆకట్టుకున్నది. అద్భుతమైన శైలిలో రాస్తున్నందుకు రచయితకు అభినందనలు.

—కె.జనార్దన్, రామవరం

28-8-87 సంచికలో ప్రారంభమైన కొత్త సీరియల్ 'కామోత్సవ్' బాగుంది. నవల, దానిలోని పాత్రల పేర్లు అన్నీ ఎంతో బాగున్నాయి. రచయితగారికి నా శుభాకాంక్షలు.

—ఉమ్మనేని చలపతిరావు, తాడికొండ

రోడ్డు ప్రక్కన కూర్చొని వున్నారు. ఒక్కసారి భయంకరమైన షాకు తగిలింది మనస్సుకి. కారు అదే స్పీడులో రోడ్డు ప్రవేశిస్తే అక్కడున్న మనుషులు కనీసం ఐదుగురు అక్కడికక్కడే చస్తారు. రోడ్డు చివరన గోడ వుంది. ఎడమ రోడ్డులో ఒక్క మనిషే వున్నాడు. రెప్పపాటులో ఎలా నిర్ణయం తీసుకున్నానో కార్ని నేరుగా మనిషిని తప్పించి గోడను గుద్దుకునేలా చేద్దామనుకున్నాను. నాకు తెలుసు నాకు ప్రాణాపాయం సంభవం కాదని. నా వేరే మార్గం లేదు. గోడను [illegible] నేరుగా తీసికెళ్లాను. కాని ఆశ్చర్యం అక్కడ గోడకు ముందు ఒక గొయ్యి వుంది. గేట్లో నుంచి అది కనబడలేదు. కారు వెళ్ళి ఆ గోతిలో ఒక చక్రం [illegible] ఆగిపోయింది. కానీ నా మొహం స్టీరింగ్ వీలుకి బలంగా కొట్టుకుంది. మోకాళ్ళు రెండూ డ్యాష్‌బోర్డుకి గుద్దుకున్నాయి. ముక్కులో నుంచి, నోట్లో నుంచి రక్తం కారుతోంది. జనం పోగయ్యారు. డోర్ తెరవడానికి రావడం లేదు. మరో డోర్ కొట్టి తెరిచారు. నన్ను చేతుల మీద ఇంట్లోకి తీసుకొచ్చారు."

"ఓ హబీబ్, ఈయనది చాలా ర్యాష్ డ్రయివింగ్. అదొక పెద్ద [illegible] కాదు భయానక స్వప్నం అనుకో. ఆ రక్తం చూసి మేమెంత భయపడిపోయామో చెప్పలేము. పెద్ద గండం గడిచి బయట పడ్డాము. ఆ తర్వాత ఆ షాక్ [illegible] చాలా కాలం ఏమీ చెయ్యకుండా నిష్క్రియగా వుండిపోయాడు. మెంటల్ [illegible] ఏమన్నా జరిగిందేమో అని భయం వేసింది నాకు. అయితే అదృష్టవశాత్తు 78 ఏప్రిల్ నుంచి మళ్ళీ కొత్తగా వసంత ఋతువు వచ్చినట్లనిపించింది, ఒకనాడు [illegible] ఈజిల్, ప్యాలెట్, కాన్వాస్ తీసుకుని సిగరెట్ కాల్చుకుంటూ గార్డెన్‌లోకి [illegible] చూసి."

చాలా ఏళ్ళ తర్వాత ఫ్యామిలీ ఫ్రెండ్స్ కలవడం వేళ, ఇలా పరోక్షంలో [illegible] చిన పరస్పర జీవితాల్ని కలబోసుకుంటూ కొద్ది కాలం గడపడం అనివార్యం. [illegible] అందులో కొత్త వాళ్ళెవరయినా వుంటే బోరయిపోతారు.

టెలిఫోన్ మోగింది... "వస్తున్నాం ఒక్క నిమిషంలో."

"రజీజ్ మరయా, మాట్లాడురావా హబీబ్."

"అక్కర్లేదు."

"చెన్నెప్లో వుండబోకు మరీ! వచ్చేస్తున్నాం" అని ఫోను పెట్టేసింది.

ఓబెరాయ్ షెరిటన్ నుంచి హబీబ్ బంగళా చేరాలంటే మొత్తం మెరీన్ డ్రైవ్

అంతా దాటాలి. చౌపాటీలో ఇసక కాలుతోంది. కానీ చాట్ పానీ పూరీ అమ్మే వాళ్ళు అక్కడక్కడా కనిపిస్తున్నారు. చాట్ తింటున్న వాళ్ళు అంతకంటే పానీ పూరీ తింటున్నవాళ్ళు పులుల్లా సింహాల్లా అడవుల్లో వాటి వేటని తింటున్నట్లు కనిపిస్తున్నారు. అందులో కొందరు హూ ఠెస్ట్ బూ ఠెడ్ కూడా వున్నారు. మూడు నాలుగు ఘంటల కల్లా చీమల పుట్టల్లా చేరిపోతారు ప్రజలు చౌపాటీ నిండా. అయితే అప్పుడు చౌపాటీలో పిల్లల్లా, బెలూన్ల్లా పువ్వుల్లా అన్నీ ఒకేలా గాలిలో ఎగురుతుంటాయి.

హ్యూజెస్ రోడ్డు దగ్గరి కొచ్చేసరికి లక్ష్మీనారాయణ్ మందిర్ పాలరాతి శరీరం కనిపించింది. అక్కడ్నించి కారు పెటిట్ హాస్పిటల్ రోడ్లోకి ప్రవేశించగానే సీతా మహల్ ఎక్కడ అని కళ్ళు వెతుకుతాయి. భాయి సర్దార్ జా(ఫీ) కలుద్దామనే లోభానికి లొంగుతుంది మనస్సు. కానీ చెపితే కీర్తి ఇంటీమని మారి పడేట్లుంది. ఎందుకంటే క్లాస్ యావార్ రాక్ మొండి పట్టుదల మూలంగా ఇప్పటికే చాలా ఆలస్యమయింది. సురయా ఆతురతగా ఎదురుచూస్తూ వుంటుంది.

అక్కడ్నించి కారు కెంప్లకి తిర్గుయింది; నేపియన్సీ రోడ్డు ఎక్కింది. హబీబ్ క్లాస్‌తో అంటున్నాడు- "దూరాన చూస్తున్నారా దట్ బిగ్ ప్యాలెస్. అదే ఫేమస్ పెటిట్ హాల్. బొంబాయి సముద్ర తీరాన్ని అలంకరిస్తున్న ఆభరణం. సర్ దిన్‌షా పెటిట్ గారి భవనం అది. వాళ్ళది బ్యారొనెట్ వంశం."

"ఇండియాలో కూడా బ్యారొనెట్స్ వున్నారా?"

"యస్. అంతేకాదు హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో మెంబరుగా వుండేవాడు లార్డ్ సిన్హా. ఆ రోజుల్లో కొన్ని రాజ వంశాలకీ, కొన్ని కోటీశ్వరుల కుటుంబాలకీ ఇలా బ్యారొనెట్స్‌లు, నైట్‌హుడ్లు, లార్డ్స్‌లో సభ్యత్వం ఇచ్చేవాళ్ళు బ్రిటిష్‌వాళ్ళు, తమ పక్షంలో ఒక వర్గాన్ని తయారు చేసుకోవాలనే అభిప్రాయంతో."

"ఏమిటీ బ్యారొనెట్స్ విచిత్రంగా వుందే. బ్రిటన్‌లోనే వుండేరనుకున్నా."

"హాఁ-90 లక్షల రూపాయలు ఎవరయినా గొప్ప ఇండియన్ కుటుంబం డిపాజిట్ చేస్తే వాళ్ళ పవిత్ర స్టేటస్ బ్యారొనెట్ అనే టైటిల్ బ్రిటిష్ గవర్నమెంటు ఇచ్చేది. ఆ టైటిల్ తండ్రి నుంచి కొడుక్కీ కొడుకు నుంచి అతని కొడుక్కీ ఇలా వంశ పారంపర్యంగా సంక్రమించేది ఒక హక్కులా. డిపాజిట్ మీద వచ్చే వడ్డీ రెగ్యులర్‌గా బారొనెట్‌కి ప్రభుత్వం చెల్లిస్తూ వుండేది" హబీబ్.

"చిన్న పిల్లగా ఉన్నప్పుడు నేను నాన్నతో కలిసి సర్ దిన్‌షా షా ఇచ్చిన ఒక పార్టీకి వెళ్ళాను. మాకెన్నో ప్యాలెసెస్ వున్నాయి. కానీ దిన్‌షా షా ప్యాలెస్‌లో వున్న జాదూ ఎక్కడా కనిపించలేదు. బాత్ రూమ్స్‌లో కూడా గోల్డు ఫిట్టింగ్స్ వున్నాయి" అంది కీర్తి.

"ఔనౌను" హబీబ్-

"జార్జి లండన్ భవనంలో కూడా బాత్ రూమ్స్‌లో గోల్డ్ ఫిట్టింగ్స్ వున్నాయి" అంది కీర్తి.

"బట్ దిన్‌షా జీ లివ్స్ ఇన్ గ్రేట్ స్టైయిల్" హబీబ్.

ఈ స్టైయిళ్ళ రేసులో పాపం క్లాస్ అయోమయంలో పడిపోతాడు ఎప్పుడూ. భవనాలు, ఫర్నిచరు, కోట్లు, జ్యూయెల్లరీ అంటేనే లేనప్పా జ్వరుబా పాకిపట్లుంటుంది. ఇక ఆ వర్గం వాళ్ళ పేర్లు చెప్పడంలో ఆధునిక ఇండియాకు పుట్టిన వర్తమాన తరం వాళ్ళకు ఎంత ఉత్సాహమో, ఎంత గర్వకారణమో చెప్పలేము. ఏ పార్టీలోనో ఎక్కడో వాళ్ళ పేర్లు చెప్పే రేసు ప్రారంభమయిందంటే దిన్‌షాజీ, కావస్‌జీ జహంగీర్, టాటా, గోద్రెజ్, ఇలా-క్లాస్ అస్తవ్యస్తమైపోతాడు. "ద్యామిట్, దాటిస్ ఫెలోస్" అంటూ అక్కడ్నించి లేచిపోయి ఏ వీరేంద్రకుమార్ జైనో, ఏ సర్దార్ జాఫ్రీనో, ఏ యం.ఎఫ్. హుసేనో ప్రక్కనో కూర్చుంటాడు. స్టైయిల్ రేస్ సెంటర్లో కీర్తి హుషారుగా వుంటుంది ఒక విక్టోరియా మహారాణిలా అదంతా ఎంజాయ్ చేస్తూ. అప్పుడు క్లాస్ కీర్తిని హేట్ చేస్తాడు. కీర్తికి తెలుసు. కానీ పార్టీ తర్వాత క్లాస్ కోసం ఏదో ఒక ఇంద్రజాలం తయారు చేసుకొనే వుంటుంది.

మెట్రోపాలిటన్ నగరాల్లో వర్తమాన సమాజంలో ధనిక భర్తల కోసం వేటాడే యువతులు, ధనిక భార్యల కోసం కలలుకనే యువకులు మితిమీరి పెరిగిపోతున్నారు. ముఖ్యంగా బొంబాయి, హైదరాబాద్, ఢిల్లీ నగరాలలో.

ప్రేమ అనేది ఒక మృగతృష్ణ ఈ నగరాలలో. ఎవరయినా ఒక ధనిక కుటుంబానికి చెందని యువకుడు ఒక ధనిక కుటుంబానికి చెందిన యువతితో "ఐ లవ్ యు" అని తన ప్రేమ వెళ్ళబోసుకుంటే "స్వీట్" అంటుంది ఆ యువతి చిరునవ్వుతో. అంటే ఎంత మంచివాడు పాపం అయితే ఎంత ఫూల్ అని వాడి బాధని గురించి, వాడి అమాయకత్వాన్ని గురించి జాలి పడుతుందన్నమాట. ఇది నాన్-హిందూ సొసైటీలో మరీ ఎక్కువ. స్పీడుగా పెరుగుతున్న ఈ కల్చరు మన దేశంలో శతాబ్దాలుగా రూపొందిన మానవీయ సంబంధాల సంస్కృతికి ఎంత ప్రమాదకరమో ఊహించాలి.

"సర్ దిన్‌షా షా కూతుర్నే జిన్నా పెళ్ళి చేసుకుంది" అన్నాడు హబీబ్ భాయ్.

"అవును. నాకు తెలుసు. జిన్నా కూతురు వాడియాను షాదీ చేసుకుంది."

"వాడియా బాంబే డయింగ్ ఓనరేగా."

"యస్...యస్...వాడియాస్ క్రిశ్చియానిటీ పుచ్చుకున్నారు. మిస్. జిన్నా పెటిట్‌గా బొద్దుగా ముద్దుగా వుండేది. విలింగ్డన్ క్లబ్బులో రేసెస్‌లో తరచూ కనిపించేది" అంది కీర్తి.

"హబీబ్ భాయ్ పుటాన్ యువర్ ఎయిర్‌కండిషనర్ ప్లీజ్. చాలా గర్మీగా వుంది" అన్నాడు క్లాస్ ఆ టాపిక్ కట్ చెయ్యడానికి.

"హా! జరూర్" అంటూ హబీబ్ ఎయిర్‌కండిషనర్ వేశాడు.

హబీబ్ యాట్, మెర్సిడీస్ కారు ఒకేసారి కొన్నాడు. వారాంతాల్లో సురయా




తామూ పిల్లలూ కలిసి యాట్ మీద సముద్రంలో విహారం చేస్తారు. అదొక హా ఆయనకి.

హబీబ్ తాతగారి సహోదరుడు సర్ కరీంభాయ్ కూడా ఒక బ్యారొనెట్. హబీ సురయాలు కజిన్స్. ఖోజా తెగలో శ్వేత జాతుల్లాగా కజిన్సు వివాహం చేసుకుంటార జార్జి, హబీబ్ లండన్‌లో చదువుకుంటున్నప్పుడు ఒకే అపార్టుమెంటులో కల వుండేవారు. జార్జి టేబిల్ మీద ఎప్పుడూ గోల్డు ఫ్రేములో సురయా ఫోటో గ వుండేది. రోజూ దాని ముందొక గులాబీ వుంచేవాడు జార్జి. హబీబ్ బిజి అడ్మినిస్ట్రేషన్ చేస్తున్నాడు. జార్జి ఇంటర్నేషనల్ లా చదివాడు హబీబ్ ఆహ్వానిస్తే వచ్చి సురయాకు ప్రపోజ్ చేశాడు. సురయా ఒప్పుకుంది! సురయా తల్లి దండ్రు మొదట్నించీ జార్జి సంబంధానికి వ్యతిరేకం. జార్జికి అప్పటికే ఇద్దరు భార్యలున్నా జార్జి ఉర్దూ భాష. హబీబ్, సురయాలు ఇంగ్లీష్, గుజరాతీలు మాట్లాడే కుటుంబా

హబీబ్, సురయాల వివాహం స్వయంగా ప్రిన్స్ ఆగాఖాన్ దగ్గరుండి : పించాడు.

భుట్టో తండ్రి సైసాయి లెజిస్లేటివ్ కౌన్సిల్లో మెంబరుగా వుండేవాడు. గ ధనాఢ్య కుటుంబం. షియ్యా తాహోలు.



రైటుకు గల్లీలోకి మెర్సిడీస్ తిప్పుతూ హబీబ్ ఒమేగా చూసుకున్నాడు. ఒకటింపావయింది. "ఫిఫ్టీన్ మినిట్స్ లేట్" అన్నాడు...

6

డెబ్బయ్ ఎనభయ్ ఏళ్ళ వృద్ధ వృక్షాలున్న గేట్లోకి కారు ప్రవేశించింది. కొంచెం దూరం వెళ్ళాకే పోర్టికోలో కారు ఆగింది. ఎంట్రెన్స్‌లోకి వెళ్ళేసరికి మురయా, ఇయ్యాం మల్హోత్రా వున్నారు రిసీవ్ చేసుకోడానికి. కీర్తి కార్లో నుంచే పరుగెత్తుకుంటూ వెళ్ళి మురయాను కౌగిలించుకుని రెండు వైపులా ముద్దెట్టుకుంది. కౌగిలించుకునే ఒకర్నొకరు తెగ చూసుకున్నారు, తెగ నవ్వుకుంటూ... కంటి కొసల్లో అశ్రువులు కనిపించాయి.

"నాలుగేళ్ళయ్యుంటుందా"

"హా" అంటూ "ఇయ్యాం?" మాని అతన్ని ముద్దు పెట్టుకుని "క్రైసే హో బేటే" అంటూ పలకరించింది కీర్తి.

"అతను ఉర్దూ అర్థం చేసుకోలేడు" అంది మురయా.

"అచ్ఛా యువా రేనమెరికన్ సిటిజన్" అంది కీర్తి నవ్వుతూ.

"క్రైసే హో ఆప్" అంటూ మురయా జ్ఞాన్‌కి చేయి అందించింది. జ్ఞాన్ వినయంగా కరచాలనం చేశాడు.

"యువార్ లుక్డ్ ఆఫ్టర్ వెరీ వెల్, ఐ మస్ట్ సే" అంది నవ్వుతూ మురయా జ్ఞాన్ని చూసి.

"హి ఈజ్ మై చైల్డ్" అంది కీర్తి. అందరూ నవ్వుకుంటూ లోపలికి కదిలారు.

"కీర్తి మురయాలు చిన్నప్పట్నుంచి ఇలాగే చాలా క్లోజ్" అన్నాడు హబీబ్ జ్ఞాన్‌తో. జ్ఞాన్ ఆధ్యాత్మికంగా ఆవులించాడు.

"బాగా అలిసిపోయినట్లున్నారు" అన్నాడు హబీబ్ సానుభూతిగా.

"హా, టెరిబుల్ హీట్. బట్టలూ జుట్టూ తడిసిపోయాయి"

"అన్నట్టు మీరు సూటెందుకు వేసుకున్నారు. ఇది పేటన్ కాదు. బొంబాయిలో ఇప్పుడు అందరూ ఈజీ క్లోతింగ్ వాడుతారు"

"ఇథాట్ యు మే హేవ్ సం ఫ్రెండ్స్"

"అబ్బే- అంతా మనమే"

అందరూ డ్రాయింగ్ రూంలోకి వెళ్ళారు. అది డ్రాయింగ్ - కం- డైనింగ్ పెద్ద

హాలు. మూడు వైపులా గోడంత విశాలమైన గ్లాసు కిటికీలున్నాయి. నాలుగో వైపు లోపలి గదుల్లోకి వెళ్ళే ద్వారం. కిటికీల్లో నుంచి ఎటు చూసినా సముద్రం కనిపిస్తూనే వుంటుంది. కిటికీలకు ఎంబ్రాయిడరీ అల్లిన లేత ఊదా రంగు కర్టన్లు సన్నటివి వేలాడుతున్నాయి. హాలుకు పడమటి వైపు పెద్ద పెద్ద సోఫాలతో డ్రాయింగ్ రూంగా అలంకరింపబడి వుంది. లోపలి గదుల్లోకి వెళ్ళే ద్వారానికి కొంచెం దూరంలో డైనింగ్ టేబిల్ వగైరా వున్నాయి.

గోడ నానుకుని రెండు బోన్సాయ్ కుండీలున్నాయి. ఒక దాంట్లో నిమ్మ చెట్టు... చిన్న చిన్న కొమ్మలకు నిమ్మకాయలు వేలాడుతున్నాయి. ఒక దాంట్లో నాలుగడుగుల ఎత్తుకు ఎదిగిన జాకరాండా మల్సోని వుంది నీలి పూలతో. జ్ఞాన్ కళ్ళు నీలి పూలను విడిచి పెట్టలేకుండా వున్నాయి.

"ఎకిబానా, డ్రిఫ్టు వుడ్ అరేంజ్మెంట్లు లేవా" అన్నాడు జ్ఞాన్ హబీబ్‌తో. హబీబ్ చిరునవ్వు నవ్వాడు.

కొంచెం దూరాన గోడకు అరేంజి చేసిన గ్లాసు అద్దాల అల్మైరాలో సిక్కిం శైలి బుద్ధుడి లోహ విగ్రహం ఇంకా ఏవేవో తళతళ మెరుస్తున్న బౌద్ధ, జైన విగ్రహాలున్నాయి ఒక అరలో. మరొక పెద్ద అరలో ఇటాలియన్ పాలరాతి శిల్పాలున్నాయి. సిగ్గుతో క్వశ్చన్ మార్కులా ఒంగి సన్నటి వస్త్రం తీసుకోబోతున్నట్టు వున్న స్నానానంతర నగ్న సుందరి ఒక శిల్పం-ఎంత అద్భుతంగా వుందో చెప్పలేము.

"వాస్తవంలో కంటే శిల్పంలోనే సృష్టి ఎక్కువ వుందనిపిస్తుంది.

"హబీబ్ జీ!" అన్నాడు జ్ఞాన్ ఆ శిల్పాన్ని పరిశీలిస్తూ.

"ఎందుకని" హబీబ్.

"వాస్తవంలో వున్న సౌందర్యాన్ని విలక్షణ నేత్రాలే చూడగలుగుతాయి. అలా చూడలేని సాధారణ నేత్రాలు కూడా శిల్పాన్ని చూస్తూనే అద్భుతరసంలో మునిగి పోతాయి"

"అంటే దేవుడి కంటే మనిషే గొప్ప వాడని సజెస్ట్ చేస్తున్నారా"

"ఇలాంటి ప్రశ్నలకు జవాబు జిజ్ఞాస చేతనే సాధించాలి. సర్వ బంహీన సాధనం"

"డు యూ మీన్ కాంటెంప్లేషన్"

"యస్"

"ఈ ఇంటి లొకేషన్ అద్వితీయంగా వుంది" అంటూ జ్ఞాన్ రిలాక్సవుతూ అటు వైపు చూసి_

"వ్వా! ఎలాంటి సముద్రమండీ, కుక్క పిల్లల్లా కెరటాలు, ఎమరాల్డ్ లాన్ లాంటి సముద్రం మీద గంతులేస్తూ ఉరుకుతున్నాయి. వాటిని చూస్తూ ఆకలి దప్పులు మరిచి పోవచ్చు. మనస్సును రద్దు చేసే దృశ్యం హబీబ్ భాయ్. చూస్తూ చూస్తూ తన్మయులై పోతారు ఎవరైనా"

"మా యింట్లో ఇంత వరకూ ఎవరూ అనలేదు" అంది సురయా నవ్వుతూ.

"మా సురయాకు నా కంటే కళాత్మక దృష్టి ఎక్కువ; నే నొప్పుకుంటాను" అన్నాడు హబీబ్ అందులో ఏదో వ్యంగ్య వాసన వుందనుకుని.

"అన్నట్టు జర్నల్ ఆఫ్ ఇండియన్ రైటింగ్ ఇన్ ఇంగ్లీష్ - బ్రలాం గుప్తాది. ఈజ్ ది నేం కరెక్ట్!" జ్ఞాన్

"యస్సెస్" అన్నాడు హబీబ్.

"అందులో ఈ మధ్య నీ నాటకాల రివ్యూ చదివాం హబీబ్; ఇట్ వజ్ వండర్‌ఫుల్" అంది కీర్తి.

"థాంక్స్"

"పి. లాల్ తీసుకొచ్చిన మీ నాటకాల కలెక్షన్ కూడా చూశాం, చాలా బాగా తెచ్చాడు" కీర్తి.

"డిడ్ యూ లైక్ ఇట్" హబీబ్.

"ఆయన గొప్ప డ్రీమర్ కీర్తీ. నాటకాలు రాసేవాడు వట్టి డ్రీమరయితే చాలదు" సురయా.

అల్మైరాలో మల్సోనివున్న గౌరనీయ సువర్ణాక్షరధారి గ్రంథాన్ని చూస్తూ "నాటక కర్తకి కార్యకర్తగా కూడా దక్షత వుండాలి" అన్నాడు జ్ఞాన్.

తరంగం

రుద్రభూమిలోని పుర్రెల్లో విరక్తిని చదువుతున్న హామ్లెట్!
ఔను. నిజమే. ఎవరికీ తరంగాలు ఏమీ మిగల్చవు
ఎంత ఉధృతంగా బలంగా జవసత్వాలతో దూసుకు వచ్చి
మట్టా నాట్యంచేసి, కళ్ళని చిరునవ్వులతో మెరిపించి,
ఇంద్రియాల్ని అణువణువూ స్పృశించి మురిపించాయో
అంత వేగంగానే వెనక్కి తిరిగి వెళ్ళిపోతాయి,
సముద్రం ఒడ్డున ఒక మూలకి విసిరికొట్టి.

ఔను అప్పుడు ఎక్కడ వెతికి పట్టుకోగలం?
ఈ విశాల సముద్రంలో తరంగాల చిరునామా ఎక్కడ దొరుకుతుంది?
మృత్యువై ఏకాకృతిలో పరచుకున్న సముద్రాన్ని చూస్తూ
'ఒఫీలియా' మరణాన్ని యథార్థమని అంగీకరించడం తప్ప.

ఐనా ఒక క్షణం తెర వెనక్కి వెళ్ళిపో హామ్లెట్!
ఈ తరంగాలలో ఒక క్షణం తేలి తేలి, ఊగి ఊగి,
ఎగసి పడుతూ, లోతుల్లోకి పోతూ,
ప్రపంచానికి కళ్ళు మూసుకొని, తరంగాల ఫేన హాస ధవళిమలో..

"మందార మకరంద మాధుర్యమున దేలు
మధుపంబు వోవునే మదనములకు"
అలా ఒక క్షణం......
హామ్లెట్, దయయుంచి తెర వెనక్కి వెళ్ళిపో,
శాశ్వతంగా వెలుగునిచ్చే దీపాలుండవిక్కడ,
అప్పుడప్పుడు అనుకోకుండా మెరిసే మెరుపులే తప్ప.

నీ నిష్క్రియాత్మక వేదాంతాన్ని
వెనక్కి ఉపసంహరించుకో ఒక క్షణం.

తపస్సుని భగ్నం చేసిన మేనక
మరుక్షణం తరలిపోతే తరలి పోవచ్చు
కాని కఠోర తపోగ్నిని చల్లని వెన్నెలతో చల్లార్చి,
నిజమైన జీవితాన్ని తీరంపై కాక,
ఉవ్వెత్తున ఎగసి పడే ఉద్రిక్త తరంగాలలో
చవి చూపించి ఆ అప్సరస.

— రాణి శివశంకర శర్మ

"హౌ-హబీబ్ ఈజ్ ఎ సక్సెస్ ఫుల్ ప్లేరైట్" అంది కీర్తి హబీబ్ పక్షం వహిస్తూ.

"అవునౌను. మేము నా జామెట్రీ అమ్మి మర్చెంట్ నేవీ బోట్‌లో పసిఫిక్ సముద్రమంతా చాటామునానీ, హబీబ్ నాటకం మాత్రం న్యూయార్కులో మార్టిన్ థియేటరు దాటి బ్రాడ్వే చేరలేక పోయింది" అంది సురయా వెటకారంగా.

"బ్రాడ్వే అంటే థియేటర్లలో ఎవరెస్టు! అక్కడ కాలుమోపిన వాడే విజేత" అంది కొంచెం ఆగి.


(సశేషం)

సెక్స్‌లోని ఎక్స్ కర్థం తీస్తూ కలం పట్టిన శేషేంద్రజాలం

శ్రీయుత్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



జ్ఞాన్‌కి పుస్తకాలంటే అట్టే గౌరవం లేదు. సోమరితనానికి శరణాలయాలంటాడు పుస్తకాలు. కానీ చదువుతూ వుంటాడు. ఒక గొప్ప కాంట్రడిక్షన్! మరీ ఆ పుస్తకాల మీద సువర్ణాక్షరాలు ప్రింటయి వుంటే జ్ఞాన్ మరీ వ్యంగ్యాలాపానికి గురిచేస్తాడు- వాటిని అల్మయిరాల్లో పెట్టి పోషించేవాళ్ళని! కుంచె కొసమీదనే కళాప్రపంచమంతా నిలబడి వుందని అతని కాంప్లెక్స్ కాబోలు! కానీ అల్మయిరాల్లో వున్నవాళ్ళు తక్కువవాళ్ళు కాదు. ఈ శతాబ్దపు పర్వతాలు ఇబ్సెన్, షా, పిరెండెల్లో, సీన్ కేసీ, బెర్టోల్డ్ బ్రెక్ట్, టెన్నెసీ విలియంస్, టెరెన్స్ రాటిగన్.

"జ్ఞాన్‌జీ వాట్ వుడ్ యూ టేక్? వైట్ హార్స్ ఆర్ స్లైయిన్ బీయర్"-హబీబ్.

"బీయర్ విల్ బీ వండర్‌ఫుల్ హా"

"కీర్తి నీవు"

"జిన్ అండ్ ఫ్రెష్ లైం"

హబీబ్ డ్రింకులు తయారు చేస్తున్నాడు. "మనిషి ఎందుకు దాటాలి ఇంత ఇండియా ఇక్కడ పెట్టుకుని? అందులోనూ బొంబేలో ఎంత అద్భుతమైన నాటక థియేటర్లున్నాయి! మరాఠీ నాటకం అఖిల భారత స్థాయిలోనే అగ్రగణ్యం. బొంబే వస్తే నేను మరాఠీ నాటకం చూడకుండా ప్లేనెక్కను" అన్నాడు జ్ఞాన్.

-కీర్తి అందుకుని "నేను చిన్న పిల్లగా వున్నప్పుడు మమ్మా నేనూ రోజూ రాత్రి భోజనం తర్వాత నాటకం చూట్టానికి వెళ్ళే వాళ్ళం. బాల గంధర్వ ఒక గొప్ప ఆట్రాక్షన్. ఏకల్ ప్యాలా అనే నాటకంలో పంశయ్ కా మని అలా అనే పాట పాడుతూ వుండేవాన్ని. ద్రౌపదీ వస్త్రాపహరణ్ మరో నాటకం. ఆ రోజుల్లో షిలేదార్ పూనాలో గొప్ప పేరు మోసిన ఆక్టర్. పట్టిగా చూస్తే నల్లగా వుంటాడు వికృతంగా. కానీ స్టేజ్ మీద ఎంత ఆకర్షణీయంగా వుంటాడంటే చాలా మంది స్త్రీలు అతన్ని గురించి కలలు కనేవాళ్ళు. వ్యారేకర్ అని మరో గొప్ప ఆక్టరు..." అంటూ చెప్పుకు పోతోంది బాల్యస్మృతుల్లో మునిగిపోతూ కీర్తి.

"నాకంత ఇంటరెస్టు లేదు నాటకాలంటే. నాటకం కంటే ఏదయినా మంచి పిక్చరు చూద్దామనిపిస్తుంది. నాటకం హబీబ్ మూలంగానే నా జీవితం లోకి ప్రవేశించింది" అంది సురయా.

"అంటే పెయింటింగ్ మీది కంటే ఫోటోగ్రాఫు మీదే మీకు విశ్వాసం. సురయాజీ మరి మీ కాలక్షేపం?" అన్నాడు జ్ఞాన్.

"పూర్వం గేమ్సు ఆడేదాన్ని ముఖ్యంగా టెన్నిస్, వాలీబాల్, హై జంప్... అప్పుడప్పుడూ కొంచెం పొయిట్రీ..."

"ఏ పొయిట్స్?"

"ఫ్రాస్ట్, విలియం కార్లోస్ విలియమ్సు, గెర్ట్రూడ్ స్టీన్, అఫ్కోర్స్ ఇలియట్... ఇప్పుడు పూర్తిగా అన్నీ వదిలిపెట్టి హౌస్ వైఫ్ అయి పోయాను. మేగజీన్స్, నావెల్స్ మాత్రమే ప్రస్తుతం. హబీబ్ ఆఫీసు కెడతాడు. మా పెద్దబ్బాయి అమెరికా స్టేట్సులో వున్నాడు. ఖయ్యూం కాలేజీకి వెడతాడు."

"ఏ నావల్సు చదువుతారు"

"జేమ్స్ హాడ్లీ చేజ్, పెర్రీ మేసన్, బార్బారా కార్ట్‌లెండ్, అగాథాక్రిస్టీ, ఫ్రెడెరిక్ ఫార్‌సిత్-ఫార్‌సిత్ అంటారా? ఫార్ సైత్ అంటారా? ఏమిటో ఈ యూరపియన్ లాంగ్వేజెస్‌లో స్పెలింగ్ మనకో పెద్ద సమస్య!" "మీ ఫేవరిట్ నావలిస్టు ఎవరో అడగొచ్చా?"

"ఓ ఐ లవ్ హెరాల్డ్ రాబిన్స్"


"కార్పెట్ బ్యాగర్స్ చదివారా"

"ఇటీజ్ వండర్‌ఫుల్. అమెరికన్ జీవితాన్ని అంత ఎపిక్ లెవెల్లో చిత్రించిన వాడు మరొక్కడే - వాల్ట్ విట్మన్. ప్రక్రియలు భిన్నమైనా రాబిన్స్ విశాల దృక్పథం గౌరవాన్ని ఆకర్షిస్తుంది."

"సరిగ్గా నా అభిప్రాయం కూడా అదే. స్టీవ్ బెక్, విలియం గోల్డింగ్ లాంటి వాళ్ళ కంటే అత్యాధునిక వర్తమానత వున్న అమెరికన్ జీవన స్పందనల్ని అందిస్తాడు రాబిన్స్ –

క్లాసిక్సు చదవలేదా?"

"అంటే వదరింగ్ హైట్సు, టేల్ ఆఫ్ టూ సిటీస్, ఆలివర్ ట్విస్ట్, రిటర్న్ ఆఫ్ ది నేటివ్... ఇలాంటివా"



"ఆ"

"అవి చిన్న వయస్సులో చదివాను. స్కాట్, హార్డీ, డికెన్స్, బ్రాంటే సిస్టర్స్ ఇలా అన్నీ... బట్ ఐ ఫీల్ దె ఆర్ ఓల్డ్"

"ఆరె వ్హా-వా డెస్ యు సే దట్"

"మనకూ వాటికీ మధ్య, కాలం చాలా దూరం క్రియేట్ చేసింది."

"ఇంతకాలం తర్వాత కూడా అవి మనకు ఇంటరెస్టింగ్‌గా వుండడం చేతనే గదా వాటిని క్లాసిక్ అంటున్నాము."

"నిజంగా ఇంటరెస్టింగ్‌గా వుంటాయా. మనం కన్వెన్షనల్‌గా అలా అనుకుంటున్నామేమో" అంది మరయా.

"క్లాస్ ఏమిటలా సతాయిస్తున్నావు మరయాని" అని కీర్తి అడ్డుపడింది.

"హోహో ది కాన్వర్‌జేషన్ ఈజ్ వెరీ ఇంటరెస్టింగ్" అని మరయా క్లాస్ వైపు తిరిగింది.

"క్లాస్‌జీ! క్లాసిక్స్ వాటి కళాత్మకత చేత ఈనాటికీ మనల్ని చదివింపచేస్తాయి. కానీ హెన్లీ చేజ్, గార్డ్నర్, రాబిన్స్ లాంటి వాళ్ళు మనతో కలిసి జీవిస్తున్నవాళ్ళు. వాళ్ళు మనకిచ్చే వర్తమానతలోనే మనం ఒక సన్నిహితత్వం అనుభవిస్తాం. అందుకే క్లాసిక్స్ కంటే వర్తమాన రచయితల్నే ప్రిఫర్ చేస్తాం. క్లాసిక్సే శాశ్వత శిఖరాలై కూర్చుంటే ఇక లోకంలో రచనా ప్రవాహం ఆగిపోవలసిందే."

"క్లాసిక్స్ వాటి కళాత్మకత చేతనే గాక వాటి సంవేదనాత్మకత చేత కాలాన్ని జయించి మనల్ని చేరడం లేదా?"

"సంవేదనాత్మకత వాటిని జీవింపజేస్తుంది మీరన్నట్టు. కానీ వాటి తర్వాతి విలువలు, అభిరుచులు, భాష గతించిపోవడం చేత అవి ఔటాఫ్ ఫ్యాషన్ అయిపోతాయి. అందుకే ఏ రోజుకారోజు పత్రిక కొనుక్కొని చదివినట్టే ఏ యుగానికాయు మనం మన సాహిత్యాన్ని సృష్టించుకోవాలి. పోతే సంవేదనాత్మకత అన్ని యుగాల్లో కళాత్మక రచనల్లో వుండే సాధారణ లక్షణం. ఆ లక్షణం కీలక స్థానంలో వుండి రచనని కళాత్మక రచన చేస్తోంది. కనుక అన్ని యుగాల్లోనూ కళాత్మక రచ సంవేదనాత్మకంగానే వుంటాయి. అది క్లాసిక్స్‌కు మాత్రమే వుండే విశేష లక్ష కాదు" అంది మరయా.

క్లాస్ అతి సంతోషంతో హరీష్‌ని చూసి

"హరీష్ అయాం ప్రౌడ్ ఆఫ్ యువర్ వైఫ్" అన్నాడు. కీర్తి పకపక నవ్వి

"యూ ఫూల్. హరీష్ షుడ్ బి ప్రౌడ్ ఆఫ్ హిజ్ వైఫ్.నీవుకాదు.యు షు ప్రౌడ్ ఆఫ్ మీ" అంది. అందరూ గొల్లున నవ్వారు.

"క్లాస్ ఎప్పుడూ ఇలాంటి ఫోపా చేస్తూనే వుంటాడు, ఎట్ ది మోస్ట్ రా టైం" అని కీర్తి "హీ ఈజ్ ఎ ట్రూ ఎలేజర్- కదూ క్లాస్ మై డార్లింగ్... ఎ హం" అంది అందర్నీ చూస్తూ.

"అన్నట్టు హరీష్,నీ నాటకం 'గోవా'కి మంచి అప్లాజ్ వచ్చింది కదా. బొం ఇన్ని మంచి థియేటర్లు వున్నాయి. ఇక్కడ ఎందుకు ట్రయ్ చెయ్యవు" అంది

"భాషా సమస్య వుంది."

"ఇక్కడ కనీసం యాభై అరవై ఏళ్ళ ఇంగ్లీషు స్టేజీ వుంది. ఇంగ్లీషు నాట కూడా ఆడియన్సు వున్నారు."

"సిన్యూర్ కాదు. మరాఠీ, గుజరాతీ నాటకాలంటే ప్రాధాన్యం ఇస్తారు. ఈ పెరిగిన రాజకీయవాదుల మూలంగా భాషావాదం అంధ విశ్వాసంగా మారిపోయింది. హేట్ దీస్ ఫెలోస్. ఓటు మనకు శాపంగా మారింది."



జరిగిన కథ

పోలీసు పహరా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భామా'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న జ్ఞాన్ రాత్రికి రాత్రి కీర్తితో పాటు బొంబాయి చేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, తృష్ణ, కుబేర్‌లతో ఒక పార్టీకి వెళ్లిన జ్ఞాన్ మఫ్టీలో ఎదురైన పోలీసుల్ని బుకాయించి తప్పించుకున్నాడు. పాత మిత్రులు హబీబ్, మురయాలను కలిసారు కీర్తి, జ్ఞాన్.

(ఇక చదవండి)

"హబీబ్, నీవు నీ మాతృభాషని ప్రేమించాలి" అంది కీర్తి.

"నేను గుజరాతిని ప్రేమించనంటేమో గానీ గుజరాతీను మాత్రం కాదు. చాలా ప్యూర్ ఫెలోస్. మొదట్నించీ ఇంగ్లీషే నా ఎమోషనల్ లాంగ్వేజి."

"అది సరే హబీబ్ భాయ్. మీరు రాజకీయాల్లో గొడవెందుకు. నాటక రచయితగా మీరు దేశ భాషతో సంబంధం పెంచుకోవాలి. అలా కాకుండా అది తెంచుకుని సముద్రాలు దాటి ఎక్కడికో దేశాంతరాలు వెడతానంటారెందుకు? పైగా అక్కడి వాళ్ళు మన ఇంగ్లీషు ఆమోదించరు. వాళ్ళ భాషే కాకుండా, వాళ్ళ లోకల్ స్లాంగ్ కూడా వాళ్ళకొస్తే సంతోషిస్తారు. మనం వాళ్ళ భాష పట్టుకోవడమే కష్టం, ఇక స్లాంగెక్కడ పట్టుకుంటాము" అన్నాడు జ్ఞాన్.

"ఎంతోకాలం ఇండియాలో కృషి చేశాను. మూమారు ఇరవై ఏళ్ళు. ఇంత కాలం తర్వాత మరో మార్గం తొక్కడం కష్టం. మళ్ళీ నా జీవితం ఏ బీ సీ డీల దగ్గర్నించి మొదలెట్టమంటారా?"

"అది కాదు. ఇప్పటివరకూ రాసిన నాటకాల్ని మీ మాతృభాష గుజరాతీలో ఎందుకు రాయకూడదు. వై డోంట్ యూ ట్రయ్. ఒక్కొక్కటి రాస్తూ ఇక్కడే స్టేజ్ చేస్తూ పోతే గొప్ప సంచలనం కలిగించవచ్చు మీరు. ఆయాం వెరీ ష్యూర్."

"నక్సలైట్ థీంతో రాసిన నాటకం మరాఠీగా తర్జుమా చేసి ఇక్కడ వేశారు. మంచి రెస్పాన్స్ వచ్చిందట. అప్పుడు నేను మెక్సికోలో వున్నాను."

"ఆ కాపీ ఉంటే ఒక్కసారి చూపిస్తారా?"

"ఓ యస్."

"ఆ... ఇంకేం... మంచి థీమే. జ్ఞాన్‌కు అది బైబిలో, భగవద్గీతో అనిపిస్తుంది. అయితే ఏమీ వుండవన్నమాట ఈ జమానా" అంది కీర్తి.

"హబీబ్ ఈ మధ్య కంపెనీ పని మీద కలకత్తా వెళ్ళొచ్చాడు. అక్కడే ఈ గాలి సోకింది" అంది మురయా.

"ఓ... జ్ఞాన్ని కంట్రోల్ చెయ్యలేకుండా వున్నాను. ఆ మధ్య హైదరాబాదులో ఎవరో నక్సలైట్ లీడర్ని పోలీసులు కాల్చి చంపారనే వార్త వినగానే పేలుతున్న అగ్నిపర్వతంలా మారిపోయాడు. రెండు మూడు రోజులకు గానీ ఆ ఉన్మాదం తగ్గలేదు. అయితే ఆ మూడు రోజుల్లో ఒక అద్భుత చిత్రం ఉదయించింది జ్ఞాన్ కుంచెలో నుంచి. మొత్తం మూడు రోజులూ గార్డెన్‌లోనే గడిపాడు ఆ చెట్ల క్రింద ఎంత ఎండంటే చెట్లు కూడా మనిషిని రక్షించలేవు. నాస్తా, లంచి, చాయ్, డిన్నరూ అన్నీ ఆ చెట్ల క్రిందే. బట్- వండర్‌ఫుల్ వర్క్! నాకు పికాసో గోర్నికా జ్ఞాపకమొచ్చింది. మానవతా ద్రోహానికి ఒక మహోత్కృష్ట చిత్రం. రంగుల్ని కలిపి సజీవంగా పాడిన మాధుర్యమెంటు అది." అంది కీర్తి భావోద్వేగంతో.

"వన్ మోర్?" అన్నాడు హబీబ్ మరో బాటిలూ, ఓపనరూ తీసుకుంటూ.

"నో నో... డోంట్ గివ్ హిం ఎనీమోర్ ప్లీజ్" కీర్తి.

"ఏమి, జ్ఞాన్‌జీ మంచి స్పిరిట్‌లో వున్నారు. ఆయన మాట్లాడుతుంటేఅందులో నేను నేర్చుకోడానికి ఎంతో సామాను దొరుకుతుంది."

"నీకు ఇంకా దొరుకుతూనే వుందానంటే రెండో బాటిల్ తెరవ్వద్దు."

"నో కీర్తి! లెట్ హిం టేక్ వన్‌మోర్. హబీబ్, ఓపన్ ఇట్" అంది మురయా.

"మీరు తీసుకోవడం లేదు" అన్నాడు హబీబ్‌తో జ్ఞాన్ ఒక గుక్క పుల్లుగా లాగి.

"ఇదిగో నేను స్కాచ్ ఆన్ ది రాక్స్- రెండో రౌండ్" అన్నాడు హబీబ్ గ్లాస్ చూపిస్తూ.

"బ్యూటిఫుల్ కట్ గ్లాస్, సారీ.." అంటూ దాన్ని చూసిన ఎమోషన్ని రిసెలా పొగిడేశాడు జ్ఞాన్.

"అది రావల్ అనుకుంటా" ఒక పెయింటింగ్ చూపిస్తూ జ్ఞాన్.

"ఎస్. ఆదర్తి హుసేన్. ఇదిగో ఈ పైది ఇది ప్రభా" అని చూపించాడు హబీబ్.

"అది గాదా?"

"కాదు."

"మీకు పెయింటింగ్ మీద చాలా ఆసక్తి వున్నట్లు ఇప్పుడే తెలుసుకుంటున్నాను" అన్నాడు జ్ఞాన్.

"ఆరే మీ అద్మైయిరర్ని నేను. ఆ 'హార్సెస్' ఎవరివో చెప్పండి."

"ఆరే హబీబ్ భాయ్ షెహెల్డ్ ఎగ్జిబిషన్లో పికప్ చేసారా?" అంటూ హబీబ్‌ని కౌగలించుకున్నాడు జ్ఞాన్.

7

నర్గీ మేడ మీద నుంచి మెల్లగా దిగివచ్చింది హాల్లోకి. స్లెయిబ్ పాటెన్ సిల్కు లెమన్ కలరు స్యారీ, దానికి చెత్తెడు పైన ఆగిపోయే అదే కలరు బ్లౌజు, దానికి బెత్తెడు కింది నుంచి వల్సగా వేలాడే నీర కుచ్చెళ్ళు, మీడియం హెల్ షూస్, ఒళ్ళాం మీద గుంపుగా వేలాడే వల్లటి కురుల సమూహం. ఇరానీ కలరు దేహం. కొస కొంచెం ముచ్చలిగా పైకి లేచిన నాసిక, ఆమె మాపుల ప్రభావం పడుతున్నట్లనిపించే చెదల్ని యిన కళ్ళు- నిజంగా అప్సరసలంటే ఇలాగే వుంటారేమో అని భారతీయులు, ఫరీలంటే ఇలాగే వుంటారేమో అని మధ్య ప్రాచ్యవాసులు, ఫెరీలంటే ఇలాగే వుంటారేమో అని శ్వేత జాతులవాళ్ళు అనుకునేలా వుంది ఆవిడ. యాభై ఏళ్ళ వయస్సులో ఆవిడ చెట్టున పండిన బేనిషన్ మామిడి పండులా వుంది. దగ్గరకొస్తే ఏవో పరిమళాలు ముసురుకుంటున్నాయి.

హబీబ్ ఆవిడ్ని అందరికీ ప్రత్యేకంగా పరిచయం చేశాడు "మై ఆంటీ నర్గీ" -అంటూ. జ్ఞాన్‌కి నరాలు పట్టు సడలిపోతోంది ఆవిడ్ని చూస్తుంటే. పర్సి మీద ప్రేమ వుంటుంది. అది కొండ మీది దీపంలా అన్ని దిక్కులా కనిపిస్తుంది. కానీ కందరాం పటుత్వం కోసే జాడూ ఏదయితే వుందే అది లోలోపలే ఇంద్రియ నిగ్రహాన్ని ఇసుకలో ప్రవాహంలా చెప్పకుండా కోసేస్తుంది. ధీరోదాత్త నాయకుడు కూడా దీర్ఘకాలం నిలవలేడు. పురుష ప్రకృతిలో వున్న ఈ ద్విధా రూప వైషమ్యమే ఓడ లాంటి కుటుంబాన్ని ఒక్కసారి ముంచేస్తుంది. ఇందులో పుట్టే అపార్థాలు, అనర్థాలు వంటివ ఎవరు నిర్ణయించగలరు? ఏది న్యాయమో, ఏది అన్యాయమో ఎలా చెప్పడం. ప్రకృతికి ఎదురొడ్డి నిలిచే నైతిక ప్రయాస ఎందరికుంటుంది! లోకపు పుటలు తిరగేస్తుంటే కోట్లాది బంహీనులే కనిపిస్తారు.

"ఆప్ ఆచ్చే దిఖ్తహే, టచ్ వుడ్" అంది కీర్తి నర్గీని తక్షణం సన్నివేశంలోకి కలిపే మర్యాద నిర్వహిస్తూ.

"వయస్సు పెరిగే కొద్దీ మీలో యౌవనం పెరుగుతోంది. వై డోంట్యూ మ్యారీ నర్గీ" అని ఉత్సాహం పెంచే వచనం కూడా పలికింది. నర్గీ భర్త పోయి ఆరేళ్ళయింది.

వల్లీ చిరునవ్వు నవ్వింది.

"అక్తర్ ఎక్కడ?" అంది కీర్తి.

"అక్తరే వల్లీకీ, మాకూ పెద్ద సమస్య అయ్యాడు కీర్తీ. బొంబేలో వ్యాలీ ఆఫ్ ది క్లౌడ్స్ అని ఒకటి వెలిసింది ఈ మధ్య. చాలా మంది కాలేజీ కుర్రాళ్ళు అందులో కలిసిపోతున్నారు. ఇంటికెప్పుడొస్తాడో, ఎప్పుడు పోతాడో ఎవరికీ తెలీదు. అతనికింతా పద్దెనిమిదో, పందొమ్మిదో వయస్సు. చదువు పూర్తిగా పాడయిపోయింది. బొంబే వాతావరణం ఈ రోజుల్లో యువకులకు చాలా ప్రమాదకరంగా తయారయింది" అంటూ చెప్పుకుపోతుంది మరయా.

"హి విల్ బి ఆల్‌రైట్. ఈనాటి కుర్రవాళ్ళలో కొంత అస్థిరత వుందిగాని వాళ్ళు బుద్ధి వుపయోగించలేని పసటలు కారు. అక్తర్ చాలా బ్రయిట్ బాయ్. నాకు చాలా విశ్వాసం వుంది అతని మీద" అంటూ వల్లీని కాపాడ్డానికి ప్రయత్నించాడు హబీబ్.

పరిస్థితి గమనించి కీర్తి "వల్లీ ఇప్పుడు పాడుతున్నావా? మానేశావా?" అని అడిగి ఖాన్ని చూసి "వల్లీ చాలా బాగా పాడుతుంది తెలుసా?" అంది.

"వల్లీ గారూ ప్లీజ్ ఒక్క పాట పాడండి" అంటూ ఖాన్ వున్న చోటు నుంచి లేచి వచ్చి ఆమె ప్రక్కన కూర్చున్నాడు. కీర్తి కొంచెం అసుఖంగా ఫీలయింది. కానీ కొంచెం గంభీరంగా కూర్చుంది.

"ప్లీజ్" అంటూ ఖాన్ మరోసుక్క బీరు పట్టించాడు. వల్లీ ముఖం వికసించింది. "అలవాటు తప్పిపోయిందండీ ఈ స్వరీస్ మూలంగా" అంటూ మెల్లగా గొణిగింది.

"మీరు గొంతు విప్పండి స్వరీస్ ఎగిరిపోతాయి మీవి, మావీ కూడాను" అంటూ మరింత ఉరకలు వేశాడు ఖాన్.

"ఖాన్‌జీ మరోకటి?" హబీబ్ బాటిల్, ఓపెనర్ పట్టుకున్నాడు.

"అయ్యో బాబోయ్! హబీబ్ వాటిజ్ దిస్. ఇప్పటికే బాంబే హై అన్నట్లు మన ఫ్రెండు చాలా హైలో వున్నాడు. ఇంకొకటిచ్చావంటే ఇక మనం వల్లీని రక్షించలేము. మాడు ఎక్కడున్నవాడు ఎక్కడ తేలాడో" అని కీర్తి అడ్డుపడింది. హబీబ్ ఆయుధాల్ని దింపేశాడు. వల్లీ మెల్లగా గొంతు విప్పింది. చాలా మధురంగా ఉంది. పాపం సగం మాధుర్యాన్ని ఖాన్ నిషా స్థితిలో కోల్పోయాడు.


"దీవాన బనానా హైతో దీవాన బనాదే..." నిజంగా హోటు కోమలం స్వర ప్రకంపనంలో స్వర్గంగా మారిపోయింది.

"వల్లీ నువ్వు ఎలా కొంచెం కూడా మారలేదో, మాషా అల్లా, నీ స్వరంలో మాధుర్యం కూడా అలాగే కించిత్తు కూడా మారలేదు" అంది కీర్తి. "ఖుదాకా ఫజల్ హై" అని వల్లీ ఆకాశం వైపు చేతులెత్తింది. మరయా "కమాన్ లంచ్ ఆరిపోతోంది, లెటజ్ మూవ్" అంటూ డైనింగ్ టేబిల్ వైపు నడిచింది. అందరూ లేచారు. దళిత శబ్దంతో గజల్ రికార్డు చదిరింది-

"హంగామా హై క్యూఁబర్పా థోడీ సి జో పీ లీ హై
డాకా తో నహీ డాలా చోరీ తో నహీ కీహై-హంగామా
ఉస్‌మైసె నహీ మతలబు దిల్ జిస్సెహై బేగానా
మక్సూదు హై ఉసమైసే దిల్ హీమెజో ఖుపీ రక్తీహై -హంగామా
నా తజుర్బ కారీసే వాయిజ్‌కి ఎబాతే హైఁ
ఇస్ రంగుకో క్యాజానే పూఛోతో కభీ పీ హై -హంగామా
హర్ జర్ర చమక్తాహై అన్వారె ఇలాహీసే
హర్ సాఁస ఏ కహతీహై హం హైతో ఖుదాభీహై —హంగామా

[కొంచెం తాగేనో లేదో ఇంత హంగామా ఎందుకు
బందిపోటు వెయ్యలేదు దొంగిలించలేదు -

ఏ మధువులో నా హృదయం కలవదో ఆ మధువుతో
నాకు పని లేదు
ఏ మధువు నా మదిలో దాగి వుందో
ఆ మధువుతోనే నాకు పని -



ఇటీవలే సోవియట్ యూనియన్‌లో భారత ఉత్సవం, పదిహేనవ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ఫిల్మ్ సొసైటీ ప్రతినిధిగా పాల్గొని మాస్కోలో లెనిన్ శిలావిగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న శ్రీ ఉప్పుగుంట లక్ష్మణరావు

అనుభవం లేకనే ఆ మత బోధకుడి మాటల్ని
ఈ హాయిని గురించి ఏం తెలుసు
అడుగు ఎప్పుడన్నా దాగేదేమో -

ప్రతి వలుపూ మెరుస్తుంది
పరమేశ్వరుడి కాంతి చేత
ప్రతి శ్వాసా వెలుగుతుంది
మేము లేకపోతే దేవుడు మాత్రం ఎక్కడున్నాడు -]

ఆమండ్ సూప్ అందరికీ అందించి. పెద్ద డైనింగ్ టేబిల్, పర్షియన్ శైలిలో చెక్కిన రోజ్ వుడ్, లేగం బార్డరు, సెంటర్లో రెండు పక్షులు, పొడవాటి కృశ్చన్ మార్కు లాంటి కాళ్ళు నేల తగిలే చోట చిన్న చిన్న సింహపు తలలు-

దాని మీద టేబిల్ క్లాత్ లేదు. విశాలమైన దళసరి గ్లాసు ఉంది. బహుశా టేబిల్ మీద చెక్కిన దారు శిల్ప సౌందర్యాన్ని క్లాత్ మరుగుపరుస్తుందేమో అని క్లాత్ వాడలేదు. టేబిల్ మీద ఆపిల్స్, పీచస్, ద్రాక్ష గుత్తులు ఉంచిన వెండి పళ్ళబుట్టలు రెండు ఒక ప్రక్క వున్నాయి. రెండు సిల్వర్ నట్ డిషెస్ వున్నాయి. వాటినిండా జీడిపప్పు, పిస్తా, బాదం, వాల్‌నట్స్. వాటిని ఎవరూ కల్చర్డ్ గెస్ట్లు తినరు. అలంకారార్థం వుంటాయి. చనక దీర్ఘకాలం అవే రిపీట్ అవుతూంటాయి టేబిల్ మీద. కాని తెలివి వాళ్ళు ఎప్పుడన్నా కొన్ని తింటారు. వాళ్ళు ఎలుకలు, ఉడతలు, మైనాలు లాంటి సంపోర ప్రాణి లక్షణం ఉన్న వాళ్ళూను తెగ అన్నా కావాలి లేదా కనిపించిందంతా మింగేసే స్వభావం వున్న వాళ్ళు అయినా కావాలి.

అర్దరు మీద దాక్టర్స్ తయారు చేసిన ఆకటర్లీ సామాను మీద ఫ్యామిలీ క్రెస్టు (వంశలాంఛనం) గోల్డులో చేసి వుంది. బొకరా కట్ గ్లాసెస్ మణులు మాణిక్యాల్లా ఒక ప్రక్క కూర్చుని వున్నాయి. కొంచెం దూరంలో కొన్ని డార్క్ పింక్ షేడ్స్, వైట్ పీస్ పూచిన మొక్కలు సుకుమార పరిమళాలు రిలీజ్ చేస్తున్నాయి.

"వాహ్—టేబిల్ దుల్హన్‌లా (పెళ్ళికూతురు)లా వుంది హబీబ్ భాయ్" క్లావ్.

"వాళ్ళు యూ విహావ్, వాళ్ళది బొంబేలో వున్న కొద్ది అత్యున్నత కుటుంబాల్లో ఒకటి." అంది కీర్తి.

"ఓ డ్యామిట్ కీర్తీ- ఫుయ్ ఆర్ ఎ సింపుల్ ఫోక్ క్లావ్!" అని క్లావ్ నవ్వుతూ "మేమంటే అంత ప్రేమ కీర్తికి. చాచా వస్తే ఇరవై నాలుగు గంటలూ కలిసి వుండే వాళ్ళు. ఎంత క్లోజ్ ఫ్రెండ్సో చెప్పలేము."

"చాచా అంటే తెలుసా యువర్ ఫాదరిన్లా" అంది కీర్తి క్లావ్ తో నవ్వుతూ.

బట్లర్ ఫస్ట్ కోర్సు తెచ్చాడు-ఫిష్ అండ్ గ్రేప్స్ ప్లేట్లలో ఉంచాడు. వైట్ వైన్ ప్రక్కన పెట్టబడి వుంది. మధ్య మధ్య చిన్న చిన్న గుక్కలు సప్పరించబడుతోంది.

"క్లావ్‌జీ మీరు తొలి రోజుల్లో ఎప్పుడయినా పికాసో ఆకర్షణ క్రిందికి వచ్చారా?" అడిగింది వల్లి.

"నో" అన్నాడు గట్టిగా, నోటి నిండా ఉన్న ఆహారాన్ని దంతాలతో, జిహ్వతో నిర్వహిస్తూ.

"చాలా ఆశ్చర్యం! అంత పెద్ద ఇరవయ్యో శతాబ్దపు రాక్షసుడ్ని ఎలా తప్పించుకున్నారు!"

"నాకు పికాసో అంటే తప్పకుండా గౌరవం వుంది. క్యూబిజం నాయకుడనే మాట జార్జస్. పికాసో ఈ శతాబ్దపు అత్మని రంగుల్లో ముంచి ఎత్తాడు-రంగులు ఇంద్రియాల ఏజంట్లు, ఆయన ఈ శతాబ్దానికి నియంత. అంతా ఒప్పుకుంటా. కాని ఎక్కడో ఆయన్ని దూరాన్నించే చూడాలనిపిస్తుంది. నేను హిమాలయాన్ని ఇంతవరకు చూడలేదు తెలుసా."

"పికాసోను ఎందుకు దూరం గ్రమ్మర్ని చేస్తారో."

"పికాసో మరీ క్రౌడ్ ఎక్కువ."

"మీరు క్రౌడ్లో కలవాలి, లేకపోతే లైఫ్ ఎలా ఎంజాయ్ చేస్తారు?"

"అదే నా వల్లకాదు. నన్ను క్రౌడ్ పికాసోనుంచి దూరం చేసింది. ఎప్పుడూ భక్తులే దేవుడికి ప్రమాదం. క్రౌడ్ భక్తి నిజమైన భక్తుడ్ని దేవుడ్నించి దూరం చేస్తుంది. మాస్కోలో కూడా అదే జరుగుతోంది లెనిన్ విషయంలో-ఇంకా భారీ ఎత్తున.

"కాని మీలా సులువుగా కరిగిపోయే స్వభావము, క్రౌడ్లో కలవలేకపోవడము చాలా పరస్పర విరుద్ధ లక్షణాలు. ఏనా ఆలోచనలో ఏదో దోషం ఉందనుకోవచ్చా."

సంభాషణ చాలా రసవంతంగా వుంది భంగం కలిగించకూడదని హబీబ్ మిగతా వాళ్ళకి సంజ్ఞ చేశాడు. అందరూ ఫిష్ అండ్ గ్రేప్స్+ వైట్ వైన్ మీద సాధన చేయసాగారు. కాని క్లావ్, వల్లిల సంభాషణ మీదే ధ్యానమంతా కేంద్రీకృతమయి వుంది.

"ఏమో నన్ను నేను పరిశీలించుకోవాలి. కాని నేననుకుంటాను-మనిషికి క్రౌడ్ మీద సహజంగా కరుణ ఉంటుంది, వాళ్ళని వాళ్ళ భార్య పిల్లల్ని వాళ్ళ పేదరికాన్ని వాళ్ళ సామాన్యతని, వాళ్ళ బంహీనతల్ని చూసినప్పుడు......" ఒక ఫిష్ ముక్క కట్ చేసి ఫోర్కుతో అలానోట్లో పెట్టుకున్నాడు: ఒక ద్రాక్ష నోట్లో వేసుకున్నాడు నములుతూ...

"కాని వాళ్ళలోకి సన్నిహితంగా వెళ్ళినప్పుడు వాళ్ళ మానవ శరీరాల దుర్గంధం, వాళ్ళ మానసిక వికృత్వం వాళ్ళ సులావినా మనస్తత్వం, వాళ్ళ అవకాశవాదం, వాళ్ళ శాశ్వత ధనిక పక్షపాతం ఇలాంటి లక్షణాలు చూసి వాళ్ళ మీద అసహ్యం పుడుతోంది. కనీసం మన గ్రామాల్లో మన దేశంలో ఇదీ వాతావరణం. నిరుత్సాహం కూడా పుడుతోంది వీళ్ళలో వర్గ వైరుధ్యం ఎలా పుడుతుందీ అని." "మరి అందరు మానవులూ సమానం, అందరికీ అన్నీ ఉండాలి అనే గదా మీరు బోధించే వేదాంతం! మీ చిత్రాల్లో సాసర్టీ, హ్యూమన్ మిజరీ లోతెడుంది."

"బోధించడం కాదు. కార్యరూపం ధరించాలంటాను."

"అది సెల్ఫ్ కాంట్రడిక్షన్ కాదా?"

"కాదు. మానవ సమానత్వం, ఆర్థిక సమానత్వం వగైరా సామాజిక అవసరాలు

మానవత్వ దృష్టితో పుట్టే అనివార్యమైన విలువలు. కానీ దాని అర్థం- ప్రజలందరూ దేవతలు. వాళ్ళని ముద్దు పెట్టుకోవాలి, వాళ్ళ దగ్గర్నించి నేర్చుకోవాలి, ఇలాంటి పెద్ద జార్గన్ కాదు. అది స్వార్థపరులైన కొందరు మాడో లెఫ్టిస్టుల కపట నాటక భాష. అసలు ఇండియాలో ఈనాడు ప్రప్రథమ అవశ్యకత ఏమిటంటే-ఈ ఓట్ల బూటక నాటకం అవలంబించిన లెఫ్టిస్టు లైనా, రక్తపాతం చేపట్టిన లెఫ్టిస్టులైనా అందరూ ఏకమై గ్రామాలకు పోవాలి. వర్గ చైతన్యాన్ని ప్రజల్లో భారీ ఎత్తున కనీసం పదేళ్ళపాటు బోధించాలి. ప్రజలందరూ మానవులుగా సమానులు అన్న అంతా అందరు మనుషులే అనే మాటలో నిజంగా వాళ్ళకు నమ్మకం వుంటే ఇంక ఆలస్యం చెయ్యకుండా వర్గ చైతన్య ప్రబోధించే ఈ ప్రజల్ని పరిపక్వ ఫలాల్ని చెయ్యాలి."

"జ్ఞాన్‌జీ అది సరే. మీరు ప్రజల్లో ఉన్న మంచితనమూ, అమాయకత్వము చూడలేకపోతే మీ ఆర్టులో ఏదో లోపం వుండనే వుంటుంది" జ్ఞాన్ నవ్వి వూరుకున్నాడు—

బట్లర్ రెండో కోర్సు తెచ్చాడు-మటన్ పులావ్, ముర్గ్ కా సాంప్, రాయి తా దాంతో పాటు రెడ్ వైన్ వుంచారు.

"మరి మీ అభిమాన పెయింటర్ ఎవరు" అంది వల్లీ జ్ఞాన్ని చూస్తూ.

"అంటే, జ్ఞానా మంచి జోడా! అయాం సారీ కీర్తి-యు డోంట్ మైండ్ ది జోక్."

"ఓ నో అయాం బ్రోడ్ మైండెడ్" అంది కీర్తి తక్కువ ఠీవిగా.

"కీర్తి నీవెంత అనెస్టో నేను పరీక్ష చేస్తే నిలబడగలవా?" అంది వల్లీ.

"ఓ- వాద్దుయూ మీన్" కీర్తి.

గబుక్కున ప్రక్కసీటులో ఉన్న వల్లీ జ్ఞాన్ని పొదివి కౌగలించుకుని ముద్దుపెట్టుకుంది. వల్లీ స్తన గుచ్ఛాలు జ్ఞాన్ ఛాతీకి గుచ్చుకుంటున్నట్లు అందరికీ కనిపిస్తోంది. ముద్దు పూర్తి అయిన తర్వాత ఠీవిగా కీర్తి వైపు చూసి వల్లీ "హౌ ఈజ్ యువర్ హెల్త్" అంది కీర్తి నిజంగా కాంతి కోల్పోయిన ముఖంతో హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి జేబు రుమాలు తీసి లైటుగా ముఖం తుడుచుకుంటూ, ఇగ్నోర్ చేసింది.

"అంటే! మంచి వాతావరణాన్ని చెడిపేశావు" అన్నాడు హబీబ్.

"కీర్తీ" అంటూ మరయూ కీర్తిని ముద్దు పెట్టుకుంది. కీర్తి అటు చూడకుండా బేగ్‌లోనుంచి తీసిన చిన్న అద్దంలో చూసుకుంటూ టేబుల్ కోంబ్‌తో జుట్టు సర్దుకుంటోంది, నిరుత్తరంగా. అది గమనించి జ్ఞాన్ లేచి వచ్చి "డార్లింగ్ యు ఆర్ అప్సెట్? అయాం వెరీ సారీ" అని కీర్తిని కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నాడు.

కీర్తి ఇంకా నార్మలైజ్ కాలేదు. "ఏ తప్పేముంది డార్లింగ్! తప్పంతా నా రంగుది" అంది కీర్తి చెప్పి పాడుస్తూ.

"నిజమే. నేనేం చేశాను" అని గట్టిగా అన్నాడు జ్ఞాన్.

"ఓ-సారీ ఇంత న్యారో మైండెడ్ అని నేననుకోలేదు" అంటూ లేచి వెళ్ళిపోయింది వల్లీ.

"బట్లర్!" అని ఆక్వర్డ్‌గా ఫీలవుతున్న హబీబ్ కేక వేశాడు.

బట్లర్ వచ్చాడు "యస్సార్."

"గెట్ పుడింగ్ ప్లీజ్."

పుడింగ్ కప్పుల్లోకి లెమన్ మూస్ వచ్చింది. నిశ్శబ్దంగా నడిచింది. ఫింగర్ బవుల్స్ తీసుకురాబడ్డాయి అందరికీ. వాటిలో శీతల జలమూ తేలుతూ గులాబీ రెక్కలూ వున్నాయి. అందరూ లేచి సోఫాల్లో కూర్చున్నారు.

"జ్ఞాన్ జీ ఏం తీసుకుంటారు? క్రెందెమాంత్ ఆర్ కాఫీ లిక్యూర్" అన్నాడు హబీబ్.

"కాఫీ లిక్యూరేమిటి?"

"లేటెస్ట్ నేవరీస్ ప్రొడక్ట్. ఇటీజ్ వండర్‌ఫుల్."

"నేను స్టాంచ్ ఇండియన్ని- ఇన్ ఎవిథింగ్" కాఫీ లిక్యూర్ సర్వ్ అయింది-

"బైబై మారీ" అంది కీర్తి చేదు మొహంతో. జ్ఞాన్ హబీబ్ చెయ్యి పుచ్చుకున్నాడు. మెల్లగా కారు కదిలింది.


(సశేషం)

సెక్స్‌లోని ఎక్స్ కర్థం తీస్తూ కలం పట్టిన శేషేంద్రజాలం

సీరియల్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



సాయంకాలం నాలుగు దాటింది. కారులో కీర్తి, జ్ఞాన్ నిశ్శబ్దంగా వుండిపోయారు.

బొమాన్‌జీ రోడ్డు నుంచి తిరగగానే మలబార్ హిల్స్ కనిపించింది.

"అయిదు నిమిషాలు పార్కులో నిల్చుందాం. చాలా బ్యూటిఫుల్‌గా వుంటుంది సాయంకాలం ఇక్కడ" అంది కీర్తి.

అలా పార్కులోకి వెళ్ళారు. పూలమయంగా వుంది. సముద్రమూ, సూర్యుడూ ఇంకా నల్లబడలేదు. కీర్తి కూడా!

"ఎంత అందంగా వుంది ఈ సాయంకాలం- బహుశా ఇలాంటి సాయంకాలాన్ని చూసేనేమో ఒక కవి నగరాన్నే మోహించాడు. ఎలాంటి షేర్ చెప్పాడో చూడు—

"ఆప్‌కా షెహర్ కిత్నా సుహానాంగే
ఇక్ శ్యాం చురాయీ గర్ ఆప్‌కా బురానా లగే"

(తమ నగరం ఎంత సువర్ణ సుందరంగా అనిపిస్తోంది. ఈ నగరపు ఒక్క సాయంకాలాన్ని దొంగిలించుకుపోనా మీకు చెడ్డగా అనిపించకపోతే).

"స్టుపిడ్ జ్ఞాన్" అంది వేడిగా కీర్తి.

"రిలాక్స్ కీర్తి. ఎక్కడి దక్కడ దులిపేసుకోవాలి."

"ఐ డోంట్ లైక్ దట్ ఉమన్" అంది కసిగా.

"ఫర్గెట్ అబౌట్ ఇట్ బాబా. ఇట్‌వాజ్ బ్యాడ్ లక్. ఒక్కో సారి సన్నివేశం చెయ్యి దాటిపోతుంది."

"సన్నివేశానికి లొంగే మనిషీ ఒక మనిషేనా?"

మ్రుసుంది మరక... "మనిషి ఆఫ్టరాల్ మనిషే గదా" అన్నాడు.

"మనిషిని అనలేకపోతే ఇక ఈ పుస్తకాం దిబ్బలెందుకు!" అంది కీర్తి నిముగ్గా.

కనీసం అరుగంటంకన్నా కీర్తి మూడ్ రిపేర్ చేయకపోతే గొప్ప ప్రమాదం అని జ్ఞాన్ ఆందోళన—నిమిదింటికి నిలింగ్డన్ వుంది.

"ఓ కీర్తి ప్లీజ్ ముఝే మాఫ్ కరోనా" అంటూ కీర్తిని కౌగిట్లోకి తీసుకుని "ఐ లవ్ యూ, ఐ లవ్ యూ, ఐ లవ్ యూ" అంటూ ముద్దుల వర్షం కురిపించాడు.

జరిగిన కథ

పోలీసు పహారా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భామా'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న జ్ఞాన్ రాత్రికి రాత్రి కీర్తితోపాటు బొంబాయి చేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, కృష్ణ, కుబేర్‌లతో ఒక పార్టీకి వెళ్ళిన జ్ఞాన్ మఫ్టీలో ఎదురైన పోలీసుల్ని బుకాయించి తప్పించుకున్నాడు. పాత మిత్రులు హోటల్ మరయా జంటను కలిపారు కీర్తి జ్ఞాన్. అక్కడ హోటల్ అంటే నల్లీ జ్ఞాన్‌తో సన్నిహితంగా మనడం కీర్తిని బాధించింది.

— ఇక చదవండి

8

ఒబెరాయ్ చేరుతూనే కీర్తి హేర్ డ్రెస్సర్స్‌లోకి వెళ్ళిపోయింది. జ్ఞాన్ చాలా టైర్డ్ అయిపోయిన గదిలోకి ప్రవేశించి బట్టలన్నీ విప్పేసి బెడ్ మీద పడిపోయాడు. తెల్లటి షీట్లు వేసి అప్పుడే వేసిన బెడ్డు-స్నో వైట్ షీట్...చేతులూ, కాళ్ళూ దూరంగా పారేసి హాయిగా ఊపిరి పీల్చుకుంటూ బొంబే గ్రీష్మం చేసిన గాయాల్ని మాన్పుకుంటూ ఆనందిస్తున్నాడు. కళ్ళు మూసుకుని సాయంకాలపు పార్టీలో వుండబోయే మధుర మధుర అవకాశాల్ని గురించి ఊహల్లో విహరిస్తూ మృదుల నిద్రలోకి జారిపోయాడు. బహుశా ఒక అరగంట అయిందో లేదో టెలిఫోన్ మోగింది. "కిందికి రా జ్ఞాన్" కీర్తి గొంతు.

"అరే! హౌ కెన్ ఐ!? లైక్ దిస్"

"డోంట్ బాదర్, ట్రౌజర్స్ అండ్ స్లాక్ విల్ డూ-డూ అప్ యువర్ హేర్ ఎ లిటిల్-కం"

"కీర్తి" అంటూ నసిగాడు.

"కంకం! డోంట్ బిలే-బి ఎ గుడ్ బాయ్"

జ్ఞాన్ హేర్ డ్రెస్సర్లోకి వెళ్ళేసరికి కీర్తి డ్రయర్ కింద కూర్చొని వుంది. దగ్గర ఒక కుర్చీలో ఒక ఎత్తయిన, అందమైన స్త్రీ కూర్చొని వుంది. సిల్కు రుమాలు తలకి లూజుగా చుట్టుకొని వుంది. అందమైన ముక్కు, విశాల నేత్రాలు, అన్నీ పెద్ద సైజు అవయవాలే. హిరణ్మయ వర్ణం-మనిషి ఉనికి చాలా మెజెస్టిక్‌గా వుంది. అటువైపు చూసిన కళ్ళు మాత్రం అరెస్టయిపోతాయి. చేతిలో గోల్డ్ బార్డర్ వున్న తెల్లటి హ్యాండ్ బ్యాగ్ వుంది. జ్ఞాన్ ప్రవేశించగానే కీర్తి "కం, మీట్ మహిమా రాజే...సిస్టర్ ఆఫ్ మహారాజా ఆఫ్ పటియాలా" అంది.

జ్ఞాన్ నమస్కారం చేశాడు.

"షేక్ హ్యాండ్స్ డార్లింగ్" అంది కీర్తి లాలన స్వరంతో.

"సారీ" అంటూ జ్ఞాన్ విజయ్ చెయ్యి చేత్తో పుచ్చుకున్నాడు. చెయ్యి అలాగే వుంచి మహిమ, "కీర్తి! వెరీగుడ్ క్యాచ్. యుడోంట్ ఫిష్ ఇన్ ఆరేబియన్ సీ, ఐ సపోజ్"

"బే ఆఫ్ బెంగాల్" అంది ఠీవిగా కీర్తి.(అక్కడి చేపల రుచి ప్రసిద్ధం)

"యాప్. వహాకీ మఛ్లీకీ జాయికా మషూర్ హై"- మహిమ



"డిడ్ యూ ఓట్స్" అన్నాడు క్లైవ్ చిలిపితనం తొణికిసలాడే చిరునవ్వుతో.

"ఆ చెయ్యి తీసెయ్ యూ ఫూల్, అలాగే ఎంతసేపు పట్టుకుంటావు" అంది కీర్తి.

"ఐ డోంట్ మైండ్; నేను ఆయన పరదర్శి గాన"

"జీహో! ఆప్కా హెక్ హై" అంది కీర్తి నవ్వుతూ. క్లైవ్ చిల్చనే వున్నాడు.

"టేక్ ఎ చేర్ డార్లింగ్" అంది కీర్తి అట్లాగయినా చెయ్యి వదిలి పోతుందని.

"నో లెట్ హిం స్టాండ్, నేను నిలువెత్తునా మాదొమ్మ నీ పెళ్ళాన్ని, మా బావగార్ని"- విజయ.

"ఎంతసేపు-జీ నై ఖరా ఒఖ్" (ఇంకా కదువునిండలేదా) అంది కీర్తి.

కోల్డ్ గువావా పేకెట్స్, పెంప్స్, చిల్ ట్రాప్ మూడు తెప్పించి హేర్ డ్రెస్సర్ అమ్మాయి ప్రక్క షాపు నుంచి. ముగ్గురూ పీలుస్తున్నారు.

"సురేష్ ఎక్కడున్నాడు?"

"టొరాంటో"

"ఏం చేస్తున్నాడు?"

"ఎమ్. టెక్నాలజీ కోర్స్"

"అయితే యు ఆర్ ఎలోన్?"

"నో అయాం విత్ మై బ్రదర్-ఎప్పుడు కలుద్దాం?"

"గివ్ మీ యువర్ నంబర్. రింగ్ చేసి వస్తా."

"జీజా జీవి కూడా తీసుకురావాలి సుమా" అంటూ లేచింది. ఇద్దరికీ బైబై అంటూ మెల్లిగా మందస్మితంతో వెళ్ళిపోయింది.

"ఇంత తొందరగా వెళ్ళిపోయిందేం" క్లైవ్.

"చాలాసేపట్నుంచి నాతో మాట్లాడుతోంది. జెఫ్రీని డైవోర్స్ చేసింది."

"ఈజిట్!" అన్నాడు ఆశ్చర్యంగా క్లైవ్.

"మహారాణీ ఆఫ్ రాజ్ పిప్లా చాలా క్లోజ్. జుహూ దగ్గర బ్రహ్మాండమైన బిల్డింగ్ వుంది ఈవిడదే. ఎప్పుడూ అక్కడే పడుంటారు ఇద్దరూ."

"కామోత్సవ్" సీరియల్ ప్రారంభ సంచికలోనే చాలా ఆసక్తిదాయకంగా వుంది. ఇంత మంచి సస్పెన్స్ సీరియల్‌ను రచించిన రచయిత శేషేంద్ర శర్మ గారికి నా అభినందనలు.

—జెండాయాన్ ఫయాజ్ అల్లి, అనంతపురం

కవిగా విరాజిల్లిన గుంటూరు శేషేంద్ర శర్మగారు నవలా రచయితగా వెలుగొందుతూ, నవ్యాన్ని అందిస్తున్నారంటే నవలా లోకానికి ఒక నిర్మాల్య తేజాన్ని ప్రసాదించబోతున్నారన్న మాట. పోలీసు శాఖకు ఒక చక్కని మేలుకొలుపు పాడించారు. "పోలీసులు ఒక వ్యక్తి అనుమానం మీద బయల్దేర్తారు.. దానికి ఏ రుజువూ దొరక్కపోతే ఒక రుజువును సృష్టిస్తారు. దాని రుజువు వేయడానికి నిరపరాధి వెంట పడ్తారు. అందులో గెలిస్తే అభినందిస్తారు. ఇదొక పాశవిక మనస్తత్వం. ఇది ఈ దేశపు గవర్నమెంటు నాగరికతలో ఒక భాగం అయిపోయింది. ఎంత అమాయక నిర్దోషియినా ఈ మాయాజాలంలో ఇరుక్కుంటే ఖతం. ఎవ్వరూ ఏమీ చేయలేరు" ఇదంతా వాస్తవంగా అనుసరిస్తూ వస్తూన్న పోలీసువారి విధానమే. ఇంకా లోతు లోపలున్న వారు అనుసరిస్తున్న అవకతవక విధానాన్ని తమ అపరాధ పరిశోధక నవలలో ప్రస్ఫుటీకరిస్తూ, సామాన్య మానవుడికి పోలీసులంటే ఎంత భయమో రుజువు చెయ్యాలని శేషేంద్రను కోర్తున్నాను. అయితే వారి శైలి అనర్గళమయిందే గాని ఉర్దూ, హిందీమాటలు రచనలో దొర్లుతూంటాయి. అది ఔచిత్యమేనేమో! ముందు రాబోయే కథాంశాలకు ఆతృత అవురు అవురు మంటున్నది.

—పంగనామముల రామమోహనరావు, సికింద్రాబాదు

28-8-87 ఆంధ్రజ్యోతి సంచికలో ప్రచురించిన గుంటూరు శేషేంద్ర శర్మ గారి నవల 'కామోత్సవ్' చాలా చక్కగా వుంది. మొదటిలోనే మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. ఇక ముందుముందు కూడా ఎలా వుంటుందో చూడాలి మరి! రచయితకి నా ధన్యవాదాలు.

—బి. ఝాన్సీ, మణుగూరు

"ఎలా కాలక్షేపం చేస్తారు?"

"మధ్యతరగతి సీతకే మగడు కావాలి యూ ఇడియట్"

"అంటే నేనూ తయారుగా వుండాలన్నమాట"

"నేను అసాధారణ స్త్రీని సుమా" అంది కోపంతో.

"ఎలా?" అన్నాడు కొంటెగా.

"నాతో జాగ్రత్తగా మాట్లాడాలి నువ్వు. యూ మస్ట్ నో వాటీజ్ కాల్డ్ లవ్. ఇటీజ్ ఎ డివైన్ స్నేక్. అది అందర్నీ కరవదు. దానికి వర్గభేదా ల్లేవు. ఎవర్నయినా కరుస్తుంది. కరిస్తే మాత్రం ఆ విషం వచ్చేవరకూ దిగదు. నేను ఆ ప్రేమ సర్పదష్టను."

"ఓ అదేనా- 'ఇష్క్ ఓ ఆతిష్ హై గాలిబ్ జో లగాయే న లగే ఔర్ బుఝాయే న బుఝే' (ఓ గాలిబ్ ప్రేమ ఎలాంటి అగ్ని అంటే అది అంటించాలంటే అంటుకునేది కాదు, ఆర్పాలనుకుంటే ఆరిపోయేది కాదు)" అన్నాడు జ్ఞాన్.

"కరెక్ట్"

"మరి నా సంగతి ఏమిటంటావ్?"

"నిన్ను గురించి నా ప్రేమ తర్కించదు"

"అన్నా ఫినిష్ దిస్ అండ్ కం-నేను వెళ్ళి తయారవుతాను" అంటూ నవ్వుతూ జ్ఞాన్ వెళ్ళిపోయాడు.

9

మహాలక్ష్మి రేస్ కోర్సు ఎదురుగానే విలింగ్డన్ క్లబ్బు. ఎంటర్ కాగానే విశాలమైన పచ్చటి లాన్స్ కనిపిస్తాయి. పొడవాటి మహా వృక్షాలు, పొట్టి పొట్టి పూలమొక్కల శ్రేణులు. గేట్లో నుంచి కుడి వైపు రోడ్డులో వెళ్ళితే బిల్డింగు వెనక పోర్టికో. అక్కడ కారు ఆపి ఫోయర్ (లేక ఎంట్రెన్స్ రూం)లోకి వెడతాము. ఫోయర్లో నుంచి కుడివైపు కార్డ్ రూంలోకి వెడుతాము. ఎడమ వైపు అయితే పర్మిట్ రూంలోకి వెడతాము. అక్కడ డ్రింక్సు సర్వ్ చేయబడతాయి. అయితే పర్మిట్లు వున్నవాళ్ళకే. అందులో స్నాక్స్ ఇస్తారు. మేడమీద విశాలమైన మూడు హాల్సు వున్నాయి. పెద్ద పెద్ద గ్లాస్ విండోస్ తోటి. అందులో నుంచి లాన్స్, గోల్ఫ్ కోర్ట్సు, టెన్నిస్ కోర్ట్సు, స్క్వాష్ కోర్ట్సు కనిపిస్తుంటాయి. దృశ్యం మధ్యాహ్నం పూట ఎండలో చాలా అందంగా వుంటుంది.

మేడమీది హాల్సులో డ్రింక్స్ ఇస్తారు. పర్మిట్ హోల్డర్స్‌కే ప్రవేశం. అయితే అక్కడ డిన్నరు, లంచి కూడా ఇస్తారు. కానీ కింద మాత్రం డిన్నరు, లంచికోసం కార్డు రూముకు కుడి వైపున వున్న డైనింగు రూములోకి వెళ్ళాలి. స్పెషల్ పార్టీస్‌కు వేరే హాలు వుంది.

సుమారు డెబ్బయి ఎనభయి ఏళ్ళ క్రితం నిర్మించారు ఆనాటి వైస్రాయిగారి పేరుతో. తొలుత కేవలం అప్పటి బ్రిటిష్ వారల కోసమే కట్టబడింది ఈ క్లబ్బు. స్వాతంత్ర్యానంతరమే భారతీయ పౌరులకు లభించింది. విదేశాల్లో అనేక క్లబ్బులతో సంబంధాలున్నాయి. సాయం 8 గంటలకు...

"హాయ్ జేజే" అంటూ కీర్తిని, జ్ఞాన్‌ని ఫోయర్ దగ్గర తృష్ణ రిసీవ్ చేసుకుంది. జ్ఞాన్ సింపుల్‌గా "హాయ్" అంది.

"వేరీజ్ కుబేర్" అన్నాడు జ్ఞాన్.

"గుంపులో కలిసిపోయాడు" తృష్ణ నవ్వుతూ.

"హి షుడ్ బి హియర్" అంది కీర్తి ఒక పాటు చూపిస్తున్నట్టు.

"యూ నో జేజే హౌ హి ఈజ్? ఒక రెండు చాలు" తృష్ణ.

"వాసన చాలు" అంది కీర్తి కొంచెం శోచనీయంగా.

"గో ఇన్, అందరూ మీరెరిగినవాళ్ళే-మేక్ యువర్ సెల్ఫ్ కంఫర్టబుల్."

కీర్తి, జ్ఞాన్‌లు ఆ అర్ధనిమీలిత కాంతిలో హాల్లో వున్న స్త్రీ పురుష మిశ్రమంలోకి మెల్లిగా నడిచారు. హాయ్ హాయ్‌లు, కీర్తిని ముద్దుపెట్టుకునే (చెంప) పాత స్నేహితులు, అలా నడుస్తూ వెళ్ళి ఒక ఖాళీ టేబిల్ ఆక్రమించుకుని కూర్చున్నారు. లలిత కాంతుల్లో కలిసిన సన్నటి తమస్సు ఇంద్రియాల్ని రెచ్చగొడుతోంది. చాలా కూల్‌గా, హాయిగా వుంది.

"కూల్ ఎండ్ నైస్" అంది కీర్తి టేబిల్ మీద గులాబీని చూస్తూ.

"ఆ గులాబీ మనల్ని చూసి చిరునవ్వు నవ్వుతోంది" అన్నాడు జ్ఞాన్.

ఇటీజ్ ఎ నైస్ లైన్"

"గొంతు కోసినా దాని నవ్వు దాన్ని విడిచిపెట్టదు."

"మనుషుల్లో కూడా అలాంటి పువ్వులు వున్నారు" అంటూ హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి చిన్న అద్దమూ, రుమాలు తీసింది కీర్తి. రుమాలు గాలిలోకి డియోరోమా పరిమళం విడుదల చేసింది. జ్ఞాన్ ఉత్సాహ ప్రపంచం ఉరకలు వేసింది. మెల్లిగా రుమాలుతో కీర్తి పెదవులు అద్దుకుంది. అద్దంలో చూసుకొంది. రెంటినీ బేగ్‌లో వుంచి మూసేసింది. దూరాన ఫరూక్ భట్, ఆవిడా ప్రవేశించడం చూశారు. ఫరూక్ భట్ అనగానే కశ్మీరీ అని తెలుస్తుంది. భట్ అక్కడే వాడుతారు. వాళ్ళు

కొన్ని తరాల క్రితం బొంబాయి వచ్చి స్థిరపడిపోయి వుంటారు.

సంకరించినవాళ్ళకంతా అదాబ్ చేస్తూ ఆవిడ ఒక మహా సౌందర్య యోగినిలా చూపుల నిండా నిస్సంగత్వం పొర్లిపోతుండగా, ఫరూక్ ఆమెని అనుసరిస్తుండగా ముందు నడిచింది. క్లావ్ టేబిల్ దగ్గరకు వచ్చింది. కీర్తి క్లావ్ లేచి నిల్చున్నారు. అదాబర్జ్ అదాబర్జ్ అయిన తర్వాత కీర్తి "కూర్చోండి" అంది టేబిల్ చూపిస్తూ-

"ఈ టేబిల్ దగ్గర మీరిద్దరూ స్వర్గానికి వేసే నిచ్చెనకి ఇద్దరెక్కడానికే బలముంటుంది. ఆప్ ఎంజాయ్ కీ జియే ఫిర్మిలేంగే" అంటూ వెళ్ళబోయి ఆగి "ఫిర్ ఓ క్యాహువా" అని అడిగింది.

"హాం జరూర్ ఆయేంగే దో తీన్ దిన్ మే. లేకిన్ ఆప్ కా దాంత్ ఖానేకావతా?"

"అయ్ స్టుపిడ్! నతా అనిడ్నీ అడుగుతావేమిటి?" అని ఆవిడ వైపు చూసి

"మాఫ్ కీజియేగా తప్పకుండా వస్తాం" అంది కీర్తి.

"కభీ, దిన్ అభీ నై కీజియే, తాకి హమే ఇత్నె నాస్ హోజాయే"

"ట్వంటీ సెకండ్"

"మట్లబ్-వార్ దిన్ బార్ హోనా. అచ్ఛా క్లావ్ సహాబ్ కా లేకే ఆనా" అని కీర్తిని చూసి నవ్వింది.

కీర్తికి ఏమంత మంచిగా అనిపించలేదు.

మిక్కీ రూనీ బ్యాండ్ స్వరాలు వేదిక మీద వికసించడం మొదలయ్యాయి. స్త్రీ పురుషుల గువ్వాల్లో ఉత్సాహం నింపుతున్నాయి. వెయిటర్ ఆర్డరు కోసం వచ్చాడు. కీర్తి "వోడ్కా, లైంజూస్, కార్డియల్ ఎండ్ ఎ ఫ్యూ బిట్టర్స్" అంది. ఆవిడ ఇయ్యర్ రింగ్స్ అంగుళం పొడవు ప్లాటినం మీద తాపిన డైమండ్స్,చివర ఎమరాల్డ్ డ్రాప్స్.

"షాంపేన్ సైర్?" క్లావ్.

"నో సర్"

"రెడ్ స్కాచ్ ఎండ్ వాటర్"

"హాయ్ దీదీ" అంటూ పటోడీ వచ్చాడు. కీర్తితో కరచాలనం చేశాడు. "భాయి సాబ్ ఆప్ లోగ్ కబ్ ఆయే" అని క్లావ్‌తో కరచాలనం చేశాడు. ప్రక్కన షర్మిలా వుంది. ఇద్దరికీ నమస్కారం చేసింది.

"హలర్యూ" అంది కీర్తి షర్మిలని చూసి.

"ఫైన్ థాంక్యూ."

"టైగర్! నువ్వు ఈ మధ్య ఎప్పుడూ హైదరాబాద్ రాలేదు."

"జీహా! ఇంటర్నేషనల్ మేచస్‌తో ఈ మధ్య బిజీగా వున్నా. డింపూ ఎలా వుంది. వచ్చే ముందు కలిశారా" అని చెల్లెల్ని గురించి అడిగాడు. అలా ఒక సంక్షిప్త సంభాషణలో టైగర్ షర్మిలా ద్వయం అర్ధ కాంతిమయ గుంపులోకి మెల్లిగా వెళ్ళిపోయారు.

దూరాన్నించి తృష్ణ ఆవిడ ఏస్ అనుపమను ఒక పంజాబీ మహిళను తీసుకొస్తోంది.

"మీట్ మై ఫ్రెండ్ పర్మేశ్వర్" అంటూ తృష్ణ పంజాబీ మహిళని పరిచయం చేసింది.

"మై సిస్టర్ కీర్తి, హర్ హజ్బెండ్ క్లావ్" అని చెప్పింది పర్మేశ్వర్. మళ్ళీ కీర్తిని చూసి "జీజీ, పర్మేశ్వర్ హోత్రా-ఈవిడ పతి వినోద్ హోత్రా బొంబేలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఇండస్ట్రియలిస్ట్స్" ఇంతలో అనుపమ కీర్తి పాదస్పర్శ చేసింది.

"బేకార్ బాతే మత్ కరో తృష్ణ. మా అక్కయ్య ఎమరాల్డ్ డ్రాప్స్ ఎంత అందంగా వున్నాయి. ఆవిడ వస్తువారిచేయే యునీక్ ఇంతమందిలోనూ. అంటూ సో హ్యాపీ టు మీట్ యూ కీర్తి జీ"

"ఆప్ బైఠో మై అభీ ఆరాహా" అంటూ వాళ్ళని కీర్తికి అప్పగించి తృష్ణ పారిపోతోంది.


"తృష్ణా ఆగు" అంటూ కఠిన స్వరంతో కీర్తి చెప్పి తృష్ణ భుజం పట్టుకుని ఆపింది.

"టైగర్ని నీవు పిలిపించావా, కుబేర్ పిలిపించాడా?"

"నేనే" అంది తృష్ణ బ్లింక్ చేస్తూ.

"చాలా తప్పు చేశావు. నీవు పిలిపించింది కాదు."

"టూ మచ్‌గా ఆలోచించొద్దు జీజీ. ఇది నేనూ, కుబేర్ ప్రతి సంవత్సరమూ



ఇచ్చే డిన్నర్ పార్టీ. అందర్నీ పిలిచాం."

"తృష్ణా! కుబేర్ శాప్ యూ వెరీ సిన్సియర్లీ. నీవు ఈ టైగర్ మడుగుండంలో పడి కొన్నాళ్ళు దెబ్బతిన్నావు. తెలిసి తెచ్చుకుని ఎలాగో బయటపడ్డావని సంతోషించాను నువ్వు కుబేర్ని పెళ్ళి చేసుకున్నప్పుడు. కానీ పెళ్ళి తర్వాత కూడా రెండు మూడుసార్లు పొరపాటు చేశావు. కుబేర్ వాజ్ వెరీ నైస్ టు యూ, నువ్విదేమిటిలా చేశావు." అని కీర్తి చాలా అప్సెట్ అయిపోయింది.

"నీ వెందుకింత వర్రీ అవుతావ్. ఐ కెన్ లుక్కాఫ్టర్ మై సెల్ఫ్"

"అమ్మ పోయినప్పుడు నీవు ఎంత చిన్న పిల్లవో, నిన్ను ఎలా పెంచానో, ఫారిన్‌కు పంపి చదివించానో, పెళ్ళి చేశానో, నీవు మరచిపోయావు. ఈ పెళ్ళి భగ్నమైతే నా హృదయం భగ్నమయిపోతుంది తృష్ణా."

"ఛీఛీ మళ్ళీ ఇప్పుడీ గొడవ మొదలెట్టావు. నేను బ్రేక్‌డౌనయిపోయానంటే పార్టీ ఖరాబవుతుంది. డోంట్ డ్రయివ్ మీ లైక్ దిస్" అంటూ తృష్ణ పారిపోయింది.

"పర్మేశ్వర్జీ, మక్కయ్ కీరోటీ సరసోం కా సాగ్ అంటే నాకు చాలా ఇష్టం. పంజాబ్ శైఫేవేరు." అన్నాడు క్లైవ్ ఆ మహిళని కాంప్లిమెంట్ చేద్దామని.

"హజీ, పంజాబ్కే రహన్ సహన్ బిల్కుల్ అలగ్ హై"

"అసలు పర్మేశ్వర్జీ, మన వేదాలు, శాస్త్రాలు, మన భారతీయ సంస్కృతి అంతా పంజాబ్లోనే పుట్టింది. అసలు పాణిని ఎక్కడ పుట్టాడనుకున్నారు?"

"పాణిని? ఎవరు పంజాబ్ గవర్నరా?"

కీర్తి ఫక్కున నవ్వింది.

"కారండీ ఫేమస్ పాణిని పంజాబ్‌లోనే పుట్టాడు" అన్నాడు గంభీరంగా పర్మేశ్వర్ సంతోషిస్తుందని.

కీర్తి జోక్యం చేసుకొని "యూ ఫూలిష్ బాయ్, నీవు మాట్లాడే సన్నీ చాలా హై ఫల్యూటింగ్, లెవెల్ తగ్గించు. పిక్చర్స్, కాలోన్స్, హెయిర్ స్టయిల్స్, ఫ్యాషన్స్ ఇలాంటి సబ్జక్ట్సు విడిచిపెట్టి ఈ దిక్కుమాలిన వేదాలు, శాస్త్రాలు పట్టుకుంటావేమిటి. అవి ఎక్కడ పుడితే ఏం. వాటిని గురించి గర్వపడే వాళ్ళెవరూ లేరు ఈ పవిత్ర భారతదేశంలో- స్కాచ్ ఖరాబ్ చేసే టాపిక్‌లోకి దిగకు బాబా; అప్కో సాం పడతాహై" "మై పంజాబ్ కె ఖూబియోంకీ తారీఫ్ క్రరహాహు" అన్నాడు క్లైవ్ గర్వంగా నవ్వుతూ. ఈ పార్టీ సొసైటీలో ఇలాగే హాస్యంగా, వ్యంగ్యంగా, వీలైతే కామిక్‌గా వుండాలని క్లైవ్ అభిప్రాయం. వాళ్ళు నిజమైన సిన్సియర్ కంపెనీకి తగరని, వాళ్ళతో ఆర్ట్సు, లిటరేచర్, సైన్సు, పాలిటిక్సులాంటి విషయాలు సిన్సియర్‌గా మాట్లాడితే మాట్లాడిన వాడు నిజంగా ఫూల్ చేయబడినట్టు రియలైజ్ చేసి పశ్చాత్తాప పడతాడు అని క్లైవ్ అభిప్రాయం. కనుక క్లైవ్ వాళ్ళు సీరియస్ టాపిక్ ఎత్తినప్పుడల్లా దాన్ని కామిక్‌గా మారుస్తాడు. తాను చార్లీ చాప్లిన్‌గా మారుతాడు. "వీళ్ళు సూపర్ ఫిషియల్- ఎండ్ దె డిజర్వ్ ఓన్లీ దట్" అంటాడు క్లైవ్. "ఎప్పుడు వీళ్ళ సొసయటీలో-సబ్లయిమ్‌ని పట్టుకుని రిడిక్యూల్ చెయ్యడమే మంచి టెక్నిక్" అంటాడు క్లైవ్.

"క్లైవ్ నీ మొదట వున్నవాళ్ళని విడిచిపెట్టి ఎక్కడో దూరదేశాన్ని పొగుడుతా వెందుకు. యు హావ్ రిచ్ ఈస్థెటిక్ సెన్సిబిలిటీ. పర్మేశ్వర్జీ పంజాబ్ కంటే తక్కువంటావా?"

"నాటెండి లీస్ట్. యు ఆర్ రైట్ కీర్తి. పంజాబ్ మిట్టీ, పంజాబ్ నదులు, పంజాబ్ అడవులు, పూలు, ఆకాశాలు, పరిమళాలు అన్నీ రూపెత్తిన అందమైన ఆకృతి పర్మేశ్వర్‌జీ, ఆమె ముందు ఎవడయినా ఆ దేవి భక్తుడై పోతాడు."

"మరీ ఓవర్ డోస్ అవుతోంది క్లైవ్."

"లేదు కీర్తిజీ, క్లైవ్‌జీ చెప్పేమాటలు ఎంతసేపన్నా వినాలనిపిస్తోంది."

"పాపం మనుష్యులో మిమ్మల్ని కాంప్లిమెంట్ చేద్దామనే. కానీ ఒక్కోసారి ఎగిరి గుర్రమెక్కబోయి ఎక్కువ ఎగిరి అవతల పడతాడు. అంతే"

"బట్ కీర్తిజీ, అయాం వెరీ హ్యాపీ విత్ ఒర్నెడ్‌మెన్" అంది పర్మేశ్వర్.

"లెట్ టేక్ ఎ కిస్- కమాన్- ఐడోంట్ మైండ్" అంది కీర్తి పకపక నవ్వుతూ.

"రియల్లీ- వెరీ నైస్ ఆఫ్ యూ" అంటూ పర్మేశ్వర్ ఒక్క గంతులో క్లైవ్ని కౌగలించుకుని పెదవుల మీద పెదవులు అద్దింది గట్టిగా.

"మరీ గట్టిగా కొరకబోకు"

"ఏం" అంది కోరగా చూస్తూ పర్మేశ్వర్

"మళ్ళీ నాకు దక్కదు"

"అయ్యాం సారీ డెవాస్టి నేను కబ్జా చేసుకోను భయపడకు. అతిథిగానే వుంటాను."

"కీర్తి! మరి పర్మేశ్వర్ హృదయం నా హృదయానికి గుచ్చుకుంది." అన్నాడు క్లైవ్.

"నీకు అందరి హృదయాలూ గుచ్చుకోవాలనే వుంటుంది. మేకలాంటి ఒక వైఫ్ దొరికింది గనక సరిపోయింది. లేకపోతే నీ హృదయానికి ఏది గుచ్చుకునేదో నీ కేం తెలుసు. దటీజ్ వై ఐ కాల్ యూ ఫూలిష్ బాయ్"- అని పర్మేశ్వర్ వైపు చూసి "క్లైవ్ నా వైల్డ్" అంది కీర్తి.

పర్మేశ్వర్ ఫ్యాషనబుల్ లేడీ, బంగారపు జరీతో నేసిన షల్వార్, కమీజ్, షిఫాన్ ఓణీకి బంగారపు అంచులు, హై హీల్డ్ షూస్, బర్నిష్డ్ గోల్డు లాంటి శరీరం; అసలు ఆవిడ నాసిక మగవాడ్ని గొప్పలోభానికి గురి చేస్తుంది. ఆవిడ విశాల నేత్రాలు క్లైవ్ ఖూన చేసిన సల్లా పని చేస్తున్నాయి. పర్మేశ్వర్ ఎప్పుడూ నేరుగా చూడదు. కంటి కొననుంచి చూస్తుంది. అప్పుడు భూగోళం ఇరుసు మీద వంగినట్టు వుంటాయి నేత్రాలు; పురుషులు ఆ ఆయస్కాంత సీమలోకి లాగినట్టు వుంటారు. స్క్రూ డ్రయివర్ అంటే వోడ్కా, టిన్డ్ ఆరంజ్ జ్యూస్, చెర్రీస్, ప్లస్ కట్ లైం కావచ్చు. కానీ పర్మేశ్వర్ లాంటి అసాధారణ మోహిని మూర్తుల గొంతుల్లోకి ప్రవహిస్తే అందర్నీ ఎక్కడో ప్యారిస్‌లో ట్యూయిలరీస్‌లో విహరిస్తున్నట్టు థేమ్సునది మీద బోటు విహారం చేస్తున్నట్టు బ్లాడామ్యాట్ మీద సెక్ట్ ష్యాంపేన్ చప్పరిస్తున్నట్లు నిద్రాణంగా వున్న ఎన్నో అనుభూతుల్ని జాగృతంచేసి తారాజువ్వల్లా ఎగరేస్తుంది.



"ఐవాంట్ 'అండర్ ది బ్రిడ్జస్ ఆఫ్ ప్యారిస్ విత్ యూ' ఐ లవ్ దట్" అంటూ బ్యాండ్ వైపుకేకేశాడు జ్ఞాన్.

వెంటనే 'అండర్ ది బ్రిడ్జస్' మొదలయింది. "ఐ లవ్ దట్" అంటూ ఎగిరింది అనుపమ; పర్మేశ్వర్‌కి ఛాన్సు ఇవ్వకుండా జ్ఞాన్ని ఫ్లోర్ మీదికి తీసుకు పోయింది. కీర్తి గుండెల్లో ఏందోర్లుతున్నాయో తెలీదు గాని పర్మేశ్వర్ మాత్రం కోలాప్సయి పోయింది." షి ఈజ్ ఎ పిల్లీ గర్ల్" అంది. కీర్తి నవ్వింది.

ఇంతలో మరి కొందరు మిథునాలు ఫ్లోరు మీదికి ఎక్కారు. కుబేర్ ఎక్కడ్నించో వచ్చి కీర్తిని "జీజీ కమాన్" అన్నాడు. ఇద్దరూ ఫ్లోర్ చేరారు. పర్మేశ్వర్ ఒక్కర్తే గా మిగిలిపోయింది. ఏకాకి అయిపోయింది. ఇంతలో ఫరూక్ వచ్చి ఆవిడ్ని పుచ్చుకున్నాడు. జ్ఞాన్ దూరం నుంచి "ఫరూక్! ఆవిడెక్కడ" అని కేకేశాడు. "ఆవిడ డ్యాన్సు చెయ్యదు" అని అరిచాడు ఫరూక్ డ్యాన్సు అడుగులు వేస్తూ. "ఓకే" అంటూ ఉత్సాహ తరంగంలా ఎగురుతున్నాడు జ్ఞాన్...

ఫాక్స్ ట్రాట్ చిన్న అడుగులతో చేసే సులువైన అమెరికన్ జాతి డ్యాన్సు- వన్ టూ త్రీ ఫోర్, వన్ టూ త్రీ ఫోర్ అలా. కోర్డ్ పోటర్ సంగీత రచన 'నైట్ ఎండ్ డే' చాలా బాగుంటుంది. జ్ఞాన్ అడిగిన 'అండర్ ది బ్రిడ్జస్ ఆఫ్ ప్యారిస్' కూడా కిక్కిస్తుంది మంచి మహిళ చేతిలో వుంటే. క్రూనర్ అశోక్ బెంగాలీ యువకుడు. చాలా డీప్ వాయిస్‌లో ఎమోషన్ని ప్రకంపితం చేస్తాడు. గుండె కదులుతుంది, సెంటిమెంటు వసంతరుతువులా మెదులుతుంది. డ్యాన్సు మిథునాలు కుర్చీల్ని బల్లల్ని పార్శ్వస్థ స్త్రీ పురుషుల్ని కల్చుని సమస్తాన్నీ మరిచిపోయి ఏదో అనిర్వచనీయ భౌతిక మయ మాంసల ఆనందంలో తేలిపోతారు.

అనుపమ పెద్ద సైజు గులాబీ. హిమబిందువు ఇంకా ఆరిపోని గులాబీ. సవూదీ ఏర్‌లైన్స్‌లో ఏయిర్ హోస్టెస్. పెద్ద పెద్ద అరేబియన్ షేకులుమొత్తం ప్లేనంతా చార్టర్ చేసుకుని వెడుతుంటారు- పెట్రోడాలర్ షామాట్లు. ఆ సమయాంలో అనుపమని స్పెషల్‌గా రిక్విజిషన్ చేస్తారు పర్సుకి. అనుపమని చూస్తే ఏస్కాండినేవియన్ దేశాల జాతుల్లో నుంచో ఇక్కడికి వచ్చినట్టుంటుంది- డిష్షు లో గులాబ్ జామున్, కప్పులో రబ్డీ, ఫ్రిజ్లో పేఠా, ఫ్రెష్‌గా కట్ చేసిన చెరుకు ముక్క.

"జీజీ, చూడు, అను, ఎలా సముద్రంలా పొంగిపోతోందో జ్ఞాన్ చేతు ల్లో" అన్నాడు కుబేర్ కీర్తితో డ్యాన్సు చేస్తూ చేస్తూ.

కీర్తి మాట్లాడలేదు. "కొంచెం అన్నేచురల్‌గా లేదూ" అని మళ్ళీ అన్నాడు.

"క్యా కరేంగే కుబేర్. ఏ పెళ్ళిగాని పిల్ల ఏర్‌హోస్టెస్ అందులోనూ సవూదీ ఏయిర్ లైన్స్‌లో, ఏ పిల్ల స్ప్రింగ్‌లో రియాద్ మేడ్రిడ్ నగరాల మధ్య తిరుగుతుందో, ఫాల్‌లో లండన్ రియాద్‌ల మధ్య వుంటుందో ఏ పిల్లకు లండన్‌లో ఫ్లాట్, మాడ్రిడ్‌లో ఫ్లాట్ అండ్ బిజినెస్ వున్నాయో ఆ పిల్ల మనలా ఎందుకుంటుంది. షి సెక్డ్ ఆఫ్ వెస్టర్న్ హేబిట్స్ మోర్ పర్ఫెక్ట్లీ ద్యాన్ అజ్.

తల్లిదండ్రుల గైడెన్సు కూడా లేదామె"

"ఎట్‌లీస్ట్ జ్ఞాన్ షుడ్ అవాయిడ్. ఆయన కొక నైతిక బాధ్యత వుందంటావా లేదా?"

"ఓ ఆయనా బాబూ! ఆయన అగ్ని దగ్గరకు రావాలని ఎదురు చూచే వెన్నముద్ద. అసలు కరిగిపోయే పదార్థంతోనే చెయ్యబడ్డాడు. కాలాన్ని బట్టి కరిగిపోయే చందమామ ముక్క. ఆకాశం అందంగా వుంటే చాలు, తుఫానులతో పని లేదు. నీకు తెలుసా కుబేర్! వెస్టులో ఈ వయసు ఆడ పిల్లలకు మిడిల్‌ఏజ్డ్ పురుషులు ఒక పెద్ద వెరికస్"

"గజబ్ హై జీజీ ఆప్ భీ. యు వార్ సో లిబరల్ టు హిం"

"ఐ లవ్ హిం డ్యామిట్. ఆయన నా వీక్నెస్" అని ఫులుస్టాపు పెట్టింది కీర్తి.

జ్ఞాన్ ఛాతీ మీద అనుపమ వాలిపోయి ముఖం ముఖానికి ఆంటించి వన్ టూ త్రీ వన్ టూత్రీ అని అడుగులేస్తున్నారు సంగీతానుసారంగా. ఇద్దరి నడుములు కూడా సన్నిహిత సంబంధం పెంచుకున్నాయి. పురోభాగాలు తడిసి ఆర్ద్రమైపోయాయి. గుండెల్లో ఊరిన ఊట గుండెల దాకా దిగింది. అనుపమ జేమ్స్ అరచేతి వెడల్పు తడిసింది.


"అంకుల్ ఐ లవ్ యూ" అంటూ గట్టిగా పెదవులతో జ్ఞాన్ పెదవుల మీద లిప్‌స్టిక్ ముద్రవేసింది. "దటీజ్ కాఫ్ లవ్ బచ్చీ" అన్నాడు జ్ఞాన్.

(సశేషం)

శ్రీయుత్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



10

దళిత కాంతులలో స్త్రీ పురుష మిథునాలు అరచేతులు అరచేతులు కలిపి అంతరంగం కలబోసుకుంటారు. శరీరాలు సమీపం చేసుకుని పంచలోహ విగ్రహాల్లా త్రిభంగిమ పోజులో దేహం వంచి ఝుమ్మని ఊగిసలాడుతూ అడుగుల్లో అడుగులు వేస్తూ హాలుని తామరపూల మడుగులు చేస్తూ గరుడ గంధర్వ కిన్నెర కింపురుషుల్లా వాల్ట్జ్, ట్యాంగో, ఫాక్స్ ట్రాట్, రంబా, సాంబా ఇత్యాది డ్యాన్సుల్లో నక్షత్రాల్లా చెదిరిపోతారు.

ఈ పాశ్చాత్య డ్యాన్సులు సాంఘిక మర్యాద హద్దులో వున్న ఒక జీవన శైలి అంటారు మన ఆధునికులు. కానీ ఈ సాంఘిక డ్యాన్సులు ఆదిమ జాతుల్లో కూడా వుండేవని ఇప్పటికీ వున్నాయని చరిత్ర, సోషియాలజీ చెపుతాయి. ఈ మోడర్న్ డ్యాన్సు బహుశ పాశ్చాత్యులకే సరిపోతాయిగానీ అన్యులకు అంతగా సరిపోతాయనిపించదు. మనదేశంలో డ్యాన్సుం కల్చర్‌లో ఐక్యమయిన వాళ్ళూ-అందులో సెక్సు ఏమీ లేదు, కేవలం సాంఘిక, జీవనానందమే వుంది మానవ సమాజ మర్యాదలు యథాతథంగా వుంటాయి-అంటారేగానీ అనుభవంలో అదొక గొప్ప హంబగ్.

మాంసం స్తనాలు మగవాడి ఛాతీకి గుచ్చుకుంటాయి. కాదంటారా? అప్పుడు పెదవులు పెదవులు గుసగుసలాడుకుంటాయి. కాదంటారా? అధర కమల పరిమళంతో నాసిక నిండిపోతుంది కాదంటారా? ఆ గుసగుస లేమిటో ఎవడికి తెలుసు?

ఆ దళిత దీప కాంతుల్లో ఆజాద్ సంగీత ఝంఝావాతాల్లో...... పురుషుడి ఛాతీకి స్తనాలు గుచ్చుకున్నప్పుడు పురుషుడు శిలకాదు దేవుడులా మల్చోడానికి! వాడిలో ఒక గుండె వుంది. గుండె అంటే హార్ట్ ఆటాక్ వచ్చే గుండె కాదు. ఆ గుండె కనిపిస్తుంది. ఈ గుండె కనిపించదు. అందులో సృష్టించిన కామసంపన్న బీజాలుగా మొలకెత్తుతుంటాయి. స్త్రీ మాపుం మలివెన్నెల ఎండలో మొలకలెత్తుతుంటాయి. ఆ గుండెలో ఆశల రత్నాలుంటాయి. ఊహల మహళ్ళుంటాయి. స్వప్నాల నక్షత్ర గువ్వాలు నిండిన చాందినీమయ ఆకాశాలు వుంటాయి. అదొక లోకం. గుండె అన్నది పట్టి పేరే!

ఆ లోకంలో మరో లోకం వుంటుంది. అక్కడ ఆశాభంగాలు, పశ్చాత్తాపాలు, వేదనామయ భూకంపాలు, అగ్నిమారుతాలు జోరున వీస్తుంటాయి. ఇలా ఒక్క మానవగుండెలో వందలాది లోకాలుంటాయి- ఇసుక రేణువులో యూనివర్సులు వున్నట్టు.

హిందువులు శరవాది నరకాలంటారు. బుద్ధుడు సంజీవకాల మాత్ర సంఘాత ఆదినరకాలు ఎనిమిదన్నాడు. కానీ జ్ఞాన్ ఆనంద నరకాలు దుఃఖ స్వర్గాలు అని రెండే అన్నాడు. ఆ రెంటిలో తిరిగే చక్రాలే మిగతా లోకాలన్నీ. అన్ని రకాల అనుభూతుల్లోనూ క్రూరత వుందంటాడు. అందుకే అన్ని అనుభూతులూ రద్దయిపోయిన మహోన్నత నిర్వాణం కావాలంటాడు బుద్ధుడు. వద్దంటాడు జ్ఞాన్. జన్మే వద్దంటాడు బుద్ధుడు. జన్మే మన సంపద అంటాడు జ్ఞాన్. అది తెలుసు కోడానికి యమలోకం వెళ్ళాడట మౌద్గల్యా యముడు మన నచికేతుడిలా, కఠోపనిషత్తు లాంటి బౌద్ధుల మహావస్తులో......

ఈ గొడవంతా వ్యర్థం, తర్కం వదలి జీవితం జీవించమంటాడు జ్ఞాన్. జ్ఞాన్ జిజ్ఞాసా శైలిని కీర్తి స్వయంచేసుకుంది. అలా శ్రుతి కలిసింది, గానం సాగుతోంది. కీర్తి జ్ఞాన్ శిష్యురాలు!


ఇంతలో దూరాన ప్లెయిన్ క్లోత్సు పోలీసు బంధువులు ముగ్గురూ కనిపించారు డ్యాన్సు చేస్తున్న జ్ఞానుకి. జ్ఞాన్ని వాళ్ళు చూడలేదు. మాసినా వాళ్ళ మనస్సులోని వ్యక్తిని ఈ వ్యక్తికి కోఆర్డినేట్ చేసుకోలేరు. వాళ్ళ కళ్ళు మాత్రం వెతుకుతున్నాయి నాలుగు దిక్కులా ఆ చీకటి వెలుతుర్ల సంగమంలో. కానీ గడబిడయినా జరగొచ్చు అని జ్ఞాన్ ఆందోళన-

"ఐ లవ్ యూ అంకుల్, యువార్ అపోలో, యువార్ నెపోలియన్" అంటూ తీసుకుపోతోంది జ్ఞాన్ని అనుపమ టాయిలెట్ వైపు. ఈ పరిస్థితిలో వేరే మార్గం కూడా లేదు. "ఎక్కడికి ఎక్కడికి అనూ" అంటున్నాడే గానీ పోలీసులున్న ఆపోజిట్ వైపు

జరిగిన కథ

పోలీసు మారా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భామా'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న జ్ఞాన్ రాత్రికి రాత్రి కీర్తితో పాటు [illegible] వేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, తృష్ణ, కుబేర్‌లతో ఒక పార్టీకి వెళ్ళిన జ్ఞాన్ మధ్యలో ఎదురైన పోలీసుల్ని బురిడీ కొట్టించి తప్పించుకున్నాడు. వర్ణ్య జ్ఞాన్‌తో సన్నిహితంగా మసలడం కీర్తిని బాధించింది, సెలింగ్టన్ క్లబ్బులో ఆ రాత్రి తృష్ణ, కుబేర్ ఇస్తున్న పార్టీకి పతీసమేతంగా హాజరైన కీర్తి జ్ఞాన్-అనుపమల విశృంఖల నర్తనాన్ని ఇబ్బందిలో [illegible]ంది.

—ఇక చదవండి



వెళ్ళలేదుగా, కనక ఆమెని అనుసరిస్తూ టాయిలెట్ లోకే వెళ్ళిపోయాడు. ఎవరూ నోటీస్ చెయ్యడంలేదు. ఎవరి కామవాంఛల సుడిగుండంలో వాళ్ళు ఈతకొట్టుకుంటున్నారు.

టాయిలెట్‌లోకి పోగానే ఆమె తలుపు బంద్ చేసేసింది. జ్ఞాన్ మౌనం అవలంబించాడు. దేహంలో మాత్రం థ్రిల్ ప్రాకుతోంది.

జ్ఞాన్‌ని కౌగలించుకుంది. జ్ఞాన్ అజ్ఞాన్ అయిపోయాడు.

పోలీసులు కీర్తిని గుర్తించారు. అలా మఫ్టీలోనే వున్నారు. ఆమె కుబేర్‌తో డ్యాన్స్ చేస్తోంది. కానీ వాళ్ళని కీర్తి కూడా గుర్తించింది. అనుపమ జ్ఞాన్‌తో టాయిలె[ట్] వెళ్ళడం కూడా ముందే గుర్తించింది. ఇదే మంచి తరుణం అనుకుంది. వదిలించుకుందామని టేబిల్ దగ్గరకు వచ్చి కూర్చుని వాళ్ళకు సంజ్ఞ చేసింది.

కొత్త సీరియల్ "కామోత్సవ్" బాగుంది! భూమికలో ఏమీ, నవల మానవుడు కోరుకున్న రెండో జీవితమని, అయితే అది ఆనందానికి బదులు హేమర్‌కి దారితీస్తన్నాయని చెప్పారు.

ప్రస్తుత పరిస్థితులలో నవల ఏ విధంగా వుండాలన్నది చక్కగా తెలియజేసిన రచయిత, అభినందనీయులు.

—శీశెట్టి ముత్యాలనాయుడు, కప్పి జగన్నాథపురం

ఆదిలోనే "కామోత్సవ్" క్రొత్త సీరియల్ క్రొత్త విధానమైన రచనా శైలిలో ఉన్నది. ఇంత చక్కటి సీరియల్ అందించిన రచయిత శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ గారికి మా శుభాభి వందనములు.

—డి. అలగ్జాండరు, బొబ్బిలి

శేషేంద్రగారు కవితా వీణల్ని మీటి, ఇప్పుడు నవలా లోకీన ఝుళిపించ పూనుకోవడం హర్షణీయం! సీరియల్ చదువుతున్నంతసేపు రెండు సంవత్సరాల క్రితం ప్రముఖ నక్సలైట్ నాయకుడు కొండపల్లి సీతారామయ్య ఉస్మానియా హాస్పిటల్ నుండి ఎస్కేప్ కావడం, కొన్ని హిందీ పిక్చర్స్‌లోని బర్త్‌డే పార్టీలు గుర్తుకు వచ్చాయి. ముఖ్యంగా శేషేంద్రగారు ఒక మాజీ నటీమణిని వర్ణించిన తీరు ఇర్వింగ్ వాలెస్ నవల్లో ఎక్కడో చదివినట్లు గుర్తు. మరి కొందరు పాఠకులు కూడా నాలాగే ఫీల్ అయ్యారా, లేక నేనే 'డిజావూ' లాంటి అనుభూతిని పొందానా అనేది పాఠకులే నిర్ణయించాలి.

బీభత్సం, రౌద్రం, సెక్స్, సెన్సేషన్‌లతో రోజూ రెండుమూడు నవల్ని అవలీలగా ఉత్పత్తి చేసి పారేస్తున్న నేటి నవలా కర్మాగారంలో నుండి శేషేంద్రగారి నవల క్రొత్త వెరైటీలో బయటపడుతుందని ఆశిద్దాం!

—డాక్టర్ కె.ఎస్. చంద్ర, కదిరి

వచ్చి మబ్బున్నారు. కళ్ళజోడు వాడు అడిగాడు, "మేము మీ భర్త వచ్చాడని విన్నాము."

"వాట్ నాన్సెన్స్! ఎవరు చెప్పారయ్యా మీకు"

"మేము మీకు అలాంటివి చెప్పవలసిన బాధ్యత లేదు. చెప్పండి ఆయన ఎక్కడున్నాడో"

"ఆయన ఆగ్రాలో వున్నాడు. ఒక వారం తర్వాత రావచ్చు." వాళ్ళు కోపంతో హాలు నాలుగు మూలలా తిరిగారు. రిసెప్షన్ దగ్గర కెళ్ళి "జ్ఞానేంద్రకుమార్ మిశ్రా ఇక్కడుంటే పోలీస్‌కు హవాలా అయిపోవాలి. ఆయన్ని తెలిసిన వాళ్ళు ఆయన పత్తా ఇవ్వాలి. గవర్నమెంటుని మోసం చేసిన వాళ్ళు సీరియస్ కష్టాల్లో ఇరుక్కుంటారు" అని అనౌన్సు చేశారు.

అంతా నిశ్శబ్దం అయింది. ఎవ్వరూ పోలీసులకు రెస్పాన్స్ ఇవ్వలేదు. కానీ ఇద్దరు ముగ్గురు పెద్ద మనుషులు పడుకుండి వున్నవాళ్ళు లేచి వాళ్ళ దగ్గరకెళ్ళి "యు హ్యావ్ నో రైట్ టు డిస్టర్బ్ ఎ పార్టీ. ఐ.జి.పి.ని కాంటాక్ట్ చేస్తాం, తక్షణమే మీరిక్కడ్నుంచి వెళ్ళకపోతే. వుయ్ వార్న్‌యూ" అన్నారు. దాంతో వాళ్ళు చలించారు. బయటకెళుతున్నారు. కీర్తి వాళ్ళను అనుసరించి "బాబూ ఎందుకీ గొడవ. నా మీద విశ్వాసం వుంచండి. నేను నా భర్త ఆగ్రా నుంచి రాగానే కొలాబా స్టేషన్‌కి తీసుకొస్తాను. మీ నోటీసును కూడా తీసుకున్నాను గదా-"

వాళ్ళు వెళ్ళిపోయారు.

టాయిలెట్ తలుపు కొట్టారెవరో. జ్ఞాన్‌కి అనుమానం కలిగింది కానీ సమస్యను ధైర్యంగా ఎదిరించాలని ఒక్క సెకండ్లో నిర్ణయించుకున్నాడు. జ్ఞాన్, అనుపమ బయటకొచ్చే సరికి అయిదు నిమిషాలు పట్టింది. ఆ పెద్ద మనిషి ఎవరో హాయ్ అంటూ వెడల్పుగా నవ్వుతూ లోపలికెళ్ళాడు. జ్ఞాన్ అనుపమలు బాగా నలిగిపోయిన జాడలు వాళ్ళ శరీరాల మీద గోచరిస్తున్నాయి.


టేబిల్ దగ్గరకు వచ్చేసరికి ఫ్లోర్ మీద తృష్ణ చోప్రాలు డాన్స్ చేస్తున్నారు. కీర్తి పరమేశ్వర్లు సీరియస్‌గా స్క్రూడ్రైవర్ చప్పరిస్తున్నారు. వాళ్ళ ముఖాలు అండాకారంగా సాగదీయబడి వున్నాయి. కనుబొమలు పైకి లేచి వున్నాయి. కనుచూపులు ఏ వస్తువు మీద లేవు. వాళ్ళు ప్రక్క ప్రక్క కూర్చొని వున్నారే గానీ వాళ్ళు వాళ్ళలో వున్నారు.

అనుపమ జ్ఞాన్‌లు రాగానే "ఎక్స్‌క్యూజ్‌మీ" అంటూ తృష్ణ అనుపమను సమీపించి ఏదో సైగ చేసింది. ఇద్దరూ కొంచెం దూరంగా వెళ్ళారు. తృష్ణ ఏమిటో చాలా సీరియస్‌గా అనుపమతో చెపుతోంది- "హి ఈజ్ 'ఫవూష్' మ్యాన్. లక్ష్మిం ప్రవర్తన. ఆల్కహాల్ పడితే వాడు చాలా బ్యాడ్ క్యారెక్టరయిపోతాడు. ఫ్రంలో కూర్చొనే యోగ్యత బొత్తిగా లేదు. నీవు జాగ్రత్తగా వుండాలి అతనితో" అని వార్నింగు ఇచ్చి తీసుకొచ్చింది టేబిల్ దగ్గరికి. కానీ తృష్ణ ఎమోషనల్‌గా చెప్పడం చేత కీర్తికి ఇదంతా వినిపిస్తూనే వుంది. నవ్వు విపుక్కుమంది. "హ్యాడ్ ఎ గే టైం" అంది పరమేశ్వర్ జ్ఞాన్‌తో కోర చూపులు చూస్తూ. తృష్ణ చోప్రాలు కూడా వచ్చి కూర్చున్నారు. చోప్రా తనని కీర్తి జ్ఞాన్‌లకి పరిచయం చేసుకున్నాడు. "జీజాజీ, కళాకారులూ వాళ్ళ కళా సాధారణంగా పరస్పర విరుద్ధంగా వుంటాయెందుకు" అంది తృష్ణ జ్ఞాన్‌తో, క్రోధాన్ని అణచి గుప్తం చేసుకుంటూ.

"కళాకారులు వాళ్ళు ప్రేమించే స్వప్నాల్ని వాస్తవాలతో కలిపి అల్లే అల్లికే కళ. వట్టి వాస్తవాలు మాత్రమే కాదు. వాస్తవాలే అయితే, కళకూ కళాకారుడికీ భేదం వుండేది కాదు. అప్పుడు కళ కళాకారుడిలా బోరింగ్‌గా వుండేది. అందులో కలిసే స్వప్నం పదార్థం కళాకారుడి కాంక్షామయ జీవనాన్ని ప్రతిఫలిస్తుంది. కనకనే కొన్ని భేదాలు కనిపిస్తాయి కళకీ కళాకారుడికీ మధ్య. తాను ప్రేమించే ఆదర్శాన్ని తాను ఆచరిస్తే వాడు ఋషి అవుతాడు. కవికాడు కళాకారుడు కాదు. కళాకారుడు మామూలు మనిషి. వాడి బలహీనతల్ని మామూలు మానవుల బలహీనతల్ని మాదిరే మాని దండించాలి. ఎక్స్‌ట్రా దండనకి ఆవశ్యకత లేదు" అని ఒక చిన్న ఉపన్యాస డోసు ఇచ్చాడు, తృష్ణ ప్రశ్నలో ఏదో వ్యంగ్యం అనుమానిస్తూ.

"మీకు ఎంతఅనుకూలంగా వాదన నిర్మించుకున్నారు! కానీ జీజాజీ మీకు ఈ నైతిక ఉపన్యాసాలు చెప్పడానికి సిగ్గు లేదా? నా ప్రేజన్ ఫేక్స్ యువార్. ఇలా చెప్పడానికి చాలా విచారిస్తున్నాను-క్షమించండి!"

కీర్తి ఆగ్రహోగ్రురాలై పోయింది - "షటప్. ఎవరితో మాట్లాడుతున్నావు. జ్ఞాన్ని విమర్శించడానికి ఈ వెధవ జెట్‌సొసైటీలో ఎవరికి అర్హత వుంది? అటు చూడు, ఆ జంట- వాళ్ళూ భార్యా భర్తలు కారు. ఆ అవతలి వాళ్ళని చూడు, వాళ్ళూ అంతే. వాళ్ళ భర్తలు వాళ్ళ భార్యలు ఈ ఎక్స్చేంజ్ విధాననాగరకతని ఎంజాయ్ చేస్తున్నారు. అసలు వీళ్ళు మన దేశానికి డేంజరస్ ఫెలోస్. ఏం చేసైనా సరే, డబ్బు సంపాదించడమే వీళ్ళ లక్ష్యం. ఇలాంటి ఎంజాయ్‌మెంట్ మడిగుండంలో పడి తిరుగుతూ వుండడమే వీళ్ళ నిరంతర స్వప్నం. ఇంతకు మించి వీళ్ళకు దేశంతో గానీ ప్రజలతోగానీ ఏ సంబంధమూ లేదు. ఇక్కడి అల్తాఫ్ హుసేన్‌కి పాకిస్తాన్‌లో ఫరీదా ఖానం సెల్యాము. పాకిస్తాన్లో బేగమ్ నాహిద్‌కి హిందూస్తాన్‌లో నవాబ్ ఖైరాత్ నదీమ్



మొగుడు. నేను జెట్ సొసైటీని గురించి మాత్రమే చెబుతున్నాను మమా. ఇది కంపెనీ గ్రూప్ చుట్టూ పెరిగే తేనెపట్టు. ఈ భగవాన్‌లాల్‌లు, బోగస్ ఫ్రోఫాలు, ధగా బాక్ పటర్జీలు, బిజినెస్ పాండేలు, ఈ కంపెనీల గ్యాంగ్ దేశాన్ని అమ్మడానిక్కూడా వెనకాడరు; వాళ్ళకి కొంచెం లాభం వస్తుందంటే చాలు" అని ఒక తీవ్ర తుఫాన్ విడుదల చేసి "కమాన్ క్లాప్ లెటజ్ క్విట్" అంటూ క్లాప్ చెయ్యి పుచ్చుకుని లాక్కుపోయింది.

కుబేర్ వచ్చి "జీజీ డోంట్‌గో. వాటీజ్ దిస్. యూ నో యువర్ సిస్టర్" అంటూ బతిమాలాడు.

పర్మేశ్వర్ కీర్తి చెయ్యి పుచ్చుకుని బలవంతంగా కుర్చీ మీద కూర్చోబెట్టింది.

అసలేమీ జరగనట్టు చాలా నేచురల్‌గా కూర్చుంది. క్లాప్ లేచి తృష్ణ ప్రక్కన కూర్చుని "అయాం వెరీ వెరీ సారీ తృష్ణా. అది నా ఫాల్ట్. క్షమించు" అని బతిమాలాడు. తృష్ణ జేబురుమాలు తీసి ముఖానికి అడ్డం పెట్టుకుని నిశ్శబ్దంగా ఏడవడం మొదలెట్టింది. వినోద్ ఘోష్ కూడా చాలా బతిమాలాడు. కొంతసేపు టేబిల్ చుట్టూ నిశ్శబ్దం ఆవరించింది ఒక ద్వీపంలా. చుట్టూ ఇంకా మిథునాలు డ్యాన్సు జరుపుతూనే వున్నాయి. బ్యాండు శబ్దాలు రిలీజు అవుతూనే వున్నాయి. స్కాచ్, జిన్, వోడ్కాలు గళ గళ్లాడుతూ బాటిల్లో నుంచి గ్లాసుల్లోకి, గ్లాసుల్లో నుంచి గొంతుల్లోకి ప్రయాణాలు చేస్తూనే వున్నాయి.

కొంచెం సేపటికి కీర్తి కుబేర్ని చూసి "కుబేర్ ఎల్లుండి మార్నింగ్ కొంచెం పనుంది నీవు నాతోటి రావాలి."

"ఈజిట్ వెరీ ఇంపార్టెంట్"

"ఎస్ అఫ్కోర్స్, తర్వాత చెప్తా"

"దెన్, నా ప్రోగ్రాము మార్చుకోవాలి."

"మార్నింగంటే, టూ, టూ థర్టీ వరకూ"

"ఉదయం నైన్కు బయల్దేరుదాం... తృష్ణా గెటప్ అండ్ కిస్ యువర్ సిస్టర్" అన్నాడు కుబేర్. తృష్ణ కదల్లేదు.

"కమాన్ తృష్ణా! డోంట్ బీ సిల్లీ"

తృష్ణ కీర్తిని ముద్దు పెట్టుకుంది. తృష్ణ ఏడ్చింది. కీర్తి బుజ్జగించింది.

బేరర్లు టేబిళ్ళు క్లియర్ చేస్తున్నారు. డిన్నర్ ప్లేట్సు ఫోర్క్స్, నైవ్స్ అరేంజ్ చేస్తున్నారు. గ్లాసుల్లో న్యాప్కిన్లు పువ్వుల్లా రకరకాలుగా మడిచి అలంకరిస్తున్నారు. ఘోష్ డయస్ దగ్గరకెళ్ళి ప్లేజంటూ క్రూనర్ని పేరు మోసిన అమెరికన్ పాప్ సాంగ్ రచయిత పీటర్ సీజర్ రాసిన 'వేర్ హ్యావ్ ఆల్ ది ఫ్లవర్స్ గాన్' పాడమని కోరాడు. అశోక్ తన డీప్ వాయిస్ విప్పాడు గొప్ప ఫీలింగుతో-

"వేర్ హ్యావ్ ఆల్ ది ఫ్లవర్స్ గాన్
వేర్ హ్యావ్ ఆల్ ది ఫ్లవర్స్ గాన్
యంగ్ గర్ల్స్ పిక్డ్ దెం అప్ ఎవ్రీ వన్
ఓ వెన్ విల్ దె ఎవర్ లర్న్?
వేర్ హ్యావ్ ఆల్ ది యంగ్ గర్ల్స్ గాన్
వేర్ హ్యావ్ ఆల్ ది యంగ్ గర్ల్స్ గాన్
గాన్ టు యంగ్ మెన్ ఎవ్రీ వన్
ఓ వెన్ విల్ దె లర్న్?
వేర్ హ్యావ్ ఆల్ ది యంగ్ మెన్ గాన్
వేర్ హ్యావ్ ఆల్ ది యంగ్ మెన్ గాన్
గాన్ ఫార్ సోల్జర్స్ ఎవ్రీ వన్
వేర్ హ్యావ్ ఆల్ ది సోల్జర్స్ గాన్
గాన్ టు గ్రేవ్ యార్డ్స్ ఎవ్రీ వన్
వేర్ హ్యావ్ ఆల్ ది గ్రేవ్ యార్డ్స్ గాన్
గాన్ టు ఫ్లవర్ ఎవ్రీ వన్
వేర్ హ్యావ్ ఆల్ ది ఫ్లవర్స్ గాన్

పూలన్నీ ఎక్కడికి పోయాయి
పూలన్నీ ఎక్కడికి పోయాయి
పడుచు పిల్లలు కోసుకు పోయారు
ప్రతి ఒక్కటీ...
ఓ వాళ్ళెప్పుడు తెలుసుకుంటారో

పడుచు పిల్లలందరూ ఎక్కడికి పోయారు
పడుచు పిల్లలందరూ ఎక్కడికి పోయారు
యువకులతో కలిసి పోయారు
ప్రతి ఒక్కతె...
ఓ వాళ్ళెప్పుడు తెలుసు కుంటారో


యువకులందరూ ఎక్కడికి పోయారు
యువకులందరూ ఎక్కడికి పోయారు
సైనికులై పోయారు
ప్రతి ఒక్కరూ...
ఓ వాళ్ళెప్పుడు తెలుసుకుంటారో

సైనికులందరూ ఎక్కడికి పోయారు
సైనికులందరూ ఎక్కడికి పోయారు
సమాధుల్లో కలిసి పోయారు
ప్రతి ఒక్కరూ...
ఓ వాళ్ళెప్పుడు తెలుసు కుంటారో

సమాధులన్నీ ఎక్కడికి పోయాయి
సమాధులన్నీ ఎక్కడికి పోయాయి
పువ్వుల్లో కలిసి పోయాయి
ప్రతి ఒక్కటీ...

పూలన్నీ ఎక్కడికి పోయాయి
పూలన్నీ ఎక్కడికి పోయాయి

మరి కొన్ని మిథునాలు ఫ్లోరెక్కాయి. మిథున్ చక్రవర్తి సారిక, సంజయ్ కుమార్ రాఖీ, ఫరూక్ షేక్ రాజ్ హన్స్, పల్లీ వాడియా షర్మిలా టాగోర్, నాదిరా మనోజ్ కుమార్, మిలింద్ మునీరా వగైరా వగైరా... కొందరు గ్రూపర్ పాడుతున్న కొన్ని లైన్సుకి వాళ్ళ గొంతులు కూడా జోడించసాగారు.



కీర్తి అంది, "అలా డ్యాన్సింగ్ కపుల్స్ పాడగూడదు. ఇటీజ్ ఎగెనెస్ట్ రూల్స్"

"ఏమవుతుంది జీజీ, నీవింకా విక్టోరియన్ యుగంలో వున్నావు" కుబేర్ తృష్ణని వున్నుకుని ఫ్లోరెక్కాడు. తృష్ణని కుబేర్ చాలా ఖుషామత్ చేస్తున్నాడు. డ్యాన్సులోనే ఆవిడ మూడ్ మరమ్మత్తు చేద్దామని ఉద్దేశం.

స్కాచ్‌కి సాంద్రాంతుడైపోయిన జ్ఞాన్ లేచి ఊగిసలాడుతూ "అశోక్ గివ్ మీ మై సాంగ్, గివ్ మీ మై సాంగ్ అశోక్"

గ్రూపర్ గట్టిగా నవ్వుతూ చేత్తో వున్నుకుని వున్న మైక్ కార్డ్‌ని పాడవాటి కొరడాలా ఇటూ అటూ రెండు సార్లు వేవ్ చేశాడు, మరో మూడ్ లోకి రావడానికి అదో టెక్నిక్‌లా! "క్షమించాలి, జంటిల్‌మెన్ ఎండ్ లేడీస్, ఈ మధురరాత్రి, ఈ మిథునరాత్రి ముదురు ఘడియల్లోకి ప్రవేశించింది. నిద్రాదేవి మిమ్మల్ని కోమల బాహువుల్లోకి ఆహ్వానిస్తోంది. విఖ్యాత కళాకారుడు జ్ఞాన్‌జీ కోరిక మీద మీ అందరికీ అంతిమ కానుకగా ఒక గజల్ వినిపిస్తాను. సమాద్ ఫర్మాయియే"-

"హమారా దిల్ సవేరే కా
సునేరా జాం హోజాయే!
చరాగోంకీ తర్హా ఆంఖే
జలే జబ్ శ్యాం హోజాయే!
ఏ ముఠ్ఠీ భర్ ఉమర్ ఇక్ దిన్
సమందర్ బన్ గరజ్నేదో!
హవాయే తేజ్ హో ఔర్ క
స్తియో మే శ్యాం హోజాయే!
ఉజాలే అప్నే యాదోంకే
హమారా సాత్ రహనేదో!
నజానే కబ్ హమారీ జిం
దగీకా శ్యాం హోజాయే

(మన హృదయం ప్రభాత స్వర్ణ మధుపాత్ర అవ్వాలి. దివ్వెల్లా కళ్ళు వెలుగు తున్నప్పుడే సాయంత్రం అవ్వాలి. ఈ పిడికెడు ఆయుష్షు ఒకనాడు సముద్రమై గర్జించనీ. గాలుల తీవ్రం అవ్వాలి పడవలోనే సాయంత్రం అవ్వాలి. మన జ్ఞాపకాల వెల్తురు మన వెంటనే వుండనీ ఎవడికి తెలుసు ఎప్పుడు మన జీవితంలో సాయంత్రం అయిపోతుందో)

ఝూం ఝూం అయిపోయ్యారు శ్రోతలు. అమా జ్ఞాన్ ఒడిలోకి వాలిపోయింది విషమయ స్థితిలో. జ్ఞాన్ కూడా ఉమర్ ఖయ్యాం అయిపోయి అమాని ఆమె సము న్నత స్తన ద్వయ సహితంగా కౌగిట్లో పొదివి పట్టుకుని ముద్దు పెట్టుకుంటూ మధుపానం చేస్తూ తన్మయతలో వున్నాడు.

డ్యాన్స్ మిథునాలు అలాగే వాల్ట్జ్‌లోకి వెళ్ళిపోయారు. వన్ టూ త్రీ వన్ టూ త్రీ రిథంలో గిరుక రెండ్లు తిరుగుతూ మైమరచి డ్యాన్స్ చేస్తూ- అంతిమ పంక్తి వచ్చే సరికి ఒకరినొకరు కౌగలించుకుని అలాగే కౌగిళ్ళలో బొమ్మల్లా వుండి పోయారు. ఒక్కసారిగా "థ్యాంక్స్ అశోక్" "థ్యాంక్స్ అశోక్" అంటూ కంఠాలు నినాదం చేశాయి.

"చలో సుఖాంతంగా ముగిసింది, అచ్ఛా హువా జ్ఞాన్‌జీ" అంటూ ఘోష్డ్ జ్ఞాన్‌తో జోరుగా కరచాలం చేశాడు.

11

ఓబెరాయ్‌లో చాయ్ పానం చేస్తున్నారు కీర్తి జ్ఞాన్‌లు. "కీర్తీ! ఫరూక్ ఫ్రెండ్ ఎన్నోసార్లు పిలిచింది. ఇప్పటి వరకు మనం ప్రోగ్రాం వెయ్యడం కాన్సిల్ చెయ్యడం అలా చేస్తున్నాం. మంచిగా లేదు" అంటూ సిగరెట్ పొగ పెద్ద పెద్ద మేఘాలుగా వదిలాడు జ్ఞాన్.

"ఎప్పుడు వదిలేస్తావు ఆ వెధవ సిగరెట్లు, ఐ డోంట్ లైక్ ది స్మోక్"

"ఏం చేసేది కీర్తి. అమెరికా జర్మనీ గ్రీసు వగైరా దేశాల్లో నిషేధించినా, వస్త్రాలని బెదిరించినా జనం ఖాతరు చెయ్యకుండా పెట్టెలు పెట్టెలే కాల్చేస్తున్నారు

సిగరెట్ల మీద వాళ్ళకు చాలా ద్వేషం వున్నట్టు. సిగరెట్ విరహం కంటే ఆత్మహత్య మధురం అంటున్నారు ముక్తకంఠంతో. నువ్వేమో నన్ను లోకానికి ఎదురీదమంటున్నావు" అంటు మరో దమ్ములాగాడు. బాగా ఇరిటేట్ అయిపోయి హోట్లో సిగరెట్ని పీకేసి ఆష్‌ట్రేలో నలిపేసింది కసిగా.

"కీర్తి నువ్వేం చేస్తున్నావో నీకు తెలీదు సుమా. మన ఆధునిక నాగరకత పునాదినే నలిపేస్తున్నావు. నట్టి సిగరెట్టును కాదు" అన్నాడు జ్ఞాన్ గంభీరంగా తానే మానవ జాతి చరిత్ర గొంతయినట్లుగా పోజు పెట్టి...

"వెధవ సిగరెట్టేనా మన నాగరకత" అంది కీర్తి జ్ఞాన్ గంభీర వక్తవ్యాన్ని హాస్య భాజనం చేస్తూ.

"ఉదయ కాంతి గదిలోకి ప్రవేశిస్తున్న శుభవేళ, ఎర్ర రోజా నాజాలోకి దిగిన తాజా సమయాన, ఆవిరి మేఘాలు విడుస్తూ చాయ్ ఆహిస్తా ఆహిస్తా పెదవుల్ని పెన వేసుకునే లగ్నాన, ఓ కీర్తి శ్రీ ఫయివ్స్ నీలి వలయాలు గదిని ఎలా ఒక అలౌకిక పరిమళంలో ముంచేస్తాయో ఎలా చెప్పను. అప్పుడు గదీ నువ్వూ నేనూ పెయింటింగ్‌లా మారిపోతాము!"

"హో బాబా హో ఒప్పుకున్నా. నీ ఆర్టిస్టిక్ పిచ్చి, లోకంలో ఎవరూ అర్థం చేసుకోలేరు..." అంటూ వుండగా కట్ చేసి జ్ఞాన్

"నేనొక్కడాన్ని తప్ప" అన్నాడు; ఇద్దరూ బ్రహ్మాండంగా నవ్వుకుంటూ ఉదయాన్ని హృదయదఘ్నంగా ఎంజాయ్ చేశారు.

"మరేమంటావ్ ఈ ఫరూక్ వ్యవహారం. అయాం ఫీలింగ్ రాదర్ ఇర్క్‌సమ్"

"ఇవాళ వెడదాం. ఈవినింగ్ ప్రోగ్రాం ఏదీ లేదుగా"

"సరే ఫరూక్‌కి టెలిఫోన్ చెయ్"

బేరర్ వచ్చాడు, ఆలా కార్డ్ చేతికిచ్చాడు.

"పైనాపిల్ జూస్, కార్న్ ఫ్లేక్స్ విత్ మిల్క్ ఎండ్ షుగర్, టోస్ట్-బట్టర్ ఎండ్ హనీ, చీజ్ ఆమ్లెట్, కాఫీ" అంది కీర్తి. బేరర్ రాసుకున్నాడు.

"నో ఫ్రూట్ మేడమ్?"

"నో" బేరర్ వెళ్ళిపోయాడు.

"జ్ఞాన్ నువ్వు వెళ్ళి స్నానం ఫినిష్ చెయ్. నేను ఈలోపుగా నా నెయిల్స్ పూర్తి చేసుకుంటాను" అంది కీర్తి. జ్ఞాన్ బాత్‌లోకి వెళ్ళిపోయాడు.

ఇంతలో టెలిఫోన్ బజ్ అయింది. కీర్తి తీసుకుంది. "హాయ్ జీజీ" తృష్ణ గొంతు సన్నగా.

"హవ్వార్యూ డార్లింగ్" అంది కీర్తి ప్రేమగా హొటివిండా.

"సారీ జీజీ ఫర్ ది ఈవినింగ్. అయాం వెరీ సారీ. మాఫ్ కరో"

"అరే పగ్లీ! ఏమేం చేశావని. అదంతా నాన్సెన్స్. పార్టీలో అలాంటివి మామూలే గదా. సూర్యుడు ఉదయించగానే గత రాత్రి పార్టీ, కలలా మాసిపోతుంది. అదే పార్టీలో వున్న గొప్పతనం. ఆనందం ఎంత క్షణికమైతే అంత ఆనందంగా వుంటుంది. శాశ్వత సుఖం కోరే మూర్ఖులు ఓల్డ్ ఫ్యాషన్డ్."

"నిన్ను హర్ట్ చేశానని భయపడుతున్నాను"

"సిల్లీ చైల్డ్! నటెటాల్. ఐ లవ్‌యూ" అంటూ ఫోన్లో కిస్ చేస్తూ ఫోన్ పెట్టేసింది.

ఇంతలో జ్ఞాన్ వచ్చాడు ఫ్రెష్ రోజ్‌లా. "ఎవరు?"

"తృష్ణ... పిచ్చిది. నాకు అపోలజైజ్ చేస్తోంది"

"షి ఈజే లవబుల్ గర్ల్ ఎనిహా"

బేరర్ బ్రేక్ ఫాస్ట్ తెచ్చి పెట్టాడు. కీర్తి బిల్లులో సంతకం చేసింది. అతను వెళ్ళిపోయాడు.

"ఉండు నేనిప్పుడే ఒక్క నిమిషంలో స్నానం ముగించి వస్తాను" అంటూ కీర్తి బాత్‌రూంలోకి వెళ్ళింది.

టైమ్స్ ఆఫ్ ఇండియా క్రింద పడి వుంది. తీసి పేజీలు తిరగేస్తున్నాడు. ఆశ్చర్యం నాలుగో పేజీలో చివర నాలుగు అంగుళాల నిడివి చిన్న రిపోర్టు ఒకటి. జబల్పూర్‌లో ఒక ఆఫీసు గుమాస్తా తన భార్యా ఇద్దరు పిల్లలతో సహా ఆత్మహత్య. అతను విడిచిపోయిన చీటీలో ఇలా వుంది — "నా జీతం చాలదు. కొన్ని రాత్రులు తిండి తినకుండానే దీపం లేని గదిలో నేలమీద నిద్రపోతున్న నా పిల్లల్ని చూడలేక,



బొమ్మల కొలువు

— ఫోటో: బి.మీరాదేవి, కొంగారెడ్డిపల్లి

ఒక పూట పస్తుండి వాకు రెండు పూటలయా పెడుతున్న నా అమాయక భార్య ముఖం చూడలేక వేరే దారి లేక మేము ఆత్మహత్య చేసుకున్నాము. ఇందులో ఎవరి తప్పూ లేదు. తప్పు దేశందే'' —జ్ఞాన్ అది చదివి స్తంభించిపోయాడు. ఆ పేపరు దృష్టిలో ఆ సంఘటనకు అంతే ప్రాధాన్యం! కోట్లకు కోట్లు సహస్ర బాహువులతో పోగుచేసుకుని, పదవిలో తిష్టవేసి కూర్చున్న ఒక ముఖ్యమంత్రి బహిరంగ సభలో అవినీతిని తీవ్రంగా ఖండిస్తూ చేసిన గంభీరోపన్యాసాన్ని మొదటి పేజీలో బ్యానర్ హెడ్ లైన్స్ ఇచ్చి వేశారు! పేపర్లకు గవర్నమెంటుమీద ధనికుల్నీ చూస్తే భయమేమో?

స్నానమై కీర్తి వచ్చింది. సిల్కు గౌను, స్లిప్పర్సు, గులాబి శిరోజాలు సర్దుకుని లిప్‌స్టిక్ పూసుకుని కూర్చుంది. జ్ఞాన్ చాలా నిరుత్సాహంగా వున్నాడు.

''వాటీజ్ ది మ్యాటర్. ఇంతలో ఏమయింది. యూ ఆర్ ఆల్‌రైట్.'' జ్ఞాన్ మౌనంగా వున్నాడు. మెల్లిగా బ్రేక్ ఫాస్ట్ పూర్తయింది. కాఫీ తీసుకుంటున్నారు.

జ్ఞాన్ ఏమీ మాట్లాడలేదు — లేకపోతున్నాడు. ప్రయత్నించి మాట్లాడదలచుకున్నా ఏమీ తోచడంలేదు.

''ఆల్‌రైట్ వుయ్ విల్ లెట్ ఇట్ పాస్ ఓవర్'' అంది కీర్తి ఫైనల్‌గా.

మధ్యాహ్నం ఒంటిగంట అయింది. సముద్రం మీద ఎండ తాండవం చేస్తోంది. దూరాన ఒక ఓడ మెల్లిగా వస్తున్న జాడ. నిర్మల ఆకాశంలో దిగంతరేఖ సమీపంగా ఒక గ్రద్ద గాలిలో దీర్ఘరేఖలు గీస్తూ ఈదుతోంది హెలికాప్టర్‌లా.

కీర్తి బుక్‌షాప్‌లో పికప్ చేసిన ఒక నవల చదువుతోంది. 'ది ఐడో' బై పియర్ రే — దానిమీద రాసి వుంది. 'ది నావల్ దట్ బిగిన్స్ వేర్ ది గ్రీక్ ఎండ్స్.' 'ది గ్రీక్' అనేది కూడా ఒక నవలే.

గదినిండా నిశ్శబ్దం. నిశ్శబ్దం బరువు అంతకంతకు జ్ఞాన్ గుండెమీద ఎక్కువవుతోంది. మంచంమీదనే వెనక్కి ఆనుకుని సముద్ర దృశ్యం చూస్తున్నాడు. సముద్రము, ఓడ, గ్రద్ద ఏవో రూపాలతో ప్రతీకలు ప్రతీకలుగా స్ఫురిస్తున్నాయి. వెయ్యికుంచెకోసం తడువుకుంది. ఆ సాధనాలన్నీ హైదరాబాద్‌లో వదిలి స్పేస్ అన్వేషిస్తూ బొంబాయి వచ్చాడు.

''లెట్ అజ్ గో టు ది బార్ ఎండ్ హ్యావ్ సం బీర్ యండ్ ఎ బైట్'' అంది కీర్తి.

ఇద్దరూ లేచి ముక్తసరిగా డ్రెస్ చేసుకుని కిందికి వెళ్ళారు. ఒక గంటసేపు కూర్చొని వుంటారు. కొంచెం అతిమాత్రంగా బీరు పుచ్చుకోవడంచేత జ్ఞాన్ లిఫ్టులోనే తూగడం మొదలెట్టాడు.

ఐదింటికి లేచేసరికి బాగా ఫ్రెష్ అయిపోయాడు జ్ఞాన్. కీర్తి చిరునవ్వుతో అలాగే అయిడిల్‌గా పడుకుంది ఒళ్ళు విరుచుకుంటూ. జ్ఞాన్ కీర్తి ప్రక్కలోకి వెళ్ళి పడుకున్నాడు. మృదువుగా ముద్దుపెట్టుకుంటున్నాడు. మళ్ళీ ఆమె ప్రక్కన నిశ్శబ్దంగా పడుకున్నాడు.

''కం, గెటప్, ఇటీజ్ టైం — ఐ విల్ కాల్ టాక్సీ, టీ ఎండ్ బిస్కెట్స్'' అంది కీర్తి. జ్ఞాన్ సింపుల్ వైట్ సిల్కు కుర్తా, సిల్కు పైజమా, కొల్హాపురీ చెప్పులు — కీర్తి కూడా సింపుల్‌గానే డ్రస్సయింది, అంటే జ్యుయెల్రీ లేదు.

(సశేషం)

పిండి వంటలు

బీట్‌రూట్ హల్వా

కావలసిన వస్తువులు:

బీట్‌రూట్ - 1/2 కిలో
పంచదార - 1/2 కిలో
నెయ్యి - 1/4 కిలో
పాలు - రెండు గ్లాసులు
ఏలకులు - 6

వేసే విధానం:

బీట్‌రూట్ దుంపలు కొబ్బరిలా తురిమి, పొయ్యి మీద మూకుడులో కొద్దిపాటి నేతితో ఆ తురుమును వేయించాలి. కొంచెం వేగిన తరువాత పాలుపోసి ఆ పాలన్నీ ఇగిరే వరకు కలుపుతూ వుండి, పంచదార, నెయ్యి వెయ్యాలి. ఈ మిశ్రమం అడుగంట కుండా కలుపుతూ, పూర్తిగా ముద్ద అయ్యాక ఏలకు పొడివేసి బాగా కలిపి పొయ్యి మీదనుంచి దింపెయ్యండి. ఒక్క రోజుకు మించి ఈ స్వీట్ నిల్వ వుంచకూడదు.

-సి.వి. లక్ష్మీ శ్రీనివాస్

సగ్గుబియ్యం లడ్డు

కావలసిన వస్తువులు:

సగ్గుబియ్యం: రెండు గ్లాసులు
పంచదార పొడి: గ్లాసుంపావు
నెయ్యి: గ్లాసుంపావు

వేసే విధానం:

శుభ్రం చేసిన సగ్గుబియ్యం మూకుడులో దోరగా వేయించి తీసి మెత్తగా పిండిలాగ చేసుకోవాలి. ఆ పొడిని ఒక పళ్ళెంలోకి తీసుకుని పంచదార పొడి, కాచి చల్లార్చిన నెయ్యి దాంట్లో బాగా కలిపి, ఏలకుల పొడి చేర్చి లడ్డుల్లాగా తయారు చేసుకోవాలి.

జున్నుపాలతో స్వీట్

కావలసిన వస్తువులు:

జున్నుపాలు - 1 శేరు
నెయ్యి - పావుకిలో
పంచదార - ముప్పావు కిలో
ఏలకులు 4

వేసే విధానం:

జున్ను పాలలో మామూలు పాలు కలపకుండా ఆవిరి మీద జున్ను వండాలి. ఆ తయారైన జున్నును తీసి ముక్కలుగా కోసి కొబ్బరి కోరినట్లు బాగా కోరాలి. కొంతగా పెట్టుకున్న నేతిలో ఈ కోరును వేయించాలి. పంచదార మొత్తం లేత పాకం పట్టి, దానిలో వేయించి పెట్టుకున్న కోరును కలిపి, ఆ తరువాత నెయ్యిరాసి వుంచిన పళ్ళెంలో దానిని పోసి కొంచెం చల్లారిన తరువాత ముక్కలుగా కోసి సర్వ్ వెయ్యవచ్చు.


-ఎమ్. రాజశ్రీ శర్మ, విజయవాడ

వికసించిన విద్యుత్తేజం గుంటూరు శేషేంద్రశర్మ కలం

సీరియల్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



12

బొంబాయి సాయంకాలం సముద్రానికి దీపాలహారం వేసింది. మెరీన్ డ్రైవ్ మీద పోతోంది టాక్సీ- చౌపాటీ దాటింది. హ్యాంగింగ్ గార్డెన్స్ రోడ్డు ఎక్కింది. ఫ్లయోవర్ బ్రిడ్జ్ దాటింది.

ఎడంవేపు తిరిగి సముద్రం చూస్తూ పెడర్‌రోడ్ అక్కడ్నించి వార్డన్ రోడ్ చేరింది- ఒక పెద్ద బిల్డింగు. బిల్డింగు సముద్రాన్ని చూస్తోంది తన ప్రాంగణంలో వున్న అందమైన తోటలో నుంచి. నానావిధ పుష్ప గుచ్ఛాలు, పరస్పరం పరిమళాలు చల్లుకుంటూ క్రీడిస్తున్న వృద్ధ వృక్షాలు, యువ వృక్షాలు, జలధారలు ఊదుతున్న పాలరాతి బాలుడి ఫౌంటెన్, చుట్టూ అమర్చిన క్రోటన్సు, లిల్లీలు, ఆస్టర్లు, డాలియాలు...

టాక్సీ పోర్టికోలో ఆగింది. ఫరూక్, ఫరూక్ ఫ్రెండు కారు దగ్గరకొచ్చారు. ఫరూక్ కారు తలుపు తీశాడు. కీర్తి దిగింది. అవతలివైపు డ్రైవర్ తలుపు తీశాడు. జ్ఞాన్ దిగాడు.

"ఆదాబ్ అర్జ్" అంది ఆవిడ కీర్తి ముందువంగి —

"ఆదాబ్ అర్జ్" కీర్తి అలాగే.

"కైసేహో జ్ఞాన్‌జీ" అని ఆవిడ జ్ఞాన్‌ని పలకరించింది మందస్మితంతో.

"మై అచ్ఛాహూ' అన్నాడు జ్ఞాన్. "హలో ఫరూక్" అంటూ జ్ఞాన్ ఫరూక్‌ని పలకరించాడు.

అందరూ పోర్టికోలోనుంచి మెట్లెక్కి విశాలమైన వరండాలో నుంచి హాల్లోకి వెళ్ళారు. అది పెద్ద డ్రాయింగు రూము. అతి విశాలమైన పర్షియన్ కార్పెట్ గది అంతా కవర్ చేస్తూ వుంది. పక్షులూ, తీగెలూ అల్లి వున్నాయి. ఒక అంచున ఉర్దూ లాంటి మధ్య ప్రాచ్య అక్షరాల్లో ఏదో రాయబడి వుంది. అంటే అల్లబడి వుంది. విశాల రోజ్‌వుడ్ సోఫాలమీద దారు శిల్పాలు చెక్కబడి వున్నాయి. సోఫాల నిండా పులి

జరిగిన కథ

పోలీసు పహారా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భామా'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న జ్ఞాన్ రాత్రికి రాత్రి కీర్తితోపాటు బొంబాయి చేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, తృష్ణ, కుబేర్‌లతో ఒక పార్టీకి వెళ్ళిన జ్ఞాన్ మధ్యలో ఎదురైన పోలీసుల్ని బుకాయించి తప్పించుకున్నాడు. పబ్లిక్ జ్ఞాన్‌తో సన్నిహితంగా మసలడం కీర్తిని బాధించింది. విల్లింగ్డన్ క్లబ్బులో పార్టీకి సతీసమేతంగా హాజరైన తన చెల్లెలు తృష్ణ జ్ఞాన్ శీలం గురించి చేసిన వ్యాఖ్యకు రుద్రురాలైన కీర్తి మర్నాడు ఆమె క్షమాపణ అడగడంతో చల్లబడింది. జ్ఞాన్, కీర్తి- ఫరూక్ ఫ్రెండ్ దగ్గరికి బయలుదేరారు.

— ఇక చదవండి

చర్మంతో చేసిన కుషన్లు, జింక చర్మంతో, చిరుతపులి చర్మంతో చేసిన కుషన్లు కూడా ఇవతల సోఫాల్లో వున్నాయి. మధ్య మహోగనీ వృక్షపు భారీ కొయ్యలో చేసిన ఒక పీఠభూమి లాంటి టేబిల్. టేబిల్ పైన నాలుగు ప్రక్కలా కళ్ళు ఆరెస్టు చేసే దారు శిల్ప కళలు ముసురుకొని వున్నాయి. టేబిల్ మీద పరచిన వెడల్పయిన దళసరి గ్లాసు — గ్లాసుమీద ఒక అడుగు ఎత్తున రోజెంథాల్ కంపెనీ కట్ గ్లాస్‌వాజ్ నిండా గులాబీల గుంపు......

డ్రాయింగ్ రూంలోకి చేరుతూనే జ్ఞాన్ ఆ టేబిల్ చూసి నిర్విణ్ణుడైపోయాడు. అది ఘనీభవించిన సౌందర్యం. మహోగనీ పశ్చిమ దేశాల్లో కొన్ని స్థలాల్లో రాజఠీవితో ఎదిగే మహావృక్షం. దాని పూర్తి ఎత్తుకు ఎదగడానికి రెండు వందల సంవత్సరాలు పడుతుంది. సుమారు 150 అడుగుల ఎత్తు పెరిగే వృక్షం! అంటే ఈ కుటుంబం ఆ టేబిల్ని లేక ఆ కొయ్యని ఎప్పుడో ఇండియాకు ఇంపోర్టు చేయించుకుని వుంటారు. సైడ్ టేబిల్స్ అన్నీ లైట్‌వుడ్ అయిన వాల్‌నట్‌తో చేయబడ్డాయి. కరీంభాయ్స్ కుటుంబం కూడా నగరంలో చాలా పాత కుటుంబమే. హబీబ్ తాతగారు సర్ కరీంభాయ్. ఆయన బారొనెట్. గొప్ప స్టైయిల్‌లో జీవితం గడిపాడు. కానీ అక్కడ ఈ టేస్టు కనిపించలేదు. అక్కడే అనిపిస్తుంది, డబ్బులో ఏమీ లేదు, దాన్ని వాడే మనిషిలో వున్న టేంబర్ ముఖ్యం.

దాని క్వాలిటీని బట్టేవాడు వాడి జీవితాన్ని నిర్మించుకుంటాడు.

ఎడంవైపు ఒక దర్వాజా వుంది. దాని తలుపులు మూడు వంతుల్లో రెండు వంతులు ఎత్తు పైన స్టెయిన్డ్ గ్లాసులు ఇరువైపులా అమర్చబడి వున్నాయి. స్టెయిన్డ్ గ్లాసు మీద ఇరువైపులా ఒక జింక మెడమీద చెయ్యివేసి వున్న గ్రీక్ మైథలాజికల్ యువతి, ఆ యువతి చేతిలో ఒక ఆలివ్ కొమ్మ. జింక ప్రక్కన పడుచు ఎత్తుకు పరిచే నేయగా ఇగుళ్ళు పెడుతున్న ఒక ఖండిత వృక్షం. ద్వారబంధం మీద గోడకు తగిల్చిన చిరుతపులి తల. ఆ గదిలో ఫరూక్ ఫ్రెండు తల్లి వుంటుంది. భర్త మరణించిన తర్వాత ఆమె ఎప్పుడూ బయటకి రాలేదు.



గదిలోకి ప్రవేశించే ద్వారానికి ఎదురుగా గది అవతలి వైపున ఇంకా పెద్ద ద్వారమూ, దర్వాజాలు. ద్వారం శిల్పాలు చెక్కిన రోజ్‌వుడ్‌తో చేసిన మహోత్తర కృతి. ద్వారంమీద గోడకు బిగించి వున్న దున్నపోతు తల — బాహువులు చాచినట్లు కొమ్ములు, నల్లటి గోళాల్లాంటి కళ్ళు, నుదుటిపైన కొంచెం తెల్ల బొచ్చున్న మచ్చ, కొంచెం భయంకరాకృతి.

అందరూ సోఫాల్లో కూర్చున్నారు. "ఖాలిద్" అని ఫరూక్ పిల్చాడు. వాయ్ వచ్చింది. మెల్లగా తాగుతూ—

"క్లావ్‌కి ఇదే మొదటిసారి మా ఇంటికి రావడం" అంది ఆవిడ.

"నేను కూడా ఇదే మొదటిసారి. బట్ వాటే ట్రీట్ ఇన్ ఈస్థెటిక్స్! ఇంత అందం నేను మళ్ళీ 'వాల్‌హాల్లా'లోనే చూశాను. అయితే అది మరో టైప్. పోల్చడానికి వీల్లేదు" అంది కీర్తి. క్లావ్ దృష్టిని గోడంమీద గిల్టెడ్ ఫ్రేమ్స్‌లో వేలాడుతున్న తైలవర్ణచిత్రాలు ఆకర్షించాయి. అది గమనించింది ఆవిడ. "అవి మా తాతగారు కొన్ని, మా నాన్నగారు కొన్ని యూరప్ వెళ్ళినప్పుడు అనేక మ్యూజియంస్‌లో కాపీ చేయించి తెచ్చినవి" అంది ఆవిడ క్లావ్‌ని చూసి.

"ఒరిజినల్ ఒకటి కూడా లేదా" అన్నాడు క్లావ్.

"అదిగో సాల్వడోర్ డాలీ అదొక్కటే ఒరిజినల్. ఒరిజినల్ దొరకడం యూరప్‌లో కష్టం. అవి మ్యూజియంస్‌లోనన్నా వుంటాయి లేక ప్రయివేటు కలెక్టర్స్ భవనాల్లోనన్నా వుంటాయి. ఎప్పుడయినా పబ్లిక్ సేల్‌కు కొన్ని వస్తాయి.గాని ఇండియాలో ఎవరో మహారాజాలే కొనగలరు. కొనే శక్తి వున్నా ఆ టేస్టు వుండాలి ఆ రాజాకి అంత డబ్బు ఒక పెయింటింగ్‌కోసం ఖర్చుపెట్టడానికి."

"నిజమే. ఇండియాలో పెయింటింగ్ విలువ ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. మెట్రోపాలిటన్ సిటీస్‌లోనే దాని విలువ కొంచెంగా ప్రారంభమయింది. ఇప్పటికీ డిస్ట్రిక్ట్స్‌లో గ్రామాల్లో పుస్తకానికున్న విలువ పెయింటింగ్‌కు లేనే లేదు. పుస్తకానికి కూడా పరిమితంగానే విలువ. అయినా పుస్తకం విలువ పల్లెల్లో, పట్నాల్లో సాంప్రదాయికంగా ఒప్పుకున్నదే. పాఠ్యప్రతికి పెయింటింగ్‌కు ఎంత వ్యత్యాసముంది మన ప్రజల దృష్టిలో

టి.వి.సమీక్ష

సినిమా పరిశ్రమపై వ్యంగ్యంగా టెలివిజన్‌లో ప్రతి గురువారం రాత్రి 9 గంటలకు ప్రసారమయ్యే సీరియల్ 'మనోరంజన్'. అజీజ్ మీర్జా, కుందన్ షాల సంయుక్త దర్శకత్వంలో గతంలో ప్రసారమైన 'నుక్కడ్' సీరియల్ టి.వి. ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొన్నది. వారి దర్శకత్వంలోనే తయారైంది ఈ మనోరంజన్ సీరియల్ కూడా. సినీ రచయితలుగా పేరుప్రఖ్యాతులు తెచ్చుకుందామన్న ఆశతో బొంబాయి వచ్చిన ఇద్దరు యువ రచయితలకి ఎదురయ్యే కష్టాలు, నటించడం వచ్చినప్పటికీ 'హీరోయిన్' కాలేక ఒక 'ఎక్స్‌ట్రా' నటిగా మిగిలిన ఒక యువతి కథ, సినిమాని నిర్మించడంలో నిర్మాతలకు, దర్శకులకు ఎదురయ్యే కష్టనష్టాలు- ఇవన్నీ ఈ సీరియల్‌లో ప్రస్ఫుటంగా కన్పిస్తాయి. సినిమా చూడటం వరకే తెలిసిన చాలామంది ప్రేక్షకులకు సినిమా ఎలా తీస్తారు, అందులో వుండే సాధకబాధకాలు ఇవన్నీ అతి కొద్దిమందికే తెలుసు. ఈ సీరియల్ చూడడం ద్వారా సినిమా తీయడం గురించి చాలా విషయాలు ప్రేక్షకులకు తెలుస్తాయి. మామూలు కథా వస్తువును హాస్యంతో కూడా మేళవించి తీయడంవల్ల ఈ సీరియల్ కూడా 'నుక్కడ్'కి వలె ప్రేక్షకులచేత నవ్వుల జల్లులు కురిపిస్తోంది. నుక్కడ్‌లో నటించిన నటీనటులే ఎక్కువ భాగం ఈ సీరియల్‌లో కనిపిస్తారు. అజిత్ వచ్చాని, రామానిజ్, 'ఖోపడి' కక్కర్, నరేష్‌సూరి మున్నగువారు ప్రధాన పాత్రలను పోషించారు. సెప్టెంబర్ 17, గురువారంనాడు ఈ సీరియల్ 4వ భాగం ప్రసారమైంది. టి.వి.లో నేషనల్ నెట్‌వర్క్ కార్యక్రమాలలో 'స్టేట్స్ ఆఫ్ ది యూనియన్' అనే కార్యక్రమం చోటుచేసుకున్నది. ఈ కార్యక్రమం క్రింద ప్రతిసారీ ఒక్కొక్క రాష్ట్రానికి సంబంధించిన వివరాలు, విశేషాలు ప్రసారమవుతున్నాయి. ఈ కార్యక్రమం క్రింద సెప్టెంబర్ 18, శుక్రవారం రాత్రి 10-20కి 'మహారాష్ట్ర' రాష్ట్రంపై ఒక కార్యక్రమం ప్రసారమైంది.

పుణ్యక్షేత్రాలకు, యోగులకు మహారాష్ట్ర పెట్టింది పేరు. షిర్డీ, నాసిక్, త్రయంబకేశ్వర్‌లాంటి పుణ్యక్షేత్రాలు బాగా ప్రసిద్ధిచెందాయి. అయితే, ఈ కార్యక్రమంలో ఇవేమీ స్థానం పొందలేదు. కార్యక్రమం చివరిలో ఒక్క సెకనుపాటు షిర్డీలోని సాయిబాబా విగ్రహాన్ని మాత్రం చూపించారు.

వీటన్నిటికంటె ముఖ్యమైనది మరొకటుంది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాకి సమీపంలోగల 'అజంతా', 'ఎల్లోరా' గుహలు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిగాంచాయి. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి వచ్చిన యాత్రీకులు కూడా వీటిని దర్శిస్తారు. అలాంటి 'అజంతా', 'ఎల్లోరా' గుహల గురించి ఒక్క మాటైనా ప్రస్తావించకుండా, వాటిని చూపించకుండా మహారాష్ట్ర రాష్ట్రంపై ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేసిన బొంబాయి దూరదర్శన్ వారిని 'ప్రత్యేకమైన అభినందనల మాలలతో' ముంచెత్తవలసిందే. మన రాష్ట్రాలకు సంబంధించిన సంస్కృతీ ప్రాభవాల గురించి మనకున్న శ్రద్ధ అలాంటిది మరి!

— కల్పనా రెంటాల

ఎస్ ఆఫ్ ఎరెస్టెడ్ కంట్రీ" అన్నాడు క్లైవ్. ఆవిడ చిరునవ్వు నవ్వింది.

"మా నాన్నగారు ఈ హాల్లో పెయింటింగ్స్ క్లాసిఫై చేశారు. ఆ గోడమీద వున్న సగం అటువైపు నుంచి ఇక్కడి వరకూ బరోక్ పీరియడ్ నేత రూబెన్స్, అక్కడ్నించి గోడ చివరి వరకూ ప్రసిద్ధ స్పానిష్ ఎల్ గ్రెకో. ఆ ప్రక్క గోడమీద సింబలిస్టు మ్యానరిజం ఆది పురుషుడు గోర్కే ఆ ప్రక్క రియలిజానికి ప్రతినిధి రెంబ్రాండ్, ఆ తర్వాత 'స్వేచ్ఛాయుతంగా' ఎక్స్‌ప్రెషనిస్ట్ మాటిస్, ఆ ప్రక్కన క్యూబిజం ప్రవక్త పికాసో... ఇంకా చాలా వుండేవి, గోయా, సెజాన్ వగైరా... అవి అక్కడక్కడ పెయింట్ పాడయిపోతే ఈ మధ్యే ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియంలో రిపేరుకు ఇచ్చాము."

ఫరూక్ మెల్లిగా క్లైవ్ చెవిలో "డ్రింక్ క్యాలాపూళ" అన్నాడు.


"ఎనీ థింగ్ యూ హేవ్"

"స్కాచ్ లాఫ్ ఆగా"

"ఠీక్ హై"

కీర్తిని అడిగింది ఆవిడ, "పోర్ట్ ఆర్ షెర్రీ"

పక్కనా డ్రెస్ చేసుకున్న బేరర్లు స్కాచ్ ఒకరు షెర్రీ మరొకరు రోజెంథాల్ కట్ గ్లాసుల ప్లేట్లో పెట్టుకుని తెచ్చారు. క్లైవ్ గ్లాసులో స్కాచ్ అంగుళం ఎత్తు పోసేసరికి, అంతకంటే వద్దని కీర్తి బేరర్‌కి చెప్పింది. ఫరూక్ అడ్డుపడి "అంత చాలేదు,



మజా వుండదు, ఒక్క పాటియాలా పెగ్ వెయ్యనీండి" అంటూ పోట్లాడి వేయించాడు.

"సోడా ఆర్ వాటర్"

"ఓన్లీ క్యూబ్స్ ఐస్"

"ఆన్ — స్కాచ్ ఆన్ ది రాక్స్?"

"జీహా" అన్నాడు క్లైవ్.

రాక్సేమిటనా ఒకటి రెండు ఐసుకెల గట్టిగా పెదవుల్లోకి పీల్చాడు క్లైవ్.

"వ్వా... బ్లాక్ డాగ్. ఫరూక్ సాబ్ బహుత్ మజా ఆయా. ఇస్కా అప్నా టాక్ నహ్ లంగ్ హై" — క్లైవ్

ఫరూక్ నవ్వుతూ తాను మూడంగుళాలు పోసుకుని నీళ్లు కూడా పోసి ఒక్క గుక్కతో సగం గొంతులో పోసుకున్నాడు. "మేమంతా వాడాలనా ఆదరించము. మీ సామాన్ని బంకర్‌లా ట్రీట్ చేసి వదేస్తాము" అన్నాడు ఒక అనుభవసిద్ధుడైన పహిల్వాన్‌లా చిరునవ్వొకటి విసిరేస్తూ ఫరూక్ సాబ్.

యథాప్రకారం సర్వాభరణభూషిత అయిన ఆవిడ ఈ దృశ్యమంతా ఆసక్తితో చూస్తూనే వుంది. ఆవిడ కళ్ళు అదే నాలానికి క్లైవ్ చేతులా కనిపిస్తున్నాడు. కీర్తి పోర్ట్ చిన్న గుక్క పుచ్చుకుంది "ఛియర్స్" అంటూ. "మీ చేతిలో ఏమీలేదే" అని ఆశ్చర్యం ప్రకటించింది కీర్తి ఆవిడ్ని చూస్తూ.

"ఆవిడ తీసుకుంటుంది మెల్లిగా" అంటూ ఫరూక్ చిరునవ్వు నవ్వాడు. ఆవిడ

ప్రయత్నం

సునాయాసంగా సఫలీకృతం అయ్యే ప్రయత్నం కాదు నాది —
శాంతియుతంగా జరిగేదీ కాదు —
ఈ అవిశ్రాంత కృషికి అదే కారణం!
కర్మ సిద్ధాంతాన్ని పూలబుట్టలా మోయలేను నేను—
ఉచిత ఫలాన్నాశించనూ లేను.
కర్మఫలంకోసం నిరీక్షిస్తూ, అలౌకికానందంలో మునిగి తేల్తూ
తమను తామే అభినందించుకునే అమాయకులు వాళ్లు—
నా మస్తిష్కం
అసంఖ్యాక వైరుధ్యాల మయం
కోటానుకోట్ల కలల వలయం—
వాళ్లతో నాకు రాజీ కుదరదు
ఏ కదలి కెరటాలూ నన్ను చెదర్చలేవు—
సమస్త విశ్వాన్ని
నేను నా విశ్వాసంలోకి ఆహ్వానిస్తున్నాను—
నా విశ్వాసం
సమస్త మానవ జాతి కళ్లల్లో వెలిగే కాగడా కావాలి—
శతాధిక కళల్నుండి నేను
విజ్ఞానాన్ని గ్రహించాల్సి వుంది—
నేను ఇంద్రజాలికుణ్ణి కాను
నా కేకలు వాళ్ళు వినిపించుకోరు—
ఇక్కడ నేను అద్భుత ప్రపంచాన్ని సృష్టించబోవడంలేదు
ధ్వంసం ప్రపంచపు సహజ లక్షణం
ధ్వంసం కాని దేముందిగనక ఈ లోకంలో—
ఇక్కడ బుద్ధిజీవులు
మంచుగడ్డల్లో వచ్చిన శవాలై తిరుగుతున్నారు—
ఇప్పట్లో వాళ్లకు నే నర్థం కాను—
ఏ వరదలూ నన్ను ముంచెత్తలేవు—
ఈ వ్యవస్థ విలాసాలు, మానసిక వ్యథలు నన్ను ప్రభావితం
గావించలేవు

నా దారికి వాళ్లు రారు
నేను వాళ్లతో రాజీపడను—
వాళ్ల రాజ్యాలు కూలే విషయం నాకు తెలిసిందే
శూన్యసముద్రం మధ్య మబ్బుల నావలు తప్ప ఏం నడుస్తాయి?
ఈ కోటలు కూలిపోవటాన్ని మనం చూస్తాం
దేశాలు నైరాశ్యపు పురుగు రూపాల్నొదిలి ఆశల సీతాకోక
లౌతాయి—
ఒక నవ్యసృష్టి జరుగుతుంది
ఒక కొత్త వ్యవస్థకు ద్వారాలు తెరచుకుంటాయి—
ఆద్యాల నుండి అంత్యక్రియల వరకూ ఈ వ్యవస్థ మనల్ని నడిపిస్తుంది
యుటీ మొదలూ దీని అవతారాలే

మూలం: కార్ల్‌మార్క్స్
ఒరియా: బిభూతి ప్రసాద్ ప్రధాన్
తెలుగుసేత: వంగపండు అశోక్‌కుమార్

ఆట ముగిసే వరకూ
వ్యవస్థ తన మైదానంలో తాను పరుగెడుతుంది—
వాళ్ళ ఈ నిరాశ యాత్ర సాగుతూనే వుంటుంది
మనం ధైర్యం భుజం మీద వెయ్యేసి నడుస్తాం—
శవ నిశ్శబ్దాన్ని తగలేసి
గొంతెమ్మ కోర్కెల్ని ఖననంచేసి
శ్రమ తోడుగా మనం
బాధ్యతల్ని గుర్తుచేసుకొంటాం—
సిగ్గుపడాల్సిన పని లేదు
విజయం వరించదనే భయం లేదు—
కలల్ని నిజం చేయటానికి మనం
అనంత జాగృతయాత్ర చేస్తాం—
కలల్ని పండించుకోటానికి మనం నడుం కడతాం—
ఆవలి ఒడ్డు ధ్యేయంగా మనం ముందుకు మునుముందుకు
కదుల్తాం—

[ఇది కార్ల్ మార్క్స్ తన 18వ ఏట 1836 అక్టోబర్ - డిసెంబర్ నెలల మధ్యకాలంలో రాసిన వచన పద్యం]

అప్పటికే ఒక సిగరెట్ పీలుస్తోంది. 'మీరేమీ తీసుకోవడం లేదే' అని కీర్తి అన్న తర్వాత ఆ సిగరెట్ను ఆష్‌ట్రేలో నలిపేసి "[illegible]" అంటూ మెల్లిగా చప్పట్లు కొట్టింది. బేరర్ ఒక వెండి ట్రేలో ఒక పొడవాటి వెండి డబ్బా తెచ్చాడు. డబ్బా ఓపెన్ చేసి ట్రే ఆవిడకి చూపించాడు. ట్రెక్కా ట్రేలో వున్న టాంగ్స్‌తో డబ్బాలో వున్న పొడవాటి సిగరెట్ తీసుకుంది. పెదవుల మధ్య పెట్టుకుంది. తెల్లగ్లౌవ్ ధరించి వున్న బేరర్ సిల్వర్ లైటర్ వెలిగించి ఫ్లేం అందించాడు. సిగరెట్టు ముట్టుకుంది. కుడి చేతి చూపుడు వేలూ మధ్య వేలూ నడుమ సిగరెట్ పట్టుకుని గట్టిగా గుండెల్లోకి పీల్చింది. పొడుగ్గా సీలింగ్‌వైపు పొగ వదిలింది. వెల్తుర్లో మబ్బుపల్ల ఎగురుతున్న రోమలు స్పైరల్ కోల్కాయి పొగవైపు పరుగెత్తాయి అయస్కాంత పరిధిలో వున్న ఇనుప రేణువుల్లా. టేబిల్ మట్టా స్కాచ్‌లాంటి మధుమాదక ద్రవ్యాన్ని అధిగమించే ఒక పారవశ్య దాయక మాధుర్యం ప్రసరించింది. మరో దమ్ము పీల్చి వదిలింది. ఆ దెబ్బతో అన్యమధు పదార్థాలు సర్వమూ విష్ణుజాతి మనుష్యులకే అన్న ఒక సైకాలజీ ఆవిడలో వున్నట్టూ వీళ్ళలో కలుగుతున్నట్టూ వ్యక్తమయింది.

"అయితే మీరు జ్ఞాప్‌కి ఫెలోట్రావెలర్ అన్నమాట" అంది కీర్తి.

"అంటే జ్ఞాప్‌జీ ఈ దీక్ష పుచ్చుకున్నాడన్నమాట" అంది ఆవిడ అభివ్యక్తిరహిత ముఖంతో.

గంభీరంగా జ్ఞాప్ మళ్ళీ రాక్స్‌మీద బ్లాక్ డాగ్స్ సంధానం చేశాడు.

"గుస్తాకీ మాఫ్‌కర్నా — మీరు షరీ ఎందుకు చేసుకోరు" అంది కీర్తి.

జ్ఞాప్ అంత మాటే ప్రశ్న ఇంత సడన్‌గా ఎందుకు వేసిందా అని విభ్రాంతుడై పోయాడు. ఆవిడ నవ్వింది. సిగరెట్టు పూర్తి కావస్తోంది.


(సశేషం)

ఖుషీలోకంలో కులాసాల విలాసాల ప్రపంచంలో విప్లవ అఘాయిత్యం

శ్రీయుత్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



13

"ఫరూక్! నాకూ ఒక డ్రింకు ఇవ్వవూ" అంది ఆవిడ లాలనగా.

"జీ-హుజూర్ ఫర్మాయేతో స్కాచ్ దేవూ" (దొరసాని హుకుం ఇస్తే స్కాచ్ ఇవ్వనా)

"జీహాఁ ఆన్ ది రాక్స్ మై డార్లింగ్ ఫ్రూ!" అంది కోమలాతి కోమలంగా.

"ప్రియ్ కీర్తీజీ నన్ను చూచి చూచి మీకు నా జీవన విశేషాల మీద కుతూహలం పెరిగిపోతోంది-కదూ?"

"అది కాదు — ఇన్ని భోగ భాగ్యాలుండి ఇంతవరకూ ఎందుకు షాదీ చేసుకోలేదా అని మామూలు కుతూహలం — అంతే"

"చెప్తా వినండి — నేను టీనేజ్‌లో వున్నప్పుడు నలుగురయిదుగురు పురుషులచేత వంచింపబడ్డాను. నా ధనాన్ని వాడుకుని నా అమాయకత్వాన్ని అనుభవించి నన్ను మోసగించారు. అంటే నా అపరాధం నా అమాయకత్వమే" అని నవ్వింది వైరాగ్యంగా.

"అరే, అయాం సో సారీ కానీ మీరు అందువేత ఇంత తీవ్రమైన నిర్ణయానికి రావడం మీమీద మీరే అనవసరంగా శిక్ష విధించుకోవడం అవుతుంది. మీ సౌందర్యం, మీ సంపద, మీ కళాత్మక ప్రతిభ అన్నీ అడవిగాచిన వెన్నెల అయిపోయాయి. నా మనస్సు మాత్రం నివ్వెరపోతుంది మీ గాథ విని. బట్ ఐ ఇన్‌సిస్ట్ మీరు షాదీ చేసుకోవాలి" అంది కీర్తి భావుకతాపూర్ణ స్వరంతో.

"ఇప్పుడు ఇక సాధ్యం కాదు కీర్తీజీ."

ఫరూక్ చాలా ఇబ్బందిగా ఫీలవుతున్నాడు. కానీ సంభాషణ ఆపే ధైర్యం లేదు. క్లైవ్ మౌనంగా బ్లాక్ డాగ్ ఆన్ ది రాక్స్ మీద కఠోర సాధన చేస్తున్నాడు. కొంత వింటున్నాడు. కానీ ఆవిడ అభాషిత రూపం మాత్రం రాక్స్ ఎక్కి నాట్యం చేస్తున్నట్లుంది అతని లీలామయ స్వప్నాలకు.

"లేదండీ, మీరు షాదీ చేసుకోవాలి. చేసుకోకపోవడం అర్హత వున్న అదృష్టవంతులు మీద మీరు విధించే కఠిన శిక్ష" అన్నాడు ఒక్క ఊపులో క్లైవ్.

"వాట్ నాన్సెన్స్ క్లైవ్. నీకేం తెలుసు ఆవిడ సమస్య. మహా తెలిసినట్లు సలహా చెప్తావ్" అని స్ట్రాంగ్‌గా ఆక్షేపించింది కీర్తి.

"నిజమే, నేనిప్పుడు షాదీకి చాలా దూరమైపోయాను మానసికంగా. కానీ కీర్తీజీ ఒక విచిత్రమైన విషయం చెప్పనా? నిసారిసారి నన్ను వంచించిన మందర పురుషుడు ఎలా వుంటాడో తెలుసా?"

ఒక్కసారి కెరటంలా ఎగిరిపడిన కుతూహలంతో కీర్తి "ఎలా వుంటాడు" అంది.

అని మళ్ళీ "మీకున్న కల్చరు, కళాత్మక సంస్కారము వున్నవాడా? రూపం ఎంత వున్నా ఇవి లేకపోతే జంతువే గదా. నేను మాత్రం అలాంటి పశువుని ఎంత అందగాడైనా, ఎంత ధనశాలి అయినా వాడ్ని టాంగ్స్‌తో కూడా ముట్టుకోను"

"అయితే ఎలా వుంటాడు అన్న మీ ప్రశ్నకు సమాధానమివ్వను" అంది ఆవిడ.

ఏదో గొప్పలు చెప్పబోయి గొప్ప చిక్కులో పడిపోయింది కీర్తి.

"అలా కాదండీ, అసలు మనిషి ఎలా వుంటాడో మొదట అది చూస్తాము కదా."

"అక్కడే దెబ్బ తింటాము."

"మరి చూడగానే అతని గుణగుణాలన్నీ ఎలా తెలుస్తాయి? మూడు నాలుగేళ్ళు అతనితో కలిసి మెలిసి తిరిగితేనే అతనెలాంటివాడో తెలుస్తుంది. లేకపోతే ఎలా? అందుకనే వెస్టర్న్ కంట్రీస్‌లో వివాహం ముందు కనీసం మూడేళ్ళు స్త్రీ పురుషులు కలిసి మెలిసి తిరుగుతారు."

"అంటే అందులో సెక్సు వుంటుందా?"

"ఉండకూడదు. ఫ్రెండ్స్‌లా వుంటారు. క్రమంగా అది షాదీలోకి పరిణమించేలా వుండాలి."


"అదెలా వీలవుతుందండీ. బహుశా పాశ్చాత్య దేశాలలో సరిపోతుందేమో కానీ ఇండియా ఉష్ణోగ్రతకి సరిపడే సంప్రదాయం కాదనుకుంటాను."

"ఇది మీ అనుభవపూర్వక సత్యమా?"

జరిగిన కథ


పోలీసు పహారా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భామా'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న క్లైవ్ రాత్రికి రాత్రి కీర్తితోపాటు బొంబాయి చేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, కృష్ణ, కుబేర్‌తో ఒక పార్టీకి వెళ్ళిన క్లైవ్ మధ్యలో ఎదురయిన పోలీసులను బుకాయించి తప్పించుకున్నాడు. నల్ల క్లైవ్‌తో సన్నిహితంగా మసలడం కీర్తిని బాధించింది. విలింగ్డన్ క్లబ్బులో పార్టీకి సతీసమేతంగా హాజరైన తన చెల్లెలు కృష్ణ క్లైవ్ శీలం గురించి చేసిన వ్యాఖ్యకు రుద్రురాలైన కీర్తి మర్నాడు ఆమె క్షమాపణ అడగడంతో చల్లబడింది. క్లైవ్, కీర్తి — ఫరూక్ ఫ్రెండ్ ఇంట్లో ఆ సాయంత్రం గడుపుతున్నారు.

ఇక చదవండి



ఆవిడ కొంచెం ఆగి "అవును" అంది ఉత్సాహరహిత స్వరంతో.
"ఇదే ఇండియా సభ్యతలో వున్న వీక్నెస్" అంది కీర్తి.
"అందుచేతనే ఇక్కడ వున్న పరిస్థితుల్ని అనుసరించి ఇక్కడ ఆచార వ్యవహారాలు రూపొందాయి."
"అదిసరే- నన్ను మాటల్లో దొర్లించుకుపోతున్నారు. మీ ల్యాస్ట్ మ్యాన్ ఎలా వుండేవాడు. మాటిగా చెప్పండి."
"మాటిగానా"- 'ఖాలిద్' ఖాలిద్‌కి వేలితో సైగ చేసింది. అతడు వెండి పళ్ళెంలో కోక్ వయాల్, దానితోపాటు ఒక చిన్న బంగారపు కోక్ స్పూన్ తెచ్చాడు. వయాల్ని గ్లౌస్ వేసుకున్న ఖాలిద్ టాంగ్స్‌తో ఓపన్ చేసి కొనవేళ్ళతో వయాల్ని కుదిపి రెండు చిటికెలు కోక్ బంగారపు చంచాలో వేశాడు. ట్రే చూపించాడు. ఆవిడ చంచా తీసుకుని రెండు నాసా రంధ్రాల్లోకీ కోక్ పీల్చింది. మస్తిష్క పేముల్లో మాయా గోళాలు ప్రేరి శ్వేత కాంతి పుష్పాలు తుఫానుల్లా పేలుతున్నాయి. ఆవిడ సాధారణ లోకాలు శృంగారంగా విడిచిపెట్టి ఎక్కడికో వెళ్ళిపోయింది.
"నా ల్యాస్ట్ మ్యాన్ ఎలా వుంటాడో చెప్పమంటారా కీర్తిజీ" అంటూ ముక్కులతో చప్పుడు చేస్తూ ఒక్కసారి శ్వాస పీల్చింది. తడి కళ్ళని రెండు మూడు సార్లు మూస్తూ తెరుస్తూ-

గీత్‌మాల క్యాపెట్ గెలుచుకున్న కార్టూన్



"సూటిగా చెప్పమంటారా?" అని అడిగింది.

"చెప్పండి" అంది కీర్తి బెలూనులా బర్స్టవబోతూ.

"అయితే మీరు దెబ్బ తట్టుకోడానికి సిద్ధంగా వుండాలి" అంది.

"డిన్నర్ ప్రారంభిస్తే మంచిదేమో" అన్నాడు ఫరూక్ మేఘం లేని ఆకాశం నుంచి పిడుగులా.

"నహీ" అని కఠినంగా చెప్పింది ఆవిడ. చప్పున ఫరూక్ కుర్చీలో కూర్చొని. స్కాచ్. వాటర్ పోసుకుని గటగటా పానకంలా తాగేశాడు.

"ఏమంటి చెప్పండి" అని మళ్ళీ కీర్తి జ్ఞాపకం చెయ్యగానే-

"చెపుతాను.విను- మీ జ్ఞాన్‌లా వుంటాడు" అని డ్రమేటిక్‌గా ఊరుకుంది.

అందరూ స్తబ్ధులయిపోయారు. జ్ఞాన్ చాలా హైస్పిరిట్సులో వున్నాడు. కానీ హా[...] విప్పితే ఏమవుతుందో అంచనా వేసుకోలేక ఊరుకున్నాడు.

"జ్ఞాన్ తో షరీఫ్ ఆద్మీ హై" అంది కీర్తి షాక్‌లో నుంచి బయటపడుతూ.

"నేను ఆ మనిషి నీతి, అవినీతుల్ని గురించి చెప్పలేదు. అతని శారీరక వ్యాపా[...] గురించి మాత్రమే చెప్పాను. మీరు హర్టయ్యారా" అందావిడ.

"నో, నాటింద లీస్ట్. మనుషుల్ని పోలిన మనుషులుంటారు లోకంలో. అంత[...] జ్ఞానే ఒకప్పుడు మీ ల్యాస్ట్ మ్యాన్ అని ఎలా అనుకుంటాను."

"మిమ్మల్ని అలా నేననుకోమనడం లేదు. వినండి కీర్తిజీ. ఇప్పుడు నన్ను మా[...] స్త్రీ కూడా భయపడనక్కర్లేదు."

"అంటే?"

"అదొక పెద్ద కథ. మా నాన్న నా సినిమా జీవితానికి విరుద్ధం. [...] నేను మానుకోమని చాలా ఒత్తిడి చేసేవాడు. ఈ లోపుగా ఈ నాలుగు దెబ్బలు తి[...] పురుషుణ్ణనే నాకు పూర్తిగా విశ్వాసం వచ్చిపోయింది. ఈ స్థితిలో నాకు [...] అవసరం. కానీ మరోవైపు మా నాన్న నిర్బంధం. ఈ రెంటి మధ్యా చాలా మా[...] బాధ అనుభవించాను. డ్రింకింగ్ చాలా ఎక్కువైపోయింది. ఏ టికేం ఏ మెంటల్ [...] ఆ రోజుల్లో కాల్‌షీట్స్ మ్యానేజ్ చెయ్యలేకపోయేవాణ్ని. నన్ను బుక్ చెయ్యా[...] ఫీల్డులో భయపడుతున్నారు.

ఆ స్థితిలో కష్మీర్ వెళ్లాను. పాపం ఫరూక్ నాతో వున్నాడప్పుడు. ఆ రోజు[...] అతను నాకు గొప్ప సహాయం. అతనికి ఎంతో రుణపడి వున్నాను."

"ఆప్ భీ బహోత్ ఎగ్జాజరేట్ కర్తే" (మీరు చాలా పెద్దది చేసి చెప్తారు) [...] చిరునవ్వుతో అన్నాడు ఫరూక్.

"వైన్… కశ్మీర్‌లో ఒక హిందూ స్వామీజీని కలిశాము. ఆయన హరిద్వార్ వెళ్లి కొన్నాళ్లుండి అక్కడ్నుంచి ఫ్లవర్ వ్యాలీకి వెళ్ళండని చెప్పాడు. అక్కడ ఎవరైనా ఆ లోయ చూపిస్తారన్నాడు."

ఖాన్‌కి ఆమె కథనంలో కుతూహలం కలిగింది. కీర్తి మాత్రం మహా ఆసక్తితో వింటోంది. ఫరూక్ పీర్ల స్కాచ్ తాగుతూనే వున్నాడు.

"కీర్తీజీ వై డోంట్ యూ టేక్ సం జిన్" అన్నాడు ఫరూక్ పొలైట్‌గా, లైట్‌గా.

"నో నో.. పోర్ట్ ఈజ్ ఎనఫ్" అంది కీర్తి తొందరగా.

"కీర్తీజీ మాట వినండి. కథ కూడా మజాగా వుంది. మొన్ననే వచ్చింది. మంచి అమెరికన్ జిన్- గిల్బీస్."

"గిల్బీస్.. ఓ ఐతే ఇవ్వండి. ఓన్లీ వన్స్ ఐ టేస్టెడ్ ఇట్."

"ఖాలిద్! గిల్బీస్ లావ్. క్యూబ్స్ ఔర్ నింబూ కా టుక్డా డాలో ఉస్మే" అని ఖాలిద్‌కి చెప్పాడు. ఈ అంతరాయం ఫరూక్ ఫ్రెండ్‌కి నచ్చలేదు. మాటల మధ్య అనవసర అఘాతం అనుకొంది. కీర్తి ఆవిడ్ని చూసి "ప్లీజ్ కంటిన్యూ" అంది.

"ఖాన్ జీ- మారీ సిగరెట్ ఏక్ లేలోనా" అని లాలనగా అడిగింది ఖాన్‌వైపు చూస్తూ ఆవిడ.

"థ్యాంక్స్" అన్నాడు.

ఖాలిద్ గిల్బీస్‌ని, సిగరెట్లని ట్రేలో తెచ్చాడు. కీర్తి హాఫ్ కట్ గ్లాస్‌ని అలా చేత్తో ఎత్తి క్యూబ్స్ మీద గిల్బీస్‌లో తేలుతున్న నిమ్మకాయ చక్రాకార ముక్కని చూసి "వావ్" అని సంతోషంగా ఒక ఉల్లాస ధ్వని చేసింది; గ్లాసుని పెదవులకు చేర్చింది. ఖాన్ టాంగ్స్‌తో మారీ సిగరెట్ పుచ్చుకున్నాడు. ట్రేలో లైటర్ తీసి వెలిగించాడు. ఒక పెద్ద దమ్ము లాగి పొగ మేఘమాల పైకి విడిచాడు. ఖాన్ ముఖంలో కొత్త కాంతి మెరిసింది.

"ప్లీజ్" అని కీర్తి నివేదనగా ఆవిడ వైపు చూసింది.

"హరిద్వార్‌లో ఒక్క వారం వున్నాము. జనసమూహం ఎక్కువ. మనశ్శాంతి దొరకలేదు. జనం శాంతిని తరిమేస్తారు. అక్కడ్నుంచి పుష్పలోయకు వెళ్ళాము. చాలా దూరం. పుష్పలోయ దర్శనం- కీర్తీజీ, నా జీవితంలో ఒక మహత్తర అనుభవం. మైళ్ళాది దూరం మంచు మంచు మంచుగడ్డ! ఆ గడ్డ లోపల హిమాలయ శిఖరాలు ఎక్కడున్నాయో గానీ ఎదట మాత్రం శ్రేణులు శ్రేణులుగా తెల్లటి హిమ సమూహాలు. అంతా తెలుపు, పైన అనంత ఆకాశపు నీలిమ- విశాల తెలుపు ఒడిలో అద్భుతమైన పుష్పాల సభలు, సమావేశాలు! ఎన్ని రంగులో చెప్పలేము! రంగులు ఇన్ని రకాలుగలవని అప్పటివరకూ నాకు తెలీదు. ఆ మంచుగడ్డలో వచ్చి జీవం తొణికిసలాడే ఆ పూల రంగులు మామూలు రంగులు కావు. అవి అగ్నిజ్వాలల్లా వున్నాయి. కాగితం మీద రంగులు రంగులుగానీ, పూల మీది రంగులు జీవంతో స్పందించే మరేవో! అప్పుడే ఆ జీవం ఆ రంగుల్ని జ్వాలయిగా మారుస్తుంది, మన నేత్రానుభవంలో"

ఖాన్ చాలా గాఢంగా ఇంప్రెస్ అయ్యాడు, ఆ మాటల్లో మునిగిపోతూ. అప్పుడే స్వప్నంలోకి వెళ్ళిపోయ్యాడు ఆ లోయలోకి దారి పోయినట్లు. కీర్తి ఖాన్ స్వప్న నేత్రాల్ని చూస్తూ-

"అదిగో మా ఖాన్ కళ్ళు చూడండి. అందులో మీ పుష్ప లోయంతా కనిపిస్తోంది" అంది నవ్వుతూ.

ఖాన్ ఆ పుష్పలోయని దర్శిద్దామని ఉవ్విళ్ళూరుతున్నాడు. హరిద్వారం దగ్గర విహరిస్తోంది మనస్సు. మళ్ళీ ఒక పెద్ద దమ్ము లాగి గాలిలోకి పొగ వలయాలు వదిలాడు. స్వప్నం ఊరేగింపులా వెడుతున్నాయవి.

"మీరు మా శ్వాస ఆగిపోయేంత అద్భుత చిత్రం గీశారు" అంది కీర్తి.

"ఇంకా అద్భుతాలున్నాయి. దీనికే మీ శ్వాస ఆగిపోతే ఎలా" అంది ఆవిడ నవ్వుతూ.

"తర్వాత"

"పుష్పలోయే సగం నా మనస్సు గాయాల్ని మాన్పింది. నాలో ఇంకా మిగిలి వున్న పాపాన్ని, దైన్యాన్ని మోసుకుంటూ ఇంటికి వెళ్ళలేననిపించింది. అక్కడ ఒక పెద్ద సరస్సు కనిపించింది, ఒక మధ్యాహ్నం. అక్కడ మధ్యాహ్నం కూడా మంచు గడ్డలా వుంటుంది. నీలి జలాలు. అక్కడక్కడా ఎర్రటి కలువలు, తెల్లటి పక్షులు. తీరాన ఒక శిల మీద జటాధారి దిగంబరుడు కూర్చొని వున్నాడు. చేతిలో ఒక కర్ర. ప్రక్కన ఒక కమండలం లాంటిది. నన్ను దూరం నించే అతడు పిలిచాడు. నేను ముందుకు నడిచాను. నాతో వస్తున్న ఫరూక్‌ని వెనక్కి పొమ్మని చేత్తో సంజ్ఞ చేశాడు. 'ఫరూక్ నీవు వెళ్ళి కాటేజీలో నా కోసం వెయిట్ చెయ్యి, నేను వస్తాను' అన్నాను. 'వాడెవడో ఏమిటో, తోడు లేకుండా అలా వెడితే ఏమవుతుందో అని నాకు కొంచెం అనుమానంగా వుంది' అన్నాడు ఫరూక్.

"ఫరవాలేదు- నీవు వెళ్ళు" అన్నాను. పాపం ఫరూక్ వెళ్ళిపోయాడు. ఆ తర్వాత ఏం జరిగిందో ఇప్పటివరకూ ఫరూక్‌కీ తెలీదు, లోకానికీ తెలీదు. నా ఒక్క అంతరంగానికే తెలుసు. జై అంతరంగ భవానీ" అని ముగించింది.

ఫరూక్ చాలా అసౌకర్యంగా ఫీలయ్యాడు. కానీ అతని పీర్ల స్కాచ్ అతన్ని కవచంలా రక్షిస్తూనే వుంది.

"మరి మా కుతూహలాన్ని ఇంత రెచ్చగొట్టారు. అసలు సంఘటన మాత్రం గుప్తంగా వుంచేశారు" అన్నాడు ఖాన్ బరస్ట్ అవబోతున్న బెలూన్‌లా.

"ఆ సంఘటన ఎందుకు? ఆ సంఘటన ఫలితం అదుగో" అంటూ అడవి దున్నపోతు తల ద్వారం మీద వున్న గదిని చూపించింది కళ్ళు మూసుకుని నమస్కరిస్తూ... గది తలుపులు మూసి వున్నాయి. అడవి దున్నపోతు నోరు కొంచెం తెరుచుకో వుంది. దాని వెడల్పాటి దంత పంక్తి భయానకంగా వుంది.

"ఆ గదిలో ఏముంది?" అని కీర్తి అడిగింది.

ఆవిడ మౌనంగా వుంది. ఒక మందహాసం లవలేశంగా ఆమె పెదవుల మీద విరిసింది.

"ఏం... చెప్పకూడదా" అంది కీర్తి.

నిశ్శబ్దం...

"ఆ గదే ఆవిడ లోకమంతా ఇప్పుడు. అందులోకి నేనూ ఎప్పుడూ పోలేదు. అదేమిటో నాకు తెలీదు" అన్నాడు ఫరూక్.

"కాంట్ యూ గెస్ ఎట్‌లీస్ట్"- ఖాన్.

ఆవిడ విశాల నేత్రాంతో ఖాన్ని చూసింది మౌనంగా.

"అందులో తాంత్రిక ఉపాసన చేస్తుంది. సుమారు నాలుగయిదేళ్ళయింది ఈ ఉపాసన మొదలై. నైవేద్యం ఇచ్చేవరకూ ఉపాసన జరుగుతూనే వుండాలట, ఆవిడ చెప్పింది" అన్నాడు ఫరూక్.

"నైవేద్యం ఎప్పుడైనా ఇచ్చారు గదా?" కీర్తి.

జి.యస్.శర్మగారి సీరియల్ 'కామోత్సవ్' ప్రారంభంలోనే పాఠకులందరిని సస్పెన్స్‌లో పెట్టింది. రచయితగారు పాత్రలకు తగ్గట్టు పేర్లు పెట్టి సీరియల్‌కి ప్రాణం పోసారు. మమ్మల్ని సీరియల్ చదివించేలా చేస్తున్న రచయిత గారికి మా హృదయ పూర్వక నమస్సులు.

— ఇర్‌షాద్ రషీద్, ముజాహిద్ రషీద్, సుల్తానాబాద్

ఆధునిక కవి మరియు ఎడ్మిరబుల్ పర్సన్ శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారి 'కామోత్సవ్' చదువుతుంటే వారే ఒకసారి 'ఆంధ్రజ్యోతి'లో పరిచయం చేసిన 'గజల్' గుర్తొస్తోంది.

"ఫిస్లే థీ జబ్ హోంగె యే కలీ సాహా నథా
సామ్‌నే బైఠాథ మేరే ఔర్ మేరా తో నథా
హోతే ఖుష్‌బూ కే తర్హా
నహలాథా మేరే చార్ సూ
సయన్ పే మెహమాన్ కర్ సక్‌తా థా
ఛూ సక్‌తా నథా"

సరిగ్గా యిలాంటి అనుభూతి కలుగుతోంది.

— వి.సంపూర్ణాదేవి, కావలి

కామోత్సవ్ సీరియల్ మొదట్లోనే థ్రిల్‌గా వుంది. కీర్తి ఖాన్ పాత్రలు నచ్చాయి. శేషేంద్ర గార్కి శుభాకాంక్షలు.

—పి.నరసింహారావు, అన్నారుగూడెం

"వైద్యం దొరకలేదట."

"ఏమిటో ఆ వైద్యం!"

"ఏమో"

కీర్తి ఆవిడ వంక చూసింది. ఆవిడ వదనం ప్రశాంతంగా వుంది. కీర్తికి ఆవిడ్ని గట్టిగా అడిగే ధైర్యం లేకపోయింది.

"ఇక హం భోజనం చేసే. ఆకలవుతోంది" అంది ఆవిడ. ఫరూక్ ఖాలిద్‌ని పిలిచాడు.

14

డిన్నర్ టేబిల్ దగ్గరికి వెళ్ళి కూర్చున్నారు. వాళ్ళ వాళ్ళ డ్రింకులు కూడా తెచ్చుకెళ్లారు. ముందు సూప్ వచ్చింది. కప్పుల్లో ముంతాజీ సూప్ విత్ రైస్ క్రిస్పీకెల్స్. ప్రశాంతంగా అందరూ సూప్ సేవిస్తున్నారు.

"జ్ఞాన్‌జీకి మాత్రమే ఆ గది రహస్యం చూపించగలను" అంది ఆవిడ గంభీరంగా సూప్ చెంచాతో పుచ్చుకుంటూ. ఎవ్వరూ మాట్లాడలేదు. జ్ఞాన్‌లో ఉత్సాహం ఉరకలు వేసింది. కాని వ్యక్తం చెయ్యకుండా నిరోధించుకున్నాడు. ఈ గుప్త రహస్యం గది వాతావరణంలో చాలా బరువైపోయింది. ప్రశాంతంగా తినడం, తాగడం తప్ప ఎవరూ సంభాషణలోకి దిగడం లేదు. గోడమీద గడియారం ఒక గొప్ప ఆంటిక్; [illegible]. ఊగుతున్న పెండ్యులం చేసే టిక్ టిక్ ధ్వనులు శిలల్లా పడుతున్నాయి కూర్చున్నవాళ్ళ మెదళ్ళ మీద.

తర్వాత బేక్డ్ క్రాబ్స్ సర్వ్ చేశారు. "ఓహ్. ఇది గొప్ప డెలికసీ" అంటూ జ్ఞాన్ దాని మీదికి దూకాడు. అప్పటికే అరడు మారి సిగరెట్, బ్లాక్ డాగ్ ఆన్ ది రాక్స్, ముంతాజీ సూప్ అన్నీ ఖాళీ చేసి ఆన్-ఆక్యుపైడ్‌గా వున్నాడు.

"జ్ఞాన్‌జీ మీకు తాంత్రిక్ లిటరేచర్‌లో ప్రవేశం వుందని వెనుక టాక్‌లో కలిసినప్పుడు కీర్తి చెప్పాడు" అంది ఆవిడ జ్ఞాన్‌ని చిరు మందహాసంతో చూస్తూ.

"ఆఁ, చాలా స్టడీ చేశాడు" అంది కీర్తి జ్ఞాన్ నోరు విప్పకముందే.

"వామాచార తంత్రాలతో పరిచయముందా" అంది ఆవిడ జ్ఞాన్‌తో.

"స్పెషల్ స్టడీ చేశాను."

"ఎందుచేత"

"ఆ లిటరేచర్‌లో లైఫ్ కంటే కలర్ పాజిటివిటీ ఎక్కువ కనిపించింది"

"ఏమైనా కొన్ని సెట్టింగ్స్ వచ్చాయా ఆ స్టడీలో మంచి."

"ఊఁ, కొన్ని వచ్చాయి. మూలాధార ఉపాసన చాలా ఉన్నతోటి భావనగా నాకు తోచింది. మొదట నేను కుండలినీ ఉపాసన, వామ హస్తంతో తర్పణాది కలాపం, మధ్యమాంసాదులతో పూజా కలాపం- ఇలాంటివన్నీ ఆవరణ స్థాయిలో చూశాను. పరశురామ సూత్రాన్ని అనుసరిస్తాయి ఈ పద్ధతులు."

"నాకు ఈ విషయాలేవీ చెప్పలేదు ఆ స్వామీజీ."

"చెప్పరు. అనవసరం గనుక. వాళ్ళకు కేవలం సాధన ప్రధానం. అందుచేత ఏది సాధన చెయ్యాలో దాన్ని వాళ్ళు దీర్ఘకాలం చేసినవాళ్ళు గనక దాన్నే ఉపదేశిస్తారు. శాస్త్ర విషయాలు విస్తారంగా మాట్లాడరు. వాళ్ళంటి శాస్త్రమాత్ర కుతూహలం [illegible] తెలుసుకుంటారు. ఆవరణ [illegible] వంచితులవుతారు."

"మీకు కౌళ మతాన్ని గురించి తెలుసా?"

"తెలీకేం. గౌడ పాదాచార్యుడు సుభగోదయంలో దాన్ని ఖండించాడు.

'అపిష్టం కౌలానాం భగవతి భవేత్ పూజన విధి
స్తవ స్వాధిష్ఠానే తదనువ భవే న్మూలం సదనం
అహోదాహ్యో పూజా భవతి భగరూపేణ తతో
నిషిద్ధా చారోయం నిసమనిలిహో నింద్య చరితం" అంటూ."

కీర్తి అసౌకర్యంగా ఫీలయింది. ఈ సంస్కృత కొటేషన్లు [illegible] కొడతాయంటుంది.

"అయితే మీరేమంటారు"

"నేను చిత్రకార దృష్టిలో కౌళ మతంలో ఇప్పుడు స్థిరత్వం పొందాను."

"దాని రూపురేఖ లేమిటి?"

"ఓ, అది చాలా పెద్ద గొడవ. మరెప్పుడన్నా కూర్చుందాం."

"కాదు జ్ఞాన్‌జీ! జీవితం కాంయాత్ర. ఎవరెవరు ఎప్పుడు కలుస్తారో, ఎందుకు కలుస్తారో చెప్పలేము. కలిసినప్పుడు కలయిక ఫలితం పిలుక్కోనివాళ్ళు [illegible] వంచితులవుతారు."

"జ్ఞాన్ క్లుప్తంగా చెప్పరాదూ." అంది కీర్తి.

"సీరియస్ సబ్జెక్ట్, మూడ్ లేదు. కౌళోపాసనలో భైరవుడు ఋషి, భైరవీ భైరవులు అధిదేవతలు, శివతత్త్వం శక్తితత్త్వంలో అంతర్నివిష్టమైంది. ఇది సారాంశం. కానీ చాలా విషయాలున్నాయి."

కీర్తి, ఫరూక్ బోరవుతున్నారు ఈ చిన్న డోసుకే. కాని హోస్టెస్ అమిత ఆసక్తి చూపుతుండడంచేత దాన్ని డిస్టర్బ్ చెయ్యలేకపోతున్నారు. చేసేది ఏమీ లేక యథాశక్తి బేక్డ్ క్రాబ్‌ని, స్నాక్స్‌ని, పోర్టుని మెల్ల మెల్లగా గ్రహిస్తూ కాలయాపన చేస్తున్నారు క్లాసు పీడితుల్లా.

"జ్ఞాన్‌జీ, కాపాలికులు మొదలైనవాళ్ళు వామాచారం క్రింద వస్తారా?"

"ఔను. సవర్త్యాసార సంహిత అంటుంది, "బాహ్యా పూజారతాః కౌలాః క్షపణాశ్చ కపాలికాః దిగంబరా ఇతిహాసాః కామికాస్తంత్ర వాదినః" క్షపణకులు విశేషించి యోని పూజారతులు- మీది ఏ తంత్రం?"

"చెపుతాను నెమ్మదిగా. రహస్యం ఒక్కడి చెవిలోనే వేయదగినది."

"సోపీ సంకేతమన్నా"

"షిణ"- అందరూ ఏమీ అర్థమవక బుర్ర గోక్కుంటున్నారు. జ్ఞాన్‌కి అర్థమైంది.

"చతుష్షష్టి తంత్రాల్లో ఒకటి గదా అది."

"ఏమో మరి" అంది ఆవిడ గుంభనగా.

తర్వాత సక్లింగ్ పిగ్ తెచ్చిపెట్టాడు బేరర్ ఆవిడ ముందు. ఆవిడ దాన్ని ఫరూక్ ప్రక్కకి తోసి "ఫరూక్ సాబ్ ప్లీజ్" అంది. "ఇది చైనీస్ డిష్. కీర్తీ! మీరు వస్తున్నారని ప్రత్యేకంగా చేయించాను" అంది ఆవిడ. ఫరూక్ దాన్ని స్లయిసెస్‌గా చేసి బేరర్ కిచ్చి సర్వ్ చేయమన్నాడు.

[illegible] కీర్తి "వ్వా, [illegible]" [illegible]

ఎంజాయ్ చేస్తూ రెండో ముక్క తిన్నది. జ్ఞాన్ కూడా ఎంజాయ్ చేస్తున్నాడు.

"జ్ఞాన్‌జీ, కొంతం మీ హిందూ మతానికి విరుద్ధమని ఒకాయన చెప్పాడు ఆ మర్మ?" అందామిడ.

"అనేక పెద్ద కాంట్రావర్సీ. ఎందుకంటే ఉపనిషత్తులే కొన్ని కొలాచారాన్ని ఉపదేశిస్తున్నాయి. ఉదాహరణకి చూడండి, త్రిపురోపనిషత్తు అంటుంది "కామీకలాం కామరూపాం చికిత్వా నరో జాయతే కామ రూపశ్చ కామః, పరివృతం ఝషమాఝం వంత భక్తాని యోనిస్సు పరిష్కృతాశ్చ నివేద యన్ దేవతయై మహత్యైప్స్యాత్మీకృతే సుకృతీ సిద్ధిమేతీతి". అయితే వైదికులు దీనికి భిన్న వ్యాఖ్యానం చేస్తారు. మరొకటి కామ కలాసూత్రంలో ఇరవైమూడో సూత్రం యోని చక్ర నిరూపణ చేస్తుంది."

ఆవిడ ధ్యానం నిశీర్ణం అవుతూ వుండడం చూసి జ్ఞాన్ మౌనం వహించాడు.

"ఫరూక్ సాబ్ తర్వాత డిష్ స్పార్ట్రెడ్జ్ వుందా?" అని అడిగిందామిడ.

"జీహా."

"లిక్యూర్స్ ఏ హైనా?"

"జీహా క్రెందెమాంట్ ఔర్ డ్రామ్ బూయి"

"ఠీక్ హై- మేము జ్ఞాన్‌జీని ఉపాసనలోకి తీసుకెడతాము" అంటూ లేచింది.

"సరీయే సాబ్" అంటూ జ్ఞాన్‌కి సెల్యూట్ చేశాడు ఫరూక్.

15

తన హ్యాండ్ బ్యాగ్‌లో వున్న తాళపు చెవి తీసి తలుపు తీసింది. ఇద్దరూ లోపలికి వెళ్ళారు. ఆవిడ మళ్ళీ తలుపు మూసి లోపల గడియ వేసింది. విశాలమైన గది, ఎత్తయిన గోడలు- మెగ్నోలియా వైట్ కలర్లో గదంతా ఎమల్షన్ పెయింట్ చేసి వుంది. ప్రవేశించగానే గది పాల సముద్రంలా ప్రత్యక్షమైంది.

ఎదుట కనిపించే విశాల శ్వేత వర్ణగోడ మీద ఈ చివరి నుంచి ఆ చివరి వరకు ఒక మహా సర్పం! మనం ఎదుట నిల్చుంటే, గోడ ఎడం వైపు పంచ శిరస్సులు, కుడివైపు తోక. సింవర్ణ శిరస్సుల్లో నుంచి పుష్పకింజల్కాల్లాంటి రక్తవర్ణ జిహ్వలు బైటికి వచ్చి జ్వాలల్లా కదులుతున్నట్టున్నాయి. అగ్నికణాల్లాంటి నేత్రాలు- నడుము మధ్యన కొంచెం ఉపరిభాగాన మెజెంటా కలర్లో ఒక మహా పద్మం. దానిమీద దేవనాగరిలో ఓం అని సంపంగి పువ్వు వన్నెలో వుంది. తోక మీద అనేక వలయాలు వలయాకారంగా వాటి వాటి వర్ణాల్లో వున్నాయి.

గోడ క్రింద శిల్పితమైన శ్రీ గంధపు చెక్కతో చేసిన బల్లమీద ఒక పెద్ద పటం, దానికి ఇరుప్రక్కల రెండు కొంచెం చిన్నవైన పటాలు, కొంచెం దూరాన మరో పటం...

"ఆ పెద్ద పటం ద్వాదశాంత కమలం, దాని కుడిప్రక్కన గురుపాద స్థానం, ఎడమ ప్రక్కన యోని చక్రం, అవతల వున్నది భిన్న మస్తా"- అని చెప్పి 'అంతరంగ భవానీ' అని స్మరించింది దీక్షతో. బల్ల అడుగున్నర ఎత్తు వుంటుంది. పెద్ద పటం నాలుగడుగుల ఎత్తు వుంటుంది.

పటాల ముందు బల్ల మీద ఒక పెద్ద వీణ వుంది. దాన్ని చూపిస్తూ "ఇది ... సింబల్" అంది ఆవిడ.

బల్ల మీద పటాల ముందు రెండు వెండి పెమ్మెలు మూడడుగుల ఎత్తున ... పాతవి వున్నాయి. ఒక వెండి పళ్ళెంలో పునుగు జవ్వాజి, ఇత్తర్ మొదలైన ... ద్రవ్యాలున్న భరిణెలు వున్నాయి. మరొక పళ్ళెంలో కొకెయిన్ వయాల్స్, ... ప్యాక్ వున్నాయి. పొడవాటి వెండి గిన్నెలో మీగడతో చేసిన రబ్డీ వుంది. మరో గిన్నెలో రసగుల్లాలు తెల్ల తెల్లటి గుండ్లు వున్నాయి. ఒక పళ్ళెంలో జిలేబీ చుట్టలు, ఒక పళ్ళెంలో లడ్డూలు, ఒక పళ్ళెంలో ఖర్జూరము, బాదాం, పిస్తా, పీస్, ఆప్రికాట్ ... సామానుంది. ఒక వెండి బిందె నిండా క్షీరం, దాని చుట్టూ వెండిగ్లాసులు, గిన్నెలు తల్లి చుట్టూ పిల్లల్లా......

క్లావ్ వీణను చూపిస్తూ "నరుత్కరిలో చెప్పిన నరుస్పష్టి తంత్రాల్లో-మహోత్తరంవ మహా తారతంత్రాత లోత్తరం' అని వీణాతంత్రం పేర్కొనబడింది" అన్నాడు.

"తిది నాకు తెలీదు" అందావిడ.

"వీణాతంత్రం సంభోగ యుక్తిగీ స్వారీపం" అన్నాడు.

"ఏమా మరి" అందావిడ. అంటూ బల్ల ముందు పెద్ద పర్షియన్ కార్పెట్ మీద పరిచివున్న ఎర్రటియన పరుపు మీద కూర్చుంది. క్లావ్‌ని కూడా కూర్చోమంది. పిల్కు తలగడలు గుట్టలుగా పడి వున్నాయి.

"క్లావ్! నేను నా ఉపాసనా దైవతం కోసం కొన్ని ఏళ్ళ నుంచీ వెతుకుతున్న నైవేద్యం చేతికి దొరికింది. నా కోరిక నెరవేరింది" అంది క్లావ్ని విశ్వంగా చూస్తూ.

"ఏమిటా నైవేద్యం? ఫరూక్ దొరకలేదన్నాడు గదా ఇందాక."

"క్లావ్ ఆ నైవేద్యం దొరికింది. నా ఉపాసన ఫలించే గడియ వచ్చింది. నేను జాతకంలో మేషు శిల్పాలు చూపే ఆనంద యోగిని. నేను నక్షత్ర గుచ్ఛాలు మలిచిపారించే స్వప్నశీలిని. అంతరిక్షాల్లో రెక్కలు జాపి వలయాలు చుట్టే మహా మాయాగరుడ భైరవిని. ఓ క్లావ్ పృథ్వి ధరించే మూలికలు, ఓషధులు, మనస్వతులు, సౌరభాలు అన్నీ అరవై సంవత్సరాల కొకసారి జరిగే కాలభ్రమణంలో ఒక్క మహా పురుషుడిలోనే తమ సమ్మిశ్రిత సారాన్ని నిక్షేపిస్తాయి. ఆ పురుషుడే దేవతలకు నైవేద్యం. ఆ మహా పురుషుడి కోసమే వెతుకుతాయి తంత్ర సాధకుల నేత్రాలు..." క్లావ్‌ని సమీపించింది. తన ఎర్రటియన స్తనాల్ని అతని ఛాతీకి అంటించి తన విశాల నేత్రాల్లో వున్న అంతరిక్షాల్ని క్లావ్ నేత్రాల్లోకి దింపుతూ చెప్పింది గంభీర మంద్ర స్వరంలో "క్లావ్ నీవే ఆ నైవేద్యానివి!"

క్లావ్ ఒక్కసారి చకచ్చకితుడైపోయాడు. నరబలి కాదు గదా అని శంకించాడు. గది నాలుగు దిక్కులా చూశాడు పరశువు గాని, పట్టెసము గానీ, ఖడ్గము గానీ వుందా అని. ఏమీ లేవు. 'ఆశ్చర్యం! నేను దేవతలకు ఎలా నైవేద్యం చేయబడతాను?' అనుకున్నాడు- క్లావ్ ధీరుడు.

"మరి నన్నేం చేయమంటారు?" అన్నాడు క్లావ్ అమాయకంగా.

"చెపుతాను" అని ఆవిడ లేచింది.

దీపాన్ని ఆర్పివేసింది. ఒక్కటి మాత్రం నీలి కాంతి పుంజం వర్షిస్తోంది. తన ఆభరణాల్ని ఒకటొకటే తీసి బల్లమీద ఒక వెండి పళ్ళెంలో పెట్టింది. ఆభరణాలు లేని ఆమె మూర్తి పురుష వాంఛను కెలుకుతోంది. తన బ్లౌజ వెనుక క్లిప్పుల్ని తీయమని క్లావ్‌కి సంజ్ఞ చేసింది. క్లావ్ విప్పాడు. ఆమె స్తనాంతో నిండిన మాంస లమైన బాడీ క్లావ్‌ని విచలితం చేసింది. ఆమె షిఫాన్ దానంతట అదే పువ్వులా రాలింది. "ఇది విప్పు" అని పెట్టీకోట్ నాడా చూపింది. క్లావ్ విప్పాడు. భ్రాంతి కలిగించే ఒక బ్రహ్మాండమైన వర్ణాకాం ఇంద్ర ధనుః ఖండంలాంటి మోహాన కామోత్పవ ఖండం సాక్షాత్కరించింది. "నువ్వూ వస్త్ర వివర్జన చేసి దిగంబరుడివై ఇక్కడ కూర్చో" అని చెప్పింది. మనస్సులో ఎంతో సంకోచం కలిగింది. కానీ ఆ సన్నివేశ బలం మూలాన క్లావ్ మారు మాట్లాడకుండా దిగంబరుడై కూర్చున్నాడు.. ... .

ఆమె చేత్తో పళ్ళెంలో వున్న పువ్వుల్ని చేతినిండా తీసుకుని ద్వారకాంత కమలాన్ని మాః కళ్ళు మూసుకుని-

"బ్రహ్మరంధ్ర వరపీఠవాసినే నిత్యాంగ్న నువదా త మద్భుతం! కుండలీ కవక గాఢ మండితం ద్వారకాంత వరపీఠవాం భజే" అని మంత్రం చదివి ఆ పూలు ఆసనంపై విసిరేసింది.

"ఇది వామకేశ్వర తంత్రంలో శ్లోకం!" అని గబుక్కున అన్నాడు క్లావ్. "నువ్వు చాలా జీనియస్" అంది ఆవిడ ఆగ్రహంగా.

విశ్వబ్దం ఆవరించింది. గది పాల సముద్రం నుంచి నీలి సముద్రంగా మారింది. ప్రశాంతి, ఆర్ద తమస్సు చేసిన ఛాయాలోక శాకినీ దేవి- పురుషుడి ఒడిలో ఇరుసును యోనిలో తగిలించి అధిష్ఠించి కూర్చో వున్న అర్థ చంద్రధారి చక్రేశ్వరి. నిరంతర చక్ర భ్రమణం చేస్తూ శివుడ్ని శాశ్వత ఆర్ద్రమూర్తిగా నిలిపే జలార్ణవ జనయిత్రి. రాత్రివేళల్ని పరిపాలించే రజనీగంధ. చీకట్లో విజృంభించే సకల సంపంగి. గులాబీ రంగులో బింబం మీద జలం చల్లి ఇరుసుకు చక్రం సంకలితం చేసి అభిముఖంగా శివుని 'శివోహం' అంటూ అధరపానం చేసి అర్పించవలసిన అర్ధనారీశ్వరి. దేహధారుల్ని దేహదారుల మీదుగా యాత్ర చేయించి దేవ్యాలయ ముఖ ద్వారాలు తీసి గుహాంతర్భాగం చేర్చే మాధుర్య రసాధిష్ఠాన దేవత. శివుడు పున: ప్రవేశం చేసిన జ్యోత్స్నామయ వేళ శివమెక్కి వీరతాండవం చేసే కాలభైరవి, మహానంద భైరవి.

ఆ సమ్మోహన యంత్రబంధంలో చిక్కి క్లావ్ పారవశ్యం పొందాడు. ఉపాసన జరుగుతోంది. అహంచేతన విరుగుతోంది. మహానంద భైరవి మాయాజాలంలో జీవ యాతన లీనమైపోతోంది. క్లావ్ ఉపాసనలో ఉపాసనా పుష్పంగా మారిపోయాడు. జై అంతరంగ భవానీ!


(సశేషం)

వికసించిన విద్యుత్తేజం గుంటూరు శేషేంద్రశర్మ కలం

సీరియల్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



"మంత్రార్చన చేయరా మన్మథ పూజారీ" అంది ఆవిడ శివోద్రేక స్థితిలో గోడవైపు చూపిస్తూ... ఎడంవేపు గోడ మీద దేవనాగరి లిపిలో రాసి వున్నాయి మంత్రాలు; కొన్ని ఏవో ఉర్దూ లిపిలో వున్నాయి.

ఓం సహాయై నమః
క్రోం గుహాంతర్భాగాయై నమః
క్లీం కీచారణ్య నివాసిన్యై నమః
హ్రీం హిరణ్యవర్ణాయై నమః
ఝూం జంఘాతాయై నమః
హోం ఆసనాయై నమః
ఘూం ఘనకుంజ రహస్యాయై నమః
ఓం మోక్షప్రదాయిన్యై నమః

ఒక్కొక్క మంత్రోచ్చారణకు ఒక్కొక్క ఉద్రేక సోపానమెక్కుతున్న శివ శ్రీకాంతభైరవి సంభోగ ముద్రలోనే ఎడంచేత్తో ప్రక్క వెండి పళ్ళెంలో వున్న కొకెయిన్‌లో వున్న శ్వేత భస్మాన్ని గోళ్ళ మధ్యలో వేసి పంచాను చేత్తో పుచ్చుకుని రెండు నాసా రంధ్రాల్లోకీ పీల్చుకుంది. మస్తిష్క మండలంలో సంద్రగోళాలు పేలిపోయాయి. నక్షత్ర సమూహాలు పగిలి వెండి ముక్కలా తెల్లావెదర్లై ఎగిరిపోయాయి.

శివ నేత్రగోళాలు విస్ఫులింగాల్లా జ్వలిస్తుండగా కోక్ పియాల్ వున్న పళ్ళెం జ్ఞాన్ కిచ్చి "ప్రసాదం పుచ్చుకో" అంది. జ్ఞాన్ శిరసావహించాడు. ఇదే మొదటిసారి కొకెయిన్ పౌడర్ ముక్కుల్లోకి పుచ్చుకోవడం. జ్ఞాన్ మేధామండలంలో కామాగ్ని శిఖరాలు విస్ఫోటించి భైరవ్య పీఠం నిండా అగ్నిధారలు ప్రవహించాయి. ఇద్దరూ త్రిభువనాలు అధిగమించి లోక లోకాంతర అంతరిక్షాల్లోకి వెళ్ళిపోయారు.

నేత్రగోళాలు జ్వలిస్తుండగా శివ ఉగ్ర రూపధారిణి అయి జిహ్వ అధరాలు దాటి విస్తృతమించగా "జిహ్వను కొరకరా" అంటూ ఉరిమింది- ఆర్తికీ ఆధిపత్యానికీ. జ్ఞాన్ జిహ్వాగ్రాన్ని పట్టుకొన్నాడు. 'కొరకరా' అని హుంకరించింది. అదిరిపడి కొరికాడు. "ఇంకా" అంటోంది భైరవి. సున్నితంగా మెత్తగా మధురంగా మందిస్తూ కొరుకుతూ కొరుకుతూ మందిస్తూ జిహ్వ నుంచి జిహ్వామూలం జిహ్వామూలం నుంచి సహస్రారం సహస్రారం నుంచి ద్వాదశాంత కమలం మండలం అందుకునేలా మాధుర్య విద్యుత్ ప్రసారం చేశాడు. "ప్రజ్ఞా మేధజాయుధ మేధయా ప్రజ్ఞామేవ మధుమేధయా"- "అంతరేణ తాలుకేయ ఏషస్తన ఇవాలంబతే సేంద్రయోనిః"- అంటూ మోహ తంత్రశాస్త్రంలో ఉద్యగ్రమా వక్త్రధారలు కురిశాయి. "భక్తా! నా దేహంలో కణకణాన్ని సంతోష సముద్రంలో ఓలలాడించావు. ఇక నీకు మోక్షమిస్తాను చూడరా" అని శరీర యుగళాన్ని విబంధి చేసి జ్ఞాన్ని పరుపు మీదికి తోసింది. వస్త్రం లేనంతో దేవీ తంగడం సముదాయం మీద అతడి శిరస్సును పదిలంగా అమర్చింది. అతడి శరీరాన్ని పాదాల వరకు స్పృశిస్తూ ఋజురేఖలా అతడిని పడుకోబెట్టింది. పది పదిహేను స్కాచ్ విస్కీ రమెండ్లున్న వెండి పళ్ళెం అతడికి నైవేద్యమిచ్చింది. ఆరగించమని ప్రార్థించింది. జ్ఞాన్ సప్పరిస్తూ సప్పరిస్తూ ఉద్రేక వేగం ఎక్కువై నమిలి మింగేస్తున్నాడు. స్కాచ్ గొంతులోకి పోగా పోగా మత్తెక్కి పూర్వం వున్న అర్థవిహీనత స్పృహ లీలా మాత్ర స్పృహగా మారింది. శివ మారివానా సిగరెట్ కాల్చింది. ఒక్క దమ్ము ఫుల్లుగా పీల్చి సాంద్ర మేఘాలు విడుస్తూ దాన్ని జ్ఞాన్‌కిచ్చి పీల్చమంది. పీలుస్తూ మేఘాలు వదలుతూ జ్ఞాన్ గాలిలో తేలుతున్నాడు. జ్ఞాన్ శరీరాన్ని శివ పూర్తిగా పూజించి సేవించింది. ఒక్కొక్క కండరాన్ని నోట్లో వేసుకుని మాధుర్య తంత్రాన్ని సాధన చేయసాగింది. శరీరమెక్కి చక్రధురీ సంధానం చేసి అంగన్యాస కరన్యాసాలు నిర్వహించి అతడికి హెరాయిన్ ఓక్కలు ద్వితీయ నైవేద్యంగా ఇచ్చి "ఆరగించు" అని వేడుకుంది. "నేను మోక్షసాధనలో మునిగిపోతున్నానురా వదాలిరా!" అంటూ ఏడ్చింది. సాధన చేస్తూ గోడమీద దేవనాగరి లిపిలో వున్న అష్ట మంత్రావళి ఉచ్చస్వరంతో నడుపుతోంది.

ఆ కామోత్సవంలో ఎన్ని మారివానా సిగరెట్లు ధూమ్ర మేఘాలై ఎగిరిపోయాయో, ఎన్ని కొకెయిన్ పయాల్స్ మేధామండలం చేరి ప్రేరిల్లాలై

జరిగిన కథ

పోలీసు వలలా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భామా'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న జ్ఞాన్ రాత్రికి రాత్రి కీర్తితో పాటు బొంబాయి చేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, తృష్ణ, కుబేర్‌లతో ఒక పార్టీకి వెళ్ళిన జ్ఞాన్ మధ్యలో ఎదురైన పోలీసులను బుకాయించి తప్పించుకున్నాడు. నల్లజ్ఞాన్‌తో సన్నిహితంగా మసలడం కీర్తిని బాధించింది. విలింగ్డన్ క్లబ్బులో పార్టీకి వచ్చినమేరంగా హాజరై తన చెల్లెలు తృష్ణ జ్ఞాన్ కోసం గురించి చేసిన వ్యాఖ్యకు క్రుద్ధురాలైన కీర్తి మర్నాడు ఆమె క్షమాపణ అడగడంతో చల్లబడింది. జ్ఞాన్, కీర్తి — ఫరూక్ ఫ్రెండ్ ఇంట్లో ఆ సాయంత్రం గడుపుతున్నారు. తాంత్రిక ఉపాసకురాలు ఫరూక్ ఫ్రెండ్ జ్ఞాన్ని 'నైవేద్యం'గా ఎన్నుకుని ఉపాసన మందిరంలోకి తీసుకువెళ్ళింది. ఉపాసన జరుగుతోంది.

— ఇక చదవండి



పోయాయో, ఎన్ని ప్యాచ్ బిళ్ళలు క్రూర దంతపీడనకుగురై నలిగిపోయాయో ఒక ప్రచండమైన యుద్ధరంగంగా మారింది, ఆవిడ పూజా మందిరం, ఆవిడ కౌలారాధన గర్భగుడి; ఆమె ఎంతో కాలానికి శ్రీ మహాచక్రేశ్వరికి శ్రీ వీణావాదినికి సంపూర్ణ నైవేద్యమిచ్చి అర్పణమైపోయింది. జై అంతరంగ భవానీ!

జ్ఞాన్ భైరవి కౌగిట్లో ఎక్స్‌ప్లోడ్ అయిపోయాడు. కౌళతంత్ర మదమత్త మహాదాస్థితిలో వున్న భైరవిని గొంతెత్తి "జైసల్ జైలా" అని దాని చెవిలో కేక వేశాడు.

వజ్రం తెగిపడ్డట్లు భైరవి భూమండలం మీద పడిపోయింది. "ఓ జ్ఞాన్ ఓ జ్ఞాన్ నన్ను ఈ లోకానికి ఎందుకు తెచ్చావు ఎందుకు తెచ్చావు" అంటూ ఆక్రోశిస్తూ ఉన్మాదంలా లేచిపోయింది

కాశ్మీరీ హిమాం, ఇలాంటి ఘుమ ఘుమలాడుతున్న హాట్ పడకలు రెండు మూడు జగ్గీలో కురుముకుని మంద మందంగా వచ్చింది ఆ మహా మాంసం సౌందర్యమూర్తి. చెవుల్లో ప్లాటినం డైమండ్ ఇయర్ రింగ్స్ తప్ప మరే ఆభరణాలు లేని కేవలం శరీర మాత్ర సౌందర్య స్వరూపిణి. ఎత్తయిన స్తనాలు వక్షస్సును ముందుకు, భుజాల మీద చేతులతో కురుం గుంపు శిరస్సును వెనక్కూ చేస్తూ జైసల్ జైలా శిల్ప మూర్తీకరించి సుందర మానవ శిల్ప దర్శనం చేయిస్తున్నాయి.

"జ్ఞానానంద్ర మహాద్వైతం కావ్యశాస్త్రార్థ సన్నిధం! ద్రవరూప ధరం దేవం శుద్ధం శివోర్ధ్వనం!" అని మంద్ర స్వనంతో ధ్యానిస్తూ శయ్య చేరి వస్తుంగా జ్ఞాన్ దగ్గరకూర్చుని సర్వాంగ సేవనం చేసి, ఒక్క క్షణం కళ్ళు మూ మూసీ ధారణ చేసింది.

"కైలాసగిరి కాంతారం కాంతాకాంతర గహ్వరం
గహ్వరాంతర్గతాం దేవి చింతయామి సలాత్మకాం"

అంటూ మంద్రస్వర ధ్యానం చేస్తూ సమాధి ముద్రలో మునిగింది.

జ్ఞాన్ లేచి, మాని భైరవిని ఆలింగనం చేసుకుని అధరపానం చేసి కారి క్రమక్రమంగా వ్యావహారిక జగత్తుకు మళ్ళించాడు. "జైసల్! వచ్చావా చెవిలో మంత్రాక్షరాల్లా ఉచ్చరించాడు.

మెల్లిగా ఎర్ర తామరపూలు విచ్చుకున్నట్లు ఆమె విశాల నేత్రాలు అర్ధ అర్ధ విస్ఫురిత దర్శనమిచ్చాయి. చూపులు లీలావిలాసంగా ప్రసరించాయి. జ్ఞాన్ కలిశాయి.

"జ్ఞాన్! నీవు కౌళ విద్యా ప్రదానానికి కావలసిన యోగ్యత ఇంకా సం కోవాలి. ఉపాసన వేళలో నిన్ను ఇంకా సాంసారిక స్పృహ విడనాడడం లేదు

"జైసల్! నీ హైట్సుకు నేను చేరలేకపోతున్నాను. నిజమే. కానీ నీ

మన సినిమాల్లో వీణ పాటలు

సంప్రదాయ కీర్తనను సినిమా ద్వారా ప్రజలకి పరిచయం చేసిన ఖ్యాతి శ్రీమతి భానుమతికే దక్కుతుంది. ఆమె సొంత సినిమా వుందీ అంటే అందులో అందమైన త్యాగరాజ కీర్తన శుద్ధ సంప్రదాయబద్ధంగా ఒదిగి వుందని అర్థం. చిత్రాంలో కృతి గానం చేసేటప్పుడు కూడా ఆమె అత్యంత శ్రద్ధాభక్తులతో (సంగీతం పట్ల, త్యాగరాజ స్వామి పట్ల) గానం చేసేవారు. మరొక విషయం- సాధారణంగా వీణ వాయిస్తూ పాట పాడడం అందరికీ ఏదో కుడి చేత్తో తీగ మీటేస్తూ, ఎడం చేయి వేళ్ళు మెట్ల మీద తారట్లాడిస్తూ పాట కనుగుణంగా భావ ప్రకటన చేస్తూంటారు. పాట పై షడ్జమ, రిషభాల మధ్య సాగుతుంటే వీరి అభినయం కింద మధ్యమ, గాంధారాల నడుమ జరికే కదులుతూ వుంటుంది. 'వివాహబంధం' లో ఈ త్యాగరాజ కీర్తన- శ్రీమతి భానుమతి వీణ మీద స్వర స్థానాలు చాలా ఖచ్చితంగా చూపించారని క్లోజప్ చేసినప్పుడల్లా చూసి సంగీత మెరిగినవారికి ఆనందం కలిగించింది.

ఆభేరి రాగంలో 'నగుమోము'- త్యాగరాజ కృతి, తాళం ఆది.



ప. నగుమోము గనలేని నా జాలి తెలిసీ
నను బ్రోవగ రాదా! శ్రీ రఘువర నీ

అ.ప. నగరాజ ధరా! నీదు పరివారమెల్ల
నగి బోధలు చేసేవారలు కారే-
అటులుందురే- నీ నగుమోము

చ.ఖగరాజు నీ యానతి విని వేగ చనలేదో
గగనానికి ఇలకూ బహుదూరంబనినాడో
జగమేలే పరమాత్మ ఎవరితో మొరలిడుదు
నగజూపకు తాళను నన్నేలుకోరా-
త్యాగరాజనుత నీ

ఈ చిత్రానికి సంగీతం నిర్వహించిన శ్రీ ఎం. బి. శ్రీనివాస్ ఈ కృతికి చక్కని వాద్య సహకారం అందించారు.

- ఇంద్రగంటి జానకీబాల

మంటావు? ఎంతో ప్రయత్నించాను."

"నీవు మొదటిసారి బొంబే వచ్చినప్పుడు ఒక్క పాఠమే నేర్చుకున్నావు. అది నా మాయాదృక్ ప్రసార స్పర్శ మాత్రమే. నా సంకల్ప ముద్ర నీ మేధమీద పడింది. తరువాత నీవు మళ్ళీ వచ్చావు ఇప్పుడు- కానీ నిన్ను చూసినప్పుడే గుర్తించాను నీవే మధువని, నీవే వనస్థలివని, నీవే ఓషధవని, నీవే ధాతువని."

జ్ఞాన్ అన్య ఇంద్రియాలన్నీ చేష్టారహితాలై ఒక్క కర్ణేంద్రియమే ప్రాణవంతంగా వుంది. ఇది భైరవి మాయ.

మళ్ళీ చెప్పింది భైరవి "నీకు సంయోగానికి కావలసిన స్వభావ సంపన్నత వుంది. కానీ నీకు భావుకత్వం జ్ఞానం ఎక్కువ. దాన్ని కఠినంగా శాసించి దేవం కైలాస విలాసంలోనే నీ ప్రాణ పంచకం విహరించేలా అభ్యాసం చేయాలి. ఈ సాధన సులువనను. నిన్ను నీవూ, నన్ను భైరవ్‌గా నీవు భావిస్తున్నంతసేపూ నీవు అజ్ఞానంలోనే వుంటావు."

"నాకు జ్ఞానం ప్రసాదించు భైరవ్! ఓ మహా యోగినీ! ఓ మహా నాగినీ! శ్రీ మహేశ్వరీ!" అంటూ ఆర్తితో శయ్య దిగి భైరవ్ పాదాల్ని శిరస్సుతో తాకి పెదవులతో స్పృశించి సర్వావయవములు భూమికి సోకించి నమస్కారం చేశాడు.

"ఈ- నీ అంతఃకరణ శుద్ధమైంది. నే వెడుతున్నాను. నీవు మళ్ళీ బొంబే వస్తావు. అప్పుడు నీకు ఉపదేశం చేసి కులాచార దీక్ష ఇస్తాను. ఈలోపుగా నీవు సర్వదా శరీరాలు స్త్రీపురుష శరీరాలనే తద్భావ భావన చేస్తూ వుండు. నీయున్న వేళల్లో తన్మయత్వంతో మునిగిపో. బంధు మిత్రాదుల సంపర్కం క్రమేణా వదలించాలి. ఒక్కసారిగా కాదు. హఠాత్తుగా చేస్తే దుఃఖప్రాప్తి. క్రమేణా చేస్తే వస్తుతం పతనానుభూతి."

పట్టెడు బాదాము, పిస్తా తీసి జ్ఞాన్ చేతిలో కొంచెం పెట్టి కొంచెం జ్ఞాన్ నోట్లోకి పెట్టింది. తలుపువైపు దారి చూపింది. ముందు నడిచి దారితీసింది. ఇద్దరూ బయటికొచ్చారు. తలుపు వేసి తాళం చెవి హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టుకుంది.

కీర్తి ఫరూక్ సోఫాల్లో కూర్చుని తూగుతున్నారు. కీర్తి, ఫరూక్‌ల మధ్య సంభాషణ కూడా నిద్రపోయింది. ఎప్పుడో చాలాంతట అదే ఆగిపోయినట్లు కనిపిస్తోంది. తలుపు తీసిన చప్పుడు వింటూనే కీర్తి కదిలింది; చాలా ఫ్రెష్‌గా కనిపించింది.

"మాఫ్‌కర్నా కీర్తిజీ! ఉపాసన తీవ్రస్థాయికి పోయింది" అంది ఆవిడ గంభీర స్వరంతో.

"అవునాను! తీవ్ర స్థాయికి చేరకపోతే ఇంతసేపు ఎందుకవుతుంది?" అంది కీర్తి. ఆవిడ మౌనంగా వుండిపోయింది.

"లవ్ కా ఎక్స్‌పీరియన్స్ కైసా థా పూజా మే" అని వ్యంగ్యంగా అడిగాడు జ్ఞాన్‌ని ఫరూక్.

"ఓ ఇట్ వాజ్ ప్రొఫౌండ్" అన్నాడు జ్ఞాన్.

"ఆయ్ ఓ ప్రొఫౌండ్ కె బచ్చే! జల్దీ చోవాలి. రేపు తొమ్మిదింటికల్లా మేమా కుబేర్ కలిసి వెళ్ళాలి. నిన్న ప్రోగ్రాం ఫిక్స్ చేసుకున్నాం తెలీదా?" అంది కీర్తి జ్ఞాన్‌తో.

"అచ్చా అచ్చా లెటజ్ గో, మై తో తయ్యార్ హూఁ"

"అచ్చాజీ ఇక వెడతాం మేము... ఇజాజత్?" అంది కీర్తి.

"థాంక్యూ కీర్తిజీ! చాలా శ్రమ ఇచ్చాను. కానీ ఈ సాయంకాలం ఎంతో ఫ్రూట్‌ఫుల్‌గా గడిచింది మీరు రావడంచేత" అంది ఆవిడ.

"కానాను. సాయంకాలం మాది, ఫ్రూట్ మీది" అంది కీర్తి నవ్వుకోలేక.

కీర్తి టాక్సీలో ఎక్కి కూర్చుంది. జ్ఞాన్ ఫరూక్ ఛట్‌తో కరచాలనం చేశాడు; భైరవ్ చెయ్యి పుచ్చుకుని ఆ చీకటి వెలుతుర్ల మిశ్రమంలో ముద్దు పెట్టుకున్నాడు.

భైరవ్ విశాల నేత్రాల్లో విషాద ఆర్ద్రత మిలమిల మెరిసింది. టాక్సీ వార్డన్ రోడ్డు ఎక్కి వెళ్ళిపోయింది......

16

ఒబెరాయ్‌లో సూర్యోదయం కనిపించదు. ప్రొద్దున్నే పరదాలు తొలగిస్తే ప్రాతః కాంతులు పరుగెత్తుకు వస్తాయి గదిలోకి. పశ్చిమ సముద్రం తన విరాట్ స్వరూపం చూపిస్తుంది. నిమిషం కూడా ఆపలేరు. జ్ఞాన్ బ్రష్ చేసుకుని టబ్‌లో మరి వెచ్చటి నీళ్ళలో పడుకుని పేపరు చూసుకుంటున్నాడు. గదిలో టెలిఫోన్ మోగింది.

"టీజీ ఇటీజ్ టైం. నేను తయారై నీ కోసం వెయిట్ చేస్తున్నా"

"కుబేర్ వచ్చేస్తున్నా. గివ్ మి హాఫ్ ఏన్ అవర్" అంది కీర్తి రుస్సుట్లో మంచే.

"బై ది బై అసలు సంగతేమిటి?"

"విమర్శ- చేస్తున్నాముగా, చెప్తాను" అంటూ ఫోన్ పెట్టేసింది.

"వాటీజ్ దిస్ జ్ఞాన్. నన్ను లేపకుండా నీ పాటికి నీవు టబ్‌లో పడుకుని ప్రపంచాన్నే మరిచిపోతే ఎలా? మనం నైనుకి కొలాబాలో వుండాలి. జ్ఞాపకం లేదా?"

"అయాం సారీ. తొందరగా ఫినిష్ చేసి తయారవుతాను" అంటూ జ్ఞాన్ స్నాన

ముగించి రుమాలు మడుచుకుని బయటకొచ్చాడు.

కీర్తి బ్రష్ వగైరా పూర్తి చేసుకుని డ్రెస్ చేసుకోవడం మొదలెట్టింది.

"జ్ఞాన్ సింపుల్ ఫ్లాక్ అండ్ బ్రెడ్ చాయ్" అంది కీర్తి.

డెస్సు ఏవో కొన్ని వస్తువులు హ్యాండ్‌బాగ్‌లో సర్దుకుని కింద రిసెప్షన్‌కి టెలిఫోన్ చేసింది.

"టాక్సీ కావాలి. రూం. నెం. 2912. టెన్ మినిట్స్‌లో వస్తున్నాం క్రిందికి"

కిందికి వెళ్ళేసరికి టాక్సీ రెడీగా వుంది.

సచివాలయ్ వచ్చేసరికి తొమ్మిది దాటింది. ఒక్కసారి రస్తాను, రస్తా ప్రక్క వృక్షాల్ని ఘుమఘుమల్ని పోగు చేసుకుని విలాసంగా ఆకాశంలోకి ఎగిరిపోతున్నట్లు ఒక్క వాయు వీచిక సముద్రం మీది నుంచి వచ్చి ఎగిరిపోయింది. మనసులో ఉత్సాహం పొంగిపోయింది- క్యాబరే డ్యాన్సర్ తన గౌను అంచు పుచ్చుకుని ఒక్క విసురు విసిరితే ప్రేక్షకుల హృదయాలు వరించిపోయినట్లు. గవర్నమెంటు క్వార్టర్సు వచ్చేసరికి తన క్వార్టర్సులో చాయ్ తాగుతూనో, గడ్డం చేసుకుంటూనో వుండే ఫరూక్ భట్ మనస్సులో కనిపిస్తాడు.

టాక్సీ కొలాబా ప్రవేశించింది. రైటుకు తిరగ్గానే ఎదుట ప్రెసిడెంటు హోటల్. కఫ్ పెరేడ్ ప్రాంతంలో కొంచెం దూరం వెళ్ళి కారు కరీం అపార్ట్‌మెంట్సు చేరింది.



జ్ఞాన్, కీర్తి ఈసారి చాలాసేపు వెయిట్ చెయ్యకుండానే లిఫ్టు దొరికింది. కుబేర్ డ్రస్సయి రెడీగా వున్నాడు.

"కమాన్ జీజీ. తృష్ణ ఇంకా లేవలేదు. మనం వెళ్ళిపోదాం"

"దెన్ వాటబెట్ మీ" అన్నాడు జ్ఞాన్.

"నోనో, నువ్వు ఆ ఎండ, దుమ్ము భరించలేవు. యూ బెటర్ స్టే" అంది కీర్తి. అంటూ ఒక బొటనవేలు కొన లావు ఎమరాల్డ్, ఇయ్యర్ రింగ్ నుంచి ఊడిపోయింది చేత్తో తీసి ఊపుతూ కుబేర్‌కి చూపించింది.

"ఎంత ఎక్స్‌పెక్ట్ చేస్తున్నావు జీజీ."

"ఐ వాంట్ థర్టీ."

"కొంచెం ఎక్కువేమో"

"నా కంత కావాలి"

"వుయ్ విల్ ట్రయ్- జ్ఞాన్ నీకోసం మ్యాగజీన్స్ వగైరా పెడతాను. దెన్- తృష్ణ వస్తుంది. మేము బై 'టు' అంటి కొచ్చేస్తాం- ఓ.కే?"

'ఓ.కె.' అని జ్ఞాన్ అంటూ వుండగా కుబేర్, కీర్తి లిఫ్టులోకి వెళ్ళిపోయారు.

17

త్రీ ఫయివ్స్ ఒకటి తీసి వెలిగించాడు. ఒక్క గుక్క పీల్చి దూరాన గ్లాసు కిటికీలో నుంచి కనిపించే సముద్రాన్ని చూస్తూ నీలి వలయాలు వలయాలుగా పొగ విడిచిపెడుతున్నాడు. అది 20వ అంతస్తు ఫ్లాటు. అతను కూర్చుని వున్న సోఫాకు ఎదురుగా విశాలమైన గ్లాసు కిటికీ, దానికి అవతలం అనంతమైన ఆకాశం... ఆకాశంలో ఎండలో పోయినా గిరికీలు కొడుతున్న రెండు గ్రద్దలు, ఉగ్రరూపులాగానున్న అరేబియా సముద్రము. దూరాన చాలా దూరం సముద్రంలోకి జిహ్వలా చొచ్చుకు పోయిన ఒక ద్వీప కల్పము. ఆ ద్వీప కల్ప భూమి మీద పొడవాటి కొబ్బరి చెట్లు ఏటవాలుగా వంగిన వరుస, మధ్యలో అక్కడక్కడ రెండు మూడు బంగళాలు. సముద్ర కెరటాలు ద్వీపకల్పాన్ని నాలికలా పదే పదే స్పృశిస్తున్నాయి. మొదట పీల్చి తర్వాత, సిగరెట్ సంగతే మరచిపోయాడు. అది ఎప్పుడు ఎడం చేతి వేళ్ళ మధ్య చేరిందో- జ్ఞాన్ కుడి చేత్తో లైన్ డ్రాయింగు గీస్తున్నాడు. బ్లాక్ పెన్‌తో ఎదుట టేబిల్ మీద వున్న కాగితపు షీటు మీద చాలా స్ట్రోక్స్ వచ్చేశాయి అప్పటికే. ఎడం చే[తి] వ్రేళ్ళ దగ్గర మండుతుంటే జ్ఞాపకమొచ్చి ఆష్‌ట్రేలో పెట్టి విడిచేశాడు. రెండో సిగరెట్టు ముట్టించాడు. డ్రాయింగు చూస్తున్నాడు.

ఎవరో డ్రాయింగుని పరికించి చూస్తున్నట్లనిపించింది. తల వెనక్కి తిప్పి[తే] తృష్ణ! "బ్యూటిఫుల్ జీజాజీ" అంది.

"హాయ్ తృష్ణా ఇప్పుడే లేచావా"

"ఐయాం లేట్ రైజర్" మందస్మితంతో అందంగా వున్న తృష్ణ ముఖం మీద శిరోజాలు ఇటూ అటూ కదులుతున్నాయి. అప్పుడే బ్రష్ చేసుకుని వచ్చిందే[మో] ఫ్రెష్‌గా ఉషస్సులా వుంది తృష్ణ. డ్రాయింగ్ షీట్ చేత్తో పుచ్చుకుని ఎదుట [...] క్రింద వున్న సోఫా మీద పడుకున్నంతగా ఆనుకుని కూర్చుంది. ఒక చేత్తో పట్టుకొ[న్న] ఎమరాల్డ్ గ్రీన్ ఆష్‌ట్రే సైడ్ టేబిల్ మీద పెట్టింది. ఆ చేత్తోటే ఒక సిగ[రెట్టు] పెదవుల మధ్య చేర్చి "ప్లీజ్ జీజాజీ, హెల్ప్" అంది. జ్ఞాన్ లైటర్ స్వేచ్ఛ[...] సిగరెట్టుకి అందించాడు. అంటుకుంది. ఊపిరితిత్తులనిండా అంతరాంతరాల్లో[కి] ఒక్క దమ్ము లాగి నోటి నుంచి, ముక్కు నుంచి పొగని స్పీడుగా వదిలింది. [తృష్ణ] శరీరాంతర్భాగాల్ని స్పృశించి బయటకు వచ్చి తన ఘ్రాణేంద్రియాల్ని స్పృ[శిస్తూ] లాలిస్తున్న ఆ పొగ మేఘాల్లో ఎన్ని ఇంద్ర ధనస్సులున్నాయో అదంతా ఒక[...] అనుభవించగలిగే వాని చెప్పలేదు. తృష్ణ డ్రాయింగుని తదేక ధ్యానంతో చూస్తూ[నే] సిగరెట్ పీలుస్తూ- రెండు మూడు క్షణాలు వాళ్ళిద్దరి మధ్య స్లిప్ అయిపోయాయి.

"జీజాజీ, మీరు సుపర్బ్ ఆర్టిస్ట్. ష్యూర్. ఇది ఖాళీ వేళల్లో కూడా మీరు కలతో విందుతారని చెపుతోంది. బట్ దట్ వన్, ఓవర్ దేర్, ఈజ్ ఎ మాస్టర్ పీస్" అని అంది గోడమీద వేలాడుతున్న ఒక చిత్రం చూపిస్తూ.

"ఓ! అదా. అది చాలా పాతది"

"మీరది వేసి సుమారు ఫైవ్ ఇయర్స్ అయి వుంటుంది. కానీ ఇవాళ వరకూ దాన్ని రోజుకు రెండు మూడుసార్లయినా చూడని రోజు లేదంటే నమ్ముతారా?"

"యు లైకిట్ సోమచ్?"

"యస్. చాలాసార్లు మిమ్మల్నడుగుదామనుకుని మరచిపోయాను. ఈ చిత్రంలో, ఆఫ్‌కోర్స్, వర్తమాన కాలాన్ని సూచించే హై రైజ్ బిల్డింగ్ ఒకటి నిర్మాణంలో వుంది. అదింకా అన్ ఫినిష్డ్. బ్రహ్మాండమైన స్కాఫోల్డింగ్ వుంది. సిమెంటు, ఐరన్ రాడ్స్, ఇసుక, మెటల్ కుప్పలు, జీపులు, ఇంజనీర్లు, మిక్సర్స్, వందలాది వర్కర్స్- ఇదంతా కాలానికి ఒకవైపు సంకేతంగా వుంది. కాలాన్ని ఫిక్స్ చేస్తోంది. కానీ ఆ దృశ్యపు ప్రపోర్షన్ని విడిచిపెట్టి క్లోజప్‌లో ఒక వర్కర్ ముఖం మాత్రం సస్‌ఫోర్త్ కాన్వాస్‌లో వుంది. ఆ ముఖంలో నాగటి చాళ్ళలాంటి ముడతలు. ఆ ముడతల్లో ప్రవహించే చెమట కాలువలు, వాటిలో కదలిపోతున్న తెరచాపల్లేని పడవలు, నిరాశల పొర్పర్లుగా ఆరని కళ్ళు, నిజంగా జీజాజీ, ఇటీజ్ ఎ ట్రెమెండస్ అఛీవ్‌మెంట్"

"థ్యాంక్యూ" అంటూ ట్రేలోకి సిగరెట్ ఆష్ దులిపాడు.

"జీజాజీ, మీరు ఎప్పుడన్నా రెంబ్రాంట్ ప్రభావంలో వుండేవారా"

"లేదు"

"ఆ వర్కర్ ముఖంలో గీతలు కొన్ని రెంబ్రాంట్‌ని జ్ఞప్తికి తెస్తున్నాయి. అయితే నా లాంటి నీవ్ అబ్జర్వర్స్ ఆఫ్ ఆర్టుకు మాత్రమే కావచ్చు అనుకోండి."

"నాకు రెంబ్రాంట్ అంటే ప్రీతి. అలాగే గోయా, పోల్ గోగే, వ్యాంగో ఇలాంటి చాలా మంది నాకు చాలా ఇష్టం. కీన్‌గా స్టడీ చేశా వాళ్ళని. నా అడ్మిరేషన్ మాత్రం సాల్వడోర్‌డాలీకే ఇస్తాను"

"ఓ దట్ టెర్రిబుల్ క్యాటలోనియెన్ జైంట్! కానీ ఈ రెంబ్రెంట్ విషయం చెప్పండి!"

"నో- రెంబ్రెంట్ ప్రభావం ఏమీ లేదు అందులో. నా తాత్త్వికత, దాన్ని రంగుల్లో ట్రాన్స్‌ఫర్ చెయ్యడానికే ప్రయత్నించాను"

"ఐ క్యాంట్ ఫాలో"

"సారీ-మరింత క్లారిఫై చేస్తాను. నా ఉద్దేశంలో ఆత్మ అనేది అందరు మనుషులకు వుండే అవయవం కాదు."

"అంటే ఆత్మ ఒక అవయవమా!"

"ఎస్. చేతులతో భౌతిక వస్తువుల్ని ఎలా పట్టుకుంటామో ఆత్మతో వస్తువుల్లో వున్న అభౌతికతను అలా పట్టుకుంటాము. ఆత్మ లేనివాడు దాన్ని పట్టుకోలేడు."

"ఈజ్ దిస్ యువర్ ఐడియా? లేక ఏ క్యాంటులాంటివాళ్ళో చెప్పారా?"

"నేను ఇతరుల భావాలు ప్రచారం చేసే ఏజెంటును కాను."

"సారీ... మీరు చెప్పే ఆత్మ కొత్తదన్నమాట."

"ఎగ్జాక్ట్‌లీ. ఈ ఆత్మ అందరు మనుషుల్లోనూ అన్ని అవయవాలా వున్నట్లు స్వతః వుండేది కాదు. దీన్ని శ్రమతో వేదనతో బాధతో కన్నీటితో మనిషి సంపాదించుకుంటాడు. శ్రామికులు అలా తమ ఆత్మని సంపాదించుకున్నారు."

"అంటే ఇతర ప్రజలకు ఆత్మ లేదన్న మాట."

"అంతే కదా" అంటూ పెదవుల్లో వేలాడుతున్న త్రీ ఫైవ్స్ పూర్తిచేసి యాష్ ట్రే లోకి విసిరేశాడు.

"జీజాజీ, మీకు హ్యాట్సాఫ్. మీరు హై బోర్న్ కమ్యూనిస్టు. చెమటతో కళని కూడా కలుషితం చేస్తానని కంకణం కట్టుకున్నారు."

"కల్చరల్‌గా, సోషల్‌గా మన ఇద్దరి మధ్యా ఒక సముద్రం వుంది. నీవు నా స్పిరిట్‌ని అర్థం చేసుకోలేవు. మీ సిస్టర్ హస్బెండ్‌ని గనుక పొలైట్‌గా సహిస్తావు."

"అదేమిటి, జీజాజీ! చాలా డ్రాస్టిక్‌గా మాట్లాడుతున్నారు. నాకు మీ కళ మీద ఎంత అడ్మిరేషన్ వుందో మొదటే చెప్పాను. మీకూ తెలుసు. ఎటొచ్చీ మీ సిద్ధాంతాలతోటే మాకు పేచీ."

"అది సహజమే. అది క్లాస్ కాన్‌ఫ్లిక్ట్."

"అలాగే అనుకోండి. మా అక్కయ్య కూడా అదే అంటుంది. ఆఫ్‌కోర్స్ షి ఈజ్ ఫుల్ ఆఫ్ యూ. అందుకే ఆమె దృష్టిలో మీ లోపాలు కూడా ఆమెకు మధురాతి మధురంగానే అనిపిస్తాయి" అని గట్టిగా నవ్వుతూ సిగరెట్ యాష్ ట్రేలోకి కొట్టింది.

తృష్ణ నైట్‌గౌన్‌తోనే వచ్చింది బయటికి. సీ త్రూ మెటీరియల్. అందులోనూ స్లీవ్‌లెస్. ప్రక్క ఒక అడుగు పొడుగున కుట్లు ఊడిపోయి వున్నాయి. అందులోనుంచి బంగారపు బ్లాకులా మెరుస్తోంది తొడ; జ్ఞాన్ దృష్టిని పదే పదే బలాత్కరిస్తోంది. తృష్ణ [illegible] ప్రశ్నలకు జవాబులిచ్చే శక్తి సన్నగిల్లిపోతోంది. జ్ఞాన్ సమస్యని తృష్ణ గమనించింది. [illegible] ఎంజాయ్ చేస్తోంది. కాళ్ళు రెండూ ఒకవైపుకు తిప్పి ఒక మోకాలు [illegible]. ఇప్పుడు బంగారు బ్లాకులు రెండూ జ్ఞాన్ దృష్టిమీద దండయాత్ర చేస్తున్నాయి.

"యూ కాప్చర్డ్ ది పెనిమ్పులా వంద్రపురి" అంది డ్రాయింగ్ చూస్తూ. జ్ఞాన్ [illegible] బంగారు బ్లాకుల్ని చూస్తూ. అయితే అర్థమైంది అని చూపించబడుతున్నా [illegible].

"జీజాజీ, నన్ను మోడల్‌గా వేసుకుంటే ఎలా వుంటుంది?"

"అంటే?"

"ఇటువంటి రెండు లైఫ్ సైజ్ ఆయిల్ పెయింట్స్."

"అదెలా సాధ్యమవుతుంది? నాకు ఆర్టిస్టుగా అది తప్పేమీ కాదు. కానీ..."

"ఇక్కడ చాలా హాట్‌గా లేదూ" అంటూ తృష్ణ టాపిక్ మార్చింది.

"అవును. ఈ రూము డైరెక్ట్‌గా ఆకాశానికి ఎక్స్‌పోజ్ అయివుంది. బట్ వెరీ బ్యూటిఫుల్ వ్యూ."


"కమాన్ లెటజ్ గో యిన్. కూల్‌గా వుంటుంది" అంటూ లేచింది తృష్ణ. ఇద్దరూ ప్రక్కన వున్న గదిలోకి వెళ్ళారు.

(సశేషం)

శ్రీయుత్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



18

గది మీడియం సైజు. ఎయిర్ కండిషనర్ మూలంగా బాగా చల్లబడిపోయింది. డార్క్ బ్రౌన్ పర్షియన్ కార్పెట్ గది నేల అంతా కప్పుతూ పరచుకొని వుంది.

బ్రౌన్ లెదర్ కుషన్స్‌తో నిండిన సోఫాలు సగం గది ఆక్రమించాయి.

వెడల్పయిన దళసరి గ్లాసు టేబుల్, దాని మీద ఒక యాష్ ట్రే, ఒక అమెరికన్ మ్యాగజైన్ జాక్విలిన్ కెన్నడీ ముఖచిత్రంతో. ఇంకొంచెం దూరాన తక్కువ ఎత్తున్న బెడ్డు. ఆ ప్రక్కన ఒక టెలివిజన్ పెట్టె. ప్రక్కన అల్మయిరాలో వీడియో క్యాసెట్ల వరుసలు పుస్తకాల్లా. అందులో బ్లూ ఫిలింస్ కూడా వుండొచ్చు. మరొక అరలో బరువైన పుస్తకాలు. మరో అరలో కృష్ణ ప్రిజర్వ్ చేసుకున్న ఉమెన్స్ మ్యాగజైన్స్.



జరిగిన కథ

సోలిను సహారా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న 'భామా'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న జ్వాల్ రాత్రికి రాత్రి కీర్తితో సాటు బొంబాయి చేరినా పో[illegible]లు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, కృష్ణ, కుబేర్‌లతో ఒకపార్టీకి వెళ్ళిన జ్వాల్ మస్జీదులో ఎదురైన పోలీసులను బురాయించి తప్పించుకున్నాడు. విలింగ్డన్ క్లబ్బులో పార్టీకి పతి సమేతంగా హాజరై తన చెల్లెలు కృష్ణ జ్వాల్ శీలం గురించి చేసిన వ్యాఖ్యకు దూరాలైన కీర్తి మర్నాడు ఆమె క్షమాపణ అడగడంతో చల్లబడింది. తాంత్రిక ఉపాసకురాలు సయూక్ ఫ్రెండ్ జ్వాల్ని 'నైవేద్యం'గా ఎన్నుకుని ఉపాసన సలిపింది. మర్నాడు కుబేర్‌తో వ్యాపారపు పనిమీద కీర్తి వెళ్ళగా ఏకాంతంలో కృష్ణ, జ్వాల్...

— ఇక చదవండి

ఇద్దరూ సోఫాల్లో కూర్చున్నారు.

"హౌ ఎబౌట్ బీర్?" కృష్ణ.

"ఐ డోంట్ మైండ్."

ప్రక్క రూంలోకి వెళ్ళి ఫ్రిజ్ నుంచి రెండు చిల్డ్ బీర్, ఒక లిమ్కా తెచ్చింది. ఒక ఎత్తయిన సిల్వర్ బీర్ మగ్ నిండా బీరు నింపి జ్వాల్ చేతికిచ్చింది. ఆ మగ్ మెరిసే శ్వేతకాంతి చూస్తూ ఒక ఆహ్లాదం పొందాడు జ్వాల్.

"ఈజ్ దిస్ హాల్‌మార్క్ సిల్వర్?"

"యస్."

"ది డల్ షైన్ ఆఫ్ ది మగ్ ఈజ్ లైక్ మూన్ లైట్."

కృష్ణ నవ్వింది "యూ టాక్ లైక్ ఎ పొయెట్."

"నో, లైక్ ఎ పెయింటర్."

జ్వాల్ మగ్‌ని సైడ్ టేబుల్ మీద పెట్టాడు థాంక్యూ అంటూ. తానొక మగ్గులో నింపుకుంది. అందులో కొంచెం లిమ్కా పోసుకుంది. ఇద్దరూ కూర్చున్నారు.

"ఛియర్స్" అంది.

ఇద్దరూ ఒక లార్జ్ క్వాంటిటీ మింగేశారు. సిగరెట్లు అంటించారు. హాయిగా నిమిషాల్ని గాలి పటాల్లా కాలంలోకి వదిలిపెడుతున్నారు.

"మీకు క్షమాపణ చెప్పుకోవలసింది వుండిపోయింది" అంది కృష్ణ మెల్లిగా.

"ఎందుకు?" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఓ అదా, నేనెప్పుడో మరిచిపోయాను."

"నన్ను నేను తర్వాత ఎనలైజ్ చేసుకున్నాను" అంది మెల్లిగా మగ్గులో మరి కొంచెం బీరు పుచ్చుకుంటూ. బీరు గొప్ప సహాయకారి మనిషికి ధైర్యం కావలసిన క్షణాల్లో.

"అది మీ మీద కోపం కాదు. నమ్ముతారా?"

"మరేమిటి?" అన్నాడు ఆశ్చర్యంగా.

"అది జ్యోతిక మీద జలసీ" అంది పెదవుల దగ్గర మగ్గులో వున్న బీర్‌ని చూస్తూ చిరునవ్వుతో.

"ఓ సిల్లీ గర్ల్! ఎంత గొడవ చేశావు తెలీకుండానే. రెస్ కం ఎండ్ కిస్ మీ, నిన్ను క్షమిస్తాను" అంటూ తన బుగ్గ చూపించాడు జ్వాల్.


"నేను మా సిస్టర్ని కాదు అక్కడ ముద్దు పెట్టుకోవడానికి."

"మరెక్కడ?"

"ఎక్కడా? చెప్తాను" అంటూ జ్వాల్ మెడ చుట్టూ చేతులు వేసి పెదవుల్ని పెదవులతో ఎమోషనల్‌గా చుంబించింది.

"ఓ జ్వాల్! ఓ జ్వాల్! మై డార్లింగ్! నీ వెన్నార్ధ్రమంతో బంధించిపెట్టిన ఈ నయగారా గురించి నీకు ఎలా చెప్పగలను? ఒకవైపు మా అక్కయ్యకు కలిగే

ది క్వీన్స్ నెక్లెస్ : మెరైన్ డ్రైవ్



…రెండోవైపు ఏ పొజిటివ్ ఫేసు- ఈ రెండూ నన్ను కొన్ని ఏళ్ళు విరోధించాయి. …గా ఒక నైతిక సంఘర్షణకు గురి అయ్యాను" అంటూ మళ్ళీ మందిన … ఆస్వాదిస్తోంది.

"… వాకు తక్కువ ఘర్షణ వుండదనుకున్నావా?" అంటూ కూర్చుని వున్న … కోమలంగా పెదవుల్తో రెండు మూడుసార్లు తేనెలా స్పృశించాడు. … అరుణిమలోంది తృష్ణ.

"… విష్మైనప్పుడూ ఈ దృష్టితో చూడలేరు" క్లాస్.

"… ఎందుకు కలుసులోంది ఇప్పుడు?" తృష్ణ.

"… సౌందర్యదాలస, మరోవైపు అంతస్సాక్షి"

… ఆఫ్ అయింది. తృష్ణ లేచిపోయి తీసుకుంది.


"… ఫుడ్ విల్ బి నెవర్ లేట్. మీరు లంచ్ ముగించండి. వెయిట్ చేస్తున్నా" అని కుబేర్ వాయిస్. ఫోన్ పెట్టేశాడు.

"తృష్ణా! చాలా గట్టిగా పిండుతున్నావు సుమా. ఐ డోంట్ నో వాట్ టు డూ. నాకు …రెండూ చాలా ఇష్టం. ఐ డీప్లీ లవ్ యువర్ సిస్టర్. ఈ రెండూ స్పష్టమైన పర్యాయి. కానీ ఆశ్చర్యమేమిటంటే ఈ విరుద్ధ మనస్థితిని దాటి ఏ మీద కోరికేమిటి? అదే ఆశ్చర్యం."

"క్లాస్ మై డియర్. ఈ సంతోషాన్ని చెదరగొట్టకు. వడి సముద్రంలో … ముంచకు. ఇప్పుడిదంతా ఆలోచిస్తే ఎల్లా?"

"బహుశా మనిషి ఈ ప్రాకృతిక శక్తుంపు లొంగక తప్పదేమో తృష్ణా! పాము జీవనం విగ్రహాన్ని విధిస్తుంది- మూఢజీవనం కోపమే. కానీ కానీ ఆ విగ్రహ… పాటించలేని బంహీన మానవులే ఎక్కువమంది."

"మరీ మీ ఆర్టిస్టుల్లో ఈ బంహీనత ఎక్కువ. డోంట్ బాదర్. నన్ను పిరికిదా… వెయ్యకు నీ మాటలతో. లెట్ మీ ఎంజాయ్" అంటూ గౌన్ తీసేసింది. క్లాస్‌ని … మీద బోర్లా పడుకోమంది. పక్షి ఈకలాంటి తన కోమల జిహ్వాను వెనిలో పెట్టి లైట్ కెలికింది. క్లాస్ శరీరంలో లక్ష విద్యుత్తులు ప్రాకడం ప్రారంభించాయి. 'ఓ తృష్ణ్ తృష్ణ్' అంటూ తన్మయత్వంలో మునిగిపోయాడు. వెనకొన మునిపంటితో కొరికిం… మధ్య మధ్య స్పృశిస్తూ. క్లాస్ ద్రవంగా మారిపోయాడు. అప్పుడు జిహ్వాని … మంచి మెడ మీదకు మెడమీది నుంచి వెన్నుపూస పొడవునా- అక్కడ్నుంచి పిరుదు… పళ్ళతో మృదువుగా కొరికింది. క్లాస్ వినలేకపోయాడు. లేచి తృష్ణని కౌగిట…



తీసుకుని స్త్రైవద్యయ సహితంగా శరీరాన్ని వరిపివేశాడు. ఆ శారీరక మాధుర్య ప్రెషర్‌కి తట్టుకోలేక తృష్ణ ఆనందంతో ఏడుస్తోంది. "డార్లింగ్ మై లిటిల్ డార్లింగ్" అంటూ జ్ఞాన్ తృష్ణ శరీరం మీద నఖశిఖ పర్యంతం మోహ ముద్రలు వేశాడు.

"ఒంటిగంటన్నర కావస్తోంది. "జ్ఞాన్ డార్లింగ్" అంటూ లలిత స్వరంతో పిలిచింది తృష్ణ మధుర మగతలో మునిగిపోయిన జ్ఞాన్ చెవిలో. మెల్లిగా కళ్ళు తెరిచాడు. "కం లెటజ్ హ్యావ్ ఎ బాత్. వాళ్ళొచ్చే టయిమయింది" అంటూ జ్ఞాన్‌ని తీసుకుని టబ్‌లో కదులుతున్న సైప్ సెంటెడ్ నీలి నీళ్ళలోకి దిగింది తృష్ణ. రెండు కేవలం శరీరాలు - భౌతిక సౌందర్యపు ముద్దలు. అదొక బ్రహ్మాండమైన హాయి. వర్ణించలేని హాయి. అప్పుడు ఆ శరీరాలు పరస్పరం చేసుకునే విద్యుల్లాపాలు అనుభవం చేత తెలుస్తాయే కాని ఊహాకి, సిద్ధాంతానికి అందేవి కావు.

సామాజిక మర్యాదలు, నైతిక సిద్ధాంతాలు ఎంత సదుద్దేశం వున్నవైనా మట్టితో చేసిన మనిషి కండరాల క్రూర పరాక్రమం ముందు నిలవ్వు. అప్పుడు ఏది మంచిది ఏది చెడ్డది అనేది కాదు ప్రశ్న. జీవన వాస్తవికతల్ని చూడకుండా కళ్ళు మూసుకోవడం ఒక మార్గం; కళ్ళు తెరచి వాటిని చూసి ఏం చెయ్యగలమో అది శక్త్యనుసారం చెయ్యడం ఒక మార్గం. సాధారణంగా మనిషి తన తరం వరకు దొర్లుకుంటూ వచ్చిన నైతికతని కాదనలేడు; తన బలహీనతల్ని అధిగమించనూ లేడు. ఈ రెంటి మధ్యా ఊగిసలాడే మనిషి ఎప్పుడూ తప్పు చేస్తున్నాననే విషాద భావం, బరువు కింద క్రుంగిపోతూనే వుంటాడు. వాస్తవాన్ని గుర్తించే క్రైస్తు మనిషి బలహీనతని క్షమిస్తాడు; మంచి చెడ్డల నిర్ణయమే ప్రధానం అనే మనువు వాడ్ని శిక్షిస్తాడు.

ఆర్ట్, లిటరేచర్ లెర్నింగ్ లాంటి వాటితో మనిషి ఎంత మునిగిపోతాడో అంతరంగిక తర్కం వాడ్ని అంత లోలోపలికి గుంజుతుంది. ఎంతోసేపు వాడు ఆ హాయిని వినలేడు. అంతర్నితర్కం వాడి హాయిని రేజర్‌లా కోసేస్తుంది. నెత్తురొస్తుందేగాని బాధ తెలీదు. గుండెలో బాధ ముఖం మీద రేఖల్లో కనిపిస్తుంది. వాడు దూరదూరాల్లో వున్న సుఖాల మజిలీలనే మృగ తృష్ణలకు ప్రయాణం చేసే బాటసారి మాత్రమే కాగలడు.

తృష్ణ నీలి నామకాళ్ని జ్ఞాన్ నల్ల ద్రాక్షలా నవురిస్తున్నాడు. టబ్ ప్రక్కన టెలిఫోన్ బజ్ అయింది. తృష్ణ తీసుకుంది.

"తృష్ణా నవయిపోయింది. వచ్చేస్తున్నాం. మీ లంచి అయిందా. అవకపోతే వెయిట్ చెయ్యండి." అంటూ కీర్తి ఫోను పెట్టేసింది.

అద్దం ముందు నిల్చుని జ్ఞాన్ కొంచెంగా తల తుడుచుకుని వెంట్రుకలు డ్రయర్‌తో డ్రయ్ చేసుకుంటున్నాడు. తృష్ణ జ్ఞాన్ ముందు మోకాళ్ల మీద కూర్చుని

30.10.1987 - ఆంధ్రజ్యోతి వీక్లీ.



ఆంధ్ర కల్చరల్ అసోసియేషన్, భువనేశ్వర్ వారు ఇటీవల ఏర్పాటుచేసిన సాహితీ సమావేశంలో ప్రముఖ కవి శ్రీ ఇస్మాయిల్ కవితాగానం చేస్తున్న దృశ్యం. సర్వశ్రీ పురాణం, వంధవాడ భీమారావు, విశ్వనాథ పావని శాస్త్రి పట్నాయక్, వాటి సమావేశానికి హాజరైన రసజ్ఞ ప్రేక్షకులు

నీటుం కౌగలించుకుని కిరోజాంతో, మొహంతో, ముక్కుతో, పెదవులతో జ్లావ్ స్పర్శానాన్ని గిలిగింతలు పెడుతూ ఎంజాయి చేస్తోంది అక్వేరియంలో వెండి చేపలా.

"కమాన్ త్వరగా డ్రెస్. వాళ్ళు ఏ మినిట్లోనైనా రావచ్చు"

"ఆల్‌రైట్. నీవు బయటికి పో- మేగజీన్స్, సిగరెట్స్, బీర్ నేను ప్రవ్వయ్యేలోగా నీ కంప్యానియన్స్" అంటూ త్రిష్ణ హేర్ డ్రయ్ చేసుకోవడం మొదలెట్టింది.

త్రిష్ణ బయటకొచ్చింది. జ్లావ్ చూస్తూ చూస్తూ అలా స్తంభితుడైపోయాడు. దేవతలా వుంది. లైట్ బ్రౌన్ బాబ్డ్‌హేర్ భుజాలవరకూ- పూల దారాల్లా వున్న చెవులకు మూడు చిగురాకుల్లా తీర్చిన ప్లాటినం మీద అతికిన డైమండ్సు ఇయ్యరింగ్స్... డైమండ్స్ ఆన్ ప్లాటినం నక్షత్రాల్లా వుంటాయి. వెన్నెల్లా కళ్ళకు హాయినిస్తాయి. బంగారం మీద డైమండ్స్ రవితో కలిసి పంచమంలో అస్తంగతులైన బుధ కుజుల్లా వుంటాయి- లైట్ పింక్ బ్లౌజ్, తెల్లరంగు పోగులతో అల్లిన తీగెలు పూలు వున్న పింక్ షిఫాన్, మీడియం హీల్సు షూ, ఒక కొలోన్ బాటిల్ తెచ్చి తన ఆరి చేతుల కొంచెంగా స్ప్రే చేసుకుని జ్లావ్ బుగ్గంమీద లైట్‌గా రాచి రెండు చేతులతో మెడ చుట్టుకుని గట్టిగా ముద్దు పెట్టుకుంది.

లోపలికి వస్తూనే కొలోన్ బాటిల్ వెల్లెరి చేతిలో పెట్టి కౌగలించుకుని "ఎ లిటిల్ ప్రెజెంట్ ఫర్ యూ" అంది.

కౌగిట్లోనే ఆప్యాయంగా ముద్దు పెట్టుకుంటూ "థ్యాంక్యూ జీజీ" అంది.

"జీజాజీ ఎలా వున్నాడు"

"హి ఈజ్ ఇన్ హై స్పిరిట్స్"

"బెడ్ఫ్యాక్ వెయ్యలేదు గదా" అంది త్రిష్ణ చెవిలో నవ్వుతో.

ఒక్కసారి తెల్లబోయింది.

"అలా అయిపోయావ్. ఐ హోప్ నథింగ్ రాంగ్" అంది కీర్తి.

"నో... అయాం ఆల్‌రైట్."

సిగ్గుతో ముఖం దూర్చి ఎరగవట్టు నటిస్తూ "నాకేం తెచ్చావు డార్లింగ్" అన్నాడు.

"నీ కా చేతిలో ఏముందో" అంటూ హేండ్ బ్యాగ్‌లో నుంచి ఒక ప్యాకెట్ తీసింది. జ్లావ్ ఉత్కంఠ ఆపుకోలేక కీర్తి చేతిలో ప్యాకెట్ లాగేసుకున్నాడు. విప్పాడు.

"యూ ఆర్ డ్రీమింగ్ అఫ్ ఇట్. బిల్‌ఫుల్ థివ్, క్యార్‌ట్స్, సిటిజన్" అంది కీర్తి అల్లవాళ్ళ నవ్వుతో.

"ఓ వండర్‌ఫుల్ మైడియర్. ఐ లవ్ యూ" అంటూ త్రిష్ణ చేతిలో పెట్టి "చూడు ఎంత స్మార్ట్‌గా వుందో" అన్నాడు జ్లావ్. త్రిష్ణ నగలా మెరుస్తున్న వాచీ చూస్తోంది. కీర్తి త్రిష్ణని, జ్లావ్‌ని చూస్తోంది. ఆవిడ స్త్రీ నేత్రాలు వాళ్ళలో ఏవో గుప్త రహస్యాల్ని వెదుకుతున్నాయి.

"యు నో జ్లావ్. ఏ డ్రీం కోసం నేనెన్ని బజార్లు తిరిగానో యూ ఆస్క్ కుబేర్" అంటూ కీర్తి కొన్ని ప్యాకెట్సు వరుసలో పెట్టుకుని సవుకర్ వెనుక నవ్వుతూ ప్రవేశిస్తున్న కుబేర్ని చూపించింది.

"ఓ జ్లావ్! ఇంత ఆలస్యం ఏ మూలంగానే అయింది. ఆ వాచ్ దొరికేవరకూ జీజీ ఇంటికి రానని పట్టుపట్టింది. విపరీతమైన ఎండ. పై పైపెచ్చు ఆల్సో రష్షింగాల్. ఎన్ని బజార్లు తిరిగాము. చివరకు జీజీ ఏ డ్రీంని వాస్తవం చేసి పట్టుకొచ్చింది" అన్నాడు కుబేర్ ట్రౌజర్ పాకెట్లో నుంచి జేబు రుమాలు తీసి ముఖం తుడుచుకుంటూ.

"హౌ మచ్ షి లవ్స్ యూ! నేనాశ్చర్యపడ్డాను. ఆవిడ ఒక స్వప్నం వెతుక్కుంటూ బొంబాయి నగరంలో అన్ని బజార్లలో పరుగులెత్తడం ఒక అద్భుతమైన కథగా అనిపించింది నాకు. ఆవిడకి జ్లావ్ ఎంత ప్రియమో జ్లావ్ స్వప్నం కూడా అంతే ప్రియం!" అంటూ కుబేర్ పంఖా క్రింద సోఫా మీద పడిపోయాడు.

"త్రిష్ణా నేను వెళ్ళిపోవాలి. ఆఫీస్‌కు వెళ్ళాలి లంచ్ రెడీ చెయ్యమని" అన్నాడు కుబేర్. లంచ్ మార్బుల్ టేబిల్ మీద రెడీ చెయ్యబడింది. మురగ్ కాసాంప్, బనానా ఫ్రైంగ్స్, ఎగ్ ఫ్రైడ్ రైస్, దాల్, దహీ, పాపడ్, క్యారమెల్, కస్టర్డ్ (పుడింగ్) ఎప్పుడూ కుబేర్ ఇంట్లో లంచ్ డిన్నర్లు-ఫ్రెండ్స్ వుంటే అలాగే బుఫే- సిట్డౌన్ డిన్నరు లంచి. చాలామంది నవుకర్లు పరుగులు తీయడం, కోర్సు కోర్సుకు ప్లేట్సు నైవ్స్, ఫోర్క్స్ మార్చడం- ఈ గొడవంతా ఎందుకని బొంబేలో చాలామంది వెస్ట్రనైజ్డ్ ఫ్యామిలీస్‌లో ఇలాంటి మార్పులొచ్చాయి.

కుబేర్ త్వరగా డ్రెస్ చేసుకుని ఆఫీసుకు వెళ్ళిపోయాడు "బై బై జీజీ, బై జ్లావ్" అంటూ.

19

జ్లావ్ బే విండో దగ్గర కుర్చీలో కూర్చున్నాడు. బయట కనిపిస్తున్న నీలాకాశాన్ని, ఎండలో తిమింగలంలా ఊగిసలాడుతున్న అరేబియా సముద్రం దూరాన్నించి మ్యాయార్కు, బిల్డింగుల సముదాయంలా వున్న ల్యాండ్ స్కేప్

30-10-1987 - ఆంధ్రప్రభ - వీక్లీ



రమయి సంస్థ తరపున కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారి 'ఉదయశ్రీ' వజ్రోత్సవ ముద్రణ ప్రతిని, 'కరుణశ్రీ', 'విజయశ్రీ' రజతోత్సవ ముద్రణ ప్రతులను ఆవిష్కరిస్తున్న (27.6.87) ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు. ప్రక్కన వున్నది డాక్టర్ సి. నారాయణరెడ్డి

...మా. ప్రక్కన వున్న కుర్చీలోకి వచ్చి తృష్ణ కూర్చుంది. మళ్ళీ వెంటనే లేచి "జీజీ ఇక్కడ కూర్చుంటావా" అంది. కీర్తి "ఇక్కడే బాగుంది" అని కొంచెం దూరాన ...టేబిల్ దగ్గర వున్న కుర్చీలోనే వుండిపోయింది.

"సిగరెట్ కాల్చవూ" అంటూ తృష్ణ ఒక సిగరెట్ ప్యాకెట్‌లో నుంచి తీసి జ్ఞాప్ పెదవుల్లో దూర్చింది.

కీర్తి కళ్ళు ఉష్ణంగా చూశాయి. 'సిగరెట్ అందిస్తే చాలదా?' అనుకుంది.

'ఈ సేవకత్వం ఎప్పట్నించి ప్రయోగిస్తున్నావే' అనుకుంది (లోపలే)- లైటర్ ...సిగరెట్‌కి అందించింది తృష్ణ.

'...వినయంగా సిగరెట్టుకి ఫ్లేము తాగిస్తున్నావు. ఇదెప్పట్నించే' అని ఆశ్చర్యం ...పోయింది లోలోపలే కీర్తి.

"...న్యూయార్క్ ల్యాండ్ స్కేప్ గీయరాదూ" అంటూ వైర్లెస్ టెలిఫోన్ తీసి ... పెట్టి ఒక డ్రాయింగ్ షీట్ చేతికిచ్చింది.

'...వీరిద్దరూ ఆకస్మాత్తుగా న్యూయార్క్‌కి పారిపోతారేమిటి మీరిద్దరూ' అను...లోనే ఒక విస్ఫోట పేలినట్లు కీర్తి.

"...మణీ, ఈ చెట్టు చూశావా?" అంటూ విండోలోకి వంగి ఎడం వైపు ...కింద భూమిమీద వున్న వృక్షాన్ని చూడమంటున్నాడు జ్ఞాప్ తృష్ణతో.

'...ఎందుకు పిలుస్తావ్! ఎప్పుడూ నన్ను పిలిచే పోట దాన్ని చేర్చావు! అసలు ఆ చెట్టుతో ఏం పని? దాని వనంతా నీ తోనే' అని లోపం గట్టిగా అరిచింది జ్ఞాప్

...విండోలోకి వంగింది. జ్ఞాప్ కుడిభుజం మీద తన తన భారమంతా మోపి ...చూస్తోంది. కీర్తి గుండెలో అగ్ని పర్వత శ్రేణులు పేలుతున్నాయి.

'...మీద పడతావెందుకు జ్ఞాప్ మీద. నీవు సిగ్గు కూడా విడిచి పెట్టేశావనే! ...టి దొరికింది ఇవాళ మీ ఇద్దరికీ, నా ప్రాణం తీయడానికి' అని మనస్సులో ...కుంటోంది కీర్తి.

"...ష్ణా" జ్ఞాప్.

'...అను! అంటావు నాయనా, నీవేమీ తప్పు చేసేవాడివేమీ కావు. నేనున్నానని ...ఉంటున్నావు నాకోసం. ఏ నాటకం నాకు తెలీదా ఏమిటి?'

"డార్క్ గ్రీన్ కలరు ఆకులు కొమ్మలిందా గుంపులు గుంపులుగా. వాటిలో ...సువ్వాయిగా డార్క్ రెడ్ కలరు పువ్వులు అలాగే. పూల కలర్ని స్పానిష్ పోయెట్సు గనక అయితే లక్స్‌బ్లడ్ రెడ్ అనేవారు."

'దానికెందుకు వెలుగానిరాంటివి. నేను పోయెటెస్‌ని నాకు చెప్పాలి గాని. అది పట్టే ఫ్లైయర్-లవింగ్ బ్రూట్. అది అప్రీషియేట్ చేస్తుందా ఇలాంటి మాటలు. చెట్టు బ్యూటీ కంటే దాని బ్యూటీ నీకు విషంలా ఎక్కిపోయిందిలే. ఇక ఆ మజాలో ఇలాంటి కబుర్లు చెబుతూనే వుంటావు. నీవొక ఆర్టిస్టిక్ బ్రైన్' అని మనసులో అనుకుంది జలపీ కాటు వేసిన కీర్తి.

"తృష్ణ"

'అన్నావూ! నేను మొదటే చెప్పానుగా. మరో ఐదు నిమిషాల్లో నేనిక్కడున్నానన్న సంగతే మరచిపోతావు' అనుకొంది లోపం మరింత గాఢంగా బాధపడుతూ. పైకేమీ చెప్పలేదు. ఎందుకంటే వాళ్ళు మాట్లాడుతున్నది చాలా గొప్ప సబ్జక్టు.

"స్పానిష్ పోయెట్సు అలా అనడంలో ఆశ్చర్యం లేదు, వాళ్ళకి బుల్ ఫైట్ నేషనల్ స్పోర్ట్ గనక. మన కవులెవరన్నా అన్నారా?" అంది తృష్ణ.

'దీని మొహం. దీనికెరో పెద్ద ఇంటలెక్చువల్లు అట్లు మీద, లిటరేచర్ మీద' అని కీర్తి లోపం నవ్వుకుంది.

"వనవాస సందర్భంలో రాముణ్ణి పంపడానికి సుమంతుడు రాముడి ఇంటికి వెళ్ళినప్పుడు, రాముడు పంది నెత్తురు రంగు వున్న రక్త చందనం లాంటి ఎండా పూమకుని అధరణ భూషితుడై కూర్చొని వున్నాడని వాల్మీకి అన్నాడు తన కావ్యంలో"

'అన్నాడో లేదో ఎవరు చూశారు. ఈయన ఒక గొప్ప రొమాంటిక్. ఎవరి వాళ్ళు చెరిపై చెప్పేరనే ఈయన మూఢ విశ్వాసం.'

"ఓ జ్ఞాప్, వాట్ ఎ యూజ్ఫుల్ బాయ్ యువార్" అంటూ తృష్ణ జ్ఞాప్ పెదవుల్లో వున్న సిగరెట్ తీసి పారేసి కొత్త సిగరెట్టు పెట్టింది వెనువెంట రాజేసినాడుయన్న ఆయన పెదవుల్లో.

"నీవు ఎంత లిటరేచర్ చదివేశావు. ఆశ్చర్యం! అది నీవు కమాండ్ చేసినప్పుడల్లా వచ్చేస్తుంది నీ జ్ఞాపక శక్తి పొరాల దగ్గరకి!"

'ఎంత మస్కా కొడుతున్నావే. నిన్నటే గదా అన్నావు. లిటరేచర్ చదితే ఆడవాళ్ళలో కూర్చునే యోగ్యత కోల్పోతాడని. ఇరవై నాలుగు గంటల్లో ఇంత మార్పు ఎలా వచ్చిందే?'

"ఆ చెట్టు గురించి చెప్తూ డైవర్టు అయిపోయావు" అంది తృష్ణ.

'నీవేగా డైవర్టు చేసింది' అంతర్గతంగా కీర్తి.

"ఇక్కడికి వచ్చేముందు నాకు కలిం అపార్ట్‌మెంట్సు గేట్లో ఒక్కపూటా వుండే ఆకస్మాత్తుగా దర్శనమయింది ఈ చెట్టు! వెంటనే కారు ఆపించి నేను వెళ్ళి చెట్టు ముందు నుయ్యున్నా. ఒక్కసారి సంపూర్ణంగా ఆ నిలువెత్తు సౌందర్యాన్ని కళ్ళతో ఆస్వాదించాను. నేనసే వైతన్యాన్ని ఆ సౌందర్యానికి పారాక్రాంతం చేశాను. ఉచ్చారించా

30-10-87

మన సినిమాల్లో వీణ పాటలు



గోపాల జాగేలరా!-

ఎన్నెన్ని అందాలు? ఎన్ని రాగ బంధాలు. ఎన్ని నవ్వుల్లు? అన్నీ సన్నుతి చేసుకుంటుంటే యువ-దీప్తుడు ఘనం సినిమాల్లో ఎన్ని కోల్పోతున్నామా అనిపిస్తుంది. ఒకరితో ఒకరు పోటీపడి సంగీత సాధన వైదుష్యం, స్వరకల్పనలో ఎన్నెన్నో నేర్చుకుంటూ, కనుగొంటూ, సయ్యాటలాడుకుంటూ, మాట్లాడుకుంటూ, సంభాషించుకోవడం - ఆ పాటల్లో వుండేది.

ఈ పాట 'భలే అమ్మాయిలు' చిత్రంలోనిది. దీని రచన శ్రీ సదాశివ బ్రహ్మం చేస్తే, సంగీతం శ్రీ ఎస్. రాజేశ్వర రావు సమకూర్చారు.

తెరమీద నటి సావిత్రి -గిరిజ నటిస్తే- తెర వెనుకనుంచి పి. లీల, ఎం.ఎల్. వసంతకుమారి వినిపిస్తారు.

గోపాల జాగేలరా నను
లాలించి పాలింప రావేలరా - బాల
గోపాల జాగేలరా!
దరిచేర జాలమేలరా - నను
దయజూడ నిది యేమిరా-
మొర వినవేల - కనవేల
మురళీధర కరుణాకర - గిరిధర ॥గో॥

గోపాల జాగేలరా! - బాల
కనుగవ అరమోడ్చి శ్రుతిగూర్చి మురళి
అనుపమ సంగీత మొలికించు సరళి
కనుగొని ప్రేమించి నిను చేరినా
వనమున వేవేంతో బతిమాలినా
కనికరించి - పలుకరించవేలరా
మురళీధర - కరుణాకర - గిరిధర -
॥గోపాల జాగేలరా॥

ఈ రాగమాలికలో నెరవు చేస్తూ, స్వర [illegible] చేస్తూ లీలా, వసంతకుమారి అద్భుతంగా పాడేస్తారు.

- ఇంద్రగంటి జానకీబాల

ఆ చెట్టుకు ప్రదక్షిణం చేశాను. చేతులు జోడించి నమస్కరించాను. ఇలా ఒక సౌందర్య సంకేతానికి పరవశరయిపోయే నా అప్రయత్న చేష్టని స్మరించుకుని నన్ను గురించి గర్వపడ్డాను, నేను అలాంటి జన్మ ద్రవ్యంతో నేయబడినందుకు."

'నీ తృష్ణకి అర్థమవుతుందా ఇదంతా? (అనుకుంటూ పళ్ళు కొరుక్కుంటుంది కీర్తి) అదెంతసేపూ నీ శరీరాన్నే చూస్తోంది. నిన్ను లడ్డూలా మింగేద్దామనీ, జామకాయలా కొరికేద్దామనీ, కొబ్బరిలా నమిలేద్దామనీ, బాహువుల్లో తంగెడలా నలిపేద్దామనీ అనుకుంటూ వుంది. నీవేమో చెట్టూ- సౌందర్యమూ, సంస్కారము అంటూ వేదాంతం డ్రామాలో పాత్రలా దంచేస్తున్నావు. ఇదొక గొప్ప నాటకమయ్యా బాబో, డ్రామా చాలించు!-అలా కామిక్ ట్విస్టు ఇచ్చి లోలోపలే కసి ఎంజాయ్ చేస్తోంది కీర్తి.

"దానికంటె గ్రాండ్‌గా వుంటుంది కాన్వాస్ మీద ల్యాండ్ స్కేప్" అంది తృష్ణ.

'నీ, నీది క్రూడ్ టేస్ట్. నీ కెప్పుడూ బిల్డింగ్స్, కార్లు, పార్టీలు, జ్యూయెల్సు, సెక్సు ఇవే నీ ఆకర్షణలు. నీకు క్లాస్ కున్న సున్నితత్వం ఎక్కడుంది. అతనికి కనిపించే సూక్ష్మ సౌందర్యాలు నీ కెందుకు కనిపిస్తాయి!' అని వ్యంగ్య ప్రహారం చేసింది తృష్ణ మీద కీర్తి తనలో.

'మాటేం చెబుతాడో క్లాస్! నాకు ముందుగానే తెలుసు' అని మళ్ళీ అనుకుంది.

"తృష్"-క్లాస్

'అయ్యో' మనస్సులో కామిక్‌గా కీర్తి.

"తృష్! బొంబే బిల్డింగ్స్ ల్యాండ్ స్కేప్ నిస్సందేహంగా కాన్వాసు ఎక్కితే గొప్ప గ్రాండియర్ కనిపిస్తుంది.

ఒకరాజు ఒక నియంత సభలో సింహాసనం నుంచి లేచి ఠీవిగా నడుస్తున్నట్లుంటుంది. కానీ ఆ ల్యాండ్ స్కేప్ వెనకున్న క్రౌర్యము, శోషణ యుగయుగాల మానవ దానవత్వమూ ఇలాంటి ఎన్నో టోన్సు రంగుల్లో ప్రతిధ్వనిస్తాయి. నేనా దృశ్యాన్ని కాన్వాసు మీదికి తెస్తే గ్రాండియర్ కంటే భయానకత్వం కనిపిస్తుందేమో. కఠోర విమర్శ, వ్యంగ్యము కనిపిస్తుందేమో".

"రానీండి అప్పుడదొక గోర్నికా అవుతుందేమో"

' గోర్నికా కాదు తృష్ణ అవుతుంది ' అనుకుంది కీర్తి అసహ్యించుకుంటూ.

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక,
పి.బి. నెం. 712,
లబ్బీపేట, విజయవాడ -520 010



"వాడు మంచి లైన్స్ జ్ఞాపకమొస్తున్నాయి- మన అధరాంచు లద్దు వచ్చే నీ ముత్యం దండలా! ఎందుకీ స్నేహితులు మన మధ్య! ఈ రోజుల్లో వాళ్ళొక మిథ్య! నత్యపు మనర్థాన్ని లన్ని వస్తువుల్లో మంచి దొంగిలించుకుని పారిపోయిన ఈ రోజుల్లో"

"క్లాస్ ఎంత బ్యూటిఫుల్ లైన్స్. గడిచిన వ్యక్తుల్ని దగ్గరికి తెస్తూ ఎంతో నోస్టాల్జియా క్రియేట్ చేస్తున్నాయి. శేషేంద్ర లైన్స్ గదా ఇవి".

"ఎస్. హి ఈజ్ ది ఓన్లీ పొయెట్, హూ హాంట్స్ లైక్ డ్రీమ్ టియర్స్ అండ్ మూవ్ లైక్ నైట్స్... కీర్తి ఆ కవి పంక్తులు రాత్రుల్ని మరింత రాత్రులుగా, కన్నీళ్ళని మరింత కన్నీళ్ళుగా మారుస్తాయి. ఓ! మెస్మరిజం ప్రారంభించింది కీర్తి! నక్షత్రాలు నరించిన పెళ్ళి చూపులు లాంటి ఈ రాత్రి, రాత్రిని ఉయ్యాలలా ఊపుతున్న లోలయా సముద్రమూ, డార్లింగ్, ఎంత మెస్మరైజ్ చేస్తున్నాయో తెలుసా?"

"హాఁ డార్లింగ్, నేను నీతో ఒంటరిగా వున్నప్పుడు, నీకు తెలీదు, సృష్టిలో వస్తువులన్నీ నన్ను మెస్మరైజ్ చేస్తాయి."

"నిజం కీర్తి నీ అయస్కాంత సీమలోకి వచ్చిన ఏకాంత వస్తువులు ఏవైనా సరే నీ కేంద్రం వైపే ఒంగుతాయి. అప్పుడే గులాబీ నాతో మాట్లాడుతుంది. వాక్ వాకర్లా ...ంగి పువ్వుని నమర్పిస్తుంది. క్రోకస్ ఎగ్ కలరు పెయింటు చేసిన ఈ వాలుగోడలూ శ్వేతాంబరధారి నేన కన్యల్లా నా చుట్టూ లడుతాయి. అరేబియా సముద్రం నక్షత్ర గువ్వాలు పువ్వులుని 'ఇదిగో నీకు నా శుభాకాంక్షలు క్లాస్' అని కేక వేస్తూ గ్రీటింగ్స్ చెపుతుంది. ఇది నీ మెస్మరిజం. ఈ మెస్మరిజం లేకపోతే ఒబెరాయ్ వాడు నుంచి సిమెంటు ఇటుకలు మాత్రమే. నక్షత్రాలు పట్టే జ్వరించే గోళాలే." "క్లాస్"...

కీర్తి క్లాస కన్నుల్లోకి లోతుగా చూసింది- "ఓ క్లాస్ నీవు ఎంతో దూరం పోతావు. నీ లంపు చిన్న మనుషులు నిన్ను గుర్తించలేరు. అది వాళ్ళ తప్పుకాదు. మానవజాతిలో కొందరు కాలంలో ముందుని వెళ్ళలా, అంచెవ్వాళ్ళ నిదూర ఆకాశ రేఖని చూస్తారు. వాళ్ళ మాటలు కొత్తగా వుంటాయి. కనకనే వాళ్ళు కొత్త మనుషుల్లా కనిపిస్తారు. వాళ్ళ మాట అర్థం కాదు వాళ్ళ అభివ్యక్తి అవగాహన కందదు. కాని దాంట్లో మానవ చారి... ధరం వస్తుంది!"

ఆ నాటి ప్యాక్ షేవ్ రీగల్. కీర్తికి తెలుసు క్లెస్ట్‌లో ఎప్పుడు చూస్తున్నా క్లాస్ తేసే మొదటి డైమండ్ షేవ్ రీగల్; ఏటర్స్ ప్రెస్‌లో షాంపేన్. ఆనాడు జర్మనీలో జరుగుతున్న ప్రపంచ మహిళా సుందరి సమావేశం సభల్లో పాల్గొంటాన కీర్తి. ఒక రెండు రోజులు ఆ సమావేశాలలో చూద్దుని క్లాస్ వెళ్ళిపోయి, నా ఫ్రెండ్ పరిష్‌తో రెండు రోజులు గడిపి వస్తానని మ్యూనిక్ వెళ్ళాడు. పరిష్‌ది పంజాబీ తత్వం. అతని జన్మదినంనాడు అతని స్నేహితులు అతనికి గ్రీటింగ్స్ చెబుతూ ఎన్నో ఫ్లవర్స్ ఎన్నో ప్రెజెంట్స్ ఇచ్చారు. పూలు వాడాడు ప్రియురాళ్ళకిస్తూ. కాని ప్రెజెంట్స్ వాడలేదు. క్లాస్ పరిష్‌ని కలిసిన రోజు ఇద్దరూ లంచ్ చేశారు. అతని యూనివర్సిటీకి వెళ్ళిపోతూ "ఇక్కడ పుస్తకాలూ అవి వున్నాయి. కాని వస్తుటర్, మిల్క్ వగైరా సామానుంది. మేక్ యువర్ సెల్ఫ్ ఎట్ హోమ్" అంటూ వెళ్ళిపోయాడు- కాని ఇంటి నిండా దోసకాయల్లా దొర్లుతున్న దబ్బాడి బాటిల్స్ ఏమిటో అతనికి తెలీదు. వాళ్ళ ముందు పరిష్‌ని అడిగితే ఏమిటో అని వాడూ చెప్ప లేదన్నాడు. క్లాస్ ఒక బాటిల్ మీద వున్న లేబిల్ చదవడానికి గొప్ప సాధన చేశాడు. ఆ భాష జర్మన్ కావడం చేత అర్థం కాలేదు. చివరికి చస్తేపట్టి ఒక బిరడా లాగాడు.

ఒక్కసారి ధమాకాలా ఎక్స్‌ప్లోడు అయినంత ధ్వనితో కొరడాలా ఆ బిరడా ఎగిరిపోయింది ఆకాశంలోకి. ద్రవం పొంగిపోతూ వుంటే దాని వాసన చేత ఆకర్షితుడై కొంచెం చేతిలోకి తీసుకుని నాలిక మీద జాగ్రత్తగా వేసుకున్నాడు. అంతే- ఓహో! ఇదేమిటి? మందా, మకరందమా, రసాయనమా, సుధా, మాధవా, మరియుత్త మధుమాసాలు కలిసి శిరస మీద చేస్తున్న నృత్యమా! ఏమిటి అని తెలుసుకునే సరికే కొన్ని బాటిళ్ళు ఖాళీ అయిపోయాయి. క్లాస్ మెదళ్ళలో ... అయిపోయింది. ఇంటి నిండా బాటిల్స్ దొర్లుతున్నాయి సోదర సోదరీమణుల్లా. క్లాస్ మరో స్థాయి చేరేసరికి ఒక్కో బాటిల్ తీసుకోవడం ఖాళీ చెయ్యడం కిటికీలో నుంచి అవతల పారెయ్యడం, మరో బాటిల్ తీసుకోవడం ఇలా ఎన్ని బాటిల్స్ మ్యూనిక్ వీధుల్లో పడిపోయాయో తెలీదు. తెలీదంటే తెలీదు. క్లాస్‌కి నిజంగా తెలీదు. క్లాసంటేనే తెలీదు క్లాస్‌కిప్పుడు. నిశ్చైతన్యతంలో వున్నాడు. ఆ దశలో ఎవరో తలుపు గట్టిగా కొడుతున్న సప్పుడయింది. ఏదో అంధకార సాగరంలో పోతున్నట్టుంది. వెలుగు కోసం ఆరాటం. కొంచెం సేపటికి ఒక మైనింగ్ టన్నెల్‌లో ప్రయాణి వెళ్ళగా వెళ్ళగా ఎక్కడో సొరంగపు చివర రంధ్రం చిన్న నీటిల్లో నక్షత్రంలా కనిపించినట్లు క్లాస్‌కి కనిపిస్తోంది.

మరి కొంచెం సేపటికి తలుపు బద్దలు కొట్టుకుని పరిష్, ప్రపంచ గుంపూ ప్రవేశించారు. ఆ ముఖాల్ని పడుచునే చూశాడు. — తర్వాత ఒక పోలీసు ఆఫీసరు. పోలీసు ఆఫీసరు నవ్వుకుంటూ వెళ్ళిపోతున్నాడు. జనం కూడా వెళ్ళిపోతున్నారు.

"అరే క్లాస్ నువ్వు ఇంత పని చేస్తావనే, నువ్వు ఏమిటి బాటిల్స్ అని అడిగినప్పుడు నాకు తెలీదన్నాను. జర్మన్ భాష గదా లేబిల్ మీద వుంది అని ధైర్యంగా వెళ్ళాను. కాని మహా వఠో నీవు ఎప్పుడూ ఏదో ఒక ప్రాబ్లం క్రియేట్ చేసి అందులో దూకి వుంటావు" అన్నాడు.

"సరే ఇప్పటికన్నా చెప్పు ఇదేమిటి?"

"ఇట్స్- ఏ వెరీ పొటెంట్ డ్రింక్. జర్మన్ షాంపేన్" "ఓ. వండర్‌ఫుల్"

"వండర్‌ఫుల్ సరే. నువ్వు కొంచెంలో జర్మన్ జైలు తప్పించుకున్నావు తెలుసా"

"అది వండర్‌ఫులే"

"సరే లేవోయ్. వెన్ విల్ యూ స్టాప్ సెంటెన్సెస్ ఆఫ్ చెప్పొచ్చిరిటి"

"నాకు తెలీదు" అన్నాడు సీరియస్‌గా ఆలోచిస్తూ.

"నీకేలా తెలుస్తుంది. నీవేమైనా పెద్ద ఆర్టిస్టువి. అదే నన్ను భక్తిస్తున్న పెద్ద కోటలుదురు. క్షమించు క్లాస్, నీవు నిజంగా నీ సెల్యూన్లోనో, మెట్రోలోనో, ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లోనో, అనిదోవారిలోనో స్వగా..., రూపాయలు ధరించి దోచుకుంటూ భ్రమణం చేసే కొలంబస్‌లా పుట్టవలసిన వాడివి. ఇండియాలో పుట్టావు. యు ఆర్ నాట్ ఏ సెన్సిటివ్ సిటిజన్; యు ఆర్ ఏన్ అడ్వెంచరర్"


(సశేషం)

వికసించిన విద్యుత్తేజం గుంటూరు శేషేంద్ర శర్మ కలం

సీరియల్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



జ్ఞాన్‌కి స్నేహితుడు సతీష్ ఇప్పుడు ఎలా వచ్చాడో జ్ఞాపకం వచ్చాడు. ఎప్పుడు ఏ వస్తువు ఎలా సుప్తచేతనలో వున్న వస్తువుని మేల్కొల్పుతుందో ఆశ్చర్యం. అసలు జ్ఞాన్ మనస్సు ఇవాళ చాలా సున్నితమైపోయింది.

ఏవో పశ్చాత్తాప తరంగాలు అంతశ్చేతన సాగరంలో దూరధ్వనులు చేస్తున్నాయి. చాలా నాజూకు స్మృతిశీల అవస్థలోకి వెళ్ళిపోతున్నాడు. ఒక్కోసారి పేశల ప్కాచ్ సుగంధం అలాంటి లాలిత్యాన్ని మనిషి మీద ఆవహింపజేస్తుంది. జ్ఞాన్ ఇక్కడ లేడని అతని నేత్రాల ద్వారా గమనించి కీర్తి వాజులో వున్న లిల్లీ తీసి అతని కళ్ళమీద ఇటూ అటూ తుడిచింది.

"జ్ఞాన్ నువ్వు ఏదో కలలో వున్నట్లున్నావు "ఏ కలలో రాలుతున్న ఆకు కూడా నేలమీద పడేముందు ఒక గీతిక పడవలో తేలుతూ పడుతుందో" ఆ కలలోనా?"

"ఓ కీర్తీ" అంటూ లేచి ఆమె స్తనగుచ్ఛాలు తన వక్షానికి అద్దుకుంటూ ఆమెని కౌగిలించుకున్నాడు—లలితంగా చుంబిస్తూ.

"జ్ఞాన్ నాకు తెలుసు నీ అంతరాంతరాల్లో దేవతలా వుండే కోమలత్వం- ఏప్రిల్‌లో వికసించిన మొదటి గుల్మొహరుకు నీవు ఎలా పరుగెత్తుకుంటూ వెళ్ళి నమస్కరిస్తావో! ఆశ్చర్యం. అడవిని పక్షి పాటతో కొలుస్తావు, లేకపోతే వెంయటితో కొలుస్తావు."

"ఓ డార్లింగ్ ఓ డార్లింగ్...
నా చేతిలో నీవొక నక్షత్రాల గుత్తిలా వుండకపోతే
నే నేమయిపోతాను
నే నేమయిపోతాను నా రాత్రి బరువును
నీ శరీరం మొయకపోతే
భూగోళాన్ని ఇదుగో మోస్తున్నట్లు" అంటూ గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.

> ### జరిగిన కథ
>
> పోలీసు సహాయ మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భామా'ని అర్ధరాత్రి రహస్యంగా కలుసుకున్న జ్ఞాన్ రాత్రికి రాత్రి కీర్తితోపాటు బొంబాయి చేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, తృష్ణ, కుబేర్‌లతో ఒక పార్టీకి వెళ్ళిన జ్ఞాన్ మధ్యలో ఎదురైన పోలీసులను బుకాయించి తప్పించుకున్నాడు. విలింగ్టన్ క్లబ్‌లో పార్టీకి పలిసమేతంగా హాజరైన తన చెల్లెలు తృష్ణ జ్ఞాన్ శీలం గురించి చేసిన వ్యాఖ్యలు దుడుకైన కీర్తి మర్నాడు ఆమె క్షమాపణ అడగడంతో చల్లబడింది.
>
> చెల్లెలు తృష్ణ జ్ఞాన్‌ని వలవేయనున్నదని గ్రహించిన కీర్తి మండిపడింది. ఇద్దరం కలిసి వెళ్ళిపోదామంది తృష్ణ. జ్ఞాన్ సందేహిస్తున్నాడు. తమ సాన్నిహిత్యాన్ని ప్రత్యక్షంగా చూసిన కుబేర్‌తో జ్ఞాన్‌కి ఘర్షణ తప్పలేదు.
>
> [ఇక చదవండి]

"ఎప్పుడు ఈ కవిత్వ పంక్తులు వింటానో అప్పుడు కాలం స్మృతుల్లో ఒక ప్రేమ లోయగా మారిపోతుంది" అంటూ కీర్తి మరొక పెగ్ షీవాస్ తయారుచేసింది.

"సోడా ఆర్ క్యూబ్స్"

"క్యూబ్స్ చిన్న పదం ఇప్పుడున్న ఖుషీలో" అన్నాడు జ్ఞాన్

"మరేమనాలి"

"రాక్స్ అను"

"యస్. రాక్స్" అని ఇద్దరూ అన్నారు.

"కమాన్ మేక్ యువర్ టీఫ్ ఈటర్"

"అభీ థోడాహై"

"అరే డార్లింగ్ గర్ల్‌ఫ్రెండ్- కమాన్"

కీర్తి గ్లాసు ఖాళీ చేసింది. టీఫ్ ఈటర్, లైంజాన్ కార్డియల్ బిట్టర్స్... రెండో పెగ్గు మరింత తీవ్రవేగంతో పట్టించాడు జ్ఞాన్. అతని భావాలు రెమ్మలో మాదిరిగా మ్యాగ్నిఫై అయిపోతున్నాయి. చిన్న చిన్నవి పెద్దవిగా, పెద్దవి చిన్నవిగా మారిపోతున్న విచిత్రావస్థ. భావుకత పొంగిపోతోంది."ఓ కీరీ, "గ్రీసుకు నీవన్ ఏమిటో అవాడు! ఇండియాకు అదే నీవు ఈవాడు! నీ మోవుడు చేరెక్కి మరింత గులాబీగా మారని! గులాబీ ఎక్కడుంది/నీ కనుఱెప్పల్లోకి దూకి/మరింత నక్షత్రంగా మారని/ నక్షత్రం ఎక్కడుంది...

ఏం కీరీ! కరిగిపోతున్నావా? నా ముందు ఇంకా కూర్చొని వున్నావా?"

"నేను కరిగిపోతున్నా జ్ఞాన్ కృతజ్ఞతా భారంతో"

"కృతజ్ఞత ఏమిటి? షరాబ్ మజా ఖరాబ్ చేసేమాట. అప్రశుతి కీర్తి. ప్రేమ కందరాల తృష్ణకారు. ప్రేమలో ఇద్దరుండరు. ఉన్నది ఒక్కడే.


అక్కడ ఎవడికి వాడే కృతజ్ఞత చెప్పుకోవాలి. పిల్లీ"

ప్రసంగ వశంగా వచ్చిన పదం 'తృష్ణ' జ్ఞాన్ని ఇబ్బందికి గుర్తుచేసింది.

"కీర్తీ నేను కూర్చోలేను. నన్ను పడుకోనీ కొంచెంసేపు" అననాడే రెండు తంగడలు తలవైపు పరుపుమీద పుల్లోసెట్టింది. జ్ఞాన్ని మెల్లిగా చెయ్యి పట్టుకుని

బెడ్‌మీద కూర్చోబెట్టింది. అతను పడుకున్నట్లుగా కూర్చున్నాడు.
గ్లాసు చేతికిచ్చింది.
"కమాన్- ఓకె పెప్. యు ఆర్ ఓ ఆల్‌రైట్" అంది కీర్తి.
"కీర్తి! "కాలం ఒక పిట్టాద్పులో కట్టింది నా దేవాలయం" అన్నాడు దీర్ఘంగా ఒక్కో పదం ఉచ్చారణ చేస్తూ.
"నీ వెందుకు డి ప్రెస్ అయిపోతావు జ్ఞాన్. మనిద్దరమూ వున్నాము-ఈ మహా నగరానికి ఎంతో ఎత్తున ఆకాశంలో ఇరవై తొమ్మిదో మంజిల్‌లో వున్నాము. షివాస్ రీగల్ నీ గ్లాసులో వుంది. నీ ఎత్తుకు ఎగిరే ఈగిల్ నేమున్నాను నీ ప్రక్కన. నీ వెందుకు డిప్రెస్ అవుతావు. కారణం ఏమీ లేదు.
మాట నీ కీర్తి ఝుండా ఎగురుతోంది. "ఇంగ్లండ్లో నీ పేరు ఎడ్వర్డు! ఇటలీలో నీ పేరు రోమియో! అరేబియాలో నీ పేరు మజ్నూ! అలే ఇండియాలో దేవదాస్! నిన్నెరగని వారూ లేరు! నీ పాటకు కరగనివారూ లేరు! జ్ఞాన్ కమాన్, ఓకే పెప్, ఓక్"
"ఓ కీర్తీ ఇలా నువ్వు నన్ను శిశువులా లాలించకపోతే నేనేమయిపోయేవాడ్నో ఈ భయంకర పిశాచాల మధ్య. నిజంగా ఈ రోజు నీవే నా ఏకైక ఆశ్రయం" అంటూ వుండగా ఆతడ్ని ఫీలింగు ముంచేసింది.
కీర్తిని కౌగలించుకుని అన్నాడు.
"ఒకప్పుడు శరీరమనే గృహముండేది
నా ఆత్మకు
అదిప్పుడు దహనమైపోయింది
నీ ప్రేమాగ్ని అంటుకుని
మునుపు ఎన్నో ఋతువులుండేవి నాకు
ఇప్పుడు నీ బాహువుల్లో ఏమీ లేవు
ఒక్క వసంతం తప్ప—"

భయపడకు శేషేన్
ఇవాల్టి ఉదయం రేపటి ఉదయాన్ని
మరచిపోతుంది
గుండె ఆడుతుందని
నీ కొమ్మలో నిన్నుకుని
పువ్వులు రాక మానవు—"
అంటూ ఎక్కడో స్వరం అగాధాల్లో పుష్ప పంక్తుల అన్నాడు. రెండో షివాస్ గుక్కలు మెల్లిగా పుచ్చుకున్నాడు.
"ఓ జ్ఞాన్! ఎందుకు అంత నిరాశాపూరితంగా మాట్లాడుతావు. నాకు చాలా బాధగా వుంటుంది. నీకు ఈ శేషేంద్ర కవిత్వం మాటే కాదు. నిన్ను డిప్రెస్ చేస్తోంది. అది మరిచిపో—నీకేమి తక్కువ. నేనున్నాను నీ ప్రక్కన ఒక పర్వతంలా. నీ



ఒక చేతిలో గ్లాసుండగా కీర్తి బెడ్డుమీదికి వచ్చి కూర్చుని డార్లింగ్ డార్లింగ్ అంటూ పదే పదే ముద్దుపెట్టుకుంది. ప్రక్కన కూర్చుంది. గారగారలాడుతున్న గొంతులో జ్ఞాన్,
" 'నీకు కవిత వినిపించడం అంటే ద్రాక్షతోటకు దగ్గం పెట్టడమే" అంటూ మాధుర్య పారవశ్యంలో నేలమీదకు జారి కీర్తి పాదాలు పట్టుకున్నాడు. కీర్తి గబుక్కున జ్ఞాన్‌ని పాదిని పట్టుకుని లేవదీసి మంచంమీద పడుకోబెట్టింది. "జ్ఞాన్! డోంట్ లూజ్ గ్రిప్ ఆఫ్ యువర్‌సెల్ఫ్. నేను నిన్ను అభిమానించి ఆరాధించేదాన్ని. నీ స్వప్నాలు నెరవేరాలని అన్ని విధాలా కృషి చేసేదాన్ని"
జ్ఞాన్ మనస్సు అర్ధ నిషా అర్ధ నిరాశ అర్ధ ప్రేమ అర్ధ విషాదము. ఇలా ఒక అసంపూర్ణ భావకదంబం అలుముకున్నట్లు వాలిపోతున్న అతని అర్ధ నిమీలిత నేత్రాలూ మంద స్వర మంద్ర ఉచ్చారణా తెలుపుతున్నాయి...

కృషిలో నీవు గొప్ప స్థానం గడించావు. అది ఎండలేద్చినా పెరిగేదేగాని తరిగే మాత్రం కాదు. కళ ఒక సరస్వతి. ఆ సరస్వతిని నీవు సుమారు మూడు దశాబ్దాలపైగా నిరంతర ఉపాసన చేశావు. సరస్వతిని ఉపాసించేవాడ్ని ఏ గ్రహాలెవ్వరూ ఏమీ చెయ్యలేరు. సాధారణ మానవులైతే జాతకాలు గురు బుధ శని మొదలైన గ్రహాలు మన్ను నీ విద్యాబలంచేత అన్ని గ్రహాల్ని నిగ్రహించావు. కళోపాసకుడికి సామాన్య మనిషి ఇరే లేదా."
జ్ఞాన్ దృశ్యాదృశ్య కెరటాలలో ఊగుతున్న అరేబియా సముద్రంవైపు వైపు చూస్తున్నాడు.
"విషాదంగా వుండబోకు. షేక్ ఆఫ్ డిప్రెషన్. ఐ విల్ ఆర్డర్ ఫర్ డిన్నర్" కీర్తి, డిన్నర్ కోసం టెలిఫోన్ చేసింది.
బేరర్ ప్లేట్లమీద సర్వ్ చేశాడు. డిర్ట్ చికెన్ అండ్ పొటాటో సాంక్ విత్ పె

ఈ వారం క్యాసెట్ విజేత

[illegible]

(పేజీ 74)

[illegible]

— [illegible], [illegible]

..టామేటోస్ అండ్ ..క్ ఆలివ్స్.. త్రాగా త్రాగా దశలో జ్వాస్ చిరెన్ పాటాటో ..డ్ చివ్వాను. ఒక గ్లాసు నిండా వర్లెట్ నిపాటర్ ..డు.. తాగేశాడు. "డార్లింగ్ ..నిద్రలోయలోకి దొర్లిపోతున్నా గుడ్ నైట్" అంటూ బెడ్‌లోకి లీనమైపోయాడు. కీర్తి టెలిఫోన్ చేసి రూంబాయ్‌ని పిలిపించి ప్లేట్లు వగైరా ఖాళీ చేయించి అంతా ..యిన తర్వాత తానూ పడుకుంది.

జ్వాస్ కొంచెంసేపు గాఢనిద్ర తర్వాత కంత నిద్ర తర్వాత కంం నిద్ర తర్వాత ..తీతమైన చెమట. కళ్ళు తెరిచి చూస్తే కీర్తి గుర్రుపెట్టి నిద్రపోతోంది.

24

జ్వాస్ వచ్చేసిన తర్వాత కుబేర్ నవుకర్లని "వెళ్ళిపోండి మీ కేంపని ఇక్కడ" అని ..సే సరికి ఎక్కడి వాళ్ళక్కడ పారిపోయారు. తలుపువేసేశాడు. "ఏమను ..స్నేవ్? నేసిన ఘోర నేరానికి క్షమాపణ కోరుకోవడం అటుంచి నన్ను ..తావా? యూ బిచ్!" అంటూ కోపావేశంతో దూరంగా డ్రెస్సింగ్ టేబిల్ దగ్గర ..లో కూర్చుని వున్న తృష్ణని కొట్టడానికి వెళ్ళేత్తాడు. టేబిల్ మీద వున్న ఖాళీ బాటిల్ తీసుకుని తృష్ణ వస్సున లేచింది.

"ఒక్క అడుగు ముందుకు వేశావంటే జాగ్రత్త. ఈ బాటిల్ నీ ఎదురుమీద ..రుతుంది. నీకు పిచ్చి లేదూ ఆడదానిమీద చెయ్యి చేసుకోడానికి. ఐ విల్ కాల్ ది ..స్" అంటూ టెలిఫోన్ తీసుకుంది.

"ఐ విల్ షూట్ యూ" అంటూ కుబేర్ చెమటలో తడిసిన ముఖంలో నిప్పుకణికల్లా కదులుతున్న రెండు నేత్ర గోళాలతో ఉరిమి చూశాడు.

"అంతటితో అయిపోతుందా. జ్వాస్ విల్ షూట్ యూ" అని మళ్ళీ టెలిఫోన్ తీసుకుంది.

"హౌ డేర్ యూ యూజ్ మై టెలిఫోన్"

"నీవు వట్టి బ్రూటువి. నేను జ్వాస్ని ప్రేమిస్తున్నానని తెలిసికూడా నీవు నన్ను బలాత్కారంగా లొంగదీసుకుందామని ప్రయత్నిస్తున్నావు. ఇఫ్ యు వార్ ఎ సివిలైజ్డ్ మ్యాన్, నన్ను గౌరవంగా వెళ్ళిపోనివ్వాలి. నీ దారి నీవు చూసుకోవాలి. నీ గొడవా చెయ్యకుండా కూర్చో. నా సామాన్లు సర్దుకుని నేను వెళ్ళిపోతాను; లేదా నేను పోలీసుని పిలుస్తాను, ప్రెస్సుని పిలుస్తాను. స్త్రీ అంటే ఊరకనే బలంతో లొంగదీసుకునే వస్తువనుకున్నావా? స్త్రీ కూడా నీలాంటి మనిషే! జాగ్రత్త"

"కానీ, నీవు చేసిన పని క్రైమ్. నేను నిన్ను ప్రాసెక్యూట్ చేయిస్తాను"

"యూ ఫూల్ నీవెలా రుజువు చేస్తావు. నీకు సాక్షులెవరు?"

"ఆల్ ది సర్వెంట్స్"

"యువార్ లైక్ ది జ్యూ ఇన్ షేక్‌స్పియర్. ఇంత చేసి నా గౌరవం మాత్రమే భగ్నం చేద్దామనుకుంటున్నావా?"

"లేదు నా పగ తీర్చుకుంటాను."

"మరి నీ గౌరవం ఏమవుతుందో ఆలోచించావా."

జవాబు లేదు.

"కానీ నీ యిష్టం, ఏమైనా చేసుకో - నేను మాత్రం ఇక ఇక్కడ ఒక్క క్షణం కూడా వుండడం అసంభవం" అని మళ్ళీ అంది. తన సూట్‌కేసులో బట్టలు వగైరా సర్దుకోవడం ప్రారంభించింది.

కుబేర్ ఉష్ణోగ్రత క్రమక్రమంగా తగ్గుముఖంపట్టింది. తృష్ణ సామాను సర్దుకోవడం చూస్తూ మౌనంగా కూర్చున్నాడు. తృష్ణ లేచిన కుర్చీలో కూర్చున్నాడు కొంచెం సేపటికి.

"నీ ఎమరాల్డ్స్ డైమండ్స్ అన్నీ మమ్మీ దగ్గర వున్నాయి తెలుసా?" అన్నాడు.

"వుండనీ ఎక్కడికి పోతాయి వాని నాకు ఇచ్చెయ్యాలి."


"మమ్మీ దగ్గర వున్నట్లు సాక్ష్యమేమిటి?"

"అవి ఇచ్చినప్పుడు అక్కడున్న వాళ్లకు తెలుసునే."

కుబేర్ మనసులో మునక వేశాడు. కీర్తికి టెలిఫోన్ చేద్దామనుకున్నాడు. అప్పుడప్పుడూ వచ్చే ఇలాంటి అంతర్యుద్ధాల్లో కీర్తి మధ్యవర్తిగా వచ్చి సర్దుబాటు చేస్తూ వుండేది. ఒక్క నిమిషం ఆలోచించాడు. ఈ సారి కీర్తి మధ్యవర్తిత్వం మరింత పెద్ద సమస్య అవుతుంది. అవమానకరం కూడా. తన స్టేటస్ చాలా పెద్దది. యువకుడుగానే ఇండియాలో అన్ని మూలలా శాఖలున్న బ్రహ్మాండమైన వ్యాపార సంస్థకు తాను చైర్మన్. సిటీలో పెద్ద పలుకుబడి, పాప్యులారిటీ. కీర్తి తన పరువంతా అతని మీదే వేస్తుంది. కీర్తికి టెలిఫోన్ చేయబోయి రిసీవర్ ఎత్తి మళ్లీ పెట్టేశాడు.

తృష్ణ ఒక్కసారి తీవ్రంగా అటువైపు చూసింది. నిర్లక్ష్యంగా మళ్లీ తన పనిలో తాను నిమగ్నం అయిపోయింది. డ్రెస్సింగ్ టేబిల్ మీద వున్న తన ఫోటో తీసుకుంది. తన కుమారుడు వరుణ్ ఫోటో తీసుకోబోయి ఒక్క సెకండ్ ఆలోచించి మళ్లీ అక్కడే వుంచింది. అది గమనిస్తున్న కుబేర్లో ఒక బిగుసుకోనున్న తంత్రి సడలిపోయింది.

కుబేర్ ఆగ్రహంతో చూస్తే వణికిపోవడానికి తృష్ణ భారత్ దేశంలో వున్న కోట్లాది అనహాయ స్త్రీల లాంటిది కాదు. వాళ్లంతా భార్యాధర్మం సాంప్రదాయక ప్రేమ అనే భ్రాంతిలో ఎలాగో అణిగి మణిగి జీవిస్తున్న అబాధలు. ఆర్థిక స్తోమత లేని





బొంబాయిలో సాయంవేళల జనసమ్మర్దంతో కళకళలాడే చౌపాటీ బీచ్

తల్లిదండ్రులు కూడా దాన్నే ఆవాదిగా వస్తున్న సంస్కృతి పేరుతో మౌన ముద్రవేసి శబ్దరహితుంపుతారు. ఆర్థిక సమానతలేని సమాజంలో స్త్రీ అందరి చేతా బలాత్కారంగా బానిస చేయబడుతున్న ఏకాకి.

ఆర్థికంగా స్వతంత్ర అయిన తృష్ణని ప్రేమ ఒక్కటే బంధించగలదు. అలాంటి స్త్రీకి పురుషుడికీ ఏ భేదమూ లేదు. అలాంటి స్త్రీ పురుషుల సంబంధాలు కూడా మామూలు సామాజిక దృక్పథం కంటే ఎంతో భిన్నంగా వుంటాయి.

"సరే నిన్ను క్షమిస్తాను. యు యెర్ ఈజ్ హ్యాప్యమప్.ఇక మీద ఇలాంటి తప్పు చెయ్యనని హామీ ఇచ్చి ఇక్కడే వుండిపో" అన్నాడు కుబేర్ గంభీర స్వరంతో.

"వాట్ నాన్సెన్స్. యువార్ నాట్ మై లార్డ్ ఎండ్ మాస్టర్. హజ్బెండంటే యజమాని - కుక్కా సంబంధం అనుకున్నావేమో! నీవు ప్రపంచ జ్ఞానం లేనివాడివి. సైగా, నీవు చదువుకున్న చదువుగాని ఏ యూరప్ నివాసం గాని నీలో ఏ మంచి మార్పు తీసుకురాలేక పోయాయి. ఇది విచారకరం—" అంది తృష్ణ గంభీరంగా, ముఖ్యంగా చివరి వాక్యాల్ని.

"చూడు తృష్ణా నీ మంచి కోసం బాగా ఆలోచించి చెప్తాను. నీవు మూర్ఖత్వంగా వెళ్లిపోయావంటే నీవు రూయిన్ అయి పోతావు."

"వాట్ నాన్సెన్స్ యూటాక్."

"క్లాస్ నీతో వచ్చేస్తాడా? హి ఈజ్ ఇన్ లవ్ విత్ జీజీ. జీజీని ఎప్పటికీ వదల్లేదు. క్లాస్ నిన్ను ప్రేమిస్తున్నాడనుకోకు. హి ఈజ్ ఏవెద్వంచరర్. హి హ్యాజ్ నో ఎథిక్స్. హి ఈజ్ ఫ్లర్టింగ్ టైప్; బట్ స్ట్రాంగ్లీ లాయల్ టు జీజీ."

"నేను డిల్లీకి వెళ్లిపోతా. నా బ్రతుకు నేను బ్రతుకుతా. ఐ హ్యావ్ మై పోటెటో ఫారమ్స్ అండ్ మై వాప్."

"అలా ఐతే వరుణ్ని రోజూ చూడలేవుగా, ఇక్కడ చూస్తున్నట్లు"

"ఐ విల్ బి హ్యాపీ ఇఫ్ హి డజంట్ మిస్ మీ" అంది ఆలోచనామగ్నంగా. కుబేర్ డావయిపోయాడు.

రివాల్వర్లో చివరి తూటా ఫెయిలైపోయింది.

"హో తృష్ణా డోంట్ గో - ఇఫ్ ఫ్యాక్ట్ ఐ వాంట్యూ"

"నీ వంటే నాకు అసహ్యం."

కుబేర్ షాక్ తిన్నాడు. కానీ పుంజుకుని అన్నాడు "అది తాత్కాలికం."

"డోంట్ బి సిల్లీ. కమాన్ నా చెక్ బుక్ నీ డ్రాలో వుంది. ఇవ్వు."

"ఇవ్వను."

"నేను తీసుకుంటా."

"యూ డెవిల్" అంటూ తన డ్రా తాళాలు చెవి తన పాకెట్లో నుంచి తృష్ణ ముందు వేలాడించి మళ్లీ జేబులో వేసుకున్నాడు.

"ఐ డోంట్ కేర్. నేనే బ్యాంకుకు వెడతాను."

సామానంతా రెండు సూట్ కేసుల్లో సర్దుకుంది. తన మేకప్ కిట్, హ్యాండ్ బ్యాగ్ సూట్ కేసుల దగ్గర పెట్టుకుంది. సోఫాలో కూర్చుంది. ఒక్క పెద్ద నిట్టూర్పు

అడిగింది.

"నువ్వు క్లావ్ని నిజంగా ప్రేమిస్తున్నావా?"

"అవును."

"మరి నన్ను కూడా ప్రేమించావు గదా."

"అవును అందుచేతనే నిన్ను పెళ్లి చేసుకున్నాను."

"మరి ఇప్పుడు నీవు చేస్తున్నదేమిటి? ఈజిట్ నాట్ సిన్"

"సిన్! డ్యామిట్ సిన్ అంటే అర్థం నీవు చెప్పగలవా?"

"ఆఫ్కోర్స్."

"అయితే చెప్పు."

"నీ విప్పుడు చేస్తున్న ద్రోహమే సిన్."

"ఎవరికి ద్రోహం."

"నాకూ, ఏ పాపమూ ఎరుగని వరుణ్కూ."

"నీకు నేను ద్రోహం చెయ్యడం లేదు. ప్రేమించిన నన్ను నీవే వాడుకుని మోసం చేశావు. నీవు ధనదాసుడివి. ధనమే నీకు ప్రధానం. నేను ధనికురాల్ని గనుక నువ్వు నన్ను ప్రేమించావు. లేకపోతే ప్రేమించేవాడివి కాదని నేను ఆలస్యంగా కానీ అర్థం చేసుకోలేక పోయాను. నేను నీ లాంటి వాడికోసం కలలు కనలేదు. అందుకే ఎంతో కాలం తరువాత నిజం తెలుసుకున్నాను. అప్పట్నుంచీ నీ మీద అసహ్యమేగానీ ప్రేమ లేదు. ఈ వాస్తవాన్ని జీవితం ముందు అంగీకరించడమే నిన్ను నేనిప్పుడు విడిచిపెట్టడం. వాస్తవాన్ని అంగీకరించక పోడమే సిన్ అవుతుంది గానీ, నిన్ను మోసం చేస్తూ నీతోనే బ్రతకడమే సిన్నవుతుంది గానీ,ఏది సత్యమో దాన్ని చెప్పడం దాన్ని ఆచరించడం ఎలా సిన్ అవుతుంది?"

"నువ్వు వరుణ్కి చేస్తున్న ద్రోహం నుంచి తప్పించుకో లేవు సుమా"

"దానికి నువ్వూ సమానంగా భాగస్వామివి. కానీ ఆ విషయం తర్వాత ఆలోచిస్తాను. ఇప్పుడు టెలిఫోన్ చెయ్యనీ. ఒక టాక్సీ తెప్పించుకుంటాను."

"డోంట్ బీ ఫూలిష్. ఇప్పుడు రాత్రి మూడయింది. నీకు ఏమీ దొరకదు."

"ఆల్రైట్ ఐ విల్ టెలిఫోన్ టు క్లావ్."

"వెల్కం. నీకు జ్ఞానోదయమన్నా అవుతుంది." అంటూ వైర్లెస్ ఇచ్చాడు. టెలిఫోన్ చేసింది. "నో మేం. ఇన్స్ట్రక్టెడ్ నాట్ టు పుట్ త్రూ కాల్స్" — నిరాశగా టెలిఫోన్ పెట్టేసింది కృష్ణ. సోఫాలో ఆనుకుని కాళ్లు జాపి పడుకుంది. సీలింగు వైపు చూస్తోంది. ఏమి ఆలోచిస్తోందో. దీర్ఘ నిశ్శబ్దం తరువాత "షల్ ఐ గెట్ ఇన్" అన్నాడు కుబేర్ సంకోచిస్తూ.

"నో" అని గట్టిగా అరిచింది.

తెల్లవారుఝాము అయ్యేసరికి ఇద్దరూ అలాగే సోఫాల్లో నిద్రపోయారు.

25

ఎనిమిదవగానే కీర్తి ఆవులిస్తూ లేచింది. సముద్రం వైపు విశాల పరదాలు తొలగించింది. అందమైన ఉదయం గదిలోకి అడుగుపెట్టింది.

"క్లావ్ టీ వచ్చింది పుస్సీకో" అంటూ పొగలు కక్కుతున్న టీ కప్పు సాసరూ సహితంగా సైడ్ టేబిల్ మీద పెట్టింది.

కళ్లు నులుముకుంటూ క్లావ్ లేచాడు.

"మార్నింగ్ డార్లింగ్" అంటూ తన కప్పు సాసరు తీసుకుని క్లావ్ ప్రక్కన కూర్చుంది. క్లావ్ ఒక సిప్పు తీసుకుని నవ్వు విసిరాడు. మరొకటి మరొకటి.

కీర్తి వాజుల్లో వాడిపోయిన పూలు ఆకులు రెమ్మలు తీసేస్తూ ఇటూ అటూ కొమ్మల్లో పక్షిలా తిరుగుతోంది.

"క్లావ్ మనం ఇక హైదరాబాద్ వెళ్లిపోదాం. బోరింగ్గా లేదూ."

"కానీ వెళ్లే ముందు ఒక్కసారి వీరేంద్రకుమార్ లైవ్ని చూసిపోతే బాగుంటుంది."

"నిజమే—

—దేవ్ వీరేంద్రని పిక్ అప్ చేసుకుని సవాయ్కి వెళదాం. దారిలోనేగా అతనిల్లు. ఉయ్ కెన్ స్పెండ్ సం ఇంటరెస్టింగ్ టైం విత్ హిం." అంది కీర్తి.

"సరే"

వీరేంద్రకి టెలిఫోన్ చేసింది. ముందు కొంచెం వెనకా ముందాడాడు. తరువాత

వేరే చెప్‌కి రెడీ అయి వుంటాము" అన్నాడు.

"వీలైతే మీరు రాస్తున్న నవల తీసుకురండి."

అలాగే అన్నారు.

వీరేంద్ర కారులో ఎక్కాడు. కారు శాంతాక్రజ్ వగైరా వగైరాలన్నీ దాటి పవాయ్ చేరింది. వీరేంద్ర బక్క పలచగా పొడుగ్గా వుంటాడు. నున్నటి తల మీద గాలికి ఎగిరే సిల్కీ కేశాలు, కళ్ల జోడు, కుర్తా, ధోతీ, పల్చటి చెప్పులు, భుజాన వేలాడే సంచి, నడుస్తుంటే జెండాలా వుంటాడు.

పవాయ్ బొంబాయికి శ్రీనగర్ దాల్ లేక్ లాంటిది.

దాల్ లేక్‌లో నౌకా మందిరాలు వుంటాయి, పవాయ్‌లో వుండవు. పవాయ్ అందమైన అడవి కొండలు నిండుగా వున్న సుందర ప్రకృతి ఒడిలో వుంది. సరస్సు చుట్టూ చిన్న చిన్న కాటేజీలు సంపన్నులు కట్టించుకున్నారు. అద్దెకోసం కట్టినవీ వున్నాయి. బొంబాయికి చాలా దూరం అవడం చేత ఆ ప్రాంతాన్ని విశ్రాంతి సీమగా డెవలప్ చేస్తున్నారు. కాటేజీలు కట్టుకునే వాళ్లకి కార్పొరేషన్ భూమి కౌలుకిస్తోంది. సముద్రమంతటి సరస్సు. అందులో మొసళ్లు వుండడం చేత ఎవరూ ఈత కోసం అందులోకి దిగరు. అందుచేత నీళ్లు బతికిపోయాయి. నగరపు రాక్షస పంజా నుంచి ఒక్క ఘడియ సేపైనా తప్పించుకుని స్వేచ్ఛా వాయువు పీల్చడానికి బద్దలౌతున్న మనస్సును భద్ర పరుచుకోడానికి పవాయ్ బాహువులు జాపి ఆహ్వానిస్తున్న ఆశ్రమం.

శాంతి యాత్రికుల్లా ముగ్గురూ ఒక ముచ్చటైన కాటేజీలో ప్రవేశించారు. వెనకనే సామాను తెచ్చిపెట్టాడో డ్రైవరు. కొన్ని చిన్న సామానులు క్లాస్, వీరేంద్ర చేత్తో పట్టుకొచ్చారు. కాటేజీ సరస్సును అంటుకునే వుంది. నీళ్లు వరండా మెట్లని చిరుకెరటాలతో లాలిస్తుంటాయి. కాటేజీలోకి ప్రవేశం వెనక సైడు నుంచి. వెనక సైడు ఎత్తైన కొండ వీపు క్రింది భాగం. కనుక అసలు ద్వారం వెనక నుంచి. కాని కాటేజి సరస్సుకు అభిముఖంగా కట్టబడింది. నీళ్లు తగిలే మెట్లు కొంత ఎత్తు వరకు, ఆ తరువాత వరండా. వరండా వెనక బెడ్ రూం+బాత్ రూం. అదే డ్రాయింగ్ రూం. దానికి ఎడం వైపు డైనింగ్ అండ్ కిచెన్. అందంగా పెంకులతో పై కప్పు.

పెంకుల కింద ప్లైవుడ్ ఫాల్స్ సీలింగ్. చాలా ముచ్చటగా పెద్దపెద్ద వృద్ధ వృక్షాల సమూహం ఒడిలో వుంది కాటేజీ. కీర్తి నాన్నగారు సుమారు ఆరవై ఏళ్ళనాడు దాన్ని కట్టించాడు.

నౌకర్‌తో "చాయ్ బనావో" అంది కీర్తి. వీరేంద్ర వరండాలో కూర్చుని చేతులు జాపి ఒక పెద్ద దమ్ము తీసుకున్నాడు - సరస్సును, కొండల్ని, అరణ్యాన్ని చూస్తూ.

"కొన్ని సంవత్సరాలై వుంటుంది నేనిక్కడికి వచ్చి"

"ఈజిట్? మేము లాస్టియ్యర్ వచ్చాము. చాలా పెయింటింగ్స్ నేను ఇక్కడే చేసి పట్టుకెళ్లాను" అన్నాడు క్లాస్.

"దీజ్ ఎ పెయింటర్స్ ప్యారడైజ్" అన్నాడు వీరేంద్ర.

"దీజ్ ఎ ప్యారడైజ్ ఫర్ ఆల్ హూహాజ్ ఫుడ్ ఈజ్ రెడీ" అంది కీర్తి నవ్వుతూ.

"ఎంత క్రూడ్ థింకింగ్! నువ్వు వీరేంద్రజీ మాటలో వున్న తత్వం క్యాప్చర్ చెయ్యలేదు" అన్నాడు క్లాస్.

"నీదేగదా ఆ ఫిలాసఫీ. నీవే ఇవన్నీ వాడుకుంటూ వాటినీ, వాటి ఓనర్సునూ తిడుతూ వుంటావు" అంది కీర్తి.

"అది ఆర్టిస్టు టెంపరమెంటు. వాడుతున్నాడే గానీ అవి తనవి కావుగదా అనే బిట్టర్‌నెస్ వుంటుంది అతని రక్తంలో. నేను క్లాస్ని ఈ విషయంలో విమర్శించలేను" అన్నాడు వీరేంద్ర.

"తనవి చేసుకోవాలన్న లాలస ఎందుకుండాలి" కీర్తి

"సరే, అదే లాలస మీ వర్గం వాళ్ళ కెందుకుండాలి" వీరేంద్ర.

"వాళ్ళకు యుగయుగాల నుంచి అవి వున్నాయి. వాళ్ళు నిర్మించుకున్నవి అవన్నీ"

"అంత సింపుల్ అయితే బాగానే వుండేది. ఈ రోజు అవి లేనివాళ్ళంతా కలిసి పోషిస్తున్నారు. ఆ నిర్మాణాలన్నీ మేం కట్టాం. ఆ పంటలన్నీ మేం పండించాం. ఆ ఉత్పత్తి అంతా మాది. దాని కేమంటావ్"

"వీరేన్‌జీ! షి ఈజ్ బోర్న్ బిట్వీన్ టూవర్ల్డ్స్"

"అచ్ఛా- పోనిద్దురూ, శాంతి యాత్ర చేస్తూ, అశాంతి మోసుకొచ్చినట్టు ఈ

పురాణ కథల క్విజ్ -2 ఫలితాలు

* కోసల దేశానికి రాజధాని - అయోధ్య
* అష్టావక్రుడి తండ్రి పేరు - ఏకపాదుడు
* మహిషాసుర మర్దని - త్రిమూర్తుల తేజోరూపాలతో ఉద్భవించిన త్రికళ- ఆదిశక్తి
* చంద్రుడి మామగారు - దక్ష ప్రజాపతి
* తులసి అన్న పదానికి అర్థం - సాటిలేకుండా వుండడం, పోటీలేని, అసమాన

గడువు తేదీ లోపల మా కార్యాలయానికి చేరిన 829 కార్డుల నుంచి అన్ని జవాబులూ సరిగ్గా రాసిన 561 ఎంట్రీలు పంపిన పాఠకులు క్యాసెట్ బహుమతికి అర్హులయ్యారు. మొత్తం ఎంట్రీలలో ప్రతి 200కు ఒక క్యాసెట్ చొప్పున,లాటరీ ద్వారా ఎంపిక చేసిన నలుగురు విజేతల పేర్లను దిగువ ఇస్తున్నాము:

1. గాలి రాజేశ్వరి, గుంతకల్లు
2. సి.హెచ్. హనుమంతరావు, కల్లూరు (ఖమ్మం జిల్లా)
3. పి.ఆర్. రాజ్యలక్ష్మి, మద్రాసు
4. జె.వి. రామ్‌మోహన్, కోట

విజేతలకు కానుకగా క్యాసెట్లను గీత్‌మాల [ప్రి-రికార్డెడ్ ఆడియో క్యాసెట్స్, విజయవాడ]వారు రిజిస్టర్డ్ పోస్ట్‌లో పంపుతారు.

— ఎడిటర్

గొడవ మనకెందుకు" అంది కీర్తి.

చాయ్ వచ్చింది.

"హాట్ చాయ్ అండ్ శాండ్విచెస్" అంది కీర్తి.

"వీరేన్‌జీ స్నాక్స్ తీసుకోడు" అన్నాడు క్లాస్.

"అచ్ఛా - దోబార్ చీజ్ శాండ్విచెస్ బనాకె లావ్ జల్దీ" అని నౌకరుకు చెప్పింది కీర్తి. ఈలోగా కీర్తి చాయ్ సర్వ్ చేసింది. అందరూ చాయ్ తీసుకుంటున్నారు. స్నాక్స్ శాండ్విచెస్ ఓపెన్‌చేసి చూశాడు క్లాస్. లోపల పోర్క్ గులాబీ రెక్కల్లా నయనోల్లాసంగా కనిపిస్తోంది.

ఎంతో ఆనందమయ ఏకాంత మధ్యంలో వుండి కూడా క్లాస్ హృదయ శాంతి పొందలేకపోతున్నాడు. తృష్ణవైపే లాగుతోంది మనస్సు. ఏమయిందో తృష్ణ! కుబేర్ తృష్ణని వదులుకోలేడు, తృష్ణా దాసుడు. పైగా ప్రేమ కూడా వుంది. కనక ఎంత క్రోధావేశంలో కూడా ప్రాణాపాయం కలిగించడు. కుబేర్ మనస్తత్వం కూడా ఆవేశంతో విస్ఫోట పొందేది కాదు. ఆవేశం వచ్చినా లాభనష్టాం బేరీజు వేస్తాడు.కాని తాను తృష్ణని అలాంటి పరిస్థితిలో వదలిపెట్టి రావడం మనస్సును పీల్చిపిప్పి చేస్తోంది. ఒకవైపు కీర్తి తన ప్రేమ సముద్రం, నైతిక లంగరు. మరోవైపు ఏమిటో ఈ తృష్ణ అనే సముద్ర మధ్య తుఫానులో ఇరుక్కుపోయాడు. తృష్ణ మీద వాంఛ, లాలస, లోభం,అనివార్య ఆయస్కాంతత ఇలా ఎన్నో తనని పెనవేసుకున్నాయి. పైగా తృష్ణ తన భారమంతా తన మీద వేసి ఒక విశ్వాసంతో వెళ్ళిపోయింది. కీర్తిని విడవలేడు, తృష్ణ వైపు నడవలేడు. ఏదో పాపపు లోయల్లోకి దొర్లిపోతున్నాననే భయం, ఆందోళన, పశ్చాత్తాపము, కరుణ - ఇలా ఏవేవో భావాలు రేసుకుక్కల్లా ముట్టడించి పీసు పీసు చేస్తున్నాయి తన మెదడ్ని.

"వీరేన్‌జీ, ప్రేమ ఏమిటి మోహమేమిటి. ప్రేమించిన వస్తువు, మోహించిన



మీ పుస్తకం ద్వారా ఏమిటి చెప్పాలనుకుంటున్నారో దయచేసి
పది మాటల్లో చెప్తారా?
—(ప్రాప్ సౌజన్యంతో)

వస్తువు ఒకటే అయితే ఫరవా లేదు గానీ అవి రెండు అయితే ఎలా?" అన్నాడు జ్ఞాన్ శాండ్విచ్ కొరుకుతూ.

"కొంపదీసి ఇది ఏ ప్రస్తుత సమస్య కాదుగదా. నువ్వెప్పుడు బొంబే వచ్చినా ఈ సబ్జక్టు మీదే సమస్యలు తెచ్చుకుంటావు" అంది కీర్తి నవ్వుతూ.

"స్టుపిడ్ కీర్తీ, యూ వర్రీ మీ టూమచ్" జ్ఞాన్ విసుక్కుంటూ.

"దాదా, ఈయనకే వస్తాయి ఇలాంటి సమస్యలు, మరెవ్వరికీ ఎందుకు రావు?" కీర్తి.

"కీర్తీజీ, జ్ఞాన్ చాలా సెన్సిటివ్. ఫలితంగా, తనని అన్ని గాయాలకూ ఎక్స్పోజ్ చేసుకుంటాడు. ఇది ఆర్టిస్టు జన్మించే క్రమంలో అతనికి తెలీకుండానే సంభవించే ఒక ప్రక్రియ. అన్నిటితో సానుభూతి పొందుతాడు. అన్నిటికీ లొంగుతాడు. ఆర్టిస్టులో కామ క్రోధ లోభ మద మాత్సర్యాలు పరాకాష్ట పొందుతాయి. అయితే ఒక పెద్ద భేదం ఏమిటంటే, అవన్నీ నేను అనే భావంతో అనుభవించడు. గుల్ఫో స్త్రీగానూ అనుభవిస్తాడు. ఒక బాలుడిలా అనుభవిస్తాడు. అంటే ఇదొక అనుభవ త్యాగం! ఋషి వాటిని అలా కాక బుద్ధిపూర్వకంగా త్యజిస్తాడు."

"మీ అనుభవ త్యాగము ఆత్మవంచన కానీ, లోక వంచన కానీ కాదుగదా" అంది కీర్తి.

"జ్ఞాన్ లాంటి ఉన్నత వర్గ ఆర్టిస్టుల్లో ఆ రెండూ కాదు. వాళ్ళలో అనుభవము, త్యాగము కలిసి వుంటాయి. కనకనే వాళ్ళ అనుభవం ఆర్టు రూపంలో ఫలప్రదం అవుతుంది."


"వీరేన్ దాదా, మీ మహావీర్ వనం ఎంత వరకు వచ్చింది. వెనకటి సారి వచ్చినప్పుడు నాలుగ సంపుటాల ముద్రణ ముగిసిందన్నారు. ఇంకా వుందా?" అంది కీర్తి.

"ఐదో సంపుటం రాస్తున్నాను" అన్నాడు మెల్లిగా వీక్ శాండ్విచ్ కొరుకుతూ.

"ఇప్పుడు రాస్తున్న సంపుటం ఏమిటి? బహుశా మిమ్మల్ని ఇక్కడికి తీసుకు రావడం మీరు ఎక్కడో ఊపిరి పీలుస్తున్న ఏ శతాబ్దంలో మంచో, గత కాలంలోని లేక వర్తమానంలో వున్న ఏ గ్రహంలో మంచో, బలాత్కారంగా భూమండలానికి తీసుకు రావడమే అనుకుంటా" అంది కీర్తి గొప్ప ఫీలింగుతో.

వ్యాయ్ పీలుస్తూ వీరేంద్రజీ అన్నారు తన బొంగురు గొంతుకతో ఆగుతూ ఆగుతూ "హా ఫరవాలేదు. అంతా ఆ విచ్చిన ప్రభువు కృప. నాలుగు సంపుటాలు అయ్యాయి ఇప్పటి వరకు.

(సశేషం)



గ్రహించని కోటానుకోట్ల జీవులు జన్మచేత వంచితులే శ్వేతా!"

"జీవితానుగ్రహం పొందడానికి మార్గాలే లేవా ప్రభూ".

"ఉన్నాయని చెప్పే అఘోరశ్మశానక కాపాలికాది తాంత్రిక విద్యాంసులుగా మూర్ఖులైన ఆస్తికులూ అనేక మార్గాలు చూపిస్తారు. అవి భ్రాంతి జనకవర్యలు. శ్వేతా! ధన భరిత జీవనం ఇచ్చే సౌఖ్యం కూడా ఈ భ్రాంతి కలిగిస్తుంది. కానీ ధనం చౌర్యం చేతగానీ, హత్యచేతగానీ లభిస్తుంది. ధర్మ మార్గంలో లభించే దానిపేరు ధనం కాదు. స్వర్ణ, రజత, తామ్ర, లోహ యుగాలని నాలుగు. ఆ యుగాల్లో ధనార్జన మార్గాలు క్రమక్రమంగా అదృశ్యమైపోతాయి. లోహ యుగం లో ధనార్జనకు కేవలం రెండే మార్గాలు— అవే చౌర్యము, హత్య. వాటి రూపాంతరాలే మనకు కనిపిస్తున్న నానా మార్గాలు. నిజంగా నానా మార్గాలు లేవు. ఉన్నవి రెండే!"

"కానీ ప్రభూ నన్ను జీవితం అనుగ్రహించింది కదా? నాకు నీ విగ్రహాన్ని అనుభవించే భాగ్యం ఎందుకు కలగకూడదు?"

పుష్పశరుని ఘోటి

సీ. మీ గాల్ల జీరాడు మేలైన కుచ్చెళ్ల
కట్టుతో నవకంపు బొట్టుతోడ
కంధరమ్మున సూత్ర బంధమ్ము గల తాళి
బొట్టుతో మెఱయు చన్నట్టు తోడ
కలకలారావ సంకులమైన గమనంపు
మట్టుతో జడపాప కట్టుతోడ
మదన భూపాల స్వామ్యాల్మిక్కి కున్నంత
బెట్టుతో కడచూపు గుట్టుతోడ
తే.గీ. చేటి యందను కరమున నీటి బూని
బోటి యీనాటిదో గాని పుష్పశరుని
ఘోటి రతనాల పేటి కోనేటి కుంజ
వాటికే తెంచె నిన్న నీ పాటి వేళ్ల!!

శ్రీ దివాకర్ల తిరుపతిశాస్త్రి శతావధాని అముద్రిత పద్యము
సేకరణ: శ్రీ గూడూరి నమశ్శివాయ, విజయవాడ

"నిన్ను జీవితం అనుగ్రహించిందా?"

"అవును నేను ధనశాలిని. భోగ భాగ్యాలు నా పాదాక్రాంతం అయ్యాయి".

"శ్వేతా నీ మీద నాకు జాలి కలుగుతోంది".

"ప్రభువు నన్ను అనుగ్రహించాడన్న మాట".

"శ్వేతా! నా అనుగ్రహం నీ మీదే కాదు; నీ బోటి పతితం అందరి మీదా ఉంది".

శ్వేత పద్మ గుండె జల్లుమంది.

"ప్రభూ నేను పతితనా!"

"శ్వేతా! నీలో నీవు తర్కించుకోవలసిన ప్రశ్న ఇది. నేను వ్యాఖ్యానించేది కాదు. నీవు ఎలా ధనశాలినివయ్యావు. నీకు ఈ భోగభాగ్యాలు ఎలా పాదాక్రాంత మయ్యాయి." ఆలోచనాగ్రస్త అయింది శ్వేత......

"ప్రభూ! ఫల పుష్ప భరితమైన వృక్షంగా ఉన్న నన్ను దహనం చేస్తున్నారు. నా మనస్సు నుంచి ఆ ఫలాలు పుష్పాలే గాక ఆకులు కూడా రాలిపోతున్నాయి. నా శాఖలు ఎండిపోతున్నాయి ప్రభూ!"

శ్వేత ప్రభువుకు కొంచెం దూరాన కూర్చుంది.

"శ్వేతా! నీ సందేశం అందుకుని వచ్చాను చెప్పు"

"ప్రభూ! నీ అద్భుత ఆకర్షణకు తాళలేని నీ పాదదాసిని.

ఏమి చెప్పగలను? నీ సాన్నిధ్యం లభించడమే ఇవాళ నా మహాభాగ్యము

పరిచారికలు ప్రభువుకు నెమలి పుచ్ఛాంతో విసురుతున్నారు.

"వకుళా! మధువు" అంది శ్వేతపద్మ.

వకుళ మాణిక్య ఇంద్రనీల పాత్రికలున్న వెండి పళ్ళెం తెచ్చింది. శ్వేత పద్మ లేచి మాణిక్య పాత్రిక ప్రభువు చేతికిచ్చింది. అందులో ఇంద్రనీల పాత్రికతో మైరేయ మధువు పోసింది.

"శ్వేతా నీవు పుచ్చుకో" అన్నాడు.

"అనుగృహీతను ప్రభూ" అంటూ శ్వేత పద్మ మరొక పాత్రికతో మైరేయం నింపించుకుంది.

"ప్రభువు అనుమతి" అంది పాత్రను చేతితో కొంచెం ఎత్తి.

"ఎంతో ఆనందము శ్వేతా!" అంటూ ప్రభువు మధువు ఒక్క గుక్క పుచ్చుకున్నాడు. శ్వేత కూడా పుచ్చుకుంది. నిశ్శబ్దంలో రెండుమూడు ఆవర్తాలు ముగిశాయి. శ్వేత పద్మ అంది "ప్రభూ నీ దివ్యమోహన విగ్రహం నాకు అనుగ్రహించు"

"శ్వేతా! నీ విగ్రహమే అతిలోకసుందరము. దానిముందు నా విగ్రహమెంత సాటిది?"

"అలాకాదు ప్రభూ! నా విగ్రహం నీకిస్తాను. నీ విగ్రహం నాకివ్వు"

"శ్వేతా! నీ విగ్రహం నాకు వద్దు. దానితో నాకే పనీలేదుగనక. కానీ నా విగ్రహం నీకిస్తాను— ఒక్క షరత్తు మీద. నీవు నేను వేసే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. నన్ను అలా గెలవాలి. అప్పుడు నా విగ్రహం నీది"

"ప్రభూ నేను అల్పురాల్ని నీ ప్రశ్నలకు సమాధానం చెప్పగలనా?"

"అంటే నువ్వు మొదటే ఓడిపోవడానికి అంగీకరిస్తున్నావా?"

"కాదు" అంది అతి ఆందోళనతో.

"సరే నా షరత్తు నిర్వహించు— మనిషి అన్న తర్వాత ఏదో ఒక నియమం వుండాలి"

"సరే ప్రభూ" అంది వినయంగా.

"నువ్వు నా శరీరాన్ని ఎందుకు వాంఛిస్తున్నావు".

"ప్రభూ అది అతిలోక సుందరమైన విగ్రహము గదా"

"అంత సుందరమని నీకెలా తెలుసు".

"నేను చూస్తున్నాను గదా ప్రభూ".

"అవును నీవు చూస్తున్నావు గనకనే నీకు వాంఛ కలుగుతోంది. చూడకపోతే? ఆలోచించు— నీ చూపే నిన్ను ఈ ఇంద్రజాలానికి గురి చేస్తోంది. శ్వేతా! చూపుచేత సంయోగము, సంయోగము చేత కోరిక, కోరిక చేత రక్తి, రక్తి చేత నీ అస్తిత్వము, నీ అస్తిత్వంచేతనే నీకు జన్మ. ఇదొక చక్రం! ఇదొక చక్రం శ్వేతా!!"

"ఇంతే అయితే ప్రభూ! ఈ జన్మ అలిగిన నేనుకోదగినదే గదా? ఈ జన్మచేతనే గదా నానా వర్ణ మనోహర సుగంధిల పుష్పాలు పూచే ఉద్యానాల్ని, మధుజల ప్రవాహాలైన నదుల్ని, ఆకాశ సీమలకి పరాకాష్ఠలు చూపించే పర్వతాల్ని, శ్రవణ పేయములైన సుస్వరావళితో దిక్కుల్ని పరవశింపజేసే పలు పక్ష్యాదుల్ని చూడగలుగుతున్నాం, అనుభవించగలుగుతున్నాం. ఈ జగత్తు యొక్క మాధుర్యాన్ని ఆస్వాదించగలుగుతున్నాం".

పురాణ కథల క్విజ్

పురాణాలలో మీకు గల పరిజ్ఞానాన్ని పరీక్షించుకోం...

'భారత రామాయణాలు, పురాణ కథలు ఆధారం... గీత్‌మాల, విజయవాడవారు నిర్వహిస్తున్న ఈ క్విజ్... పాల్గొని శ్రీ ప్రయాగ రామకృష్ణ చెప్పిన 'భారతంలో చి... కథలు' ఆడియో కాసెట్ బహుమతిగా గెలుపొందం...

మీరు చెయ్యవలసిందల్లా—

ఒక పోస్టు కార్డుపై క్విజ్ నెంబరు పేర్కొంటూ, అన్ని ప్రశ్న... స్పష్టంగా, క్లుప్తంగా జవాబులు రాసి, మీ పూర్తి చిరునామాను జోడి... మా కార్యాలయానికి గడువు తేదీ లోపల పంపడమే! (ఈ క్విజ్... విశేషంగా ఆదరిస్తున్న పాఠకుల కోరిక మేరకు మేము అచ్చువేసిన ... కార్యాలయ చిరునామా కత్తిరించి అంటించాలి అన్న నిబంధనను తొల... న్నాము.)

పురాణ కథల క్విజ్ - 4

* మహతి — అంటే?
* నైమిశారణ్యానికి ఆ పేరు ఎలా వచ్చింది?
* సుశర్మ ఎవరు?
* విష్ణుమూర్తి వింటి పేరు?
* కైకసీసూనుడు ఎవరు?

మీ జవాబులు నవంబరు 28 లోపు పంపండి.

—ఎడిటర్

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక,
పి.బి. నెం. 712,
లబ్బీపేట, విజయవాడ -520 010

"పిచ్చిదానా! జన్మచేత ఇవినాలు సిద్ధించేవి; జన్మచేత జరామరణాలు సిద్ధిస్తా...

"జరామరణాలు అంతిమ దశలోగదా వస్తాయి ప్రభూ! ఈ లోపుగా లభ్యమ... మధురానుభవాన్ని ఎప్పుడో రాబోయే జరామరణాలకు భయపడి, ఒక సు... అవకాశంగా ఇవ్వబడిన జన్మను త్యణీకరిస్తామా ప్రభూ".

"బాలికే! మరింత లోతుకు దిగు మణిమాణిక్యాలు దొరుకుతాయి. తీరస్థ... ముగించకు; నత్త గుల్లలతో తృప్తిపడకు. పాతికేళ్ళ వయస్సు తర్వాత గానీ నీలో సౌ... బోధ ఉదయించదు. తర్వాత పాతికేళ్ళు అది వున్నా ఆ పాతికేళ్ళు నిన్ను నీ బాధ... జీవనం ఆ సౌందర్య బోధను అనుభవించనీదు. దారసుతోదర పోషణార్థం దొడ... తీసి నువ్వు అలసిపోతావు; సౌందర్య బోధ ఇక ఎప్పుడు అనుభవిస్తావు? జీవితం



"కాలిపోయామోగదా" అనుకుంటూ మరో చెంబు నీళ్ళు పోయిస్తూ కడిగింది. అలా శీతల జలంతో పాద ప్రక్షాళన చేస్తూ ఎంతో ధన్యత అనుభవించింది శ్వేతపద్మ.

ప్రభువు చిరునవ్వు నవ్వాడు "శ్వేతా! కూర్చో" అన్నాడు. ఆమె ఒక ప్రక్క చిన్న ఆసనం మీద కూర్చుంది.

కీర్తి తన్మయత్వంలో మునిగిపోయింది. అపారమైన శ్రద్ధ ఆమెని ఆవహించింది. క్లాప్ మాత్రం సిగరెట్ కాలుస్తూ మరింత మరింత వివశుడై పోతున్నాడు. వీరేంద్రజీ క్లాప్ని చూసి "ఎలా వుంది" అన్నాడు చిరునవ్వుతో.

"చాలా బాగుంది. ఏవేకార్డ్ నా మనస్సు వికసిస్తోంది. అలాంటి అభావంలో పడి పోతున్నాను."

"యస్! ప్రభువు లాంటి ఆవే అందరాలకే సాక్షాత్తు సూర్యముండడం. క్లాప్ నువ్వు చాలా పెంయుమెం అభ్యాసం చెయ్యాలి. నువ్వు అయితేనే ప్రయోగం చేస్తున్నావు. అది నాకు తెలుసు!"

"దారా! ప్రభువేం చేశాడో చూ.. ఆవవద్దు" అంది కీర్తి ఆర్తితో.


వీరేంద్రజీ క్లాప్ దగ్గరినుంచి సిగరెట్ తీసుకుని వెలిగించాడు. ఒక దమ్ము గట్టిగా లాగాడు. అన్ని రంధ్రాల్లో నుంచి పొగ వదిలిపెడుతూ దూరాన ల్యాండ్ స్కే చూశాడు.

వికసించిన విద్యుత్తేజం గుంటూరు శేషేంద్రశర్మ కలం

సీరియల్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



వీరేంద్రని ప్రశ్నించింది కీర్తి -

"వీరేన్, దాదా, మీ మహావీర్ నవల నాలుగు సంపుటాల ముద్రణ ముగిసిందన్నారు, ఇంకా వుందా? ఇప్పుడు రాస్తున్న సంపుటం ఏమిటి?"

"ఐదో సంపుటం రాస్తున్నాను" బొంగురుగా అంటూ చాయ్ పీల్చాడు వీరేంద్రజీ.

"ఇప్పుడు శ్వేతపద్మ అనే అతిలోక సుందరి సమస్త యౌవన జనధ్యానైక కేంద్రం, జితేంద్రియుడని లోక విఖ్యాతి గాంచిన ప్రభువును జయిస్తానని శపథం చేసింది. ప్రభువుకు కబురు పంపింది- ధైర్యముంటే తన గృహానికి వచ్చి ఆతిథ్యం తీసుకోమని. ఒక శ్వేత పద్మాన్ని వెండి పళ్ళెంలో వుంచి, వెండిచెంబులో తన క్రీడావనంలో వున్న కలువల బావిలో నుంచి తానే పుష్పగంధి శీతల జలాన్ని నుంచి తెచ్చి ఆ చెంబును కూడా ఆ పళ్ళెంలో వుంచి వార్తాహారికలకు చెప్పింది -

"ఈ చెంబులు నీళ్ళతో ఆ ప్రభువు పాదాల్ని కోమలంగా క్షాళన చెయ్యండి, తర్వాత ఈ తెల్లతామర పువ్వు ప్రభువు చేతిలో పెట్టి నా ఆహ్వానం అందించండి" అని.

క్లైవ్ ఊపిరి పీల్చుకుని ఒక సిగరెట్ పెదవుల్లో పెట్టుకున్నాడు. కాల్చుకోబోతూ "దాదా సిగరెట్టిష్టేనా" అని అడిగాడు వీరేంద్రజీని -

"నో - తర్వాత - మధ్యాహ్నపు ఎండలో శిష్యసమేతంగా కాక ఒంటరిగా శ్వేతపద్మ భవనానికి పాదచారి వచ్చాడు. ప్రాంగణం ముందు గుమ్మం దగ్గరే సుశిక్షితులైన పరిచారికలు ప్రభువుకు స్వాగతం చెప్పి తీసుకుని వస్తున్నారు. గృహ ద్వారంలో నుంచుని ప్రభువు రాక కోసం చూస్తోంది శ్వేతపద్మ.

"ప్రభువు టేకు వృక్షంలా ఎక్కడా వక్రిమలేని దీర్ఘ స్వరూపి, నడుస్తున్న సువర్ణ స్తంభం. మహావీరుడు! ప్రభువు దిగంబరుడు. నడుస్తుంటే దక్షిణ హస్తంలో ఆహ్వాన పద్మం లీలావిలాసంగా వేలాడుతోంది. ప్రభువు సమీపించాడు. ఎంతో ఉత్కంఠతో వున్న శ్వేతకు ప్రభువు శరీరం కనిపించడం లేదు! కనిపించింది ప్రభువు పాదాలే. ఆ పాదాలకు ప్రణమిల్లింది. ఒక్కసారిగా లోపలపొంగిన ఉద్వేగంచేత కారుతున్న కన్నీటి ధారలతో కాళ్ళు కడిగింది. "శ్వేతా! లే" అన్నాడు ప్రభువు. ఆ కంఠస్వరం వర్షాకాల మేఘమాల చేసిన మురజధ్వనుల్లా కర్ణేంద్రియాన్ని ముసురుకుంది. తెల్ల ముంగిన లేచి నుంచున్నట్టు నుంచుంది శ్వేతపద్మ చేతులు జోడించుకుని తల ఎత్తి చూసింది. ప్రభువు కళ్ళే కనిపించాయి. ప్రభువు కళ్ళల్లోకి చూసింది శ్వేతపద్మ. ఆ విశాల నేత్రాల్లో శాంతి సముద్రాలు తప్ప మరేమీ కనిపించ లేదు. "ప్రభూ" అంది. విశ్వద్ధాకృతి ఆజినుడు కన్నెత్తి చూశాడు. అంతే - అనుగ్రహింపబడినట్టు అనుభూతి పొందింది శ్వేతపద్మ.

"ప్రభూ! ఎండలో నడిచొచ్చారు, దయచేయండి" అంటూ ఇంటిలోకి దారితీసింది. విశాల పురోమందిరం. శుకశారికలు, నవ హరిణ శార్దూలాలు, మత్స్య మకర కచ్ఛపాది జల నివాసులు, ద్వారాల మీద దారుశిల్పాలై వున్న ఆ మందిరంలో పీత వస్త్ర వితానంచు నిర్మిత హిరణ్మయాసనం, దానికి కించిత్ సమీపాన హంస కారండవ క్రౌంచ బలాక చక్రవాకాది నానా విధ మనోహర పక్షి జాలము తూలికలతో చేసిన శయ్య అమర్చిన రత్న ఖచిత సువర్ణ పర్యంకిక, దాని ప్రక్క సింహ ఖండపు ఐరావతాల సుదీర్ఘ బలిష్ఠ దంతాలు కాళ్ళుగా చెక్కిన ఒక పార్శ్వ పీఠిక మీద వెండి పళ్ళెంలో ఒక వైపు కృష్ణ ద్రాక్ష గుత్తులు, నారింజ ఫలగోళాలు, రక్తకదళీ ఫల పంక్తులు, మరొక పళ్ళెంలో బాదాము, పిస్తా, ఖర్జూరము, ఖండశర్కర స్ఫటికాలు, మరో పళ్ళెంలో ఒకే మాణిక్యంతో చెక్కిన ముష్టిప్రమాణ పాత్రిక, దాని ప్రక్కన ఒకే ఇంద్రనీలంతో చెక్కిన రెండు పిడికిళ్ళ ప్రమాణం మధుపూర్ణ పాత్రిక వున్నాయి.

ఆసనం చూపించింది శ్వేతపద్మ. ఆయన కూర్చున్నాడు. పరిచారికలు బంగారు పళ్ళెం ఆయన పాదాల క్రింద వుంచారు. ఒకతె బంగారు చెంబులో వున్న శీతల జలం పోస్తుండగా శ్వేతపద్మ ఆ మహాపురుషుడి పాద పద్మాలు మృదులం మృదులంగా కడిగింది. పాదుకలు కూడా లేని ఈ పాదాలు మధ్యాహ్నపు ఎండలో ఎంతగా

జరిగిన కథ

పోలీసు పహారా మధ్య ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 'భామా'ని అత్యంత రహస్యంగా కలుసుకున్న క్లైవ్ రాత్రికి రాత్రి కీర్తితోపాటు బొంబాయి చేరినా పోలీసులు వెంటాడుతూనే వున్నారు. కీర్తి, కృష్ణ, కుబేర్‌లతో ఒక పార్టీకి వెళ్ళిన క్లైవ్ మధ్యలో ఎదురైన పోలీసులను ముహాయించి తప్పించుకున్నాడు. విలింగ్డన్ క్లబ్‌లో పార్టీకి సతీసమేతంగా హాజరైన తన చెల్లెలు కృష్ణ క్లైవ్ శీలం గురించి చేసిన వ్యాఖ్యలు దుఃఖితురాలైన కీర్తి మర్నాడు ఆమె క్షమాపణ అడగడంలో వర్లపడింది.

చెల్లెలు కృష్ణ క్లైవ్‌ని వలపు వలపన్నుతున్నదని గ్రహించిన కీర్తి మండిపడింది. ఇద్దరం కలిసి వెళ్ళిపోదామంది కృష్ణ. క్లైవ్ సందేహిస్తున్నాడు. తమ సాన్నిహిత్యాన్ని ప్రత్యక్షంగా చూసిన కుబేర్‌తో క్లైవ్‌కి ఘర్షణ తప్పలేదు. క్లైవ్‌తో వెళ్ళిపోలేని కృష్ణ భర్త కుబేర్‌తో విడాకులిమ్మని చెప్పింది.

(ఇక చదవండి)

"శ్వేతా ఇంద్రియాలచేతనే అస్తిత్వం, అస్తిత్వం చేతనే జన్మ, జన్మ చేతనే జరా మరణాలు. శ్వేతా! ఈ జన్మ దుఃఖం అనుభవించడానికే ఇవ్వబడింది. సుఖం అనుభవించడానికి కాదు. ఏవేవో భ్రాంతుల్ని సుఖాలనుకుంటూ అనుభవిస్తున్నారు మూర్ఖులైన కోట్లాది మానవులు!"

"ప్రభూ మీ కృప వల్ల ఇప్పుడు తెలిసింది. నేను సుఖమనుకుంటూ అజ్ఞానంలో దుఃఖాన్నే అనుభవిస్తున్నాను".

"ఔను శ్వేతా!"

"నాకు మార్గం చూపించు ప్రభూ! అందుకే వచ్చాను ఇవాళ నా మీది కరుణ చేత".

"శ్వేతా నీ జన్మ నీ అస్తిత్వం మీద ఆధారపడి వుంది. నీ అస్తిత్వం నీ జగత్ సాంగత్యం మీద ఆధారపడి వుంది. నీ జగత్ సాంగత్యం నీ కోరిక మీద ఆధారపడి వుంది. నీ కోరిక నీలో కలిగే ధర్మ సుఖభావనం మీద ఆధారపడి వుంది. ఆ ధర్మసుఖ భావనలు నీ త్వక్ చక్షుః శ్రోత్ర జిహ్వా ఘ్రాణేంద్రియాల మీద ఆధారపడి వున్నాయి".

"ప్రభూ రహస్యం అర్థమయింది. నా జన్మ నా ఇంద్రియాలమీద ఆధారపడి వుంది".

"ఔను ఇంద్రియాల్ని జయించు, నీకు దుఃఖ హేతువినాశకమైన జన్మరాహిత్యం సిద్ధిస్తుంది. నీ మోక్షం నీ చేతిలోనే వుంది శ్వేతా!" అంటూ ఆసనం నుంచి లేచాడు మహావీరుడు.

"మహావీరుడు సింహబలం కలవాడు కాదు; సైన్యాల్ని సైన్యాల్ని సంహరించిన వాడు కాదు, మహావీరుడంటే ప్రాణానికి తెగించినవాడూ కాదు. మహావీరుడంటే ఇంద్రియాల మాయాజాల బలాన్ని ఎదుర్కొన్నవాడు; క్షణక్షణ లోభమయ జీవన సంగ్రామంలో ఇంద్రియాలతో హోరాహోరి పోరాడి జయించినవాడు.

"శ్వేతా! నా విగ్రహం నీకెలా దొరుకుతుంది" అంటూ మందమారుతంలా వెళ్ళిపోయాడు.

"శ్వేతపద్మ కదల్లేదు. స్తంభిత అయిపోయింది. ప్రభువు వెళ్ళిన పాదచిహ్నాల్ని కమలాలతో అలంకరిస్తూ వీథి గుమ్మం దాకా వెళ్ళింది......

కీర్తికి కళ్ళనిండా నీళ్ళు నిమ్మాయి. జ్ఞాన్ బిగపట్టి ఉంచిన శ్వాసని ఒక్కసారి విడిచాడు. కీర్తి మాట్లాడాలనుకుంటోంది. కానీ, మాటలు రావడంలేదు.

"మీరు మహాకవి గదా. ఇంత అద్భుతంగా వచనం ఎలా రాయగలిగారు?"

"ఈ రెంటి మధ్యా నాకు ఏ భేదా కనిపించదు కీర్తిజీ! ఒకటి గర్భంలో మకరంద బిందువు దాచుకున్న పుష్పం అయితే మరొకటి అరలనిండి తేనె కూర్చిన తేనెపట్టు. ఒక దానిది సహజ జన్మలా వుంటుంది. మరొకదానిది కుశల నిర్మాణంలా వుంటుంది".

"ఆ ప్రక్రియల తత్వం చెప్పారు. కానీ మీ అనుభవానికీ ఆ ప్రక్రియలకూ ఉన్న సంబంధం ఎలా అనిపిస్తుంది మీకు".

"కీర్తిజీ! కవిత్వం జీవన దావాగ్ని మధ్యంలో వున్నప్పుడే వచ్చేది. ఆ అగ్ని నుంచి బయటకు వచ్చిన తర్వాత సాధిద్దామంటే కుదిరేది కాదు. గుండెలో కంద నీళ్ళ అప్పటికప్పుడు తాజాగా ఇచ్చేదే కవిత. కథ అలా కాదు. అనుభవించిన కొన్నేళ్ళ తర్వాత కూడా స్మృతిని తాజా చేసుకుని బుద్ధి కౌశలంతో జాగ్రత్తగా నిర్మించే వాస్తువు. దానికి లోకజ్ఞతతో కలిసిన వయస్సు బాగా సహాయం చేస్తుంది".

"మీకు వచనం ఎందుకు రాయాలనిపించింది. కవిత ఎందుకు మానేశారు".

"కీర్తీ నా రహస్యాలు చెప్ప మంటున్నావు"

"వినాలని కుతూహలంగా వుంది" అని ముందుకు వంగి కూర్చున్నాడు జ్ఞాన్.


(సశేషం)



వికసించిన విద్యుత్తేజం గుంటూరు శేషేంద్ర శర్మ కలం

శ్రీయుత్ కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ



కవిత మానేసి నవల రాయాలనిపించడానికి కారణమేమిటన్న కీర్తి సందేహానికి — సిగరెట్టు నుశి రాలుస్తూ వీరేంద్రజీ చెప్పాడు:

"జీవితంలో అనుభూతులు నూతిలో నీళ్ళలా తోడుకునేకొద్దీ వెంట వెంటనే ఊరుతూ వుంటేనే కవిత కవిలో పుడుతుంది—

"కవి మనిషే; అందులోనూ అతి మామూలు మనిషి. కనకనే అనేక అనుభూతులకు గురి అవుతుంటాడు. మామూలు మనిషికాకపోతే అనేక అనుభూతులు లభించక పరిమిత అనుభూతులే లభించి కవిగా అసమగ్రుడవుతాడు. మనిషి యువకుడుగా, మధ్యమ వయస్కుడుగా అపర వయస్కుడుగా మారే కొద్దీ అతని అనుభూతులు వెంటవెంటనే నూతిలో జలంలా ఊరవు. యౌవనంలో లోకం కొత్తగా వుంటుంది. కుతూహలం సంపూర్ణంగా వుంటుంది. కనక జీవనం యొక్క అడుగు ముందుకూ పరుగులు తీసితీసి మనిషి కొత్తకొత్త అనుభవాలు ఆర్జిస్తాడు. మనిషి జీవనంలో కొత్తవాటి తగ్గడం ప్రారంభించి క్రమంగా పాతవే ఎక్కువగా తారసిల్లడం ప్రారంభమవుతుంది. ఎక్కడికి వెళ్ళినా ఎవర్ని కలిసినా వెనక వెళ్ళిన చోటే వెనక కలిసిన మనిషే. అదేచోటు అదే మనిషి కాకపోవచ్చు. కానీ విచిత్రమేమిటంటే ఆ చోటు వెనకటి చోటులాగే వుంటుంది. ఆ మనిషి వెనకటి మనిషిలాగే వుంటాడు! కనక వెనక పొందిన అనుభూతే!

లోకం ఎంత పృథులమైనా, జీవితం ఎంతో విశాలమైనా, శాశ్వతంగా కొత్త అనుభవాలు ఇచ్చే సమర్థత వాటికి లేదు. ఆ స్థలాలు ఆ మనుషులు ఆ సంఘటనలు కొన్ని ఒకదానితో ఒకటి పోలినవి అయ్యే వుంటాయి. ఈ పోలికం చేతనే విలక్షణమైన విశిష్టమైన అంటే కొత్తవి అనదగిన స్థలాలు మనుషులు, సంఘటనలు అనంతంగా వుండవు. కొన్నే వుంటాయి పరిమితంగా. ఆ పరిమితత్వం చేతనే మానవ అనుభూతులు ఒక వయస్సులో చర్విత చర్వణం అవడం మొదలుపెడతాయి. బహుశా యాభయ్యేళ్ళ తరువాత కావచ్చు. అప్పుడు ఏ కథ విన్నా ఎప్పుడో విన్న కథలాగే వుంటుంది. కొంత వినగానే మిగతాది ఊహించగలుగుతాము. అతడి కొత్త అనుభూతులు తగ్గడంతోపాటు అతడికి జీవితంలో ఆసక్తి కూడా తగ్గుతోంది. జీవనాసక్తి తగ్గడంతోపాటు మోనోటనీ పెరుగుతుంది. అతడు అస్తమాన సూర్యుడులా ఉంటాడు. ఎప్పటికప్పుడు దావాగ్నిలాంటి అనుభూతి దొరికినప్పుడే ఒకడు కవిత చెప్పగలడు. అనుభవాలు చెప్పగలడు. అనుభవాలు రిపీట్ అవడం మొదలయిన తర్వాత కవిత కూడా రిపీట్ అవడం మొదలవుతుంది. దాని ఎఫెక్టు పాఠకుంమీద దుఃఖప్రదంగా

కవిత రిపీట్ అవడం మొదలైన కవి అంటే తాజా అనుభూతులు ఎగ్జాస్ట్ అయినవాడు స్మృతుల్ని పిలిచి నవలలు రాస్తాడు. స్మృతుల్లో వున్న అనుభూతి ఎంతో అమూల్యమైనదయినా తాజా అగ్ని కాకపోవడంచేత కవితకి పనికిరాదు. ఆ సామగ్రి నవలకు సరిగ్గా సరిపోతుంది" అని అలిసిపోయినట్లు ఆపాడు వీరేంద్రజీ. వేరే సిగరెట్ తీసుకొని వెలిగించాడు.

"దాదా! కవి ఎప్పుడూ మరణించడు. యాభయ్ అరవయ్ ఏళ్ళ తర్వాత కూడా తాజాగా వుంటాడంటారు. శరీరానికే ముసలితనంగానీ మనస్సుకి కాదంటారు. అందుచేతనే మహాకవి చచ్చేవరకు అలా కవిత్వం చెప్పుకుంటూ పోతుంటాడంటారు. కొందరు కవులు కూడా తమని గురించి అలాగే చెప్పుకుంటారు" అన్నాడు జ్ఞాన్.

సిగరెట్ పొగసర్పి జోరుగా వదిలాడు వీరేంద్ర; అప్పటికే మాట్లాడడంతో చాలా నిర్లిప్తుడయ్యాడు-


"అదంతా వట్టి హంబగ్ జ్ఞాన్! డోంట్యూ నో?" అని మెల్లిగా బొంగురు గొంతుతో అని ఊరుకున్నాడు.

27

"కమాన్ లెటజ్ హ్యావ్ సంథింగ్" అంది కీర్తి పరిస్థితి అర్థం చేసుకుంటూ.

"దాదా మీరు బీరా లేక బ్రాందీ వగైరా మరేదయినానా" అని అడిగింది.

"కీర్తీ మీకు శ్రమ ఇవ్వడం నాకు ఇష్టం లేదు. కానీ రెండు మూడు రోజుల్నించీ



గారు ఎందుకో దెబ్బతిన్నారి"

"రెడ్ బ్రాండీ ఈజ్ గుడ్- ఆల్వేజ్! ప్లీజ్ గెట్ ఓల్డ్ మాంక్ బ్రాండీ. గో ఆన్ ది బైసికిల్."

"ఈ లోపుగా మీరు మొదలెట్టండి" అన్నాడు వీరేంద్ర.


కీర్తి రెండు మగ్గులు తీసి టేబిల్ మీద పెట్టింది. జర్మన్ ఇంపోర్టెడ్ బీర్ క్యాన్స్ ఓపెన్ చేసింది. రెండు మగ్గుల్లోకి వంచింది. ఒకటి జ్ఞాన్ తీసుకున్నాడు. ఒకటి తను తీసుకుంది. తన మగ్గులో కొంచెం లిమ్కా వేసుకుంది.

"జ్ఞాన్ నిన్న మిమ్మల్ని కలిశాడట గదా" కీర్తి.. జ్ఞాన్ గుండె జల్లుమంది. వీరేంద్ర తల గోక్కుంటున్నాడు. జ్ఞాన్, "యస్ దాదా! నిన్న మనం ఒబెరాయ్ లాంజిలో చాలాసేపు కూర్చున్నాం. వుయ్ వర్ డిస్కసింగ్ అబౌట్ కరెంట్ పాలిటిక్స్ ఇన్ ది హిందీ ఫీల్డ్" అన్నాడు గబగబ.

అవర వయస్సులో సెనిలిటీ మూలంగా మరచిపోయి వుండవచ్చు అనుకుంది కీర్తి. అసలు జ్ఞాన్, వీరేంద్రల వేవ్ లెంగ్త్ ఒక్కటే! వాళ్ళిద్దరూ లౌకిక భావన పరిహద్దులు దాటి ఆక్సిజన్ లెస్ హైట్స్‌లోకి పోతూ వస్తుంటారు. లోకాంతర సీమల్లోకి ప్రయాణం చేసే వైమానికుడు ఒకచోట నుంచి మరొక చోటికి భౌతికంగా పోయినంత పని చేస్తారు. భౌతికంగా వాడు ప్రదేశాంతరంలో వుంటాడో లేదోగానీ వాడు ఎవర్ని గురించి తీవ్రంగా ధ్యానిస్తూ లోకాంతర సీమల్లోకి వెడతాడో ఆ వ్యక్తి మాత్రం వాడు వచ్చి తన దగ్గర కూర్చొని తనతో కాలం గడిపినట్లు అనుభవం పొందుతాడు. ఇది జ్ఞానా వీరేంద్రా పొందే అనుభవమో లేక నమ్మకమో ఏదో ఒకటి. వీరేంద్ర ధ్యానయోగం మాత్రం మిత్ర మండలికి సువిదితం. జ్ఞానేంద్ర కుమార్







మనస్సులో భయపు మడిగుండం కలిగించింది. మార్గాంతర్ని లేదు.

30

టాక్సీ లెఫ్ట్‌కి తిరిగింది. మరీన్ డ్రైవ్ ఎక్కింది. అక్కడ్నుంచి హ్యాంగింగ్ రోడ్ తరువాత ఫ్లైఓవర్ బ్రిడ్జి - పీడా కార్మైకల్ రోడ్డు చేరి పశ్చిమ వెళ్లిపోతోంది. "ఇదే బంగళా" అంది తృష్ణ. టాక్సీ పర్మేశ్వర్ బంగళా పోర్టికోలో ఆగింది. అందమైన మీడియం సైజు బంగళా. ముందు చిన్న గార్డెన్, గార్డెన్ మధ్య ఫౌంటెన్. ఫౌంటెన్ మధ్య ఎత్తైన కొంగ ముక్కు విడిచే జలధార, ఫౌంటెన్ చుట్టూ చిన్న రోడ్డు.

కారు వచ్చిందు వింటూనే పర్మేశ్వర్ నౌకర్లు ఇద్దరు వచ్చి పోర్టికోలో వున్నారు. టాక్సీ రాగానే నౌకరు తలుపుతీశాడు. తృష్ణ టాక్సీ డబ్బులు ఇచ్చేలోపుగా ఒక నౌకరు డిక్కీలో వున్న సూట్ కేసులు రెండు ఒక హ్యాండ్ బాగ్‌ని తీసుకుని ఇంట్లోకి వెళ్లిపోయాడు. టాక్సీ వెళ్లిపోయింది.

"టేక్ ఎం వెరీ హాట్ కాఫీ తృష్"అంది పర్మేశ్వర్ భయంకర గృహ యుద్ధంలో నుంచి బయట పడ్డట్టు కనుపిస్తున్న తృష్ణ ముఖం చూసి.

"మదన్ అచ్ఛీ కాఫీ లావో బాబా - గరం గరం జల్దీ"అంటూ నౌకరుకు చెప్పింది. ఇద్దరూ ఒక సోఫాలో కూర్చున్నారు.

తృష్ణ చెయ్యి తన చేతిలోకి తీసుకుంది.నిమురుతూ"తృష్! ఏమైంది యువార్ వెరీ డిస్టర్బ్‌డ్"

"చెప్తా నన్ను కొంచెం ఊపిరి పీల్చుకోనీ"అంటూ తన సిగరెట్ ప్యాకెట్ తీసింది. ఒక సిగరెట్ అంటించింది. పర్మేశ్వర్‌కు ఒకటిచ్చింది.

"ఇలా ఇంతకు క్రితం రెండు సార్లు క్రైసిస్ వచ్చింది. అలాంటి దేనా "

"ఇంకా సీరియస్

జ్ఞాన్ నేనూ బెడ్ రూంలో వుండగా కుబేర్ వచ్చాడు. ఇక దాని పరిణామాలేమిటో ఊహించుకో."

"ఓ తృష్ వాటీజ్ దిస్. ఈ జ్ఞాన్ ఎందుకు నీ జీవితంలో?

హి ఈజ్ ఆల్‌రైట్ ఇన్ హిజ్ ప్లేస్. ప్రమాదాల్లోకి ఎందుకు స్లిప్ అవుతావు?"

"ఓ డోంట్ బి సిల్లీ పర్మీ. నేను చాలా గాయపడ్డాను. జీవితం నన్ను పెద్ద దెబ్బకొట్టింది. నువ్వు నా గాయాలకు మందుంటే ఇవ్వు. లేకపోతే వూరుకో!"

కాఫీ వచ్చింది సొగలు కక్కుకుంటూ.ఇద్దరూ పుచ్చుకుంటున్నారు.

"తృష్ నేను నీ కోసం చాలా భయపడుతున్నాను. ఎంత సుఖమయంగా జీవితం

"నో. క్లూవ్ లేకుండా నేను బ్రతకలేను" అంటూ మరింత బిగ్గరగా ఏడవసాగింది. కుబేర్ సానుభూతిగా కృష్ణను కౌగిట్లోకి తీసుకుని, "మై డైర్ల్- నీవు పూర్తిగా వివేకం కోల్పోయావు. ఇది తాత్కాలిక ఆవేశపు మడిగుండం. ఒక్కసారి ఇందులో నుంచి నువ్వు బయటపడితే మళ్ళీ అందులో పడవు" అంటూ కృష్ణ తల నిమురుతూ భుజం తడుతూ ఓదార్చసాగాడు. కృష్ణ ఆర్తితో పసిపిల్లగా అతని కౌగిట్లో ఇమిడిపోయింది. "నాకు క్లూవ్ కావాలి" అంటూ పసిపిల్లలా ఏడ్చేసింది తండ్రి దగ్గర ఏడ్చినట్టు.

"రఫామెల్ గెట్ టూ ప్లేట్స్ ఆఫ్ ఎకెన్ సాండ్విచెస్" అని కృష్ణని పదిగా సోఫామీద పడుకోబెట్టి తల క్రింద రెండు పెద్ద తలగడాలు పెట్టి ఆమె కాళ్ళు సోఫా రెండో చేతిమీద పెట్టాడు. పంఖా మరింత స్పీడుగా తిప్పాడు. బాత్‌రూంలోకి వెళ్ళి చేతులు కడుక్కుని తువ్వాలుతో తుడుచుకున్నాడు. అద్దంలో చూసుకుని "హాహ" అని ఒక విశ్రాంతి శ్వాస విడిచాడు.

కృష్ణ కళ్ళు మూసుకుని పడుకుని వుంది. నిద్రపోతోందో ఆలోచిస్తోందో, కానీ చాలా అలసిపోయి మాత్రం విశ్రాంతి పొందుతోంది ఆ అసహాయ మానసిక స్థితిలో ఒకవైపు మయ్యి ఒకవైపు గాయ్య!

కుబేర్ శాండ్విచ్ తింటూ ఒక బీరు తాగేశాడు. సూట్ వేసుకున్నాడు. కూర్చున్నాడు. ఒక సిగరెట్ అంటించాడు. పొగవదిలేసి వెళ్ళిపోయాడు.

29

కృష్ణ చాలాసేపు ఆలోచించింది. రఫామెల్ వచ్చి "లంచ్ తెచ్చేదా" అన్నాడు. "నో థ్యాంక్స్" అంది.

కృష్ణ నిర్ణయానికి వచ్చింది "రఫామెల్! నైటస్ బార్ ఖన్నామోని టాక్సీ తెచ్చి ఈ సామాను అందులో సర్దమని చెప్పు. నేను అర్జంటుగా వెళ్ళాలి"

కృష్ణ పర్మేశ్వర్‌కి టెలిఫోన్ చేసింది. "నేను వస్తున్నాను ఒకటో రెండు మూడు రోజులుంటాను"

"యువార్ వెల్కం కృష్ణ! బట్ వాటీజ్ ది మ్యాటర్"

"ఇప్పుడు చెప్పలేను, కలిసి మాట్లాడుకుందాం"

"ఆర్ యూ ఆల్‌రైట్?"

"యస్, అఫ్కోర్స్"

"కారు పంపిస్తా."

"నో, ఐయాన్ కట్ సో హై" టెలిఫోన్ పెట్టేసింది.

కృష్ణ టాక్సీలో సీదా గ్రిండ్లేస్‌కి వెళ్ళింది. ఎండ మండిపోతోంది. ప్రతి భంజంట్ డ్రా చేసింది. హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టుకుంది. టాక్సీలో కూర్చుంది. టాక్సీ వెడుతోంది. ఫోర్ట్ ఏరియా నుంచి జహంగీర్ గ్యాలరీ అక్కడి నుంచి ఆర్మీ నేవీ స్టోర్స్ తరువాత తారాపోర్‌వాల్ బుక్ హౌస్.

కారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేరేసరికి ఎక్కడివో మబ్బుల సమూహాలు దుబాయ్, జెడ్డా, టెహరాన్ ప్రాంతాల నుంచి గుంపులు గుంపులుగా అరేబియా సముద్రం మీదుగా బొంబాయి ఆకాశంలోకి భారీ ఎత్తున వలస వచ్చాయి. అందులో వాటిలో కొన్ని మధ్యధరా సముద్ర జాతులైన మేఘాలు కూడా కలిసి వుంటాయి. ప్రచండమైన గాలితో కుంభవర్షం ప్రారంభమైంది. పది నిమిషాలు కూడా అవలేదు, బొంబాయి రోడ్లు వెనిస్ రోడ్లలా నదీ ప్రవాహాలై పోయాయి.

రెండు వైపర్లూ చక చకా ఆడుతూనే వున్నాయి. కానీ అవిచ్ఛిన్న వర్షధారల మూలంగా దారి కనబడడం లేదు. "ఇంజన్లోకి నీళ్లు ఎక్కుతాయేమో?" అంటూ డ్రైవర్ ఒక చెట్టు క్రిందికి తీసుకు పోయి టాక్సీ ఆపాడు. కృష్ణకి భయమేసింది. డ్రైవర్ మీద అనుమానం కలిగింది.

"ఎందుకాపావు. అలాగే పోనీ" అంది. కానీ డ్రైవర్ మొండికేశాడు. "ఇంజన్లోకి నీళ్లు పోతే అసలు బ్రేకులు కూడా ఫెయిలవుతాయి" అన్నాడు. కొంచెం సేపటికి సిగరెట్ కాల్చసాగాడు—

"అరే సిగరెట్ కాలుస్తావేం. డోర్లన్నీ బందుచేసున్నాయి. పొగ బయటికి పోదు. సిగరెట్ ఆర్పేయ్" అంటే కొంతసేపు తిరుగుబాటు చేశాడు. కృష్ణకి క్లాస్ కాన్షస్ వచ్చింది. డ్రైవర్‌కూ వచ్చింది. బందు కార్లో డ్రైవర్ విడిచిన పొగ కలిగించే అనారోగ్యం కంటె డ్రైవర్ తన ముందు సిగరెట్ కాల్చడమే అఫెన్సివ్‌గా అనిపించింది

పురాణ కథల క్విజ్ - 3 ఫలితాలు

* రావణాసురుని సోదరి పేరు - శూర్పణఖ
* సూర్యుని రథసారథి ఎవరు? - అనూరుడు
* రాక్షసుల గురువు పేరు చెప్పండి - శుక్రాచార్యుడు
* ఇంద్రుడి ఆయుధం ఏమిటి? - వజ్రాయుధం
* వాల్మీకి అంటే అర్థం? - పాముపుట్ట

మా కార్యాలయానికి గడువులోగా అందిన సుమారు *1425* జవాబులలో అన్ని ప్రశ్నలకు సరి అయిన జవాబులు వ్రాసిన ఎంట్రీల సంఖ్య *682* మాత్రమే. మొత్తం ఎంట్రీలలో ప్రతి *200*కు ఒక క్యాసెట్ కానుక చొప్పున లాటరీ ద్వారా ఎంపిక చేసిన విజేతల పేర్లను ప్రకటిస్తున్నాము.

1. ఎ.వి. పద్మలత, భద్రాచలం
2. వంక సుబ్రహ్మణ్య సోమేశ్వర శర్మ, కోటిపల్లి
3. పి. పద్మనాభన్, తిరుపతి
4. కె.జె. రావు, టాటానగర్
5. ఐరేని శ్రీనివాస గౌడ్, రామాయంపేట
6. పి. పార్వతీదేవి, విజయనగరం
7. ఈజర్ల భారతి, పామిడి

తెలుగు పండితులు, అధ్యాపకులు కూడా భాషా దోషాలు చేయడం శోచనీయం. చాలామంది సూర్యుని సారథి 'మాతలి' అన్నారు. మాతలి ఇంద్రుడి రథసారథి. ఎక్కువ మంది వాల్మీకి ప్రశ్న దగ్గర ఇబ్బందిపడినట్లు గమనించాము. 'వాల్మీకి'కి పుట్ట, వరదము, వప్పగడ్డ వంటి విభిన్న అర్థాలు చెప్పారు. స్వంత చిరునామా రాయడం మరిచారు కొందరు. ఈ క్విజ్‌లో పాల్గొనే వారందరూ పోస్టు కార్డులు మాత్రమే వినియోగించాలని మనవి.

విజేతలకు క్యాసెట్లను గీతమాల, ప్రీ-రికార్డెడ్ ఆడియో క్యాసెట్ డీలర్లు, విజయవాడ వారు రిజిస్టర్డ్ పోస్టులో పంపుతారు.

- ఎడిటర్

కృష్ణకు. కానీ తుఫానులో ఇద్దరూ సమానంగా ఇరుక్కుని వున్నారు. ఇద్దరిలోనూ భయంకర ప్రకృతి గురించి భీతి. కనుక డ్రైవర్‌కు కృష్ణ మేం సాబ్ అనే స్పృహ ఎగిరిపోయింది. కనుక ఆ ధైర్యం చేతనే సిగరెట్టు కాల్చడం మానలేదు. కృష్ణకు వాడిని దండించి వాడి వర్గ హద్దుల్లో వాడిని ఉంచి చేసే సామాజిక సందర్భం ఇప్పుడు లేదు. తుఫాను సన్నివేశంలో రద్దయిపోయింది. కనుక పూరుకుంది ఆ పొగ భరిస్తూ. డ్రైవర్ మాత్రం తన జయంతో తాను మరింత రీవిగా కూర్చున్నాడు.

వర్షం మరింత ఉగ్రరూపం దాల్చింది. కృష్ణ గుండెల్లో టెన్షన్ పెరిగింది. ఎదురుగా గ్రిండ్లే రెండు తుఫాను మూడు బంద్ కార్లో తిరుగుబాటు డ్రైవరు. కృష్ణ నరాలు ఫేడేయ తీగెల్లా ఓగింపబడుతున్నాయి.


ఒక ఘంటసేపు బ్రద్దలవబోయే ముందు అగ్ని పర్వతంలా మానవ నిశ్శబ్దం, ఆ మౌనం. కానీ బ్రద్దలవలేదు. వర్షం తగ్గుముఖం పట్టింది. ధారలు పోయి చినుకులు రాలుతున్నాయి. కొంచెం సేపటికి చినుకులు పోయి తుంపర్లు. గాలి వేగం కూడా తగ్గింది. ఇలాగే దేశాల చరిత్రల్లో విప్లవాలు రాబోయి లేచిపోతుంటాయి.

"లెట్ తో చలో" అంది కృష్ణ దర్పంగా.

డ్రైవర్ మెల్లగా స్టార్ట్ చేశాడు. టాక్సీ కదిలింది. నీళ్లు ఇరువైపులా చిమ్ముకుంటూ విక్టోరియా టెర్మినస్ చేరింది. దాని ముందు రౌండ్ సర్కిల్లో వున్న కాలా ఘోడా

...శాస్త్రభావం కూడా దానికి సన్నిహితమే. జ్ఞాన్ ఒబెరాయ్ లాంజిలో వీరేంద్రతో ...పి కూర్చుని కొన్ని గంటలసేపు మాట్లాడాడో లేదో ఎవరూ చూసినవాళ్ళు లేరు. ...జ్ఞాన్ ఎప్పుడు చలితాడని అన్నాడో ధ్యానశీలి అయిన వీరేంద్ర నిజమే ...కున్నాడు. అంటే అది సుసంభవమే అని అతనికి తోచింది. కానీ జ్ఞాన్ ...సుకుంటున్న ప్రవాహానికి మాత్రం అది ప్రస్తుత మొక్క అన్నాదనగా పని చేసింది. జ్ఞాన్ మనస్సు మాత్రం చీలిపోయి రెండు ప్రదేశాల్లో పని చేస్తోంది. తృష్ణ మీది ...హం జీవన పోరాటుల్నీ చేసి కప్ పరేడ్లోకి లాక్కుపోతోంది. ప్రేమ జీవుడ్ని నేదెను ...పాష్ లో గుంజను పట్టిపదేస్తోంది. ఇది మోహానికీ నైతికతకీ మధ్య జరుగుతున్న ...ర సంగ్రామం. మెదడు చిన్ని నాయారో లిన్నది. రక్త రక్తాంగాక్షతమైపోయింది. దాదా! ఈ బాధ భరించలేను. నేను పశువును కాలేను. నాకు దారి చూపించు ...టుంటున్నాడు అంతరంగంలో జ్ఞాన్ అత్యంత దీనుడై. అతనికి గుండెల్లో దాదా ...కి వినబడుతోంది!

"జ్ఞాన్ ప్రవహించు నీవు జీవితానివి, గట్ల మీది చెట్లు కూలినా, ఒడ్లు కోసుకొని ...డినా నీవు ప్రవహించు- జ్ఞాన్ నీవు నదివి నీవు ప్రవహించు. ప్రవహించడమే నీ ...ం. పాపపుణ్యాలు ఎవరు నిర్ణయించగలరు? నీకంటే బంహీమతైన మానవులు నీ ...ర్జీలా? జ్ఞాన్ ప్రవహించు ప్రవహించు. ప్రవాహం జీవన సత్యం"



"దాదా! లంచ్ కోసం మేము వెజిటబుల్ సాండ్విచెస్, ఫ్రూట్, హాట్ చాకొలెట్ ...ము. మీకు ఇక్కడ సమోసాలు తెప్పించనా" అంది కీర్తి.

"నెవర్ మైండ్ డియర్" వీరేంద్ర

...ఈ లోపుగా కీర్తి ఒక పవుకనూ లంచి అరేంజి చేశారు. అంతలో సమోసాలు ...నా వచ్చాయి. లంచ్ పూర్తిచేశారు. హాట్ చాకొలెట్ ముగ్గురికీ ఇవ్వబడింది. ...డాలో కూర్చొని సరస్సుని వ్యక్తుల్ని కొందర్ని చూస్తూ మెల్లిమెల్లిగా హాట్ ...లెట్ కప్పుల్లో నుంచి పెదవుల్తో పీల్చుకుంటున్నారు.

క్రింద కార్పొరేషన్‌వాళ్ళు నాబోటు కొన్ని పరికరాలతో కాటేజ్ మెట్లవైపు ...స్తున్నారు. మెట్లను ఎడంవైపు వెళ్ళారు. అప్పుడుగానీ మన శాంతి యాత్రికులకు ...లేదు అక్కడ సరస్సు తీరంమీద ఒక బ్రహ్మాండమైన మొసలి పడుకో వుంది. ...సగం శరీరం నీళ్ళలోకి సగం శరీరం తడినేల మీదికి వుంచి గ్రీష్మంలో తడి ...స్పర్శ ఇచ్చే సుఖానుభూతిని ఎంజాయ్ చేస్తోంది. బహుశా దాని కళ్ళు ...పోయి వుంటాయి అర్ధ నిద్రలో. ఆ దశలో ఆ మనుషులు తమ పరికరాల ...యంతో దానిని బంధించారు.

తృష్ణ కుబేర్ కళ్ళు తెరిచేసరికి మధ్యాహ్నం పన్నెండయింది. కుబేర్ గది బయట ...కి చూశాడు. ఎండ తీవ్రంగా వుంది. తృష్ణ కళ్ళు తెరిచిందేగానీ అలాగే నిరసంగా మెల్లిగా కుంటుతూ తిరుగుతూ వున్న సీలింగ్ ఫ్యాన్ని చూస్తోంది. రాత్రంతా పని చేసి చేసి ఆదీ బాగా అలసిపోయింది. కుబేర్ బ్రష్ చేసుకుని వచ్చాడు. ఇంకా తువ్వాలు భుజాన్నే వుంది. అద్దం ముందు తల దువ్వుకున్నాడు.

"రఫాయెల్." మళ్ళీ "రఫాయెల్." రఫాయెల్ వచ్చాడు. "టీ తీసుకురా- అమ్మని చెప్పాలా"

తృష్ణ ముందు కుర్చీలో కూర్చుని సిగరెట్ అంటించాడు.

"తృష్ణా కం గెటప్. బ్రష్ చేసుకో. టీ ఈజ్ కమింగ్" అన్నాడు.

తృష్ణ మౌనంగా వుంది. లేచిన కమటామంతో, కోలంగా వున్న ముఖంతో, ఎరుపు చేసిన కళ్ళలో, తీవ్రత కనిపించే దృష్టితో.

"డోంట్ బీ సిల్లీ తృష్ణా! ఏం చెయ్యదలుచుకుంటే అది చెయ్యి. కాని, ముఖం కడుక్కుని టీ తీసుకో. నెమ్మదిగా ఆలోచించుకో" అంటూ తృష్ణ భుజం పట్టుకుని లేవదీయబోయాడు.

"డోంట్ యూ డేర్ టచ్ మీ" అంటూ అతని చెయ్యి దులిపివేసింది. కుబేర్ వరండాలోకి వెళ్ళాడు. పైవేట్ టెలిఫోన్ తీసుకుని ఆఫీసుకి టెలిఫోన్ చేశాడు.

"అయాం కమింగ్ ఎట్ త్రీ. ఆ ఫైల్ రెడీగా వుంచండి నా టేబిల్‌మీద. ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌ని వుండమనండి డిస్కషన్ కోసం" అని ఆఫీస్ మేనేజర్‌కి చెప్పాడు. సిగరెట్ కాలుస్తూ మేగజీన్ తిరగేశాడు. సముద్రాన్ని చూస్తూ నిల్చున్నాడు.

తృష్ణ స్నానం చేసి బాత్‌రూం నుంచి బయటకొచ్చింది.

"ఓ దటీజ్ గుడ్- తృష్ణా! ఠండే దిల్ సే సోచో- కూల్‌గా ఆలోచించాలి మనం"

తృష్ణ ఏమీ మాట్లాడకుండా కూర్చొని వుంది.

"నీవు ఎక్కడికీ పోవద్దు. నేను నిజంగా అంతా మరచిపోయాను. ఐ రియల్లీ లవ్ యూ. నీకు అది అక్కరలేకపోవచ్చు. నీవు జ్ఞాన్ని కూడా కలిసి డిస్కస్ చేసి ప్లాన్ చేసుకో. నాకే అభ్యంతరమూ లేదు. అయితే ఒక్కటే కండిషన్. నన్ను మాత్రం చీట్ చెయ్యొద్దు. అంతే"

తృష్ణ మౌనంగా వుంది. రఫాయెల్ తెచ్చిన టీ తీసుకుంది. నెమ్మదిగా సిప్ చేస్తోంది ఆలోచనా నిమగ్నంగా. కుబేర్ ఆసక్తి లేనట్లు నటిస్తూ మౌనం వహించాడు. ఒక మేగజీన్ తిప్పసాగాడు. తృష్ణ టీ పానం ముగించి, హేండ్ బ్యాగ్‌లో నుంచి ఒక మృదువైన జేబురుమాలు తీసి ముఖంమీది నీరు చెమట అద్దుకుంది. ఒక సిగరెట్ ముట్టించింది.

"కుబేర్! నీతో కలిసి వుండడం కష్టం. అది నావల్ల కాదు. ఇది మాత్రం క్లియర్. నేను జ్ఞాన్ విషయమే తేల్చుకోదలిచాను. ఇక్కడ నీ ఇంట్లో వుండి కాదు. అందుకే ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఐ వాంటు క్విట్"

"డెస్ ఇటీజ్ సెటిల్డ్. గో టు హెల్..." అంటూ ఒక్క ఊపున లేచాడు.

"నీలో మానవత్వం కూడా లేదు తృష్ణా. నీవు రాక్షసివి. ప్రేమ అనే మాటకు నీవు పూర్తిగా అర్హత కోల్పోయావు"

"ఎక్కువ మాట్లాడి నన్ను విసిగించకు. ఇప్పటికే చింరరవందరగా చినిగిపోయిన నా జీవితాన్ని భుజాన వేసుకుని వారసత్వలో మళ్ళీ వున్నాను. నీ రిగ్మారోల్ వినే ఓపిక నాకు లేదు!"

"నిన్ను పెంచి పెద్దచేసి ఫారిన్‌కు పంపి చదువు చెప్పించి నీ తల్లికి బదులు తల్లి ఐ నీ తల్లి ఆస్తిలో సగం పూర్తిక వున్నతో పదో నీకిచ్చి పెళ్ళిచేసి పంపించిన ఆ దేవిలాంటి జీజీకి ఎంత ద్రోహం చేస్తున్నావో కొంచమయినా ఆలోచించావా? నిన్ను నీ మతమూ క్షమించదు. నిన్ను నీ దేవుడూ క్షమించడు. నిన్ను నీ మానవుడూ క్షమించడు." అని సిగరెట్ పీల్చాడు. రెండు మూడు అడుగులు ఇటూ అటూ వేశాడు గాఢ ఆలోచనాపరుడుగా. మళ్ళీ

"నీ అక్కయ్య జ్ఞాన్ని ఎంత ప్రేమిస్తుందో నీకు తెలుసు. జ్ఞాన్ లేకపోతే నీ అక్కయ్యకు ఆత్మహత్యే గతి! అలాంటి అక్కయ్యను నీవు నీ చేతులతో హత్య చెయ్యడానికి కంకణం కట్టుకున్నావు. పాపం ఆమె ఎంత అమాయకురాలు! నిన్ను ఇంకా అమాయకంగా ప్రేమిస్తోంది"

చేతుల్లో ముఖం పెట్టుకుని తృష్ణ ఏడ్చింది-

"తృష్ణా నా మాట విను. మనిద్దరం గతం మరిచిపోదాము. మళ్ళీ మామూలుగా బ్రతుకుదాము"

నడిపిస్తు. కుబేర్ స్టేటస్ నా పెద్దది. శాఖోపశాఖలుగా భారత్ అంతా విస్తరించిన వాణిజ్య సంస్థకు అధిపతి. నేను అతను ఇవ్వలేని సౌఖ్యం సౌకర్యం ఎవ్వరూ ఇవ్వలేరు. ఫ్రెండుగా నా మనస్సు ఎంత ఆందోళన పడుతోందో నీకు తెలీదు."

"పర్మీ అయాం టెరిబ్లీ ఇన్ లవ్ విత్ క్లాస్. పిచ్చి దాన్నయిపోయాను. నేను ఎగ్జాజరేట్ చెయ్యడం లేదు. క్లాస్ నాకు లభించకపోతే ఇక నాకు ఆత్మహత్యే శరణ్యం!"

"తృష్ నీవు చాలా ఎమోషనల్"

"అయాం సారీ, నీకు అర్థంకాదు నేనలా పుట్టాను."

"క్లాస్ ఏమంటాడు."

"అదే ఇటో అటో తేల్చేస్తా ఒకటి రెండు రోజుల్లో."

"అది తేల్చుకోకుండానే కుబేర్ని వదిలేశావా తృష్! యువార్ వెరీ రెక్లెస్!"

"ఐ డోంట్ కేర్. ఇష్టం లేకపోయినా పతే ఒకడికి నేను జీవితాంతం బానిసగా వుండలేను. ఐ లౌ క్లాస్. ఐ లౌ క్లాస్." అంటూ ఏడ్చేసింది. పర్మేశ్వర్ తృష్ణని కౌగలించుకుని తల నిమురుతూ తల్లిలా ఊరడించింది.

తృష్ణ బ్యాగ్‌లో నుంచి జేబురుమాలు తీసుకుని తడిసిపోయిన కళ్లు ముక్కూ బాగా తుడుచుకుంది. నిటారుగా కూర్చుంది.

"పర్మీ నేను నా దుఃఖాన్ని చెప్పి నీకు దుర్దాంచి రాలేదు. నేను ఏం చెయ్యాలో అది నేను ప్లాన్ చేసుకుంటాను. డోంట్ వర్రీ. ఏమీ కాకపోతే ఢిల్లీలో నా ఎస్టేటుంది. అక్కడికి పోతా. ఐ విల్ డూ ఫార్మింగ్. ఈలోపుగా బుక్ టూ ఎయిర్ టికెట్స్ టు జెనీవా టుమారో. ఐ ఎమ్ ఓకె థాంక్స్" అంటూ ఒక బోమెల్ ఆమె చేతిలో పెట్టింది.

"వాట్ ఎ టెర్రిబుల్ వెదర్" అంటూ వినోద్ వచ్చాడు. తృష్ణ మవునంగా వుంది.

"ఇంకా వర్షం కురుస్తోందా! ఇందాక తగ్గిపోయింది" అంది పర్మేశ్వర్.

"ఏమో ఇప్పుడు వస్తుంటే రోడ్లంతా నదుల్లా వున్నాయి"

"హాయ్ హౌ ఆర్యూ" అంటూ తృష్ణని పలకరించాడు.

"ఫైన్ వినూ" అని సన్న స్వరంతో అంది తృష్ణ జేబురుమాలుతో ముదురు అద్దుకుంటూ. వాచిన కళ్లు, ఎర్రబారిన ముఖం-అదోలా వుంది తృష్ణ. అందువేత కొంత కుతూహలంతో "ఎనీ ట్రబుల్ తృష్ణా" అని ఆగి నెమ్మదిగా అడిగాడు వినోద్ కుర్చీలో కూర్చుని టై విప్పేస్తూ. తృష్ణ మాట్లాడలేదు.

"షి ఈజ్ ఆల్‌రైట్" అంటూ పర్మేశ్వర్ సమాధానం చెప్పింది. మళ్లీ ఇలా అంది, "షి ఈజ్ స్టేయింగ్ విత్ అజ్ ఫార్ టూ డేస్" వినోద్ ఆశ్చర్య పడ్డాడు. కానీ తనని సమాళించుకుని "రెండు రోజులే ఏమిటి ఎప్పటికీ వుండిపో తృష్ణా! యు వారే పార్ట్ ఆఫ్ అవర్ ఫ్యామిలీ."

"పర్మీ వెంటనే గెస్టు రూం తయారు చేయించు."

"సరే" అని పర్మేశ్వర్ నవుకర్లకు ఆర్డర్లు ఇవ్వడానికి వెళ్లింది.

"తృష్, డిడ్ యూ ఫైట్" వినోద్.

"ఊఁ" అని పెదవులు దగ్గరగా మూసుకుని తల పైకి కిందికి ఊపింది.

పర్మేశ్వర్ తిరిగి వచ్చి "తృష్ నువ్వు ఏంటి తీసుకున్నట్టు లేదు."

"హో గ్రిండ్లేస్‌కి వెళ్లాను. అక్కడి నుంచి విలింగ్డన్ వెళ్లి ఏదైనా తీసు[...] వద్దామనుకున్నాను. ఇంతలో తుఫాను వర్షం వచ్చెరా. సీదా ఇక్కడికే వచ్చేశాను."

"నమాన్ లెటజ్ హ్యావ్ సం సాండ్విచెస్ అండ్ టీ, దెన్ అర్లీ డిన్నర్... ఒ[...]" అంది పర్మేశ్వర్.

"టీ చాలు" అంది తృష్ణ.

చికెన్ సాండ్‌విచెస్, టీ వచ్చాయి పర్మేశ్వర్ తృష్ణకి. అప్పుడే వాష్ చేసుకుని [...] పెప్పర్ వేసుకుని వచ్చిన వినోద్‌కి సర్వ్ చేసింది.

"వినోద్ రేపు ఈవినింగ్ ఫ్లయిట్‌కు టోక్యో వెళుతున్నాడు."

"ఈజిట్ వినోద్?" తృష్ణ.

"ఎ షార్ట్ ట్రిప్ ఆన్ బిజినెస్" వినోద్.

"పర్మేశ్వర్‌ని కూడా ఎందుకు తీసుకుపోవు. ట్రిప్ ఎంజాయ్ చెయ్యొచ్చు[...]"

"ఆఫ్కోర్స్ బట్ ఐ విల్ బి షటిలింగ్ బిట్వీన్ టోక్యో అండ్ హాంగ్‌కాంగ్ [...]ది టయిం." వినోద్.

ఈవినింగ్ అయింది. "ఎట్ సిక్స్ థర్టీ నేను మిస్టర్ మర్చెంట్‌ని కలవాలి ఓ స[...] ఐ విల్ పుష్ ఆఫ్" అంటూ వినోద్ లేచాడు.

"ఎప్పుడొస్తావు" అంది పర్మేశ్వర్.

"బై బైన్" అంటూ వెళ్లే తయ్యారీలో మునిగిపోయాడు.


31

తృష్ణకి రాత్రంతా నిద్ర పట్టలేదు. కుబేర్‌తో తెంచేసుకుని బయట పడ్డ తరువా[త] తృష్ణకు మాత్రం ఇక వెనక్కి పోవడం అనే ప్రశ్న లేదు. ఆవిడది ఎప్పుడూ స్వభావ[...] ఇవన నిర్ణయం. ఆవిడ జీవితంలో రాస్తాలే గాని వారస్తా క్లేవు. సెకండ్ల [...] ఆలోచిస్తుంది. నిమిషాల మీద నిర్ణయిస్తుంది. శరవేగంతో లక్ష్యం వైపు సాగుతుంది. సుందర నారీ స్వరూపంలో ఇంత సాహసం ఇంత ధైర్యం వుంటుందని ఊహించలే[...] ఎక్కడో శాస్త్రాల్లో పురాణాల్లో భారతీయ నారి పురుషుణ్ని శాసిస్తుందనీ పురుష[...] కంటె స్త్రీ వున్నత స్థానంలో వుందని ఉపన్యాసాలు దంచుతారేగాని దేశంలో కోట్ల[...] స్త్రీలు అలా లేరు. ఎటుతోలితే అటు పోయే బానిస సమూహంలా వున్నా[...] తిరుగుబాటు తత్వం ఏ కోశానా లేని మన దేశపు మగవాళ్లు కూడా స్త్రీల్లాగే వున్నా[...] అందువేత దేశం మారే ఆశ ఒక సుదూర దిగంత రేఖ!

సిల్వర్ ఓక్‌లా సుందరమైన ఆ పొడవాటి స్త్రీ తృష్ణ పడుకుంటే అడ సింహ[...] లేస్తే ల్యాబ్రడార్, అవసరాకు వస్తే ఆల్సేషియన్. తనని తానుగా పురుషు[...] సమర్పించుకుంటే గింజుకోలేని పసిపాప.

రాత్రి బెడ్లో ఇటూ అటూ దొర్లుతూనే వుంది, కేవలం సూర్యోదయం కో[...] నిరీక్షిస్తూ...

(సశేషం)




పాఠకుని రెండో జీవితం నవల, అజరామరత్వం అనుభవించేది నువ్వే పాఠకా!

సీరియల్

కామోత్సవ్

గుంటూరు శేషేంద్ర శర్మ




ఆలోచనల్లో రాత్రి గడుస్తోంది కృష్ణకు. 'నేను ఎలాగైనా జ్ఞాన్‌ని రేపు పట్టుకోవాలి. ఇటో, అటో తేల్చెయ్యాలి. పాపం జ్ఞాన్ని ఇలా వేటాడ్డం న్యాయం కాదేమో! ఆయన నాకూ, అక్కయ్యకూ మధ్య ఇరుక్కుని నలిగిపోతున్నాడు.

'జ్ఞాన్ నాతో వచ్చేస్తే అక్కయ్య హృదయం భగ్నమయిపోవడం తథ్యం. పాపం ఆవిడ తన జీవితం చాలావరకు గడిపేసింది. ఇప్పుడు మళ్ళీ కొత్తగా ప్రారంభించే శక్తి కొంచెం కూడా వుండదు. జీవితం ఆవిడ శక్తిఅంతా తాగేసిన దశ ఇది. ఇప్పుడు జ్ఞాన్ ఆవిడ్ని విడిచిపెట్టేస్తే ఏం చేస్తుంది? భయంకర ఎడారిలాంటి జీవితంలో ఏకాకి వగ్నవృక్షం అయిపోతుంది. ఇక మళ్ళీ ఈ జీవితంలో ఆవిడవైపు ఏ వసంతమూ వచ్చే ఆశారేఖల్లేవు.

... . జ్ఞాన్... గాలికెగిరే ఒత్తైన పొడవాటి వెంట్రుకలు, విశాలమైన నుదురు, నుదుటినుంచి ముందుకు బాణంలా వచ్చే ఆ ఎడిటీస్ట్ నాసిక, ఫేబర్ ఎడిషన్స్‌లో బ్రాకెట్స్‌లాంటి ఒదురయిన ఆ చెవులు, ఆ బత్తాయిబిళ్లలాంటి కపోలాలు దాటి కిందికి వస్తే అచ్చంగా ధనుస్సులా వుండే వాడు — ఎత్తయిన వాజులో వున్న పొడవాటి లిల్లీలా వుంటాడు. ఆ లిల్లీని నా గుండె అనే ఏంటిక్ వాజులో శాశ్వతంగా అలంకరించుకుంటాను... ..'

ఆలోచనల్లో మునిగిపోయిన కృష్ణకి ఉషస్సులోపాటు లేచి కిలకిలలాడే పక్షుల



గొంతులు వినబడ్డాయి.

ఇంతలో పర్మేశ్వర్ రానే వచ్చింది. "హైపే హో కృష్ణా" అని ముద్దు పెట్టుకుంది కృష్ణని.

"ఇలా వున్నా మాస్తున్నావు గదా"

"రాత్రంతా నిద్రపట్టలేదు— డావా"

"హా"

"రాత్రంతా జ్ఞాన్ని గురించే ధ్యానం — డావా"

"హా"

"ఫర్ జెనీవా విత్ జ్ఞాన్ అనే స్వప్నంలో విశ్రాంతి లేకుండా గడిపావు —డావా"

"ఎస్ -- ఇక్కడే నీ హెల్ప్ కావాలి పర్మీ"

"ఏమిటో చెప్పు నేనున్నానుగా"

"యూనో, నా ఎమరాల్డ్స్ కుబేర్ మదర్ దగ్గర వున్నాయి. నా జామెట్రీ, లాకర్లో వుంది. రెండు మూడు ఇరిగో ఈ హ్యాండ్ బ్యాగ్‌లో వున్నాయి. నా అకౌంటుకూడా నీకు తెలుసు. నేను జెనీవానుంచి ఉత్తరం రాస్తే నాకు కావలసిన హెల్పు నీవే చూడాలి"

"అంటే ఎలాంటి హెల్పు"

"యూ మస్ట్ ఆక్ట్ ఆన్ మై బిహాఫ్. డబ్బు కావలిస్తే కూడా కొంచెం చూడాలి మరి. అవన్నీ నేను తిరిగి వచ్చిన తర్వాత సర్దుబాటు చేస్తాను"

"ఓక్ ఇంతేనా డోంట్ వర్రీ. కృష్ణీ నిన్ను నేనెంత ప్రేమిస్తానో నీకు తెలీదా, పిచ్చిదానా"

"టికెట్స్ ఏర్పాటు చేశావా"

"ఎస్.ఎస్. మిగిలిన పైసలు పీకేస్తేదా"

"ఎంత మిగిలింది"

"థర్టీ థవుజండ్"

"థాంక్యూ అరేంజ్ సం ఎక్స్చేంజ్"



ఒకప్పటి 'ఫ్లోరా ఫౌంటెన్' - ప్రస్తుతం బొంబాయిలో ప్రముఖ వాణిజ్య కేంద్రం 'హుటాత్మా చౌక్'

"కొంచెం టయిమివ్వు"

"బై వన్వోక్లాక్"

"ఎస్"

"అప్పుడు నేను విలింగ్డన్‌లో వుంటా. పంపించు"

"సరే — ఇప్పుడే వస్తా. ఈలోపుగా బ్రేక్‌ఫాస్ట్ పంపిస్తా"

గెస్టు రూంలో టెలిఫోన్ ఎక్స్‌టెన్షన్ కాలోలు వినిపించింది. టోస్టు తింటూ తింటూ తృప్తి లేచింది. ఒబెరాయ్‌కి టెలి చెయ్యాలనే కాంక్షని నిగ్రహించ లేకపోయింది. రింగ్ చెయ్యగానే కనెక్షన్ దొరికింది. అక్కడి ఏ కాంప్లికేషనూ లేకుండా జ్ఞాన్ గొంతు వినిపించింది. కీర్తి గొంతయితే ఏం చెయ్యాలో ఆలోచించలేదు.

"జ్ఞాన్"

"హాయ్ హవ్వార్యూ"

"జీజీ అక్కడే వుందా"

"లేదు ఇప్పుడే బాత్ రూంలోకి వెళ్ళింది"

"నీవు అర్జంటుగా రావాలి"

"అర్జంటుగా ఎల్లా వీలవుతుంది"

"వైవాట్? డోంట్ బీ ఎ కొవర్డ్"

"కీర్తి ప్రోగ్రాం తెలీదు"

"టు హెల్ విత్ ఆల్ దట్ వాస్పెన్స్. నే ఎక్కడ వస్తుంటే నీవు ఏ ప్రమాదాలూ లేని నీడలో సుఖంగా వుంటావంటావా. హౌ మీన్ ఆఫ్ యూ."

"అపార్థం చేసుకోకు తృప్తీ నన్నేం చెయ్యమంటావు"

"నన్ను ఇంటెన్సి విలింగ్డన్‌లో కలవమంటాను. నేనింకేమీ వివరించుకోలేదు." అంటూ ఫోన్ పెట్టేసింది.

32

బ్రేక్‌ఫాస్ట్ పూర్తి అయింది. జ్ఞాన్ రోజూలా ఉల్లాసంగా లేడు. చాలా సీరియస్‌గా వున్నాడు. అతనలా ఎందుకున్నాడో కీర్తికి అర్థం కాలేదు.

"వాటీజ్ ది మ్యాటర్" అని మ్యా మీద ఎక్కువ పొక్కురూ అడిగింది కోపంతో. "నథింగ్" అని ఊరుకున్నాడు.

టైమ్స్ ఆఫ్ ఇండియా చదువుతున్నాడు. కీర్తికి విసుగూ, కోపమూ ఇంకా ఏవేవో భావాలు ముసురుకుంటున్నాయి.

తనని తాను ఎంతో సేపు నిగ్రహించుకుంది.

కొంచెం సేపటికి "అయాం బోర్డ్. కిందికెళుతున్నాను బుక్ షాపుకి - వస్తేరా నీ ఇష్టం" అనేసి విసురుగానే వెళ్ళిపోయింది.

పేపరు అవతల పారేసి సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు. ఆలోచన కోరలు యథాప్రకారం రెండే. ఒకటి కీర్తి రెండు తృష్ణ. తృష్ణ జీవితంలో నారాస్త్రాలు లేకపోతే క్లైవ్ జీవితంలో పువ్వులన్నీ నారాస్త్రాలే. అసలే చాలా వ్యధిత జీవి. ఏం చెయ్యాలో ఎప్పుడూ తోచదు. కానీ తృష్ణ అన్న చివరి మాటలు "హా సీప్ ఆఫ్‌యు" హృదయాన్ని డ్యాగర్‌లా పొడుస్తున్నాయి.

టైం పది దాటుతోంది. పదకొండు సమీపించే కొద్దీ టెన్షన్ పెరుగుతోంది. సడన్‌గా లేచాడు. డార్క్ బ్రౌన్ షర్టు బ్రౌన్ ట్రౌజర్లో టక్ చేశాడు. బ్రౌన్ హాఫ్ కోట్ వేసుకున్నాడు. కుడిచేతికి ఎమరాల్డు ఉంగరం. ఎడం చేతికి గడియారం. కళ్ళకు డార్క్ గ్లాసెస్. కొంచెం కొలోన్ స్ప్రే చేసుకున్నాడు. లిఫ్ట్ ప్రవేశించాడు. గ్రౌండు చేరగానే బుక్ షాపు వైపు నడిచాడు. కీర్తి మామూలు ప్రకారం పుస్తకాలు చూస్తోంది. గుట్టలు గుట్టలుగా పడున్నాయి. క్లైవ్ ఆ దృశ్యం చూసి కరిగే గుండెని రాయిచేసుకున్నాడు.

"డార్లింగ్ నేను అర్జంటుగా బయటకి వెళ్ళాలి..." క్లైవ్ డ్రస్సు చూసి కీర్తి ఆశ్చర్యపడింది. "ఏమిటంత అర్జంటు పని?" అడిగింది.

"ఐ కెనాట్ టెల్ యూ నౌ"

"నాకు చెప్పగూడనివి కూడా నీకున్నాయా" అని ఆశ్చర్యపడింది.

"అలా అయింది మరేం చెప్పను" అన్నాడు విషాదంగా.

"క్లైవ్ అనవసర ప్రమాదాలలో ఇరుక్కోకు. శోకగ్రస్తుడి వవుతావు సుమా"

"నేనొక నైతిక సమస్య ఎదుర్కొంటున్నాను. వెళ్ళక తప్పదు."

"ఎవరు తృష్ణేనా"

క్లైవ్ కొలాప్స్ అయ్యాడు. ఎలా పసిగట్టింది!

"నాకు తెలుసు నేనప్పుడే అనుకున్నాను. ఆ బిచ్ ఇంతపని చేస్తుందని"

"అయాం సారీ అయాం గోయింగ్" అంటూ వెళ్ళిపోయాడు క్లైవ్. "నీకోసం వెయిట్ చేస్తుంటాను" అని కీర్తి కేకవేసింది. కన్నీళ్ళ పర్యంతం అయింది కీర్తికి ఆ అసహాయ స్థితిలో.

టాక్సీలో వాయువేగంతో వెళ్ళిపోయాడు క్లైవ్ — విరింగ్డన్. లోపలి కెళ్ళాడు. అన్నివైపులా చూశాడు. హాలుకు ఆ చివర కార్నర్ సీట్లో కూర్చొనుంది ఒంటరిగా తృష్ణ. డార్క్ గ్లాసెస్ పెట్టుకొ వుంది. ఆవిడ్ని చూసి చాలా జాలి కలిగింది. వడివడిగా వెళ్ళాడు. ఒకే సోఫా అది. ఇద్దరూ కూర్చున్నారు. ముందు పొడవాటి బల్ల, బల్లకు సరిపడే దళసరి గ్లాసు. తృష్ణ అప్పటికే జిన్ను రెండు రౌండ్లు పూర్తి చేసింది టెన్షన్ మూలంగా.

"తృష్ తృష్ అయాంసారీ అయాం లేట్" అంటూ తృష్ణ తన వేళ్ళల్లోకి తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు.

"ఇట్సాల్‌రైట్" అని సన్న స్వరంతో అంది. బేరర్ కోసం చూసింది. కనబడగానే రమ్మని సైగ చేసింది.

"వాట్ డుయూ టేక్ — క్లైవ్"

"ఎస్" — బేరర్ వెళ్ళాడు. తృష్ణ చెయ్యి చేతిలోకి తీసుకున్నాడు. మెల్లిగా నిమురుతూ సముదాయిస్తున్నాడు. తృష్ణ కళ్ళలో నీళ్ళు నిండి బయటికి దూకబోతున్నాయి.

"ఐ రెస్ట్ కుబేర్" అంది. ఒక్కసారి పిడుగు పడ్డట్లయింది క్లైవ్‌కి.

"వయ్"

"ఓ వాట్ ఎ ఇన్నోసెంట్ బాయ్ యువార్"

"టెల్ మీ తృష్ ఏమయింది"

"ఏమయిందేమిటి. నిప్పంటించడం నీ వంతు కాలిపోవడం నా వంతు. నీ పాటికి నువు వెళ్ళిపోయావు" అని కన్నీళ్ళు పెట్టుకుంది. తన చేత్తో కన్నీళ్ళు తుడుస్తూ ముద్దు పెట్టుకుని, "తృష్ నన్ను అర్థం చేసుకో. ఘోర దృశ్యాలు జరగకుండా చెయ్యడానికే వెళ్ళాను" అని మెల్లగా మొహం మీద మొహముంచి చెప్పాడు.

"సరే ఇప్పుడేం చేద్దాం చెప్పు" అంది తృష్ణ చాలా ఇచ్ఛితంగా.

"తృష్ణా నువ్వు అదృష్టవంతురాలివి పరాయి దృష్టి ఎక్కువగానిలాగా నేను దురదృష్ట వంతుణ్ణి. ఇంకా పొరపాట్లోనే ఇరుక్కు పున్నాను. వచ్చేటప్పుడు ఎంత గొడవయిందో నీకు తెలీదు."

బేరర్ బీరు తెచ్చాడు. ఓపెన్ చేసి పెట్టి వెళ్ళిపోయాడు. తృష్ణ కన్నీళ్ళు తుడుచుకుని మగ్గులోకి బీరు వంపింది.

"ఏమయింది? జీజీకి తెలీదుగా"

"లేదు తృష్ణా, నేను చెప్పాను నిన్ను కలవడానికి వెడుతున్నానని. కింద లాంజిలో ఎంత గొడవయిందని. ఇప్పుడు గదిలో కూర్చుని ఏడుస్తూ వుంటుంది."

"నీవెందుకు చెప్పావ్"

"ఇది దాచే విషయం కాదు తృష్ణా. మనం బహిరంగంగా ఏదో నిర్ణయించుకోవాలి."

కుబేర్ ఇద్దరు ముగ్గురు కంపెనీ స్నేహితులతో లంచ్ కోసం వచ్చాడు. ఇంటికి వెళ్ళే ఇష్టం లేక కాబోలు! యాదృచ్ఛికంగా వాళ్ళు పోలు సెంటర్లో కూర్చున్నారు. బీర్ పుచ్చుకుంటూ కుబేర్ అకస్మాత్తుగా తృష్ణని చూశాడు. తృష్ణ ముఖాన్ని క్లావ్ చేతుల్లోకి తీసుకుని తన ముఖం దగ్గరపెట్టుకుని ఏదో మాట్లాడుతున్నాడు. తృష్ణ ఏడుస్తోంది. క్లావ్ కళ్ళు కూడా తడిసిపోయి వున్నాయి.

కుబేర్ బీరు తాగుతున్నాడే గానీ అతని గుండె వాటర్‌మెలన్ని ఫ్రూట్ నైఫ్‌తో కోస్తున్నట్టుంది. బాధ భరించలేకపోయాడు. మిత్రుడితో చెప్పాడు. "ఇక్కడే వుండండి ఇప్పుడే వస్తాను. అరపై నిమిషాల కంటే ఎక్కువ పట్టదు." అంటూ వేగంగా వెళ్ళిపోయాడు. జఫర్ని కారు ఇంటికి పోనిమన్నాడు. నేరుగా వెళ్ళి తన బెడ్రూంలోకి ప్రవేశించాడు. తాళపు చెవితో డ్రాయర్ తీశాడు. పల్లవాగులా ముడుచుకుని పడుకొని వున్న రివాల్వర్ తీసి చేత్తో పుచ్చుకున్నాడు. దాన్ని విరిచి చూశాడు. అన్ని తూటాలూ పదిలంగా వున్నాయి. మళ్ళీ వెనక్కి వంచి రివాల్వర్ని మామూలు చేశాడు. కోట్ పాకెట్లో పెట్టుకున్నాడు. ఒక్క నిమిషం సోఫాలో కూర్చుని సిగరెట్ అంటించి నెమ్మదిగా ఆలోచనగా పొగ వదిలాడు. తృష్ణ తన ఫోటో తీసికెళ్ళిన తర్వాత తన డ్రాయర్‌లో వున్న వాళ్ళిద్దరి ఫోటో ఒకటి తీసి మరునాడు డ్రెస్సింగ్ టేబుల్ మీద పెట్టాడు. ఇప్పుడు సిగరెట్ పొగలో నుంచి అది కనబడింది. ఒక్కసారి లేచి దాన్ని బూట్ కాలితో కొట్టిపారేశాడు ఫుట్‌బాల్ కిక్కులా. అది శబ్దం చేస్తూ పగిలిపోయి దూరంగా వెళ్ళి పడింది. వెంటనే వెళ్ళి లిఫ్టు దిగి కార్లో కూర్చున్నాడు. కారు శర వేగంతో విలింగ్డన్ వెళ్ళిపోయింది.

మిత్రులు బీరు మీద బీరు కొట్టేస్తున్నారు. కుబేర్ రాగానే "లంచ్ ఆర్డర్ చేద్దామా ఆకలి అయిపోయింది" అన్నారు.

"నాకు లంచ్ వద్దు. ఐ నీడ్ వన్ మోర్ బీర్" అన్నాడు. మౌనంగా లంచ్ ముగిసింది.

"మీరు ముందుగా వెళ్ళండి. యూ టేక్ ది కార్ అండ్ సెండ్ ఇట్ బాక్. ఐ విల్ బి లేట్" అన్నాడు కుబేర్. మిత్రులు ఆఫీసుకు కార్లో వెళ్ళిపోయారు.

* * *

"క్లావ్ లెటజ్ లీవ్ ఇండియా ఫార్ గాడ్సేక్" అంది తృష్ణ సిగరెట్ అంటించుకుంటూ

"తృష్ణా అందులో చాలా చిక్కులున్నాయి. కీర్తిని అలా అబద్ధంగా ఎలా వదిలెయ్యడం — నిష్కారణంగా. నేను ఈ బంధంలో నుంచి బయటకు రాలేకపోతున్నాను తృష్ణా."

"నే నిప్పుడే వెయ్యాలి మరి. నీవే నాకు సర్వస్వంగా భావించి భర్తా, బిడ్డా, బంధువులు, మిత్రులు అన్నీ అన్నీ వదిలి పెట్టి నీ ప్రేమ కోసం నీ మీద విశ్వాసంతో వచ్చేశాను. క్లావ్ నాకింత విషం ఇచ్చి చంపెయ్. ఈ సమస్య తీరిపోతుంది. లెటజ్ గోటు ఎ హోటల్ అండ్ డూయిట్ — ప్లీజ్ ఈ ఉపకారమన్నా చేసిపెట్టు!"

తృష్ణని బాహువుల్లోకి తీసుకుని ఏడవనీయలేదు క్లావ్. క్లావ్ కన్నీళ్ళు తుడుస్తూ వేళ్ళతో అతని బుగ్గలు నిమురుతూ, "క్లావ్ నాలో కన్నీళ్ళన్నీ ఖర్చయిపోయాయి. ఇక ఒక బొట్టు లేదు. నీవి కూడా ఖాళీ చేసుకోకు ఈ అభాగిని కోసం. ఎప్పుడూ నీ కళ్ళలో కన్నీరు చూడలేదు. ఆ విలువైన జలాన్ని మా అక్కయ్య కోసం వుంచు."

"తృష్ణా తృష్ణా అంత కఠినంగా శిక్షించకు — కమాన్ లెటజ్ గో టు స్విట్జర్లెండ్ — ఇప్పుడే ఈ క్షణమే. నీ కోసం లోకంలో వున్న బంధాలన్నీ తెంచుకున్నాను."

"ఆర్ యూ ష్యూర్. నా చెవుల్ని నమ్మలేకపోతున్నాను. క్లావ్ మై డార్లింగ్ లెటజ్ ఫ్లయ్ రైట్ టుమారో. జెనీవా నుంచి జీజీకి ఉత్తరం రాద్దాం క్షమాపణ చేసుకుంటూ —"

కొన్ని నిమిషాలు బరువుగా నిశ్శబ్దంగా గడిచాయి...

"ఇటీజ్ బోరింగ్ హియ్యర్. రేస్‌లోకి వెళ్ళి కూర్చుందాం కొంచెం సేపు" అంటూ లేచింది తృష్ణ. తృష్ణతోపాటు క్లావ్ లేచాడు.

కుబేర్ అక్కడే వల్లవాసు ప్రయోగం చేద్దామనుకున్నాడు. జేబులో బుసలు కొడుతున్న నాగును చేత్తో తడుముతున్నాడు. ఎలా గురి దొరుకుతుంది! ఇతరులు గురిలోకి రాకూడదు. గురి తప్పకూడదు. ప్రతం తప్పినా ముఖం దొరికేలా లేదు ర...క్లబ్బులో. ఫలితం లేని బద్నామీకి గురవుతాడు. గురి దొరకాల్సిందే కాకూడదు. తీ...వేగంతో ఆలోచిస్తున్నాడు. ఇటూ అటూ కదులుతున్న బేరర్లు, మధ్య మధ్య లే...తృష్ణని పలకరిద్దామనుకుంటున్న వ్యక్తులు, హెల్తు బాగలేదా అని అడిగి జవాబు దొరక...శ్రేయోభిలాషులు. కుబేర్ గురికి తిరుగులేని ఆటంకాలయ్యారు. కానీ ప్రయత్ని...స్తున్నాడు. తృష్ణ క్లావ్‌లు ముందుకు నడుస్తున్నారు. కుబేర్ ప్రయత్నిస్తు న్నాడు. తృష్ణ...




క్లావ్‌లు ముందుకు నడుస్తున్నారు. రివాల్వర్ పుచ్చుకుని వాళ్ళ వెనక దూ...మనుషులు వెంటనే అతన్ని పట్టుకుని కార్యభంగం చేసే అవకాశం వుంది. ఇంత...వాళ్ళు విలింగ్డన్ గేట్ చేరారు. కుబేర్ కోట్ పాకెట్లో చెయ్యి దూర్చి నమ్మకం ద...మన్నాడు. మధ్యలో చాలా మంది చిన్న చిన్న గుంపులుగా మూగుతూ మాట్లా...కుంటున్నారు. చాలామంది రేస్ బుక్స్ పట్టుకుని పోల్‌గా డిస్కస్ చేసుకుంటున్నా...

కుబేర్ మెల్లగా వాళ్ళని ఫాలో అయ్యాడు దూర దూరంగా. గేట్లో నుంచి ...కోర్సులోకి వెళ్ళారు. రేస్ కోర్సు బ్రహ్మాండమైన ఆకు పచ్చటి లాన్, ము...అందమైన ఫ్లవర్ బెడ్సులో నానా జాతుల నానా వర్ణాల పుష్పాలు సుందరం మే...మానవ సముద్రాన్ని చిరునవ్వులతో ఎంజాయ్ చేస్తున్నట్టు కళకళలాడుతున్నా...ఎంతో ఎత్తయిన పాత కాలపు వృక్షాలు మెజెస్టిక్‌గా నిల్చొని వున్నాయి. బ్రహ్మాండ...శాఖలు చాపి గాలిలో ఊగుతున్నాయి.

* * *

కుబేర్ మెల్లిగా మెంబర్స్ ఎంక్లోజర్‌లోకి వచ్చి ఎలాగో తృష్ణా క్లావ్ల వెనక దాక్కుని కూర్చున్నాడు, సమయం కోసం చూస్తూ. ఎప్పుడు రేసు ప్రారంభమవుతుందా ఆతురతగా నిరీక్షిస్తున్నాడు.



ఈ సమయంలోనే మన ముగ్గురు పోలీసు మిత్రులు రేసెస్ ఎంజాయ్ చెయ్యడానికి వచ్చినవాళ్ళు అనుకోకుండా దూరాన బాక్సులో వున్న కృష్ణని జ్ఞానిని చూశారు. ఇద్దర్నీ గుర్తుపట్టారు. కుబేర్ని కూడా వాళ్ళు వెనక చూశారు. కానీ వాళ్ళు కెందుకో ఇక్కడ కనిపిస్తున్న జ్ఞాన్ వాళ్ళు వెతుకుతున్న జ్ఞాన్ ఒక్కడే అని గట్టి అనుమానం కలిగింది. జ్ఞాన్ ఇక్కడే వుంటూ తప్పించుకు తిరుగుతున్నాడని, మోసం చేస్తున్నాడని అనిపించింది. మొత్తంమీద కుబేర్ని, కృష్ణని, జ్ఞాన్ని అరెస్ట్ చేసి ఇంటరాగేట్ చేస్తే సంగతి తెలిసిపోతుందని నిశ్చయించుకున్నారు. వెంటనే ఆ బాక్సుంవైపు ప్రొసీడయ్యారు.

ఇంతలో గుర్రాలు రేస్ట్రాక్ మీదికి వచ్చాయి. వాటి వాటి నిర్ణీత స్థానాలు తీసుకున్నాయి. రేస్ ప్రారంభమయింది. బైనాక్యులర్‌ధారులు తీక్షణంగా చూస్తున్నారు. జర్మన్ బైనాక్యులర్స్ కెయిన్, బ్లాటింకెడ్ ఫ్రెంచ్ బైనాక్యులర్స్ బాక్సుల్లో వాతావరణానికి సహాయం చేస్తున్నాయి.

సిగ్నల్ ఇవ్వబడింది. గుర్రాలు పరుగుతీయడం మొదలెట్టాయి. వాటితోపాటు జనమంతా కూడా కదిలింది. రేసు కోర్సులో వున్న లక్షలాది జనం లోకంలో సమస్తమూ మరిచిపోయి కేవలం ఆ ఎనిమిది గుర్రాలమీదే తమ సంపూర్ణ ధ్యానమూ జ్ఞానమూ లగ్నంచేసిన విచిత్ర తరుణం అది! ఇదే మంచి తరుణం. ఇది మించితే అంత మంచి తరుణం మరి దొరకదనుకున్నాడు కుబేర్!

కుబేర్ మెల్లిగా ఇటూ అటూ చూశాడు. జనమందరూ కలిసి ఏకైక ధ్యానంలో గుర్రాలవైపు తిరిగి వున్నారు. మన పోలీసు మిత్రులు కూడా వెనక నుంచి కుబేర్ని సమీపించారు. అతన్ని పలకరిద్దామనుకోబోతున్నారు. వెంటనే కోట్ పాకెట్లోంచి కుబేర్ రివాల్వర్ తీశాడు. ఇటువైపే కూర్చో వున్న జ్ఞాన్ ఛాతీ చూసి ఒక తూటా రెండో తూటా పేల్చాడు. గబుక్కున రివాల్వర్ ట్రౌజర్లో వేసుకుంటూ గబగబ దిగి వెళ్ళిపోయాడు.

బ్రహ్మాండమైన కలకలం ప్రారంభమయింది. జ్ఞాన్ స్పృహతప్పి పడిపోయాడు. కృష్ణ ఏడుస్తూ అతన్ని ఒళ్ళో పెట్టుకుంది. రక్తప్రవాహం జ్ఞాన్ బట్టల్నీ కృష్ణనీ తడిపేసింది. గుమిగూడిన వాళ్ళలో ఒక పెద్ద మనిషి హాస్పిటల్‌కి తక్షణమే తీసుకు పోతానని ఆఫర్ చేశాడు. థ్యాంక్యూ అంది కృష్ణ ఏడుస్తూ. కొందరు జ్ఞాన్ శరీరాన్ని మోసుకుపోయి కార్లో పెట్టారు. కృష్ణ అతనూ ఎక్కారు. సెకండులో కారు సమీపంలో వున్న బ్రీచ్‌క్యాండీ హాస్పిటల్ చేరింది.

కానీ మన పోలీసు మిత్రుల్ని మరిచిపోగూడదు. మోటారు సైకిలుమీద కారు వెనకాలే వెడుతున్నారు, ఏ స్టేజీలోనూ ఇంటర్‌ఫియర్ కాకుండా.

ఎమర్జెన్సీ వార్డులోకి తీసుకెళ్ళారు. తర్వాత నిమిషంమీద సర్జరీ ఏర్పాటుచేయబడింది. బ్లడ్ కావాలంటే కృష్ణ టెస్టు చేసుకోమంది. మాటయింది. కానీ వాండు. ఎక్కడ్నుంచో తెప్పించారు. కృష్ణ బయట ఏడుస్తూ ఆ అజ్ఞాత ఫ్రెండు పక్కన కూర్చుని వుంది.

"ఇవాళ పదకొండింటికి మా ప్లేను. మేము జెనీవా వెళ్ళాలి"

"నౌ హౌకెన్ యూ గో" అన్నాడు పెద్దమనిషి.

"నో, ఇక్కడ వీళ్ళు హ్యాండిల్ చెయ్యలేకపోతే వాళ్ళని కన్సల్ట్ చేసి సేఫ్ అయితే జెనీవాకే తీసికెడతాను"

"అది మంచి ఐడియా. షల్ ఐ గెట్ సం టీ ఫర్ యూ"

"నో థ్యాంక్స్. ఇప్పటికే మీరు చాలా శ్రమ తీసుకున్నారు. మీరు దయచేసి ఇంటికెళ్ళి రెస్టు తీసుకోండి. నేనిక్కడే వుండి చూసుకుంటాను. టెలిఫోన్ చేసి మావాళ్ళని పిలిపిస్తాను. అందరూ వస్తారు" అంది. ఆ పెద్దమనిషి పాపం సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

కృష్ణ డాక్టర్ని కలిసింది. రాత్రి ఎనిమిది గంటలయింది. డాక్టరు చెప్పాడు "అతను ఔటాఫ్ డేంజర్. రైట్ సైడ్ చెస్టులో నుంచి బుల్లెట్లు తీసేసి స్టిచ్ చేశారు. ఇక్కడే నాలుగు రోజులుండాలి. అయితే ఒక కాంప్లికేషన్ వుంది. బుల్లెట్ ఒకటి కొంచెం లంగ్ పైభాగాన్ని రాసుకుంది. అది ఏ టర్ను తీసుకుంటుందో చెప్పలేము. దానికి ఎక్స్‌పర్టు కేర్ అవసరం"

"డాక్టర్ ఇన్‌ఫ్యాక్ట్, నేనూ నా హజ్బెండు ఇవాళ 11 గంటల ప్లేన్లో జెనీవా వెళ్ళడానికి టికెట్లు బుక్కయ్యాయి. అంతా తయారుచేసుకున్న సమయంలో ఈ దురదృష్టం జరిగింది" అని కన్నీరు పెట్టుకుంది.

"డోంట్ వర్రీ మేడం. హి ఈజ్ అవుటాఫ్ డేంజర్"

"కెన్ ఐ టేక్ హిం టు జెనీవా నౌ"

"నో, వెరీ రిస్కీ"

"మీరు హెల్పు చేసేట్లయితే మీకు జీవితాంతం కృతజ్ఞురాల్ని"

"అరగంట తర వాత కలవండి చెపుతాను"

ఈ కష్ట సమయంలో కృష్ణకి మెరుపులా ముజీబుల్లా జ్ఞాపకం వచ్చాడు. ముజీబుల్లా పోలీస్ కమిషనర్. ఫ్యామిలీ ఫ్రెండు. తాను చిన్న పిల్లగా వున్నప్పట్నుంచీ తెలుసు. నాన్నతో కలిసి రోజూ సాయంకాలం పేకాడుతుండేవాడు. డ్రింకులూ, డిన్నరూ కూడా అక్కడే ముగించి రాత్రి లేటుగా ఇంటికి వెళ్ళేవాడు.

ముజీబుల్లాకు టెలిఫోన్ చేసింది. అతని రాకకోసం గడియారం చూస్తూ కూర్చుంది. తొమ్మిదవుతోంది. ఇక రెండే గంటలుంది ఫ్లయిటుకి. విఘ్నం కలగడానికి ఎంత కావాలి. విఘ్న ఆగమనానికి మనకు తెలియని ఎన్నో ద్వారాలున్నాయి. ఏ రూపంలోనైనా జ్ఞాన్‌తో జెనీవా ప్రయాణం భగ్నమవుతుందేమో అని భయపడుతోంది.

ముజీబుల్లా సాటి ఎత్తయిన స్ఫురద్రూపి. హాఫ్ షర్టు, ట్రౌజర్సు, బూట్సు, ఉప్పు మిరియాల కలయికలాంటి తల వెంట్రుకలతో క్లుప్తమైన క్రాపు, కళ్ళకు జోడు,

నేరిలో బేటన్. దూరం మంచే వస్తుతూ

"క్యాదేటే క్రైనే వో"

"మై లబ్లీ హౌ వావా"

"ఫేర్ ఇక్కడెందుకున్నావు"

"ఇలా కూర్చుందాం" అని టేబిల్ చుట్టూ వున్న కుర్చీలు చూపించింది.

"వావా మై ఐటీ ముడ్ ఐత్ మే ఫన్ గయా హై"

"ఏమయింది"

"నేను కొన్ని అనివార్య కారణాల వల్ల కుబేర్ని విడిచిపెట్టాను. క్లాస్ మా వాడే అతనితో నా షాదీ అవుతుంది"

"డిడ్ యూ గెట్ డైవోర్స్"

"ప్రయత్నం జరుగుతోంది. ఆ తర్వాతే షాదీ"

"నవ్వాకు తెలుసా"

"నీకు తెలుసు వావా. ఆయన నన్ను కాదనడు"

"అన్నా ఇప్పుడు సంగతేమిటి?"

"ఇవాళ శ్రీ ఆర్ శ్రీ థర్టీకి క్లాస్ని రేస్ కోర్సులో కుబేర్ రివాల్వర్‌తో షూట్ చేసి పారిపోయాడు. నేను క్లాస్ని తీసుకుని ఒక పెద్దమనిషి సహాయంతో ఇక్కడ అడ్మిట్ చేశాము. బై గాడ్స్ గ్రేస్ క్లాస్ ఈజ్ అవుటాఫ్ డేంజర్"

"డాక్టరుతో ఏమన్నా చెప్పాలా మాట్లాడుతాను"

"నాను.వావా డాక్టరుతోనే కాదు. నా టిక్కెట్లు జుపిత్లో బుక్ చేశాను. నేనూ క్లాసూ జెనీవా వెళ్ళడానికి అన్నీ తయారుచేశాను. ఇంతలో ఈ సంఘటన. డాక్టర్ అవుటాఫ్ డేంజర్ అన్నాడేగాని, లంగ్ మీద బుల్లెట్ స్క్రాచ్ చేసింది, ఏదయినా కాంప్లికేషన్ రావచ్చు రూల్‌ఔట్ చెయ్యడానికి వీల్లేదు అన్నాడు. అంచేత డాక్టరు నేనంటే ఈ ఫ్లయిటుకే క్లాస్ని జెనీవా తీసికెళ్ళి ఎక్స్‌పర్టుకి అప్పగిద్దామని వుంది. ఇండియన్ డాక్టర్ల మీద భరోసా వుంచ లేకపోతున్నాను వావా"

"ఎస్.ఎస్. ఐ అండర్ స్టాండ్. డాక్టరుతో మాట్లాడాలి. ఏర్‌పోర్టు ఆఫీసరుతో మాట్లాడి ఆస్పత్రి నేషంటుని తీసుకుపోయేలా చెయ్యాలి. లెట్ మీ ట్రయ్" అని ముజీబుల్లా సాబ్ డాక్టరు దగ్గరికి వెళ్ళాడు. పది నిమిషాల తరువాత వచ్చి "బేటీ నువ్వు ఈ రూంలో కూర్చో నేనిప్పుడే వస్తా. డోంట్ వర్రీ" అని వెళ్ళిపోయాడు. దాంతో ప్రాణం కుదుటపడింది. ఒక హాస్పిటల్ బాయ్ వచ్చి ఒక కప్పు వేడి టీ ఇచ్చి పోయాడు. వేడి వేడి టీ త్రాగుతూ వుంటే ఏమవుతుందో ఏమవుతుందో అనే టెన్షన్ పెరుగుతోంది.

పది గంటలయింది. రక్తనాళాలు బర్‌స్టవుతాయేమో అనిపిస్తోంది. గడియారంలో ముళ్ళు చాలా స్పీడుగా కదులుతున్నాయి. ఫ్లయిట్ మిస్సవుతుందేమో. కాని ఏమీ చెయ్యలేదు. కొంచెం సేపటికి డాక్టరు వచ్చాడు.

"మేడం, ఇఫ్ యూ వాంట్ యూ కెన్ సీ ది పేషంట్. స్పృహ వచ్చింది" అన్నాడు.

క్లాస్ బెడ్లో వున్నాడు. గొంతు వరకు బెడ్షీటు కప్పి వుంది. ఇంకా బ్లడ్ బాటిల్ స్టాండు నుంచి వేలాడుతూనే వుంది ఒక్కో బొట్టు రాలుస్తూ. క్లాస్ కళ్ళు మూసుకుని వున్నాడు.

"క్లాస్" అని అతి మృదువుగా చెవి దగ్గర నోరు పెట్టి పిలిచింది. క్లాస్ కళ్ళు తెరిచాడు.

"హవ్వర్యూ డార్లింగ్"

"బాగుంది"...... తృష్ణ చూస్తూ వుంది. కళ్ళలో నీళ్ళు తిరిగాయి. క్లాస్ ఎడం చెయ్యి మెల్లిగా తీసి తుడిచాడు.

"ఇది జరక్కపోతే మనం స్విట్జర్లాండ్లో వుండవలసిన వాళ్ళం రేపటి కంతా" అన్నాడు.

"నీ కండిషన్ బాగుంటే ఇప్పుడు కూడా వుంటాము క్లాస్. అసలు జెనీవా వెళ్ళడమేమంచిది,నీ ఆరోగ్యం కోసం కూడా. కాని నా భయం ఈ ప్రయాణం నీవు తట్టుకో గలవా లేవా అనే"

"ఐ కెన్" అని ఉత్సాహంగా అన్నాడు.

డాక్టరు వచ్చి "ప్లీజ్ డోంట్ ఎగ్జర్ట్ యువర్‌సెల్ఫ్" అన్నాడు నెమ్మదిగా.

"డాక్టర్ నేనిక్కడ వుండొచ్చా" తృష్ణ.

"అఫ్కోర్స్, అయితే ఎక్కువ మాట్లాడించకండి" అని చెప్పి క్లాస్ ఎడమ చేతిని షీట్ లోపలికి వుంచి వెళ్ళిపోయాడు.

క్లాస్ ముజీబుల్లాసాబ్‌ని చాలా సార్లు చూశాడు. ముజీబుల్లా గదిలోకి ప్రవేశించగానే లేచి నమస్కారం చెయ్యబోయాడు. కాని ముజీబుల్లా గబుక్కున వంగి అతన్ని కదలనీకుండా ఆపాడు. తృష్ణ లేచి ముజీబుల్లాని ఆ కుర్చీలో కూర్చోబెట్టింది.

"బేటీ వెళ్ళడం రిస్కే అన్నాడు డాక్టరు. కాని కొన్ని జాగ్రత్తలతో అయితే పోవచ్చు అన్నాడు. నేను ఎయిర్‌లైన్స్ వాళ్ళతో కూడా మాట్లాడాను. కొంచెం కష్టం మీద వాళ్ళని ఒప్పించాను. ఏదో కొంత స్పెషల్ చార్జెస్ పే చెయ్యాలి. వాళ్ళు పేషంటు గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. అంటే ఎవ్రీ థింగ్ ఓ కే"

"చాచా" అంటూ ముజీబుల్లా మెడ చుట్టూ చేతులు వేసి ముద్దు పెట్టుకుంది. లేచి మళ్ళీ నీరు వెరగుమొహానికి అడ్డు పెట్టుకుని ఏడ్చింది.

"బేటీ కష్టాలొస్తాయి. ఇలా కుంగి పోతారా. నీకేం తక్కువ గనక. కరోడ్పతికి బేటీ హై ఆప్. చూడు; నేను అన్ని ఏర్పాట్లు చేశాను. నేను దగ్గరుండి ప్లేనెక్కిస్తాను. టయిం కూడా అయింది. కమాన్ ఫుయ్ విల్ మూవ్" అని బయటకెళ్ళాడు.

హాస్పిటల్ బాయ్స్, నర్సెస్, డాక్టర్ దగ్గరుండి క్లాస్ని ఒక రోలింగ్ స్ట్రెచర్ మీదికి జాగ్రత్తగా షిఫ్ట్ చేశారు. అక్కడ్నుంచి అంబులెన్స్ వ్యాన్లోకి మార్చారు. ముజీబుల్లా, తృష్ణ రెండో సీట్లో క్లాస్ని జాగ్రత్తగా చూస్తూ కూర్చున్నారు. వెనక ముజీబుల్లా కార్లో అతని ప్లెయిన్ క్లోత్స్ మెన్ కూర్చున్నారు. రెండు వెహికిల్సూ కదిలాయి శాంతాక్రూజ్ వైపు.

మన పోలీసు ప్రతియం ముజీబుల్లా సాబ్‌ని ఆయన ప్లెయిన్ క్లోత్సు వాళ్ళని చూసి ఏం చెయ్యాలో తోచక నిస్తబ్దులై పోయారు. ఇంత పెద్ద ఆఫీసరుతో ఇంత సన్నిహిత సంబంధం వున్న వ్యక్తుల్ని అంత చిన్నపని కోసం, మర్డరు కోసం అరెస్టు చేసేనంత హంగామా చెయ్యడం ఎలా అనే సందిగ్ధంలో పడిపోయారు. ఇప్పుడు శాంతాక్రుజ్ కు వెంబడించడమా లేక వెనక్కి తిరిగి రిపోర్ట్ కొట్టడమా అనే సందిగ్ధావస్థలో పడ్డారు. అయినా ఏదంటే ముజీబుల్లా సాబ్‌తోనే మాట్లాడుదాం అనుకున్నారు.

సమయానికి ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టులో చేరారు. ఫ్లయిట్ టయిం ఇక పది హేను నిమిషాలే వుంది. పెద్ద ఆఫీసర్ని కలిసి మాట్లాడదమంటే ఒక్కసారి గుండెల్లో ముందుకు దూక లేదు, అందులోను మన ఇండియన్ గవర్నమెంటు సర్వెంట్లు. వాళ్ళ ముందు వెనకాడుతున్నారు. ముజీబుల్లా ఆరడుగుల దీర్ఘ కాయుడు, గంభీర స్వరూపం పేస్లో మర్యాద వున్నాడు.



యవనిక

"ఏం చదివేవ్ ఎట్లా వుందంటావ్"

"బాగుందయ్యా అద్భుతంగా వుందంటే నమ్ము"

"అయితే ఎంజాయ్ చేశావన్నమాట"

"చేశాను అదేందయ్యా పాపం ఆ జ్ఞాన్‌గాడ్ని కాస్తా మర్డర్ చేయించావు. ఇంతకూ వాడికేమవుతుందో చెప్పవు!"

"జ్ఞాన్ బ్రతకొచ్చుగదా"

"బ్రతుకుతాడా లేదా అది కావాలి మాకు"

"జీవితం అంత ఖచ్చితంగా ఏ విషయమూ చెప్పదురా తండ్రీ"

"మరి నీవెందుకయ్యా"

"అదే నేను రాసానన్నావా నన్ను"

"అదుగో మాడు మళ్ళీ ఏదో కొత్త టెక్నిక్ లేవదీయబోతున్నావు మా నోరు మూయించడానికి"

"కాదురా పుస్తకాన్ని రచయిత రాయడు; పుస్తకం రచయితచేత రాయిస్తుంది!"

"అంటే ఇదేదో పెద్ద ఎత్తుగానే వుందే"

"నీకు విచిత్రంగానే అనిపించవచ్చు. కానీ ఈ మర్మం రచయితకూ ఆ పుస్తకానికీ తప్ప మూడో వాడికి తెలీదు. ఒక నవల ప్రారంభించాడనుకో, ఇక అది వాడి చేతిలో వుండదు. దాన్ని అదే నడుపుకుంటూ పోతుంది. రచయిత దాన్ని ఇటూ అటూ ఒక్క పిసరు కూడా మార్చలేడు. ఒక దాన్ని బట్టి ఒకటి సంభవించడమనే కార్యకారణ శృంఖల జీవితంలో వున్నట్లే నవలలో కూడా వుంటుంది. రచయిత ఈ శృంఖలాబద్ధుడు కనకనే పుస్తకం వాడిచేత రాయిస్తుంది, జీవితం మనిషి చేత జీవింప చేస్తుంది."

"అయ్యా మహానుభావా మళ్ళీ మూర్ఖవరాహారి ఎన్ని అవతారాలెత్తుతావో, ఎన్ని సందేశాలందిస్తావో నిన్ను పుట్టించిన ఆ భగవంతుడికే తెలియాలి. ఇది మాత్రం — ఇపుడు చెప్పావే అది-మాత్రం ఈ బ్రకత్కో తప్పించుకోవాడు తండ్రీ! పాపం ఆ కీర్తి మీద ఏ పాపమూ ఎరగని ఆ అమాయకురాలి మీద ఏకాకితనం అనే కఠినశిక్ష విధించావు నిష్కారణంగా"

"నాయనా పరీక్షిత్తూ, జీవితం మంచి చేసినవాళ్ళకు మంచి, చెడ్డ చేసిన వాళ్ళకు చెడ్డ రూల్సు ప్రకారం ఇస్తుందనే గ్యారంటీ లేదురా. ఉంటే ఇలా ఎందుకుంటుందీ పాడు లోకం!

జీవితం ఒక పిచ్చి బొమ్మలు చేసేవాడి పాకలాంటిదిరా. కొన్ని బొమ్మలు సాయంత్రానికి పూర్తవుతాయి.

కొన్ని అర్ధశరీరంతో వుండిపోతాయి. కొన్నిటికి ఆకారం ఏర్పడడంకూడా ప్రారంభమయి వుండదు. కొన్ని పూర్తి ఆకారం పొందికూడా ఏదో ఒక అంగం విరిగిపోతుంది. ఇలా నానా ప్రకార ఆకారాల సంతలా ఈ జీవితం.

అందులో ప్రతిదీ సంపూర్ణంగా సమగ్రంగా వుండాలని నీవు కోరితే అది అసాధ్యానికే దారితీస్తుంది"

"ఏదో ఒక బాధూలాంటి వాదం వల్లిస్తావు. అసలు పుస్తకం రాయడం నీ చేతిలో వుందిగదా; అంతా బాగా వుండేట్టు ఎందుకు రాయవు?"

"రాద్దామనే అనుకుంటాడు రాయలేడు. సృజనాత్మకతలో వున్న బలిమి అదే. కానీ రచయిత శిరస్సులో కూడా కొన్ని స్వప్నాలు గోల చేస్తుంటాయి మాకు ఆకారం ఇమ్మని. అవి వచ్చి వాడు చేసే బొమ్మల్లో కలుస్తాయి.

ఆ బొమ్మల భంగిమల్ని లక్షణాల్ని కించిత్తు మారుస్తాయి. చివరకు రచయిత కూడా ఒక మనిషే. ఈ మనిషే మనుషుల లోకంలో - వాడి జీవితంలో పొందనివన్నీ అందులో పొందుదామని కలలుగంటాడు. ఆ కలతో, ఆ ఊహతో రాసుకుపోతుంటాడు. ఇలా రచయిత అజ్ఞాత చేతన మూలంగా పుస్తకంలోకి ప్రవేశించే స్వప్నాలూ, పాఠకుడి స్వప్నాలూ సమానం. అక్కడే పాఠకుడికి రిలీఫ్ దొరుకుతుంది — ఏమంటావ్?"

"అది నిజమేలే. కొన్ని పార్టీలు, కొన్ని లొకేషన్లూ నేను కూడా బాగా ఎంజాయ్ చేశానులే"

"అదే నేను చెబుతోంది కూడా. నవల పాఠకుడి ద్వితీయ జీవితం. భయంకర పాప పుణ్యాల బంధం నుంచి విముక్తి పొందిన అనుభూతి, తన మీద విధింపబడిన ఒకే ఒక జీవితాన్ని అనుభవించాల్సిన అనివార్యత నుంచి విడుదల. అంటే నవల్లో చేరి రెండో జీవితం హాయిగా అనుభవిస్తాడు పాఠకుడు.

ఒకటికి వచ్చిన నవలలు కథలు వాస్తవంగా ఏమిటంటే, వాడు జీవించని జీవితాలు వాడి ఆశలు వాడి భయాలు వాడి అంతర్గత పాతాళ రాష్ట్ర కాంక్షలు. నవల ఒక మారినానా, ఒక కొకెయిన్ పొగ మేఘాలు నిండిన మేఘాల లోయ- ఏలోయలో మనిషి ఆవేశాల కామోద్రేకాలు ప్రేమ సెగలు ఏ నవ యౌవనంలో వుంటాయో ఆ మేఘాల లోయలో, నరసమ్మా! ఆ నవ యౌవన ఆవేశాల కామోద్రేకాలే పాఠకుల్ని దేవతల్ని చేస్తాయి.

నవలలో పాత్రలు ఎన్ని బాధలు పడినీ ఎన్ని నశ్వర సంతోషాలు అనుభవించనీ వాటి అనుభూతుల క్షణికత చేత అవి నరకం నరకం జీవయాత్రలు సరి అవుతూ పడుతూ లేస్తూ పోతూ వుంటే పాఠకులు దూరంగా కూర్చుని చూస్తూ వుంటారు వాటిని, స్వర్గంలో కూర్చుని దేవతలు మనుష్యుల జీవితాన్ని చూస్తూ ఎంజాయ్ చేసినట్టు. కనక నవల పాఠకుల చేత అజరామరత్వం అనుభవింపచేస్తుంది"

"నిజమే ఇది ఏందో ఇనడానికి బాగుందనే అనిపిస్తోంది. మళ్ళీ ఇంకో నవల రాయవయ్యా!"

"రాస్తానురా శిష్యా"

"పేరేమిటి గురూ"

"అందమైన విడో"

నవల పాఠకుడి ద్వితీయ జీవితం
భయంకర పాప పుణ్యాల బంధం నుంచి
విముక్తి పొందిన అనుభూతి...
నవల ఒక మారినానా, ఒక కొకెయిన్ పొగ
మేఘాలు నిండిన మేఘాల లోయ ...
నవల పాఠకుల చేత అజరామరత్వం
అనుభవింప చేస్తుంది.
పుస్తకాన్ని రచయిత రాయడు, పుస్తకం
రచయితచేత రాయిస్తుంది.

ఇంతలో పాపం వాళ్ళ కళ్ళ ముందే ఉస్తాద్జీ వాళ్ళు ఏర్పాటు చేసిన ఒక స్పెషల్ స్ట్రెచర్లో జ్ఞాన్ని చేర్చారు. ప్లేన్ వైపు తీసుకెళుతున్నారు. ఇక చేసేదేమీ లేక పోలీసు ద్వయం వెనక్కి తిరిగి విక్టోరియా టెర్మినస్‌వైపు నడక సాగించారు.

ఇక తృష్ణ ప్లేన్ వైపు వెళ్ళాలి. ముజీబుల్లా సాబ్ మర్చొని వున్నాడు. తృష్ణ వంగి ఆలని పాదస్పర్శ చేసింది. కన్నీళ్ళతో నిల్చుంది. "బాబా! ఏం చేస్తే మీ ఋణం తీరుతుంది. మీరు దేవుడ్లా వచ్చారు గనక ఇవాళ నా గండం గడిచి బయట పడ్డాను. ఇప్పుడు వెళుతున్నాను, ఆశీర్వదించండి!"

ముజీబుల్లా తృష్ణ శిరస్సును రెండు చేతులతో పుచ్చుకుని ముద్దు పెట్టుకున్నాడు. "బేటీ! నేను నీ తండ్రి లాంటి వాడ్ని. నిన్ను చిన్న పిల్లగా వున్నప్పుడు ఎత్తుకుని ఈ ఛాతీ మీద కూర్చోబెట్టుకుని ఆడించేవాడ్ని. ఈ ఛాతీలో నేటికీ ఆడుతున్న గుండెకు అదంతా తెలుసు. నీవు జీవితంలో ఒక అధ్యాయం ముగించి రెండో అధ్యాయంలోకి అడుగు పెడుతున్నావు.

ప్రేమ గమ్య స్థానాన్ని ఎవరైనా సరే ఒంటరిగానే చేరుతారు. ఎవరకు ఏ కోరిక కూడా తోడు రారు ఏ ఆశను ఆరనీకుండా నింపడానికి.

దుఃఖం ఒకసారి దాటడం సులువే బేటీ! కానీ ఎవరకు నిన్నే నువ్వు దాటడం, ప్రేమ అంటే.

ఈ జీవితమంతా కన్నీటి తెరల్లోనుంచి చూసే వసంతోత్సవమే. బేటీ! అల్లా నీకు నూరు వసంతాలు దీర్ఘాయుష్షు ఇస్తాడు సుఖంగా వెళ్ళు" అన్నాడు.

ముజీబుల్లాసాబ్ ప్లేన్ని చూస్తూనే వున్నాడు. రెండు నిమిషాల్లో ప్లేన్ ఆకాశంలోకి ఎగిరి పోయింది.

సమాప్తం